# ప్రపంచ సంక్షోభము మరియు శాంతి మార్గము



## మిర్జా మస్రూర్ అహ్మద్

# WORLD CRISIS

*and the Pathway to*

# PEACE

(TELUGU)

The world is passing through very turbulent times. The global economic crisis continues to manifest newer and graver dangers almost every week. The similarities to the period just before the Second World War continue to be cited and it seems clear that events are moving the world at an unprecedented pace towards a horrific Third World War.

In this book, His Holiness Mirza Masroor Ahmad, the Head of the worldwide Ahmadiyya Muslim Community warns the world of the fast approaching dangers and how it can avert disaster and chart a course to peace.

# ప్రపంచ సంక్షోభము మరియు శాంతి మార్గము

**గొప్ప ఉపన్యాసములు**

**మరియు**

**ప్రపంచ దేశ నాయకుల పేర ఉత్తరములు**


రచన

హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్

ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్

అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్



**ప్రచురణ**

నూరుల్ ఇస్లాం విభాగము

ఖాదియాన్, గుర్దాస్ పూర్, పంజాబ్

# PRAPANCHA SANKSHOBHAMU
# MARIYU
# SHANTHI MARGAMU

Telugu Translation of

# WORLD CRISIS
# AND
# THE PATHWAY TO PEACE

A Compilation of Speeches and Letters
of
Hazrat Mirza Masroor Ahmad,
Imam and the Head of the Worldwide
Ahmadiyya Muslim Jama'at,
Fifth Successor of the Promised Massiah [as]

Translated by : Hafiz Sayed Rasool Niyaz
Revised by : Sk. Ibrahim Nasir

Published by : Noor-ul-Islam Department,
Sadr Anjuman Ahmadiyya,
Qadian - 143516 (Punjab)

First Edition : 2018
Copies : 5000

© Islam International Publications Ltd.


Printed at : Fazl-e-Umar Printing Press
Qadian

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | రచయిత పరిచయం | VII |
| | పరిచయం | IX |
| | **ఉపన్యాసములు** | |
| 1. | ప్రపంచ సంక్షోభము గూర్చి ఇస్లామీయ అభిప్రాయము | 3 |
| 2. | మాతృ దేశాభిమానము గురించి ఇస్లామీయ బోధనలు | 21 |
| 3. | అణు యుద్ధ విధ్వంసకర ఫలితములు సంపూర్ణ న్యాయ ఆవశ్యకత | 35 |
| 4. | న్యాయ మార్గము దేశముల మధ్య న్యాయపూరిత సంబంధములు | 57 |
| 5. | అంతర్జాతీయ ఐక్యత – శాంతికి మూలము | 85 |
| 6. | ముస్లిములు పశ్చిమ సమాజములో ఇమిడిపోగలరా ? | 107 |
| 7. | ఇస్లాం ఒక శాంతి సామరస్యమైన ధర్మము | 125 |
| 8. | ప్రపంచ శాంతి నేటి అవసరము | 143 |
| 9. | ప్రపంచ శాంతి, రక్షణ ప్రస్తుత క్లిష్టమైన సమస్యలు | 159 |
| 10. | ప్రపంచ శాంతికి అవసరమున్న కీలక అంశము | 175 |
| | **ప్రపంచ నాయకులకు లేఖలు** | |
| 1. | పోప్ బెనెడిక్ట్ XVI గారికి లేఖ | 193 |
| 2. | ఇజ్రాయెల్ ప్రధాన మంత్రికి లేఖ | 201 |

| | | |
|---|---|---|
| 3. | ఇరాన్ స్లామిక్ రిపబ్లిక్ అధ్యక్షుల వారికి లేఖ | 207 |
| 4. | అమెరికా సంయుక్త రాష్ట్రముల అధ్యక్షుల వారికి లేఖ | 213 |
| 5. | కెనడా ప్రధాన మంత్రికి లేఖ | 219 |
| 6. | మక్కా మదీనా సేవకులు సవూది అరేబియా రాజు గారికి లేఖ | 225 |
| 7. | చైనా ప్రజా రిపబ్లిక్ ప్రధాన మంత్రికి లేఖ | 231 |
| 8. | ఇంగ్లాండ్ ప్రధాన మంత్రికి లేఖ | 237 |
| 9. | జర్మనీ చాన్సలర్ గారికి లేఖ | 243 |
| 10. | ఫ్రెంచ్ రిపబ్లిక్ అధ్యక్షుల వారికి లేఖ | 249 |
| 11. | యునైటెడ్ కింగ్‌డమ్ మరియు కామన్వెల్త్ రాజ్యాల మహారాణి వారికి  లేఖ | 257 |
| 12. | ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ సర్వోన్నత నాయకుల వారికి లేఖ | 265 |
| 13. | రష్యన్ సమాఖ్య అధ్యక్షుల వారికి లేఖ | 271 |
| | ప్రచురణకర్తల సూచనలు | 277 |
| | సంక్షిప్త పదకోశము | 281 |

☼☼☼



హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్

ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్

# రచయిత పరిచయం

హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్ అధినేత, హజ్రత్ మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఐదవ ఖలీఫా (ఉత్తరాధికారి).

వీరు 15 సెప్టెంబర్ 1950 తేదీన కీ॥ శే॥ మిర్జా మన్సూర్ అహ్మద్, కీ॥ శే॥ నాసిరహ్ బేగం దంపతులకు రబ్వా (పాకిస్తాన్)లో జన్మించిరి.

22 ఏప్రిల్ 2003 తేదీన అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌నకు ఐదవ ఖలీఫాగా వీరు ఎన్నికైరి. విశ్వవ్యాప్త అహ్మదియ్య జమాఅత్ ఆధ్యాత్మిక నాయకునిగా, అధినేతగా తమ విధులను నిర్వహించుచున్నారు. నేడు ఈ జమాఅత్ సభ్యులు కోట్ల సంఖ్యలో రెండు వందల కంటే ఎక్కువ దేశములలో వ్యాపించియున్నారు.

ఖలీఫతుల్ మసీహ్‌గా ఎన్నికైన తరువాత వారు శాంతి గురించి ఇస్లాం సందేశమును ప్రపంచములో అందించుటకు ప్రింట్ మీడియా, డిజిటల్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఒక ఉద్యమమును ప్రారంభించిరి. వారి మార్గదర్శనములో అహ్మదియ్య ముస్లిం జమాఅత్ జాతీయ సంస్థల కృషి వలన ఇస్లాం నిజమైన, శాంతియుత బోధన ప్రచారము చేయబడు చున్నది. ముస్లిములు, ముస్లిమేతరులలో శాంతియుత సందేశము గురించి లక్షల, కోట్ల కరపత్రములు పంచుటలో అహ్మదీ ముస్లిములు నిమగ్నమై యున్నారు. పరమత సహనము, శాంతి, సామరస్యము గురించి సమావేశములు నిర్వహించబడుచున్నవి. పవిత్ర పవిత్ర ఖుర్ఆన్ గొప్ప సందేశమును ప్రపంచానికి అందించుటకు పవిత్ర ఖుర్ఆన్ ప్రదర్శనలు

ఏర్పాటు చేయబడుచున్నవి. ఈ శుభ ప్రయత్నములకు ప్రపంచవ్యాప్త మీడియాలో మంచి ఆదరణ లభించుచున్నది. శాంతి, మాతృ దేశాభిమానము, ప్రజా సేవకు ఇస్లాం ప్రతీక అని రుజువగుచున్నవి.

హుజూర్ అయ్యదహుల్లా తఆలా 2004 సం॥లో వార్షిక జాతీయ శాంతి కాన్ఫరెన్స్‌ను ప్రారంభించిరి. ఇందులో శాంతి, సామరస్య భావములను ప్రోత్సహించుటకు విభిన్న ఆచారములు గల ప్రజలు వచ్చుచుందురు. ఈ కాన్ఫరెన్స్‌లో ప్రతి సంవత్సరము మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, రాజకీయ నాయకులు, ధార్మిక నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొంటారు.

మానవ సేవను ప్రోత్సహించుటకు వారు ప్రపంచవ్యాప్తముగా పర్యటించిరి. వారి మార్గదర్శనములో అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ వివిధ పాఠశాలలు, ఆసుపత్రులను స్థాపించెను. వాటి ద్వారా ప్రపంచము లోని వెనుకబడిన ప్రాంతముల ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించబడుచున్నవి.

హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ప్రస్తుతం లండన్ నగరములో నివాసముంటున్నారు. ప్రపంచ వ్యాప్త అహ్మదీ ముస్లిముల ఆధ్యాత్మిక అధినేతగా వారు శాంతి, ప్రేమానురాగ ఉత్తమ సందేశము ద్వారా ప్రశంసించదగ్గ రీతిలో ఇస్లాం తరపున పోరాడుచున్నారు.

# పరిచయం

నేడు ప్రపంచము ఒక ఉత్కంఠభరిత స్థితిని ఎదుర్కొంటున్నది. ప్రపంచ ఆర్థిక సంక్షోభము వలన ప్రతి వారము గతము కంటే ఎక్కువ పెద్ద ప్రమాదములు ఎదురగుచున్నవి. ఈ పరిస్థితులు రెండవ ప్రపంచ యుద్ధము కంటే ముందటి పరిస్థితులతో పోల్చబడుచున్నవి. ఈ పరిస్థితులు, సంఘటనలు ప్రపంచమును అతి వేగంగా భయంకరమైన మూడవ ప్రపంచ యుద్ధము వైపు గైకొనిపోవుచున్నవని స్పష్టముగా కనిపించుచున్నది. పరిస్థితులు వేగంగా చేతులు దాటిపోవుచున్నవని గట్టిగా భావించబడుచున్నది. గట్టి చిత్తశుద్ధితో మార్గదర్శనము చేయగల నమ్మకమైన మార్గదర్శకుని కొరకు ప్రజలు నిరీక్షించుచున్నారు. అతని మాటలు హృదయము, మనసును ఒకే రంగా ప్రభావితం చేయవలెను. శాంతియుత మార్గము యున్నదని వారికి నమ్మకము కలిగించవలెను. అణు యుద్ధ ఫలితములు ఎంత వినాశనకరముగా యుండుననగా వాటి గురించి ఎవరైనా సరే ఆలోచించలేరు.

అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు సూచించిన మార్గదర్శనమును మేమీ పుస్తములో సమకూర్చినాము. గత కొన్ని సంవత్సరముల నుండి ప్రపంచము ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయముగా వారు ప్రపంచానికి తెలియజేసిరి. ఆందోళన కలిగించుటకు కాక ప్రపంచము ఈ స్థితులకు ఎట్లు చేరినది? ఇప్పుడెలా వినాశనము నుండి తప్పించుకోగలమో ? గ్లోబల్ విలేజ్‌లో నివసించుచు శాంతి, రక్షణాత్మక మార్గమును ఎట్లు అనుసరించగలమో తెలుపుటకు ప్రయత్నించిరి. వారిట్లు స్పష్టముగా ప్రకటించిరి. శాంతిని పొందుటకు ఏకైక మార్గము నిరాడంబరత, న్యాయ మార్గములో పయణించుట, వినయ విధేయతలతో దేవున్ని ఆశ్రయించుట.

ఇదే విధముగా మానవజాతితో సానుభూతి, బలహీనులకు సహాయము, ప్రతి వ్యక్తి గౌరవము, ఆదరణ, సత్యము, దైవభీతి మార్గమును అనుసరించుచు విశ్వసనీయతతో తమ సృష్టికర్త వైపు తిరిగి వచ్చుటయే.

వారు సకల జనులకిట్లు సూచించిరి. పరస్పర సంబంధములలో న్యాయమునకు కీలక స్థాయి అందించినప్పుడే జాతులు వినాశనము నుండి తప్పించుకోగలవు. పరస్పరము వివాదములు యున్నను వాటిని న్యాయముతో పరిష్కరించుకోవలసిన అవసరమున్నది. భవిష్యత్తులో శాశ్వత శాంతి స్థాపన ఏర్పాటుకు ద్వేషములను విడిచిపెట్టుటయే ఏకైక మార్గమని చరిత్ర మనకు తెలుపుచున్నది. పవిత్ర ఖుర్ఆన్ ఈ బోధననే వారు తమ ఉత్తరములలో ప్రపంచ నాయకులకు సూచించిరి.

“మిమ్ములను పవిత్ర మస్జిద్ నుండి ఆపినందుకు మీరు ఏ జాతికి శత్రుత్వముతో అన్యాయము చేయకుము. సన్మార్గమునందును, ధర్మాచరణము నందును పరస్పరము సహాయపడుము. అత్యాచారము నందును, పాపాచారణము నందును పరస్పరము సహాయము చేసికొనకుము.” (అల్ మాయిదహ్: 3)

ఇస్రాయీల్ ప్రధాన మంత్రి పేరున ఉత్తరములో వారిట్లు వ్రాసిరి.

“ప్రపంచమును యుద్ధ కుంపటిలో నెట్టే బదులు ప్రపంచ వినాశనము నుండి మానవత్వమును రక్షించుటకు శక్తిమేర ప్రయత్నించ గలరని తమరితో నేను మనవి చేయుచున్నాను. పరస్పర కలహాలను శక్తినుపయోగించి పరిష్కరించుకునే బదులు కలిసి సంభాషించుకొని చర్చల మార్గమును అవలంభించగలరు. తద్వారా మనము మన భావితరాలకు వికలాంగ కానుక ఇచ్చే బదులు వారికి ఉజ్వల భవిష్యత్తును ఇవ్వగలము.”

ఇస్లామీయ గణతంత్ర ఈరాన్ అధ్యక్షునికి వారిట్లు వ్రాసిరి.

“నేడు నలు వైపుల అశాంతి, అభద్రత రాజ్యమేలుచున్నది. అనగా ప్రపంచములోని కొన్ని ప్రాంతములలో పరిమిత స్థాయిలో యుద్ధములు మొదలు కాగా మరి కొన్ని ప్రాంతములలో ప్రపంచ శక్తులు శాంతి స్థాపన మాటున జోక్యమునకు పాల్పడుచున్నవి. నేడు ప్రపంచములోని ప్రతి దేశము ఇతర దేశముతో శత్రుత్వమునకు పాల్పడుచున్నది లేదా మరో

దేశముతో కలిసి పాల్పడుచున్నది. కాని ప్రాథమిక న్యాయ సూత్రములను పాటించుటకు ఎలాంటి శ్రద్ధ వహించడం లేదు. ప్రపంచ పరిస్థితులను గమనించినచో మరో ప్రపంచ యుద్ధమునకు పునాది వేయబడెనని విచారముతో చెప్పవలసి వచ్చుచున్నది.”

అధ్యక్షులైన ఒబామాకిట్లు వ్రాసిరి.

“రెండవ ప్రపంచ యుద్ధమునకు ప్రాథమిక కారణములలో ఒకటి లీగ్ ఆఫ్ నేషన్స్ విఫలము, 1932 సం॥లో తలెత్తిన ఆర్థిక సంక్షోభము ప్రధానమని మనకందరికి విధితమే. నేటి ఆర్థిక సమస్యలు 1932 సం॥ లోని సంక్షోభమును పోల్చియున్నవని ప్రపంచ స్థాయి ఆర్థిక నిపుణులు బాహాటంగా వ్యాఖ్యానించుచున్నారు. రాజకీయ, ఆర్థిక సమస్యలు అనేక చిన్న దేశములను మరో సారి యుద్ధమునకు ఉసిగొల్పెను. కొన్ని దేశములు అంతర్గత అశాంతి, అస్థిరతను ఎదుర్కొంటున్నవి. ఈ విషయములన్నిటి తుది ఫలితము ఒక ప్రపంచ యుద్ధమునకు దారి తీయవచ్చును. చిన్న దేశముల వివాదములను రాజకీయ కోణము, ప్రాతినిథ్యముతో పరిష్కరించని యెడల ప్రపంచములో క్రొత్త పక్షములు, వర్గములు ఏర్పడవచ్చును. ఈ విషయము నిస్సందేహముగా మూడవ ప్రపంచ యుద్ధమునకు సూచిక అగును. ఇటువంటి పరిస్థితిలో ప్రపంచ ప్రగతిపై దృష్టి సారించే బదులు ప్రపంచమును ఈ మహా వినాశనము నుండి రక్షించుటకు ఎక్కువ ప్రయత్నించవలసిన అవసరమున్నది. సమస్త మానవులను పుట్టించిన దేవున్ని గుర్తించవలసిన తక్షణ అవసరమున్నది. మానవ మనుగడకు ఇదే నమ్మకమైన దారి. లేనిచో ప్రపంచము క్రమేణ వినాశనము వైపు పయనించుచున్నది.”

ప్రజా గణతంత్ర చైనా ప్రధాన మంత్రి జియాబావుకిట్లు వ్రాసిరి.

“ప్రపంచ నాయకులు వివేకముతో పని చేయుచు ప్రపంచ జాతులు, ప్రజల మధ్య ఏర్పడిన చిన్న చిన్న వివాదములు ప్రపంచ స్థాయికి ఎదగకుండా సానుకూల పాత్ర పోషించవలెనని నేను ప్రార్థించుచున్నాను.”

ఇంగ్లాండ్ ప్రధాన మంత్రికిట్లు వ్రాసిరి.

“మనము అన్ని విధాలా సర్వ శక్తులను వినియోగించుచు

ప్రయత్నించి ప్రపంచము నుండి ద్వేషమును రూపుమాపవలెనని నా మనవి. ఇందులో మనము సఫలమైనచో మన ఈ సఫలము భావి తరాల ఉజ్వల భవిష్యత్తునకు ఆధారమగును. విఫలమైనచో మన భావి తరాలు మన కర్మల ఫలితముగా అణు యుద్ధము వలన ప్రతి చోట వినాశనకర ఫలితములను ఎదుర్కొనును. అణు యుద్ధ ఫలితముగా వ్యాపించు వరుస వినాశన కానుక మన రాబోవు తరాలకు మనమిచ్చిన వారమైతాము. ప్రపంచమును ప్రపంచ వినాశనములో నెట్టివేసిన తమ పెద్దలను ఆ తరాలు ఎన్నటికి క్షమించవు.

అభివృద్ధి చెందిన దేశములతో పాటు అభివృద్ధి చెందుచున్న దేశములను కూడ ప్రభావితము చేయగల ప్రపంచ సత్తా కలగిన దేశము ఇంగ్లాండ్ అని నేను మరోసారి మీకు సూచించదలచితిని. మీరు తలచినచో న్యాయ, నిజాయితి సూత్రములను పాటించుచు ప్రపంచానికి మార్గ దర్శనము చేయగలరు. కనుక ప్రపంచములో శాంతి స్థాపించుటకు ఇంగ్లాండ్, ఇతర దేశములు కీలక పాత్ర పోషించవలెను. ఈ సందేశమును అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా తమరితో పాటు ఇతర నాయుకులను అనుగ్రహించుగాక!”

ఈ ప్రమాదకర సమయములో ఈ పుస్తకములో సమకూర్చిన మార్గదర్శనములు మానవజాతికి మార్గదర్శనము చేయాలని మేము మనస్ఫూర్తిగా కోరుకొంటున్నాము. తద్వారా మానవుడు వినయ , విధేయత సూత్రములను పాటించుచు దేవుని వైపు దృష్టి సారించి శాశ్వత శాంతిని పొందుగాక! ఆమీన్.

ప్రచురణకర్తలు

# ఉపన్యాసములు



# ప్రపంచ సంక్షోభము గూర్చి

# ఇస్లామీయ అభిప్రాయము


ఇంగ్లాండ్ పార్లమెంట్ - ప్రజా భవనము

లండన్ ఇంగ్లాండ్ క్రీ॥ శ॥ 2008





Ḥaḍrat Mirza Masroor Ahmad, Khalīfatul-Masīḥ V[aba] delivering the keynote address at the House of Commons






Official tour of the House of Commons, courtesy of Justine Greening MP



Seated: Lord Avebury (Liberal Democrats Spokesman for Foreign Affairs), Rt. Hon. Hazel Blears MP (Secretary of State for Communities and Local Government); Ḥaḍrat Mirza Masroor Ahmad, Khalīfatul-Masīḥ V[aba]; Justine Greening MP (Shadow Treasury Minister); Gillian Merron MP (Foreign Office Minister); Councillor Louise Hyams (the Lord Mayor of Westminster). Standing: Jeremy Hunt MP (Shadow Culture Minister); Rafiq Hayat (National Amir AMA UK); Virendra Sharma MP, Rt. Hon. Malcolm Wicks MP (Former Minister at Department for Business, Enterprise and Regulatory Reform); Rob Marris MP, Simon Hughes MP (President of the Liberal Democrats Party); Martin Linton MP; Alan Keen MP.

# ఉపోద్ఘాతము

అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 22 అక్టోబర్ 2008వ తేదీన బ్రిటిష్ పార్లమెంటులోని ప్రజా భవనము (హౌజ్ ఆఫ్ కామన్స్)లో ప్రసంగించిన చరిత్రాత్మక ఉపన్యాసమిది.

అహ్మదియ్య జమాఅత్ కేంద్రము మస్జిద్ ఫజల్ గల ప్రాంతపు పట్నీ ఎమ్.పి. జస్టిన్ గ్రీనింగ్ గారి తరపున అహ్మదియ్య జమాఅత్ శతాబ్ది ఉత్సవాల సందర్భమున ఈ ఆహ్వానము ఇవ్వబడెను. ఇందులో గ్లియెన్ మేరన్ ఎమ్.పి., రైట్ ఆనరేబుల్ హేజల్ బ్లేయర్ ఎమ్.పి., ఏలిన్ కేన్ ఎమ్.పి., డోమెనిక్ గ్రివ్ ఎమ్.పి., సైమన్ మ్యూజ్ ఎమ్.పి., లార్డ్ ఎరిక్ అయుబరీ, ఇతర గౌ॥ ప్రతికా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, విభిన్న శాఖల నిపుణులు పాల్గొనిరి.

# ప్రపంచ సంక్షోభము గూర్చి ఇస్లామీయ అభిప్రాయము

అపారదయామయుడు పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహూ

కొన్ని విషయములు మీతో మాట్లాడేందుకుగాను ఒక మత నాయకుడికి అనుమతినిచ్చినందుకు నేను అన్నిటికంటే ముందుగా గౌరవనీయ పార్లమెంట్ సభ్యులు, అతిథులకు కృతజ్ఞతలు తెలుపదలచితిని. ముఖ్యముగా తమ నియోజకవర్గములోని ఒక చిన్న జమాఅత్ ఖిలాఫత్ శతాబ్ది ఉత్సవాల సందర్భమున ఈ వేడుక ఏర్పాటు చేయుటకు ఎంతో కృషి చేసిన పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి (JUSTIN GREENING) గారికి అందరికంటే ఎక్కువ నేను కృతజ్ఞతలు తెలుపుచున్నాను. ఇది వారి గొప్పదనము, విశాల హృదయాన్ని నిరూపించుచున్నది. తమ నియోజకవర్గములోని ప్రజలందరి, సమస్త సమాజముల మనోభావాలను ఎంతగా గౌరవిస్తారో కూడ తెలియపరచుచున్నది.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ వాస్తవముగా ఒక చిన్న జమాఅత్. కాని ఇది ఇస్లాం నిజమైన బోధనలకు ప్రామాణిక, స్వచ్ఛమైన ప్రతినిధిగా గలదని గుర్తుంచుకోగలరు. ఇంగ్లాండ్‌లో నివసించుచున్న ప్రతి అహ్మదీ తమ దేశము పట్ల ప్రేమ, విశ్వసనీయత కలిగి యున్న పౌరుడు. ఎందుకనగా తమ దేశమును ప్రేమించుట విశ్వాసములోని ఒక ముఖ్య భాగమని మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిరి.(1) మేము నేటి కాలపు సంస్కర్త, వాగ్దత్త మసీహ్‌గా విశ్వసించే అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు ఇస్లాం ఈ బోధనను మరింత స్పష్టముగా వివరించి, దీనిని విస్తృతపరచిరి. తమ అవతరణ ప్రకటన చేయుచు వారిట్లనిరి. రెండు హక్కులను చెల్లించాలని అల్లాహ్ తఆలా నన్ను ఆదేశించెను. ఒకటి అల్లాహ్

(1) తఫ్సీర్ హఖ్ఖీ సూరతుల్ ఖసస్ నం 86, ఫత్హుల్ బారీ ఫీ షర్హి సహీహిల్ బుఖారి బాబ్ ఖౌలుల్లాహి తఆలా వాతుల్ బుయూత, తుహ్ఫతుల్ అహ్వజి షర్హి జామిఇ త్తిర్మిజి బాబ్ మా యఖూలు

తఆలా హక్కు కాగా రెండవది ప్రజల హక్కు. ప్రజల హక్కులు చెల్లించుటయే అన్నిటికంటే కష్టమైన, సున్నితమైన విషయమని కూడ వారు తెలిపిరి.[1]

చరిత్ర మరల తిరగబడి ఇటువంటి నాయకత్వము వలన యుద్ధములు ప్రారంభము కావచ్చునని ఖిలాఫత్ గురించి మీకు ఆందోళన కలుగవచ్చును. ఇస్లాంనకు వ్యతిరేకంగా ఇటువంటి ఆరోపణ చేయబడు చున్నది. ఇన్‌షాఅల్లాహ్ తఆలా అహ్మదియ్య ఖిలాఫత్ ప్రపంచములో సదా శాంతి, సామరస్యమునకు నిజమైన చిహ్నముగా నిలుచునని నేను మీకు నమ్మకం కలిగించుచున్నాను. అహ్మదీయులు ఏ దేశములో నివసించుచున్నను తమ దేశము పట్ల విశ్వసనీయులుగా రుజువగుదురు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మిషన్‌ను కొనసాగించుటయే అహ్మదియ్య ఖిలాఫత్ లక్ష్యము. కనుక అహ్మదియ్య ఖిలాఫత్ గురించి భయపడవలసిన అవసరం ఏమాత్రం లేదు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏ రెండు ముఖ్య ఉద్దేశముల కొరకు అవతరించిరో ఆయా బాధ్యతలను చెల్లించుటకు అహ్మదీయులను సదా అహ్మదియ్య ఖిలాఫత్ సూచించుచుండును. అందుకే ప్రపంచములో శాంతి, సామరస్యమును ఏర్పాటు చేయుటలో ఈ జమాఅత్ తలమునకలై యున్నది.

సమయము తక్కువున్నందున నేనిప్పుడు నా అసలు అంశమును ప్రస్తావించదలచితిని. గత కొన్ని శతాబ్దములను మనము నిష్పక్షపాతముగా పరిశీలించినచో ఆయా కాలములో జరిగిన యుద్ధములు ధార్మిక యుద్ధములు కావని తెలియును. అవి అధికముగా భౌగోళిక. రాజకీయ కోణములో జరిగిన యుద్ధములు. నేడు ప్రపంచ దేశముల మధ్య నెలకొన్న వివాదములు వాస్తవానికి రాజకీయ, ప్రాంతీయ, ఆర్థిక లాభముల వలన ఏర్పడినవి. ఈ పరిస్థితులను బట్టి వివిధ దేశముల రాజకీయ, ఆర్థిక మార్పులు ఒక అంతర్జాతీయ యుద్ధమునకు దారి తీయవచ్చునని నేను ఆందోళన చెందుచున్నాను. ఈ పరిస్థితుల వలన ధనిక దేశములే కాక పేద దేశములు కూడ ప్రభావితమగుచున్నవి. కనుక మానవజాతిని వినాశనము నుండి రక్షించుటకు సమన్వయముతో సమావేశమై

(1) మల్ఫూజాత్ సంపుటి 1 పుట 326

ప్రయత్నించుట శక్తివంతమైన దేశముల కర్తవ్యము.

అభివృద్ధి చెందిన దేశములు, అభివృద్ధి చెందుచున్న దేశములు అనగా రెండింటిని ప్రభావితము చేయగల చేయుచున్న సత్తా కలిగిన దేశముగా యున్నది ఇంగ్లాండ్. మీరు తలచుకున్నచో నీతి, నిజాయితిగా వ్యవహరించుచు ప్రపంచానికి దిశానిర్దేశం చేయగలరు. కొద్ది కాలము క్రితం వరకు ప్రపంచములోని అనేక దేశములు ముఖ్యంగా ఆసియా ఉపఖండములోని అనేక దేశములను ఇంగ్లాండ్ పాలించి, న్యాయము, మత స్వేచ్ఛ గొప్ప ప్రామాణికమును స్థాపించెను. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇందుకు సాక్షిగా నున్నది. న్యాయము, మత స్వేచ్ఛ అందించి నందుకు ఇంగ్లాండ్ ప్రభుత్వమును అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు చాలా ప్రశంసించిరి. వజ్రోత్సవ సంబరాల సందర్భమున రాణి విక్టోరియా గారికి అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు శుభాకాంక్షలు తెలిపి, ఇస్లాం సందేశమునందించిరి. న్యాయము, నిజాయితిని అనుసరించుటకు ప్రయత్నించి నందుకు అల్లాహ్ తఆలా ఇంగ్లాండ్ ప్రభుత్వానికి మంచి ప్రతిఫలము నొసంగవలెనని కూడ వారు ప్రార్థించిరి. మతపరమైన విషయములలోనే కాక అన్ని విధాలా న్యాయము, నిజాయితి ఇంగ్లాండ్ ప్రభుత్వ గుర్తింపుగా భవిష్యత్తులో కూడ యుండునని మేము నేటికి ఆశించుచున్నాము. గతములో మీరు పాటించిన గొప్ప లక్షణములను మరచిపోరని కూడ మేము ఆశించుచున్నాము.

నేడు ప్రపంచము ఆందోళన, అశాంతిని ఎదుర్కొంటున్నది. పరిమిత స్థాయిలో యుద్ధ వాతావరణము నెలకొని యున్నది. మేము శాంతి స్థాపనకు కృషి చేయుచున్నామని కొన్ని చోట్ల పెద్ద శక్తులు ప్రకటించుచున్నవి. న్యాయము, నిజాయితిని పాటించనిచో ఈ చిన్న చిన్న యుద్ధముల నిప్పురవ్వలు భగ్గుమని మొత్తం ప్రపంచానికి అంటుకునే ప్రమాదమున్నది. కనుక ప్రపంచాన్ని నాశనము కాకుండా రక్షించాలని నేను మీతో సవినయంగా కోరుచున్నాను.

ప్రపంచములో శాంతి స్థాపనకు ఏ ఏ ఇస్లామీయ బోధనలు దోహదపడునో లేదా ఏ ఏ బోధనల ఆధారముగా ప్రపంచములో శాంతి

స్థాపించవచ్చునో నేనిప్పుడు సంక్షిప్తముగా వివరింతును. ఈ బోధనలకు మొదటి సంబోధకులైన ముస్లిములు వీటిని పాటించాలని నేను ప్రార్థించు చున్నాను. వాస్తవముగా ఈ బోధనలను పాటించు బాధ్యత ప్రపంచములోని పెద్ద పెద్ద శక్తులు, ప్రభుత్వములపై కూడ గలదు.

గతములో ఊహించలేనంతగా నేడు ప్రపంచము కుదించుకొని ఒక గ్లోబల్ విలేజ్‌గా మారిపోయినది. మానవులుగా మనము మన కర్తవ్యములను అర్థము చేసుకోవలసిన అవసరము గలదు. ప్రపంచములో శాంతి స్థాపనకు సహకరించే విధముగా మానవ హక్కుల సమస్యలను పరిష్కరించుటకు శ్రద్ధ వహించుచు చిత్తశుద్ధితో ప్రయత్నించవలసిన అవసరము గలదు. న్యాయ సూత్రములను పాటించుచు సంపూర్ణ నిజాయితితో ఈ ప్రయత్నము చేయవలసిన అవసరమున్నదనుటలో సందేహం లేదు. నేటి సమస్యలలో ఒక సమస్య నేరుగా కాకున్నా పరోక్షముగానైనా మతము వలన కూడ ఏర్పడినది. ముస్లిమేతరులైన సైన్యము లేదా అమాయక పౌరులకు నష్టము కలిగించుటకు లేదా హతమార్చుటకు ముస్లిముల కొన్ని పక్షములు మతము పేరున అక్రమ దాడులు లేదా ఆత్మాహుతి దాడులకు పాల్పడుచున్నాయి. ఫలితముగా అమాయక ముస్లిములతో పాటు తుదకు పిల్లలు కూడ అతిక్రూరంగా ప్రాణాలు కోల్పోవుచున్నారు. ఈ క్రూరమైన పనులను ఇస్లాం తీవ్రంగా ఖండించుచున్నది. ముస్లిములలోని కొందరి ఈ భయానక దాడుల వలన ముస్లిమేతర దేశములలో తప్పుడు ప్రభావము ఏర్పడుచున్నది. తద్వారా కొన్ని సమాజములు బహిరంగంగా ఇస్లాంనకు విరుద్ధముగా మాట్లాడు చున్నాయి. కాని కొందరు బహిరంగంగా తెలుపకున్నను మనసులో దురభిప్రాయము కలిగివుందురు. ఈ దుర్భర పరిస్థితి వలన, పలువురు ముస్లిముల పనుల వలన పశ్చిమ దేశములు, ఇతర ముస్లిమేతర దేశముల ప్రజల హృదయములలో అపనమ్మకము ఏర్పడినది. మెరుగైన స్థితి ఏర్పడే బదులు రోజు రోజుకు ముస్లిమేతరుల వ్యవహారము దిగజారుచున్నది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవిత చరిత్ర, ముస్లిముల పవిత్ర గ్రంథమైన ఖుర్‌ఆన్‌పై ఆరోపణలు జరుగుచున్న విషయము ఈ

తప్పుడు ప్రతిస్పందనకు ఒక ఉదాహరణ. కాని పార్టీలకతీతంగా ఇంగ్లాండ్ రాజకీయ నాయకులు, వివేకుల వ్యవహారము ఇతర దేశముల రాజకీయ నాయకుల కంటే భిన్నముగా యున్నది. అందుకే నేను మీకు కృతజ్ఞుడను. ఇటువంటి సున్నితమైన భావాలను గాయపరచినందుకు ద్వేషములు పెరగడం తప్ప మరేమి లభించును? ఇస్లామేతర పనులు చేయుటకు కొందరు ముస్లిములను ఇటువంటి ద్వేషము రెచ్చగొట్టును. వీటి వలన తమ వ్యతిరేకత వ్యక్తపరచటుకు ముస్లిమేతరులకు అవకాశము లభించును. ఈ దాడుల వలన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్ఫూర్తిగా అభిమానించే వారికి, తీవ్రవాదులు కాని వారికి కూడ చాలా దుఃఖము కలుగును. వీరిలో అహ్మదియ్య జమాఅత్ అందరికంటే ముందున్నది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ఆదర్శమును, ఇస్లాం సుందరమైన బోధనలను ప్రపంచానికి అందించుటయే మాకు అతి ముఖ్యమైన పని. ప్రవక్తలందరిని మేము హృదయపూర్వకముగా గౌరవిస్తాము. వీరందరు దైవ సందేశహరులని విశ్వసించెదము. కనుక మేము వారిలోని ఎవరిని కించపరచలేము. కాని మేము మా దయామయుడైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు విరుద్ధముగా నిరాధార, అసత్య నిందలను విన్నప్పుడు మాకు తీవ్రమైన బాధ, దుఃఖము కలుగును.

నేడు ప్రపంచము విభిన్న వర్గములలో చీలిపోతున్నది. తీవ్రవాదము పెరిగిపోతున్నది. ఇంతే కాక ధనము, ఆర్థిక స్థితి క్రమేణ దిగజారిపోతున్నది. అన్ని రకాల ద్వేషములను రూపుమాపి, శాంతి పునాదులను గట్టి పరచవలసిన అవసరము ఎంతైనా గలదు. పరస్పరం అన్ని రకాల భావాలను గౌరవించడంతోనే ఇది సాధ్యమగును. ఈ పనిని న్యాయము, సదుద్దేశముతో చేయని యెడల పరిస్థితులు మరింత క్షీణించును. అనంతరం మన పరిధి దాటి పోవును. పేద, వెనుకబడిన దేశముల ప్రజలు వచ్చి తమ దేశములో నివసించుటకు ఆర్థికంగా బలమైన పశ్చిమ దేశములు అనుమతించుట హర్షించదగ్గ విషయమే. వీరిలో ముస్లిములు కూడ యున్నారు. వీరి మతపరమైన భావాలు, ధార్మిక

ఆచారములను కూడ గౌరవించుట నిజమైన న్యాయమనబడును. ఈ పద్ధతిని అవలంభించి ప్రజలకు మనశ్శాంతి కలిగించవచ్చును. ఒక వ్యక్తి మనశ్శాంతి చెదిరిపోయినప్పుడు సమాజములోని శాంతి కూడ దిగజారునని మనము గుర్తుంచుకోవలెను.

న్యాయ సూత్రములను పాటించుచు న్యాయమునకు ఎటువంటి అవరోధము కలిగించనందుకు నేను ఇంగ్లాండ్ రాజకీయ నాయకులు, చట్టములను రచించువారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని నేనింతకు ముందే తెలిపినాను. పవిత్ర ఖుర్ఆన్ మాకందించిన ఇస్లామీయ బోధన ఇది. ఖుర్ఆన్ ఇట్లు ప్రకటించును. لَآ اِكْرَاهَ فِى الدِّيْنِ (అల్‌బఖరహ్: 257) అనగా ధర్మములో ఎట్టి నిర్బంధము లేదు.

ఆ ఆదేశము ఇస్లాం ఖడ్గ బలముతో వ్యాపించినదను ఆరోపణను ఖండించుటయే కాక విశ్వాసము మానవుడు అతని దేవుని మధ్య గల సంబంధము, ఇందులో ఏ రకంగాను జోక్యం చేసుకోరాదని కూడ ముస్లిములకు సూచించుచున్నది. తమ మతము ప్రకారము జీవించే, ప్రార్థించే అనుమతి ప్రతి మానవునికి గలదు. కాని ధార్మిక కార్యక్రమములు ఇతరులకు నష్టము కలిగించినప్పుడు, దేశ చట్టమునకు విరుద్ధముగా నున్నప్పుడు వారికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టే అధికారము ఆ దేశ అధికారులకు యుండును. ధర్మములో క్రూరమైన పనులు చేయబడు చున్నచో అది ఒక దైవ సందేశహరుడు అందించిన బోధలో భాగము కానే కాదు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరంగా శాంతి స్థాపనకు ఇదొక ప్రాథమిక సూత్రము.

ఒక సమాజము, పక్షము లేదా ప్రభుత్వము మీ ధార్మిక కర్తవ్యములను చెల్లించుటకు అంతరాయము కలిగించినచో రేపు ఆ పరిస్థితులు మీకు అనుకూలంగా మారవచ్చును. అటువంటి వారి గురించి తమ మనసులో ద్వేషము, కపటము వుంచుకోరాదని ఇస్లాం మనకు సూచించును. ప్రతీకార ఆలోచన మీకెన్నడు కలుగకూడదు. నీతి, నిజాయతిని స్థాపించుటయే మీ కర్తవ్యము. పవిత్ర ఖుర్ఆన్ ఇట్లనును.

“ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయము కొరకు ధృఢముగా

నిలువుము. న్యాయము కొరకు సాక్షులై యుండుము. ఒక జాతి పట్ల మీకు యున్న శత్రుత్వము దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక! న్యాయము చేయుము. అది ధర్మమునకు అత్యంత సమీపము. అల్లాహ్‌కు భయపడుము. నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్‌కు విధితమే." (అల్ మాయిదహ్:9)

ఈ బోధన సమాజములో శాంతిని స్థాపించును. తమ శత్రువుని విషయములో కూడ న్యాయమును వీడకుమని బోధించెను. ఈ బోధన ఆచరించబడెను, న్యాయమును అవంలంభించబడెనని ఇస్లాం ఆరంభ చరిత్ర ద్వారా తెలియును. ఇందుకు నేనిక్కడ ఎక్కువ ఉదాహరణలను చెప్పలేను. కాని చరిత్ర ఈ వాస్తవమునకు సాక్షిగా యన్నది. మక్కాను జయించిన తరువాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను తీవ్ర బాధలకు గురిచేసిన వారి నుండి కూడ వారెలాంటి ప్రతీకారము తీసుకోలేదు. వారిని క్షమించుటయే కాక తమ తమ మతమును ఆచరించవచ్చునని అనుమతించిరి. నేడు శుత్రువు పట్ల కూడ న్యాయముగా వ్యవహరించినప్పుడే శాంతి ఏర్పడవచ్చును. ధార్మిక, తీవ్రవాద యుద్ధము లోనే కాక ఇతర యుద్ధములన్నిటిలో ఇలా వ్యవహరించవలెను. ఈ తరహాలో లభించిన శాంతియే శాశ్వతముగా నిలుచును.

గత శతాబ్దములో రెండు ప్రపంచ యుద్ధములు జరిగినవి. వాటికి కారణములు ఏమైనా కావచ్చును. కాని లోతుగా పరిశీలించినచో మొదటి సారి సరియైన రీతిలో న్యాయమును అవలంభించలేదను కారణము అన్నిటికంటే స్పష్టముగా కనిపించును. బాహ్యములో ఆరిపోయిన జ్వాల వలె కనిపించుచున్న అగ్ని మండుకొంటూ వ్యాపించుచు రెండవ సారి ప్రపంచాన్ని ఆవహించుకొనెను.

నేడు కూడ ఆందోళన పెరిగిపోతున్నది. శాంతి స్థాపన కొరకు చేయబడుచున్న యుద్ధములు, ఇతర చర్యలు మరో ప్రపంచ యుద్ధము ఏర్పడుటకు కారణమగుచున్నవి. ఈ పరిస్థితిలో ప్రస్తుత ఆర్థిక, సామాజిక సమస్యలు మరింత క్షీణించుచున్నవి. ప్రపంచములో శాంతి స్థాపించుటకు పవిత్ర ఖుర్‌ఆన్ కొన్ని సువర్ణ సూత్రములు మనకందించెను. అసూయతో

శత్రుత్వము పెరుగుననుటలో సందేహం లేదు. ఈ అసూయ ఒక్కోసారి విశాలత సంకల్పములతో ఏర్పడును. ఒక్కో సారి సహజ వనరులను కొల్లగొట్టుటకు ఏర్పడును. ఒక్కోసారి తమ ఆధిక్యతను ఇతరులపై నిరూపించుకొనుటకు ఏర్పడును. ఈ ఆసూయ, దురాశయే హింసకు దారి తీయును. ప్రజల హక్కులను హరించి తమ ఆధిక్యత నిరూపించుటకు క్రూరమైన పాలకులచే ఇలా జరగువచ్చును లేదా దౌర్జన్యమునకు పాల్పడే సైన్యముల చేతులతో జరగవచ్చును. పీడితుల రోదనల వలన బయటి నుండి సహాయము వచ్చును. దీనికి కారణము ఏమైనప్పటికి క్రూరుడు, పీడితుడు ఇరువురికి సహకరించవలెనని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మాకు సూచించిరి. పీడితునకి సహకరించుట మాకు అర్థమయ్యెను. కాని క్రూరునికి ఎలా సహకరించవచ్చునని అనుచరులు వేడుకొనిరి. అతని చేతులను క్రూరము నుండి నిరోధించి అని వారనిరి. ఎందుకనగా అతడు హింసలో ముందుకెల్లిన కొద్ది అతడు దైవ శిక్షకు అర్హుడగును.[1] కనుక అతనిపై దయతలచి అతన్ని రక్షించుటకు ప్రయత్నించుము. సమాజములోని క్రింది స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఉపయోగపడే సూత్రమిది. దీని గురించి పవిత్ర ఖుర్ఆన్ ఇట్లు బోధించెను. అనవాదము: “విశ్వాసులలోని రెండు వర్గములు పోట్లాడినచో వారి మధ్య సంధి కుదిర్చుము. వాటిలోని ఒకటి రెండవ దానికి విరుద్ధముగా ఎదురు దిరిగినచో అన్యాయము చేయుచున్న దానితో, అది అల్లాహ్ తీర్పు వైపు తిరిగి వచ్చు వరకు కోట్లాడుము. కనుక అది తిరిగి వచ్చినచో ఈ రెండింటి మధ్య న్యాయముతో సంధి కుదిర్చుము. న్యాయము చేయుము. నిశ్చయముగా అల్లాహ్ న్యాయము చేయువారిని ప్రేమించును.” (అల్‌హుజురాత్: 10)

ఒక రకంగా ఈ బోధన ముస్లిముల గురించి గలదు. కాని ఈ సూత్రమును పాటించి ప్రపంచ శాంతికి పునాది వేయవచ్చును. శాంతి స్థాపనకు అన్నిటి కంటే ముఖ్యమైన విషయము న్యాయమని ఆరంభములోనే తెలుపబడెను. న్యాయ సూత్రములను పాటించినను శాంతి స్థాపన

(1) సహీహుల్ బుఖారి కితాబుల్ ఇక్రాహ్ బాబ్ యమీనుర్రజులి లిసాహిబిహి– హదీస్ నం. 6952

ప్రయత్నములు విఫలమైనచో అందరు ఏకమై క్రూరమునకు పాల్పడుచున్న వ్యక్తికి విరుద్ధముగా యుద్ధము చేయగలరు. క్రూరుడు శాంతి స్థాపనకు సిద్ధము కానంత వరకు ఈ యుద్ధము కొనసాగలవెను. కాని క్రూరుడు హింసను వీడినప్పుడు ప్రతీకారమునకు సాకులు వెతకపోవడమే న్యాయమనబడును. వివిధ ఆంక్షలు విధించకుము. క్రూరున్ని అన్ని రకాలుగా గమనించుచు, అతని పరిస్థితులను మెరుగుపరచుటకు కూడ ప్రయత్నించుము. నేడు దురదృష్టవశాత్తు కొన్ని ముస్లిం దేశములతో సహా ప్రపంచ దేశములలో గల ఈ అశాంతిని రూపుమాపుటకు వీటో పావర్ గల దేశములచే ప్రత్యేకంగా న్యాయము చేయబడుచున్నదా? అని గమనించవలెను. సహాయము అవసరమొచ్చినప్పుడు బలమైన దేశములనే ఆశ్రించబడును.

ఇంగ్లాండ్ ప్రభుత్వము ఎల్లప్పుడు న్యాయమును స్థాపించుటకే ప్రాధాన్యతనిచ్చినట్లు మేము సాక్షులుగా యున్నామని ఇంతకు ముందే నేను తెలిపితిని. అందుకే ఈ విషయముల వైపు తమరి దృష్టిని మల్లించుటకు నేను సాహసించుచున్నాను.

ప్రపంచములో శాంతి స్థాపనకు ఇతరుల ధనమును దురాశతో చూడకూడదను మరో సూత్రము మాకు బోధించబడెను. పవిత్ర ఖుర్ఆన్ ఇట్లనును. అనువాదము: "మేము వారిలోని కొన్ని వర్గములకు ప్రపంచ జీవిత అలంకరణగా, వాటితో వారిని మేము ఆకర్షించవలెనని, ప్రసాదించిన తాత్కాలిక సంపత్తి వైపు కళ్లప్పగించి చూడకుము. నీ ప్రభువు ఆహారము చాలా మంచిది. శాశ్వతముగా నుండునది." (తాహా: 132)

ఇతరుల ధనమును దురాశ, ఈర్ష్యతో చూడుట కూడ ప్రపంచములో పెరుగుచున్న ఆందోళనకు ఒక కారణము. ప్రతి ప్రాపంచిక విలాసమును పొందుటకు ఇతరుల కంటే ముందుకెల్లుటకు ప్రయత్నించు ఫలితముగా అంతము కాని ఒక దురాశ, ఈర్ష్య ఏర్పడినది. వ్యక్తిగత స్థాయిలో ఈ పరుగు సమాజములోని శాంతిని నాశనము చేసెను. జాతీయ స్థాయిలో ఈ ఈర్ష్యకు తీసిన పరుగు ఫలితముగా ప్రపంచ శాంతి నాశనమయ్యేను. ఇతరుల ధనమును పొందు కోరిక వాస్తవానికి దురాశ,

ఈర్ష్యను పెంచుననని చరిత్రతో రుజువగటుయే కాక ప్రతి వివేకి ఊహించవచ్చును. ఇదొక నష్టపూరిత వ్యాపారమనుటలో సందేహం లేదు. అందుకే తమ వనరులను గుర్తించి, వాటితో లబ్ధి పొందవలెనని అల్లాహ్ తఆలా సూచించెను. భూమిని జయించుటకు చేయు ప్రయత్నములు వాస్తవానికి ఆయా ప్రాంత ప్రకృతి వనరులతో లబ్ధి పొందుటకే చేయబడుచున్నవి. దేశములతో సంబంధము ఏర్పరచుకొని వర్గములను సృష్టించుట ఆయా ప్రాంతముల ప్రకృత్తి వనరులను పొందుటకే. ప్రభుత్వ సలహాదారులుగా పని చేసిన అనేక రచయితలు దీని గురించి పుస్తకములు వ్రాశారు. ఏ విధముగా కొన్ని దేశములు కొన్ని ఇతర దేశముల వనరులను స్వాధీనము చేసుకొనుటకు ప్రయత్నించినవో పూర్తి వివరములు గలవు. ఈ రచయితల మాటలు ఎంత వరకు నిజమో వారికే తెలుసు లేదా దేవునికే తెలుసు. కాని ఈ స్థితిని చదివిన తరువాత పేద దేశముల విశ్వసనీయుల హృదయములలో కోపము పుట్టును. ఉగ్రవాదము, ఆయుధీకరణ పరుగునకు ఇది కూడ ఒక మూల కారణము. గతము కంటే నేడు ప్రపంచము ఎక్కువ తెలివి తేటలు, విద్యాపరంగా మెరుగైన స్థితిలో యున్నదనే అభిప్రాయము గలదు. తమ తమ విద్యా విభాగములో ఉన్నత స్థితికి చేరిన విద్యావంతులు పేద దేశములలో కూడ యున్నారు. ప్రపంచములోని పరిశోధన కేంద్రములలో గొప్ప వివేకులు పనిలో నిమగ్నమై యున్నారు. ఈ పరిస్థితులలో అందరు సంఘటితమై ఈ తప్పుడు ధోరణిని ముగించుటకు సమాలోచన చేయవలసిన అవసరమున్నది. గతములో శత్రుత్వములు ఏర్పడి భయంకరమైన యుద్ధములకు దారి తీసిన తప్పులను చక్కదిద్దుకోవలెను. దైవ ప్రసాదిత మేధస్సు, శాస్త్రీయ ప్రగతిని మానవజాతి అభివృద్ధి కొరకు వినియోగించవలెను. ఒకరు మరొకరి వనరులను సక్రమ పద్ధతిలో వినియోగించు మార్గము స్పష్టము కావలెను. అల్లాహ్ తఆలా ప్రపంచములోని ప్రతి దేశమునకు ప్రకృతి వనరులు ప్రసాదించెను. ప్రపంచము శాంతి నిలయముగా మారే విధముగా ఆయా వనరులన్నిటిని పూర్తిగా వినియోగించవలెను. వివిధ పంటలు పండించుటకు అల్లాహ్ తఆలా అనేక దేశములకు మంచి

వాతావరణము ప్రసాదించెను. వ్యవసాయములో ఆధునిక టెక్నాలజీని సరియైన ప్రణాళికతో వినియోగించినచో ప్రపంచ ఆర్థిక స్థితి మెరుగు పడేది. భూమండలం నుండి ఆకలి అంతమయ్యేది. ఖనిజ వనరులు గల దేశములకు అభివృద్ధి చెందే అవకాశము లభించవలెను. తగిన ధరలో స్వతంత్ర వ్యాపారము చేయుటకు అవకాశములు లభించవలెను. వివిధ దేశములు పరస్పర వనరులతో లబ్ది పొందవలెను. ఇందుకు సరియైన పద్ధతి ఇదే. ఇదే అల్లాహ్ తఆలాకు ఇష్టమైనది.

ఏ మార్గములను అనుసరించి ప్రజలు దేవుని సన్నిధిని పొందగలరో తెలుపుటకు అల్లాహ్ తఆలా ప్రవక్తలను పంపును. కాని మతము విషయములో సంపూర్ణ స్వతంత్రము గలదని కూడ అల్లాహ్ తఆలా స్పష్టము చేసెను. మా విశ్వాసము ప్రకారము మరణించిన తరువాత ప్రతిఫలము లేదా శిక్ష యుండును. కాని ప్రజలు హింసకు గురైనప్పుడు, న్యాయ సూత్రములను పాటించనప్పుడు అల్లాహ్ తఆలా ఏర్పాటు చేసిన వ్యవస్థ మేరకు ప్రకృతి చట్టముల ద్వారా ఇహలోకములోనే దాని ఫలితములను చూడవచ్చును. ఇటువంటి అన్యాయముపై తీవ్ర స్పందన ప్రజల తరపున కూడ వెలువడును. తదనంతరం ఈ స్పందన అనుకూల ప్రతికూలత గురించి ఎలాంటి నమ్మకముండదు. పేద దేశములకు తగిన స్థాయి కల్పించుటయే ప్రపంచమును జయించు సరియైన పద్ధతి.

రుణ సంక్షోభము అనగా (credit crunch) అనబడు ఆర్థిక సంక్షోభము నేడు పెద్ద సమస్యగా మరినది. దీని గురించి ముందుకు వచ్చిన యదార్థములు విచిత్రముగా ఒకే విషయమును సూచించుచున్నవి. ఈ పరంపరలో వడ్డీని నిషేధించి పవిత్ర ఖుర్ఆన్ మనకు మార్గదర్శనము చేసెను. ఎందుకనగా ఇది సంసార, జాతీయ, ప్రపంచ శాంతిని నాశనము చేయునట్టి శాపము. వడ్డీ వ్యాపారున్ని షైతాన్ ఒక రోజు పిచ్చివానిగా చేయునని మమ్ములను హెచ్చరించబడెను. ఇటువంటి పరిస్థితి నుండి దూరముండవలెనని ఇందులో ముస్లిములకు హెచ్చరిక గలదు. వడ్డీ లావాదేవీలను ముగించుకొనుమని ఆదేశించెను. ఎందుకనగా మీరు వడ్డీ ద్వారా పొందుచున్న రూపాయలు మీ ధనము పెరుగుటకు కారణము

కాలేవు. కాని బాహ్యారూపంలో పెరిగినట్లు కనిపించును. కాని దీని నిజమైన ప్రభావములు ఏర్పడే ఒక రోజు తప్పక వచ్చును. వడ్డీ వ్యాపారమును పవిత్ర ఖుర్ఆన్ మాకు అనుమతించలేదు. మీరిలా చేసినచో అల్లాహ్ తఆలాతో యుద్ధము చేసినట్లే అగునని ఈ విషయములో మరింత హెచ్చరించబడెను. ప్రస్తుత ఆర్థిక సంక్షోభముతో ఈ వాస్తవము స్పష్టమై పోవును. మొదట్లో ప్రజలు ఆస్తులు కొనుగోలు చేయుటకు అప్పులు తీసుకునేవారు. కాని దానిని వశపరచుకోక ముందే రుణగ్రహీతులు మరణించేవారు. కానిప్పుడు ప్రభుత్వములు అప్పులలో కూరుకుపోయినవి. పిచ్చి పట్టినట్లు కనిపించును. పెద్ద పెద్ద కారాగారములు శితిలమై పోయినవి. కొన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మూసుకున్నవి లేదా వాటికి ఆర్థిక సహాయమందించబడెను. ఈ పరిస్థితి ధనిక పేద దేశములకు సమానంగా మారినది. ఈ సంక్షోభము గురించి మీకు నా కంటే ఎక్కువ తెలుసు. బ్యాంకులలో యున్న ప్రజల డబ్బు నాశనమైనది. వారికెలా నమ్మకము కలిగించవచ్చునో ప్రభుత్వములే గ్రహించవలెను. కాని నేడు ప్రపచంములోని అధిక దేశములలో కుటుంబ, వ్యాపారపరంగా ప్రజల, ప్రభుత్వ పాలకుల మనశ్శాంతి పూర్తిగా కనుమరుగైనది.

మనము గతములో హెచ్చరించబడిన సూత్రపాయ ఫలితము వైపు ప్రపంచము పరుగెత్తుచున్నదని ఆలోచించుట తప్ప మరో మార్గము మిగిలి యున్నదా? ఈ పరిస్థితులు ఎటు దారి తీయునో అల్లాహ్ తఆలాయే బాగుగా ఎరుగును. శాంతి వైపు పరుగెత్తుమని అల్లాహ్ తఆలా మనకు సూచించెను. స్పష్టమైన వ్యాపారము చేయుచు వనరులను సక్రమ పద్ధతి, న్యాయబద్ధంగా వినియోగించినప్పుడే ఇది రక్షణ కల్పించును.

నిజమైన ప్రపంచ శాంతి దేవున్ని ఆశ్రయించినప్పుడు లభించునని ఇస్లామీయ బోధనల కొన్ని సూత్రములను గుర్తుచేయుచు ఈ ప్రసంగమును ముగించుచున్నాను. ఈ విషయమును అర్థము చేసుకొను భాగ్యము మొత్తం ప్రపంచానికి లభించుగాక! అప్పుడే ప్రజలు పరస్పర హక్కులు చెల్లించ గలరు. ఇక్కడికి విచ్చేసి నా విన్నపములను విన్న మీరందరికి చివరలో మరోసారి కృతజ్ఞతలు తెలుపుచున్నాను.




# మాతృ దేశాభిమానము గురించి
# ఇస్లామీయ బోధనలు

---

మిల్ట్రీ హెడ్ క్వార్టర్స్

కోబెల్స్ జర్మనీ క్రీ॥ శ॥ 2012





Brigadier General Alois Bach of
the German Federal Army
with Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba]




Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] addressing
the German Federal Army





1.



2.



3.



4.

1. Colonel Ulrich, 2. Brigadier General Bach, 3. Colonel Trautvetter, and 4. Colonel I.G. Janke, meeting Ḥaḍrat Mirza Masroor Ahmad, Khalīfatul-Masīḥ V[aba]



# మాతృ దేశము పట్ల ప్రేమ గురించి ఇస్లామీయ బోధనలు

బిస్మిల్లాహిర్-రహమానిర్-రహీంమ్ – అల్లాహ్ పేరున అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు.

అస్సలాము అలైకుమ్ వా రహ్మతుల్లాహి వ బరకాతుహు – మీ అందరిపై శాంతి మరియు అల్లాహ్ ఆశీర్వాదములు ఉండుగాక.

నేను అన్నింటి కంటే ముందుగా, నన్ను మీ ప్రధాన కార్యస్థానానికి ఆహ్వానించి మీతో కొన్ని మాటలు ముచ్చటించేందుకు అవకాశం కల్పించిన మీరందరికీ ధన్యవాదాలు తెలియజేయడానికి ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలనుకుంటున్నాను. అహమదీయ ముస్లిమ్ సమాజము యొక్క అధిపతిగా, నేను ఇస్లామ్ బోధనల గురించి మాట్లాడాలను కుంటున్నాను. అయినప్పటికీ, ఇది ఎంత విస్తృతమైన అంశమంటే, దీని గురించి కేవలం ఒక వేడుకలోనో లేదా ఒక తక్కువ వ్యవధిలోనో పూర్తిగా మాట్లాడడం అసాధ్యమైన పని. కాబట్టి, ఇస్లామ్ యొక్క ఒక అంశముపై దృష్టి ఉంచి దాని గురించే మీతో మాట్లాడడానికై నాకు నేను పరిమితి విధించుకోవడం అవసరమని భావిస్తున్నాను.

ఇస్లామ్ యొక్క ధృక్కోణము గురించిన సుదీర్ఘ ఆలోచనలో, ఇక్కడ జర్మనీలో మన సమాజము యొక్క జాతీయ అధ్యక్షుడు అబ్దుల్లా వాగిషాసర్ నుండి నేనందుకొన్న విన్నపాన్ని నేను ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. అందులో ఆయన నన్ను, ఒక స్వదేశముపై ప్రేమ మరియు రాజభక్తి విషయంగా ఇస్లామ్ యొక్క బోధనల గురించి మాట్లాడవలసిందిగా నన్ను కోరారు.

నేను నిర్ణయాన్ని తీసుకోవడంలో ఇది నాకుసహాయం చేసింది. అందువల్ల, నేను ఇప్పుడు ఈ విషయంగా ఇస్లామ్ యొక్క బోధనలలోని కొన్ని అంశాల గురించి క్లుప్తంగా మాట్లాడతాను.

'ఒకరి దేశం పట్ల రాజభక్తి మరియు ప్రేమ' అనే మాటలు మాట్లాడడానికీ లేదా వినడానికీ చాలా సులువుగా ఉంటాయి. అయినప్పటికీ, వాస్తవానికి ఈ కొన్ని మాటలు ఎంతో విస్తృతమైన, అందమైన మరియు బాగా లోతైన ఎన్నో అర్థాలనిస్తాయి. నిజంగా, ఈ మాటలను పూర్తిగా అర్థం చేసుకొని, తదనుగుణమైన అవసరాలకు తగ్గట్టు నడచుకోవడం వాస్తవానికి చాలా

కష్టమైన పని. ఏది ఏమైనప్పటికీ, అందుబాటులో ఉన్న ఈ స్వల్ప సమయములోనే, ఒకరి దేశం పట్ల రాజభక్తి మరియు ప్రేమ గురించి ఇస్లామ్ సిద్ధాంతాన్ని వివరించడానికి నేను ప్రయత్నిస్తాను.

మొట్టమొదటగా మరియు అతి ముఖ్యంగా, ఒక వ్యక్తి మాటలు లేదా చేతలు ఏ విధంగానూ ఎప్పుడూ ద్వంద్వ ప్రమాణాలను లేదా ఊహాత్మకతను కనబరచకూడదనేది ఇస్లామ్ యొక్క ప్రాథమిక సూత్రము. నిజమైన రాజభక్తి, విశ్వసనీయత మరియు సమగ్రతల మీద నిర్మించబడే సంబంధాన్ని కోరుతుంది. ఒక వ్యక్తి పైకి ఏమి చెబుతూ ప్రదర్శిస్తాడో దానిమీదే నిలబడి ఉండాలనేది దానికి అవసరం. జాతీయత విషయానికి వస్తే, ఈ సూత్రాలు అత్యంత ప్రాధాన్యమైనవి.

కాబట్టి, ఏ దేశ పౌరుడికయినా, తన దేశము పట్ల నిజమైన రాజభక్తి మరియు విశ్వసనీయతతో ఒక నిష్కళంకమైన సంబంధాన్ని ఏర్పరచుకోవడం చాలా అవసరం. తాను పుట్టుకతో ఆ దేశ పౌరుడైనా, లేదా వలస వచ్చి లేదా మరే రూపములోనైనా ఆ తర్వాత ఆ దేశ పౌరసత్వాన్ని పొందియున్నా దీనికి నిమిత్తము లేదు. రాజభక్తి అనేది ఒక గొప్ప లక్షణము. ఎవరైతే ఈ ఉత్తమ లక్షణాన్ని అత్యున్నత స్థాయిలో అత్యుత్తమ ప్రమాణాలతో ప్రదర్శిస్తారో వారు ఆ దేవుడి యొక్క ప్రవక్తలు అవుతారు.

ఏ విషయాలైనా సరే, ఏది ఏమైనా గానీ, వాటిని అమలుపరచడానికై ఆయన ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని మాత్రమే కృషి చేసేలాగా దేవుడితో వారికి గల ప్రేమ మరియు అనుబంధము చాలా పటిష్టముగా ఉండేది. ఇది దేవుడి పట్ల వారి నిబద్ధతను మరియు వారి భక్తి యొక్క కచ్చితమైన ప్రమాణాలనూ కనబరచేలా చేసింది. కాబట్టి,వారి భక్తి ప్రపత్తుల ప్రమాణాలను మనం ఆదర్శంగా మరియు నమూనాగా తీసుకోవాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ, ముందడుగు వేయడానికి ముందుగా,'రాజభక్తి' అంటే ఏమిటో పూర్తిగా అర్థం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఇస్లామ్ యొక్క బోధనల ప్రకారము, ప్రతిస్థాయిలోనూ కష్టనష్టాలతో సంబంధం లేకుండా అన్ని రకాల పరిస్థితుల్లోనూ ఒక వ్యక్తి యొక్క ప్రతిజ్ఞ మరియు నిర్ణయాలకు సంబంధించిన నిస్సందేహమైన సాఫల్యతయే 'రాజభక్తి' కికచ్చితమైన నిర్వచనము మరియు వాస్తవమైన అర్థము. ఇది విశ్వస నీయతకు సంబంధించి ఇస్లామ్ ఆశిస్తోన్న నిజమైన ప్రామాణికత. వారు చేసిన పనులు అన్నింటికీ వారే దేవుడికి జవాబుదారీ వహించాల్సి యుంటుంది కాబట్టి, తమ ప్రతిజ్ఞలు మరియు ఒప్పందాలను నెరవేర్చి

తీరాలని పవిత్ర ఖురాన్ లో వివిధ సందర్భాల్లో, అల్లాహ్ ముస్లిలకు సూచించాడు. దేవుడితో చేసుకొన్నవాటితో సహా అన్ని ఒప్పందాలనూ మరియు ఇతర ప్రతిజ్ఞలనూ వాటి వాటి ప్రాధాన్యతా తీవ్రతను బట్టి నెరవేర్చాల్సి ఉంటుందని ముస్లిములకు ఆయన సూచించాడు.

ఈ సందర్భంగా,దేవుడు మరియు అతని మతము తమకు అత్యంత ప్రాధాన్యతాంశాలనీ,అందువల్ల దేవుడి పట్ల భక్తికి తమ ప్రతిజ్ఞ మొదటి ప్రాధాన్యంగా ఉంటుందనీ, మరియు దేవుడి పట్ల తమ ఒప్పందము తాము విలువనిచ్చే అన్నింటిపైనా మరియు తాము నెరవేర్చే భవిష్యాంశాల మీదా ఉంటుందనీ కాబట్టి దేవుడు తమకే చెందుతాడని ముస్లిములు భావిస్తారనే విషయంగా ప్రజల మనసుల్లో ఒక ప్రశ్న ఉదయించవచ్చు. కావున,తన దేశము పట్ల ఒకముస్లిమ్ యొక్కరాజభక్తిమరియు అక్కడి చట్టాలను గౌరవించడంపై అతని ప్రతిజ్ఞ అతనికి ద్వితీయ ప్రాధాన్యత మాత్రమే అవుతుందనే నమ్మకం ఉత్పన్నం కావచ్చు. అందువల్ల, కొన్ని సందర్భాల్లో దేశం పట్ల తన ప్రతిజ్ఞను త్యాగం చేసేందుకు అతడు సిద్ధపడవచ్చు.

ఈ ప్రశ్నకు జవాబునివ్వాలంటే, "దేశము పట్ల ఒక వ్యక్తికి ఉన్న ప్రేమ అతని విశ్వాసములో ఒక భాగం" అని పవిత్ర ప్రవక్త మొహమ్మదు (అతడిపై శాంతి ఉండుగాక) తనకు తానుగా బోధించిన విషయాన్ని మొదటగా మీకందరికీ తెలియజేయాలనుకుంటున్నాను. కావున, నిజాయితీ కలిగిన దేశభక్తి ఇస్లామ్ లో ఒక అవసరమైన అంశము. దేవుడిని మరియు ఇస్లామ్ ను నిజంగా ప్రేమించే వాడు తన దేశమును కూడా ప్రేమించాల్సి ఉంటుంది. ఇది చాలా సుస్పష్టము, కాబట్టి, దేవుడి పట్ల మరియు దేశము పట్ల ఒక వ్యక్తి కనబరచే ప్రేమల మధ్య తేడా ఉండదనే విషయములో ఎటువంటి వివాదమూ ఉండాల్సిన అవసరం లేదు.

దేశముపై ఒక వ్యక్తి యొక్క ప్రేమను ఇస్లామ్ లో ఒక భాగంగా చేయబడినందువల్ల, తాను ఎంచుకొన్న దేశము పట్ల అత్యున్నత ప్రమాణాలతో కూడిన రాజభక్తిని ప్రదర్శించడానికి ఒకముస్లిమ్ తప్పనిసరిగా కృషి చేయాలనేది సుస్పష్టం. ఎందుకంటే,దేవుడిని చేరుకోవడానికి మరియు అతడికి దగ్గర కావడానికి అదే మార్గము కాబట్టి. కనుక, దేవుడికి కట్టుబడి ఉండే ఒక నిజమైన ముస్లిమ్ కు, తన దేశము పట్ల అతను చూపే ప్రేమ మరియు విశ్వసనీయతలు, దేవుడి పట్ల అతని ప్రేమకు ప్రతిబంధకం లేదా అవరోధం కావడం అనేది అసాధ్యము. దురదృష్టవశాత్తూ, కొన్ని దేశాలలో మతపరమైన హక్కులను కాలరాయడాన్ని లేదా పూర్తిగా తిరస్కరించడాన్ని

మనం గమనిస్తున్నాము.కాబట్టి, రాజ్య దురహంకారులైన ఆ వ్యక్తులు తమ జాతి మరియు దేశము పట్ల నయినా ప్రేమ మరియు విశ్వసనీయతను కలిగియుంటున్నారా అనే మరో ప్రశ్న కూడా ఉదయించవచ్చు. మన సమాజమునకు వ్యతిరేకంగా ప్రభుత్వము పరిపాలిస్తున్న పాకిస్థాన్ లో ఇటువంటి పరిస్థితులు నెలకొనియున్నట్లుగా నేనుతీవ్రమైన విషాదముతో తెలియజేసుకొంటున్నాను.

ఈఅహమదీయ వ్యతిరేక చట్టాలు బలవంతంగా ప్రవేశపెట్టబడ్డాయి. అందువల్ల పాకిస్థాన్ లో, చట్టరీత్యా అహమదీ ముస్లిములందరూ 'ముస్లిమేతరులు'గా అధికారికంగా పేర్కొనబడ్డారు. కాబట్టి వారు తమకు తాము 'ముస్లిమ్'గా చెప్పుకోవడం నిషేధించబడింది. పాకిస్థాన్ లోని అహమదీలు ముస్లిములు చేసే విధంగా ప్రార్థన చేయడం లేదా ఏదేని ఇస్లామిక్ ఆచారాన్ని పాటించడం లేదా ఒక ముస్లిమ్గా గుర్తించబడేట్లుగా సంప్రదాయాన్ని పాటించడం కూడా నిషేధించబడింది. అలా, పాకిస్థాన్ లోని ప్రభుత్వమే మన సమాజము యొక్క సభ్యులకు ప్రార్థించే ప్రాథమిక మానవహక్కుకు కూడా భంగం కలిగించింది.

ఈ వ్యవహారాల స్థితిని మనసుల్లోనే భరిస్తూ,అహమదీముస్లిములుఆ దేశ చట్టాలను ఎలా పాటించ గలుగుతున్నారు అని ఆశ్చర్యపోవడం చాలా సహజమే. వారు తమ దేశము పట్ల రాజభక్తిని ప్రదర్శించడం ఎలా కొనసాగిస్తున్నారు? చట్టము, మరియు దేశము పట్ల విశ్వసనీయత అనే రెండూ వేర్వేరు సమస్యలుగా మారినటువంటి విపరీతకర పరిస్థితులు ఎక్కడ నెలకొని ఉన్నాయోఅనే విషయాన్ని నేను స్పష్టం చేయ దలచుకొన్నాను. అహమదీముస్లిములమైన మేము, మతమనేది ప్రతియొక్కరికీ తమకు తాముగా నిర్ధారించుకోదగిన వ్యక్తిగతమైన అంశమనీ, నమ్మకాల విషయములో ఎటువంటి ఆంక్షలూ ఉండకూడదని విశ్వసిస్తాము.

కావున, ఈహక్కులో చట్టాలు జోక్యం చేసుకొన్నట్లయితేనిస్సందేహంగా అది మహా క్రూరమైన మరియు హింసాత్మక చర్య అవుతుంది.నిజంగా, అనేక కాలాలనుండీ జరుగుతున్న అటువంటిప్రభుత్వామోదిత హింసాత్మక చర్యను విస్తృతమైన రీతిలో ఖండించడం జరుగుతోంది.

మనం ఒకసారి యూరప్ చరిత్రను గనక చూసినట్లయితే, ఈ ఖండంలోని ప్రజలు మతపరమైన హింసకు గురి అయిన బాధితులుగా గమనిస్తాము. దాని ఫలితంగా, అనేక వేలమంది ప్రజలు ఒక దేశము నుండి మరో దేశానికి వలస వెళ్ళాల్సి వచ్చింది. విశాల భావాలు గల చరిత్రకారులు, ప్రభుత్వాలు

మరియు ప్రజలు దీనిని హింసాత్మకచర్య మరియు అత్యంత క్రూరమైన చర్యగా అభివర్ణించారు. అటువంటి పరిస్థితుల్లో, పరిమితులు దాటి, నమ్మశక్యం కాని రీతిలో హింసాత్మక చర్యలు పెచ్చరిల్లినప్పుడు, ఒక వ్యక్తి తన మతాచారాలను ప్రశాంతముగా నిర్వహించుకోగల పట్టణానికి గానీ లేదా దేశానికి గానీ వలస వెళ్ళవచ్చునని ఇస్లామ్ చెబుతోంది. ఏది ఏమైనా, ఈ మార్గదర్శనంతో పాటుగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక వ్యక్తి, చట్టాన్ని తన చేతుల్లోనికి తీసుకో కూడదని మరియు తన దేశానికి వ్యతిరేకంగా ఏ పథకాలు, ఉద్యమాల్లో పాల్గొనకూడదని కూడాఇస్లామ్ బోధిస్తోంది.ఇది ఇస్లామ్ ప్రసాదించిన సుస్పష్టమైన మరియు నిర్వివాదమైన ఆదేశము.

విపరీతమైన దురాగతానికి గురవుతున్నప్పటికీ, మిలియన్ల కొద్దీ అహమదీలు పాకిస్థాన్ లోనే జీవనం కొనసాగిస్తున్నారు.తమ జీవనం లోని అన్ని అంశాల్లోనూ అటువంటి స్థిరమైన వివక్షత మరియు క్రూరత్వానికి గురవుతూనే, వారు తమ దేశం పట్ల నిజమైన సంపూర్ణమైన రాజభక్తినీ మరియు సంబంధ బాంధవ్యాలనూ కొనసాగిస్తూనే ఉన్నారు. వారు ఏ పనిలో ఉన్నా, లేదా వారు దేని మీద ఆధారపడి ఉన్నా, దేశ పురోగతికి మరియు విజయానికి సహకరించే ప్రయత్నంలో వారు నిరంతరంగా నిమగ్నమై ఉన్నారు. అహమదీలు పాకిస్థాన్ కు విధేయులై ఉండడం లేదని దశాబ్దాలుగా అహమదీయ వ్యతిరేకులు ఆరోపించే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అయితే, వారు ఎప్పుడూ తగిన సాక్ష్యాధారాలతో వారి ఆరోపణలను నిరూపించలేక పోయారు. పైగా, పాకిస్థాన్ కొరకు ఏదైనా త్యాగం చేయాల్సిన అవసరం వస్తే, తమ దేశము కొరకు ఎటువంటి త్యాగాన్ని చేయడానికైనా ఎల్లప్పుడూ నిరంతరంగా ముందుండి సిద్ధముగా నిలిచి త్యాగాలు చేసింది అహమదీ ముస్లిములేఅనేది అక్షర సత్యం.

చట్టము వారిని లక్ష్యంగా చేసుకొని బాధించినప్పటికీ,ఇతరులు అందరికంటే ఆ రాజ్యచట్టాలకు కట్టుబడి వాటిని పాటించింది మాత్రం అహమదీముస్లిములే. ఎందుకంటే వారు ఇస్లామ్ ను గౌరవించి నిబద్ధతతో అనుసరించే నిజమైనముస్లిములు. దేశముపట్ల విధేయతకు సంబంధించి, ప్రజలు, సభ్యతకాని, వాంచనీయం కాని మరియు ఏ విధమైన తిరుగుబాటుకు అయినా దూరంగా ఉండాలనేది పవిత్ర ఖురాన్ చే ఇవ్వబడిన మరో బోధన. పరిణామాలు తీవ్ర పర్యవసానాలకు దారితీసే పరాకాష్ట అంశం పట్ల దృష్టి కేంద్రీకరించడమే గాక, అన్ని రకాల చిన్న చిన్న సమస్యల గురించి మరియు ప్రమాదముతో నిండిన దారి వైపుకు మానవజాతిని నడిపేందుకు ఇవి

మెట్లుగా పని చేస్తున్నాయని మనల్ని హెచ్చరిస్తుండడంఇస్లామ్ యొక్క సుందరమైన మరియు విశిష్టమైన అంశము. ఆవిధంగా,ఇస్లామ్ యొక్క మార్గదర్శనాన్ని గనక పాటించినట్లయితే, ఏ సమస్యనయినా పరిస్థితులు చేయిదాటిపోకుండా, సులువుగా, త్వరితంగా పరిష్కరించుకోవచ్చు.

ఉదాహరణకు, దేశానికి దారుణంగా హాని చేయగల సమస్య వ్యక్తుల యొక్క ఆర్థిక సంపాదనా కాంక్ష. తరచుగా, తమ అదుపులేని వస్తువాంచల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా కొట్టుమిట్టాడే ప్రజల కోరికలు ఆఖరుకు అవిధేయతా చర్యలకు దారి తీస్తుంటాయి. అలా, అటువంటి విషయాలు చివరికి ఒక వ్యక్తి దేశానికి వ్యతిరేకంగా ద్రోహానికి పాల్పడేందుకు కారణం కావచ్చు. నేను కొంత వివరిస్తాను. అరేబియా దేశాల్లో, తమ దేశాలకు హాని కలిగించే చర్యలకు పాల్పడేవారి గురించి వివరించేందుకు బాఘూ అనే పదాన్ని ఉపయోగిస్తారు. తప్పుడు చర్యలకు పాల్పడే వారికీ లేదా ఇతరులకు హాని కలిగించేవారికీ ఇది వర్తిస్తుంది. అవినీతికి పాల్పడే వారికి, తద్వారా చట్ట వ్యతిరేక లేదా అన్యాయరీతిలో వస్తు ఆక్రమణకు పాల్పడే వారికి కూడా ఇది వర్తిస్తుంది.

తమ అన్ని పరిమితులను దాటి, హాని మరియు నష్టాన్ని కలిగిస్తూ హద్దుమీరే వారికి ఇది వర్తిస్తుంది. ఈ మార్గాలలో ప్రవర్తించేవారిని విశ్వసనీయతతో ప్రవర్తించే వారిగా ఆశించలేమనిఇస్లామ్ బోధిస్తుంది. ఎందుకంటే దేశ విధేయత అత్యున్నత నైతిక విలువలతో కూడి ఉంటుంది.

ఉన్నతనైతిక విలువలు లేకుండాదేశముపట్ల విధేయత, మరియు దేశముపట్ల విధేయత లేకుండా ఉన్నత నైతిక విలువలు మనుగడ సాగించజాలవు. ఉన్నత నైతిక ప్రమాణాల పట్ల విభిన్న వ్యక్తులకు విభిన్న అభిప్రాయాలుండవచ్చనేది వాస్తవం అయినప్పటికీ, ఇస్లామ్ మతం దేవుడికి తృప్తి కలిగే విధంగా సమస్యలను ఏకంగా పరిష్కరిస్తుంది.ఆ విధంగా, ముస్లిములుఎల్లప్పుడూ దేవుడికి ఇష్టమైన రీతిలో నడచుకోవాల్సి ఉంటుంది. క్లుప్తంగా చెప్పాలంటే, ఇస్లామిక్ బోధనల ప్రకారము, దేశముపట్ల లేదా ప్రభుత్వము పట్ల అన్ని విధాల ద్రోహము లేదా తిరుగుబాటులన్నింటినీ దేవుడు నిషేధించాడు. రాజ్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు లేదా ద్రోహ పూరిత చర్య ఆ జాతి యొక్క శాంతి మరియు రక్షణకు విఘాతం కలిగించడమే ఇందుకు ప్రధాన కారణం.

నిజానికి, ఎక్కడైతే అంతర్గతంగా తిరుగుబాటు లేదా వ్యతిరేకత ఉంటుందో, అక్కడ అది బాహ్య వ్యతిరేకతా పవనాలకు తోడ్పడి, అంతర్గత వైరుధ్యాలను

అవకాశంగా తీసుకొనేలా బయటి శక్తులను ప్రోత్సహిస్తుంది. కనుక, మీ దేశముపట్ల మీ రాజద్రోహము యొక్క పర్యవసానాలు చాలా తీవ్రముగా ఉండవచ్చు. కాబట్టి, ఒక జాతికి హాని కలిగించేది ఏదైనా, నేను వివరించిన 'బాఘా' అనే పదములో చేర్చబడి ఉంటుంది. దీనినంతటినీ దృష్టిలో ఉంచుకొని, ఒక వ్యక్తి యొక్క దేశము పట్ల రాజభక్తికి ఆ వ్యక్తి ఓర్పును, నైతికతను మరియు ఆ దేశపు చట్టాలను పాటించు గౌరవాన్ని ప్రదర్శించ వలసి ఉంటుంది.

మామూలుగా చెప్పాలంటే, ఈ ఆధునిక యుగంలో, అనేక ప్రభుత్వాలు ప్రజాస్వామ్య బద్ధంగా నడుస్తున్నాయి. కాబట్టి, ఒక వ్యక్తి లేదా సమూహము ప్రభుత్వాన్ని మార్చాలని అనుకుంటే, దానిని వారు ప్రజాస్వామిక ప్రక్రియ ద్వారా చేయవలసి ఉంటుంది.వారు తమంతట తాము బ్యాలట్ పెట్టెల వద్ద వోటింగ్ ద్వారా తమ స్వరాన్ని వినిపించాల్సి ఉంటుంది. వ్యక్తిగత ప్రాధాన్యాలు లేదా వ్యక్తిగత ఆసక్తుల ప్రకారము వోట్లు వేయరాదు. అయితే, వాస్తవానికి, ఒక వ్యక్తి, తన వోటును తన దేశము పట్ల విశ్వసనీయత, విధేయత మరియు ప్రేమతో వినియోగించుకోవాలని ఇస్లామ్ బోధిస్తుంది. ఒక వ్యక్తి తన వోటును దేశ సంక్షేమమును తన మనసులో ఉంచుకొని వినియోగించుకోవాలి. కాబట్టి, ఓటు వేయునప్పుడు ఒక వ్యక్తి ఒక అభ్యర్థి లేదా పార్టీ ఇవ్వజూపే తన స్వంత వ్యక్తిగత ప్రయోజనాల గురించి చూడరాదు. అందుకు బదులుగా, ఏ అభ్యర్థి లేదా ఏ పార్టీ దేశము యొక్క సమగ్ర పురోభివృద్ధికి దోహదపడతారోనని ఆ వ్యక్తి తులనాత్మక రీతిలో ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలి.

ప్రభుత్వానికి అవసరమైనది ముఖ్యంగా అత్యంత విశ్వసనీయత. కావున, ఓటర్లు, నిజాయితీగా పరిపాలిస్తారని విశ్వసించే పార్టీకి మరియు అందుకు అత్యుత్తమ అర్హత పొందే పార్టీకి ప్రభుత్వాన్ని అప్పగించాల్సిఉంటుంది. ఇదే నిజమైన ఇస్లామ్, మరియు ఇదే నిజమైన రాజభక్తి అవుతుంది.

నిజంగా, పవిత్ర ఖురాన్ యొక్క అధ్యాయము 4, వచనము 59లో, అర్హత ఉన్నవ్యక్తులకే నమ్మకాలను అప్పగించాలని మరియు ప్రజల మధ్య తీర్పులను ఇచ్చేటప్పుడు న్యాయము మరియు నిజాయితీతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అల్లాహ్ ఆదేశించి యున్నాడు. కావున, ఒక వ్యక్తి దేశము పట్ల రాజభక్తికి, నిజంగా అర్హత గలిగిన వారికి మాత్రమే ప్రభుత్వాధికారమును అప్పగించడమనేది తప్పనిసరి. అందువల్ల, ఆ జాతి ప్రపంచదేశాల అగ్రభాగాన నిలిచి పురోగమనదిశగా అడుగులు వేస్తుంది.

ప్రపంచములోని అనేక భాగాలలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సమ్మెలు మరియు నిరసనల్లో పాల్గొంటూ ఉండడాన్ని మనం చూస్తున్నాము. పైగా, కొన్ని మూడో ప్రపంచ దేశాల్లో నిరసనకారులు ప్రభుత్వ ఆధీనములోని ఆస్తులను లేదా పౌరుల స్వంత ఆస్తులను విధ్వంసము లేదా నాశనం చేయడం జరుగుతోంది. దేశము మీది ప్రేమతోనే అలా చేస్తున్నామని వారు చెబుతున్నప్పటికీ, అటువంటి చర్యలు వారికి దేశం పట్ల ప్రేమ లేదా రాజభక్తిఉందని చెప్పడానికి ఏ విధంగానూ తోడ్పడవు. శాంతియుతంగా అటువంటి సమ్మెలు లేదా నిరసనలు జరుపుతున్న చోట్ల కూడా నేరపూరిత చర్యలు, విధ్వంసము లేదా హింస లేకపోయినప్పటికీ, అవి వ్యతిరేక ప్రభావాన్ని చూపిస్తాయని గుర్తు పెట్టుకోవాలి. ఎందుకంటే, శాంతియుత నిరసనలు కూడా ఒక దేశము యొక్క ఆర్థిక స్థితిపై తరచుగా మిలియన్ల కొద్దీ నష్టాన్ని చూపుతాయి.ఎటువంటి పరిస్థితుల్లోనూ అట్టి ప్రవర్తనను ఒక దేశము పట్ల రాజభక్తికి ఉదాహరణగా పరిగణించకూడదు. అన్ని సందర్భాల్లోనూ మనం అల్లాహ్ కు, ప్రవక్తలకు మరియు దేశ పరిపాలకులకూ విధేయులుగా నిలిచి ఉండాలనేది అహమదీయ ముస్లిమ్ జమాత్ వ్యవస్థాపకుడు బోధించిన బంగారు సూత్రము.

పవిత్ర ఖురాన్ లో ఇవ్వబడినది కూడా ఇదే బోధన. కాబట్టి, సమ్మెలకు లేదా నిరసనలకు అనుమతించిన దేశములో కూడా, వారు దేశానికి గానీ లేదా ఆర్థికస్థితికి గానీ ఎటువంటి నష్టమూ కలిగించకుండా ఆయా కార్యక్రమాలను నిర్వహించుకోవాలి.

తరచుగా ఉత్పన్నమవుతున్న మరో ప్రశ్న ఏమిటంటే,పాశ్చాత్యదేశాల యొక్క సైన్యవిభాగాలలోముస్లిములుచేరవచ్చునా, ఒకవేళ చేరడానికి అనుమతినిస్తే ముస్లిమ్ దేశాలపై ఆ దేశాలు జరిపే దాడుల్లో వీరు పాల్గొనవచ్చునా? అనేది. ఏ వ్యక్తి కూడా క్రూరత్వ చర్యలకు సహకరించరాదు అనేదిగమనించాల్సిన ఒక ముఖ్య ఇస్లామ్సూత్రము. ఈ ముఖ్య ఆదేశము ఎల్లప్పుడూ ఏ ముస్లిము మదిలో నైనా తప్పకుండా ముందు భాగాన ఉండి తీరవలసినది. ఒక ముస్లిమ్ దేశము ఒక క్రూరమైన విధానములోనూ మరియు అన్యాయమైన రీతిలో ప్రవర్తిస్తూ ద్వేషముతో మొదటి అడుగు వేసినందుకు గాను అది దాడికి గురైనచో, అటువంటి పరిస్థితుల్లో అణచివేసేవారి చేతులను ఆపవలసిందిగా ఖురాన్ముస్లిమ్ ప్రభుత్వాలకు ఆదేశించి ఉంది. క్రూరత్వాన్ని ఆపి, శాంతి స్థాపన కోసము ప్రయత్నాలు చేయమని దీని అర్థం.

కనుక, అటువంటి పరిస్థితుల్లో క్రూరత్వాన్ని ఆపడానికి తీసుకొనే చర్యలు అనుమతించబడతాయి. అయినప్పటికీ, ఒక దేశము తనకు తానుగా సంస్కరణలను చేపట్టి, శాంతిని నెలకొల్పాలనుకున్నప్పుడు, ఆ దేశము మరియు ఆ ప్రజలను తప్పుడు అంచనాలు లేదా మన్నింపుల ఆధారముగా ఆక్రమించుకొనుటకు అవకాశమును తీసుకొనరాదు. అందుకు బదులు వారికి మరొక్కసారి మామూలు స్థితి స్వేచ్ఛను మరియు స్వాతంత్ర్యాన్ని ఇవ్వాలి. సైన్యపు ఆశాభావాలు శాంతి స్థాపన కొరకు మాత్రమే ఉండాలి గానీ, తమ స్వీయ ప్రయోజనాలను తీర్చుకోవడం పట్ల కాదు.

అదే విధంగా, క్రూరత్వము మరియు హింసను ఆపడానికి, అది ముస్లిమ్ లేదాముస్లిమేతర దేశమైనా, అన్ని దేశాలనూఇస్లామ్ అనుమతిస్తుంది. కనుక, ఈ నిష్కళంకమైన లక్ష్యాల సాధనకు, ముస్లిమేతర దేశాలు అవసరమైతే ముస్లిమ్ దేశాలను ప్రశ్నించవచ్చు. ఆ ముస్లిమేతర దేశాలలోని ముస్లిములు అక్కడి సైన్యములో చేరి, ఇతర దేశమును క్రూరత్వము మరియు హింస నుండి ఆపడానికి అనుమతించబడతారు.

అటువంటి పరిస్థితులు నిజంగా నెలకొనియున్న చోట్ల, అప్పుడు ముస్లిమ్ సైనికులు, వారు ఏ పాశ్చాత్య సైన్యములో బాగంగా ఉన్నప్పటికీ, శాంతి స్థాపనకై అవసరమైతే ఆదేశాలను పాటించి పోరాడాల్సి ఉంటుంది. ఒకవేళ, ఏది ఏమైనప్పటికీ, మరొక దేశపు సైన్యముపై అన్యాయముగా దాడి చేయాలని ఒక సైన్యము నిర్ణయం తీసుకొంటే, అందువల్ల తాను అణచివేయబడిన భావనకు గురయినట్లయితే, అప్పుడు తాను క్రూరత్వానికి సహకరించి నట్లవుతుంది కాబట్టి,ఒక ముస్లిమ్ సైనికుడు ఆసైన్యమును వీడేందుకు నిర్ణయం తీసుకోవచ్చు. ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా అతను తన దేశానికి అవిధేయుడుగా ఉన్నట్లు కాదు. వాస్తవానికి అటువంటి పరిస్థితుల్లో తన దేశము పట్ల విధేయత అతణ్ణి అలాంటి పనిని చేసేందుకు మరియు అన్యాయముగా,క్రూరంగా ప్రవర్తించే దేశాలు మరియు ప్రభుత్వాలు పడుతున్న గోతుల్లో పడడానికి మరియు వారి బాటలో నడిచేందుకు తమకు తాము అనుమతించకూడదని తన స్వంత ప్రభుత్వాన్ని కోరడానికీ ప్రేరేపిస్తుంది. ఒకవేళ ఏది ఏమైనా, సైన్యములో చేరడం తప్పనిసరి అయినప్పుడు, దానిని వదిలిపెట్టే మార్గము లేనప్పుడు, అతని అంతరాత్మకు తగు స్పష్టత లేనప్పుడు, ఆ ముస్లిమ్ దేశాన్ని విడిచి వెళ్ళాలి. అయితే ఆ దేశము యొక్క చట్టాలకు వ్యతిరేకంగా గళమెత్తరాదు. ఒక ముస్లిమ్ ఆదేశ పౌరుడిగా నివశించడానికి అనుమతి లేదు కాబట్టి, అతడు ఆ దేశాన్ని వీడాలి.

అదే సమయములో ఆ దేశములో ఉంటూ దానికి వ్యతిరేకంగా భావ వ్యక్తీకరణ చేయడం భావ్యం కాదు.
ఇలా, ఇవన్నీ ఇస్లామిక్ బోధనల యొక్క కొన్ని అంశాలు మాత్రమే. ఇవి దేశముపట్ల విధేయత మరియు దేశముపై ప్రేమ గురించిన వాస్తవ అవసరాల వైపుకు నిజమైన ముస్లిములకు మార్గనిర్దేశనం చేస్తాయి. అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి నేను ఈ అంశముపై సంక్షిప్తంగా మాత్రమే ప్రస్తావించ గలిగాను.
కావున ముగింపులో, ప్రపంచమును నేడు మనం ఒక భౌగోళిక కుగ్రామంగా పరిగణిస్తున్నామని నేను చెప్పాలనుకుంటున్నాను. మానవాళి మరింత సంఘటితమై సన్నిహితంగా అల్లుకుపోతున్నది. అన్ని దేశాల ప్రజలు, మతాలు మరియు సంస్కృతులు అన్ని దేశాల్లోనూ కనిపిస్తున్నారు. దీనిని ప్రతి దేశము యొక్క నాయకులు పరిగణించి, ప్రజలందరి మనోభావాలు మరియు భావోద్వేగాలను గౌరవించాల్సిన అవసరం ఉంది. నాయకులు మరియు వారి ప్రభుత్వాలు, ప్రజలకు ఒత్తిడినీ మరియు విసుగునూ కలిగించేందుకు దోహదమయ్యే చట్టాలను కాకుండా, సత్యము మరియు న్యాయము యొక్కస్ఫూర్తినీ మరియు సౌహార్ద్ర శాంతియుత వాతావరణాన్ని కల్పించగల చట్టాలను రూపొందించేందుకు కృషి చేయాలి.
అన్యాయాలు మరియు క్రూరత్వాలను పారద్రోలవలసిన అవసరం ఉంది మరియు నిజమైన న్యాయముకొరకు తీవ్రంగా కృషిచేయాల్సిన అవసరం ఉంది. ఇది చేయాలంటే, ప్రపంచము తన సృష్టికర్తను గుర్తించడానికి ముందుకు రావడమే అత్యుత్తమమైన మార్గము. రాజభక్తియొక్కప్రతి రూపాన్నీ దేవుడిపట్ల రాజభక్తితో అనుసంధానం చేయాలి. ఇది జరిగినట్లయితే, అప్పుడు అన్ని దేశాల ప్రజలచే రాజభక్తియొక్క అత్యున్నత ప్రమాణాలు స్థాపించబడి, వాటిని మన స్వంతకళ్ళతో మనం చూసినట్లవుతుంది. తద్వారా ప్రపంచమంతటా  శాంతి మరియు రక్షణకు దారితీయగల కొత్త మార్గాలు తెరచుకొంటాయి.
ముగించే ముందుగా, ఈ రోజున నన్ను ఆహ్వానించి నేను చెప్పిన మాటలు విన్నందుకు గాను మరొక్కసారి మీ అందరికీ ధన్యవాదాలు తెలియ జేయడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనుకుంటున్నాను. మీ అందరినీ భగవంతుడు ఆశీర్వదించు గాక; మరియు దేవుడు జర్మనీని ఆశీర్వదించు గాక.
అనేక ధన్యవాదాలు.



# అణుయుద్ధ విధ్వంసకర ఫలితములు

# సంపూర్ణ న్యాయ ఆవశ్యకత

---

## తొమ్మిదవ శాంతి కాన్ఫరెన్స్

## లండన్ ఇంగ్లాండ్ క్రీ॥ శ॥ 2012






Ḥaḍrat Mirza Masroor Ahmad, Khalīfatul-Masīḥ V[aba] addressing the 9th Annual Peace Symposium




Mayor of London Boris Johnson presenting His Holiness with a London bus souvenir



Dame Mary Richardson DBE, UK President of SOS Children's Villages, accepting the 'Ahmadiyya Muslim Prize for the Advancement of Peace' from His Holiness






Ḥaḍrat Mirza Masroor Ahmad, Khalīfatul-Masīḥ V[aba]
talking to the overseas Pakistani press regarding world affairs



# ఉపోద్ఘాతము

2012, మార్చి 24వ తేదీన, 9వ వార్షిక శాంతి సమ్మేళనము, అహ్మదియ్య ముస్లిమ్ జమాత్ (సమాజము) ద్వారా యుకె లోని మోర్డెన్ లో ఉన్న పశ్చిమ యూరప్ లోని అతిపెద్ద మశీదు అయిన బైతుల్ ఫుతుహ్ మసీదులో జరపబడింది. ఈ వేడుకకు 1000 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. వారిలో ప్రభుత్వ మంత్రులు, రాజ్యాల రాయబారులు, పార్లమెంటుకు చెందిన ఉభయ సభల సభ్యులు, లండన్ మేయరు, వివిధ ఇతర హోదాలవారు, వృత్తి నిపుణులు మరియు అన్ని జీవనరంగాలకు చెందిన అతిథులు ఉన్నారు. ఈ సంవత్సరపు సమ్మేళనము యొక్క ప్రధాన అంశము, అంతర్జాతీయ శాంతి. శాంతి నెలకొల్పుటలో 3వ వార్షిక అహ్మదియ్య ముస్లిమ్ బహుమతిని హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహ్ వారు యుకె లోని SOS Children's Villages కు ప్రదానం చేశారు. దీనిని, ప్రపంచ వ్యాప్తంగా అనాధలు మరియు వదిలి వేయబడిన బాలల బాధలను పారద్రోలడానికై ఆ సంస్థ చేసిన నిరంతర కృషికి మరియు వారి దార్శనికత అయిన 'ప్రతి శిశువునకు ఒక ప్రియమైన గృహము' అను దానిని తీర్చినందుకు గుర్తింపుగా ప్రదానం చేయడం జరిగింది. ▯

హాజరైన అతిథుల్లో ప్రముఖులు:

- రి.గౌ. జస్టిన్ గ్రీనింగ్, ఎం.పి; రవాణా సహాయ కార్యదర్శి
- జానె ఎల్లిసన్. ఎం.పి;(బ్యాటర్సీ)
- సీమామల్హోత్రా.ఎం.పి;(ఫెల్థామ్ అండ్ హెస్టన్)
- టామ్ బ్రేక్. ఎం.పి;(కార్ల్ షెల్టాన్ అండ్ వల్లింగ్టన్)
- వీరేంద్ర శర్మ. ఎం.పి;(ఈలింగ్ అండ్ సౌత్ ఆల్)
- లార్డ్ తారీఖ్ అహమద్, వింబుల్డన్
- హి వెస్లీ మొమో జాన్సన్. లిబియా రాయబారి
- హి అబ్దుల్లా అల్-రధి. యెమెన్ రాయబారి
- హి మిగువెల్ సొలానో-లోపెజ్. పరాగ్వే రాయబారి
- కమోడోర్ మార్టిన్ అథర్టన్. నావికా ప్రాంతీయ కమాండర్
- కౌన్సిలర్ జానె కూపర్, వాండ్స్ వర్త్ యొక్క వర్షిప్ ఫుల్ మేయర్
- కౌన్సిలర్మిల్టన్ మెకంజీ ఎం.బి.ఇ. బార్కింగ్ అండ్ డాగెన్ హామ్ యొక్క వర్షిప్ ఫుల్ మేయర్
- కౌన్సిలర్అమ్రిత్ మాన్. హౌన్ స్లో యొక్క వర్షిప్ ఫుల్ మేయర్
- సియోభాన్ బెనిటా. లండన్ స్వతంత్ర మేయర్ అభ్యర్థి
- ఇండియా, కెనడా, ఇండొనేషియా మరియు గినియాతో సహా వివిధ ఇతర దేశాల దౌత్యవేత్తలు.

# అణు యుద్ధ విధ్వంసకర ఫలితములు సంపూర్ణ న్యాయ ఆవశ్యకత

తషాహుద్, తావ్వుధ్ మరియు బిస్మిల్లాహ్వ్యము తరువాత,హద్రత్ ఖలీఫాతుల్ – మాసిహ్ విలబాఇలాచెప్పారు:

మా అతిథులారా! అస్సలాము అలైకుమ్ వ రహ్మాతుల్లాహి వ బరకాతుహు. శాంతి మరియు అల్లాహ్ యొక్క ఆశీస్సులు మీ అందరిపై ఉండుగాక.

ఈ రోజున, ఒక సంవత్సరం తర్వాత, మా గౌరవనీయ విశిష్ట అతిథులైన మిమ్మల్నందరినీ మరొక్కసారి ఈ వేడుకకు ఆహ్వానించే అవకాశం నాకు కలిగింది. మీ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి ఈ రోజున ఇక్కడికి విచ్చేసి నందులకు నేను మీ అందరికీ ఎంతగానో కృతజ్ఞుడినై యున్నాను.

నిజంగా, మీలో చాలా మందికి 'శాంతిసమ్మేళనం' అని పిలువబడే ఈ వేడుక ఎంతగానో సుపరిచితము. ఈ వేడుకను ప్రతిసంవత్సరమూ ఆహ్మదియ్య ముస్లిమ్ సమాజము నిర్వహిస్తోంది. ప్రపంచములో సుస్థిర శాంతి స్థాపించబడాలనే ఆశాభావము మరియు కోరికతో మేము చేసే అనేక ప్రయత్నాల్లో ఇది ఒకానొక ప్రయత్నము మాత్రమే.

ఈ రోజున ఇక్కడ హాజరయిన వారిలో కొందరు ఈ వేడుకకు మొట్టమొదటిసారిగా హాజరవుతున్న కొత్త మిత్రులు ఉన్నారు. మరి కొందరు అనేక సంవత్సరాలుగా మా ప్రయత్నాలకు మద్దతునిస్తూ వస్తున్న పాత మిత్రులు. దానితో సంబంధం లేకుండా, మీరందరూ మంచి విద్యాధికులు మరియు ప్రపంచములో శాంతిని స్థాపించాలనే మా ఆశయాన్ని అందరికీ పంచుతున్నవారు. ఈ ఆశయం వల్లనే మీరందరూ ఈ వేడుకకు హాజరయ్యారు.

ఈరోజున ఇక్కడ ఉన్నమీరందరూ ప్రపంచము ప్రేమ, ఆప్యాయత మరియు స్నేహముతో నిండి రావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్న వారే. ఇది ప్రపంచములోని అత్యధిక ప్రజానీకము కోరుకునే మంచి విలువలు మరియు అవసరమయిన దృక్పథాలు. వీటన్నిటినీ దృష్టిల ఉంచుకొని చూస్తే, వివిధ నేపధ్యాల నుండి, జాతులు మరియు మతముల నుండి వచ్చిన మీరందరూ ఈ రోజున నా ముందు కూర్చున్నందుకు ఇవన్నీ కారణాలు అనిపిస్తుంది.

నేను చెప్పినట్లుగా, ఈ సదస్సును మనం ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నాము. ప్రతి సందర్భములోనూ మనమందరమూ ప్రపంచములో శాంతి మన కళ్ళముందే స్థాపించబడుతుందని అవే మనోభావాలు మరియు ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నాము. అలాగే మీకు అవకాశమున్న చోటల్లా మీరు ఎవ్వరిని కలుసుకొన్నా శాంతిని నెలకొల్పడానికి తగు ప్రయత్నాలు చేయమని ప్రతి సంవత్సరమూ నేను మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. అంతే కాకుండా, రాజకీయ పక్షాలతో లేదా ప్రభుత్వాలతో సంబంధాలున్న వారందరూ కూడా ఈ శాంతి సందేశాన్ని వారి వారి వలయాల్లోని సన్నిహితులకు తెలియజేయమని కూడా నేను కోరుతున్నాను. ప్రపంచ శాంతి స్థాపన విషయం మీద ప్రతి యొక్కరూ అవగాహన కలిగియుండడం ఎంతో అవసరము. గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రస్తుతము ఉన్నత మరియు సూత్రాలతో కూడిన నైతిక విలువలు అత్యంత ఆవశ్యకమై ఉన్నాయి.

ఆహ్మదియ్యసమాజము విషయానికి వస్తే, ఎప్పుడు ఎక్కడ అవకాశము వచ్చినా, వినాశనము మరియు విధ్వంసము నుండి ప్రపంచాన్ని కాపాడగలిగేది ఒకే ఒక్కటి మాత్రమే అని మేము మా అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తపరచి ప్రకటిస్తున్నాము. అదేమంటే, మనమందరమూ ప్రేమను, ఆప్యాయతను మరియు సమాజస్ఫూర్తినీ వ్యాప్తి చేయడానికి తప్పనిసరిగా ప్రయత్నించాలి. మరీ ముఖ్యంగా, ఒకే ఒక్క దేవుడయిన సృష్టికర్తను కనుక్కోవడానికి ప్రపంచమంతా కలసికట్టుగా ముందుకు రావాలి.

ఎందుకంటే, ఇది సృష్టికర్తకు గుర్తింపు. అతని సృష్టి కొరకు ఇది మనల్ని ప్రేమ మరియు భూతదయ వైపుకు నడిపిస్తుంది, మరియు ఎప్పుడైతే ఇది మన స్వభావములో భాగమవుతుందో అప్పుడు మనం దేవుడి ప్రేమను పొందగల స్వీకర్తలమవుతాము.

ప్రపంచములో శాంతి కోసం మేము నిరంతరంగా మా గళాన్ని వినిపిస్తున్నాము. అంతేకాకుండా మానవాళి యొక్క బాధలను నిర్మూలించడానికి ప్రయత్నించేందుకు మరియు మనం నివసించే ప్రపంచాన్ని మెరుగైన ప్రదేశముగా మార్చేందుకు స్ఫూర్తినిస్తూ, బాధాతప్త హృదయాలకు ఉపశమనాన్నిచ్చే అనుభూతి ఇది. నిజంగా, ఈ ముఖ్యవేడుక ఈ లక్ష్యాన్ని చేరుకొనేందుకు మేము చేసే అనేక ప్రయత్నాల్లో ఒకటి మాత్రమే.

నేను ఇదివరకే చెప్పినట్లుగా, మీరందరూ ఈ ఉన్నతమైన ఆశయాలను కలిగియుంటారు. పైగా, శాంతి కోసం కృషి చేయాల్సిందిగా నేను పదే పదే

రాజకీయవేత్తలకూ మరియు మతపెద్దలకూ విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాను. ఇన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా ఆకాంక్షలు మరియు కలతలు ఇంకా కొనసాగుతూ అధికమవుతుండడాన్ని మేము గమనిస్తూనే ఉన్నాము. నేటిప్రపంచములో మనం ఎంతో ఘర్షణను, అవిశ్రాంతతను మరియు రుగ్మతలనూ గమనిస్తున్నాము. కొన్ని దేశాలలో ప్రజలు తమలో తాము ఘర్షణ పడుతూ పోట్లాడుకుంటూనే ఉన్నారు.మరి కొన్ని దేశాలలో ప్రజలు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ఉన్నారు, లేదా పాలకులే తమ స్వంత ప్రజలపై దాడి చేస్తున్నారు. ఉగ్రవాద సమూహాలు వారి స్వంత ప్రయోజనాలను తీర్చుకొనేందుకై నియంతృత్వానికి ఆజ్యం పోస్తున్నారు. తద్వారా అమాయక మహిళలను, పిల్లలను మరియు పెద్దలనూ నిర్దాక్షిణ్యంగా చంపివేస్తున్నారు.

కొన్నిదేశాలలో, తమ దేశాలను అభివృద్ధి చేసుకోవడానికై సంఘటితంగా ముందుకు రావడం వదిలేసి,తమ స్వంత ప్రయోజనాలను తీర్చుకోవడానికై, రాజకీయ పక్షాలు తమలో తాము గొడవపడుతూ ఉంటున్నాయి. కొన్ని ప్రభుత్వాలుమరియుదేశాలునిరంతరాయంగా ఇతర దేశాల వనరుల దిశగా పరస్పరం కత్తులు దూసుకొంటూ ఉండడాన్ని కూడా మేము గమనిస్తున్నాము. ప్రపంచము లోని అగ్ర రాజ్యాల శక్తులు వారి ఆధిపత్యాన్ని నిలుపుకొనేందుకు తమ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఈ లక్ష్యసాధన దిశగా వాటిలో ఏ ఒక్క ప్రయత్నమునూ వారు వదలడం లేదు.

ఇన్నింటినీ మనసులోనే భరిస్తూ,అహ్మదియ్యసమాజము గానీ లేదా ప్రజానీకములో సభ్యులైన మీలో అధిక సంఖ్యాకులుగానీ సానుకూలమైన మార్పును తీసుకువచ్చేందుకు తగిన అధికారముగానీ లేదా అంతటి శక్తినిగానీ కలిగి లేరనిమేము గమనించాము. ఎందుకంటే మనకు ఎటువంటి ప్రభుత్వాధికారము గానీ పదవి గానీ లేదు. వాస్తవానికి మనం స్నేహ సంబంధాలను ఏర్పరచుకొన్నవారు మరియు మనతో ఉన్న అన్ని వేళల్లోనూ మన మాటలతో స్వరం కలిపే రాజకీయవేత్తలు కూడా ఈ విషయంలో బయటికి మాట్లాడలేక పోతున్నారని నేను చెప్పదలచుకొన్నాను. అందుకు బదులుగా, వారి స్వరాలు కూడా వారి అభిప్రాయాలను చెప్పలేనంతటి స్థాయికి మూగబోతున్నాయి. ఇందుకు వారు తప్పనిసరిగా పార్టీవిధానాలకు లోబడి ఉండాలనే నిబంధనలు గానీ లేదా వారి గొంతునునొక్కే ప్రపంచశక్తుల నుండి లేదా రాజకీయ సంకీర్ణాల నుండి బయటి ఒత్తిడులు గానీ కారణమై ఉండవచ్చు.

ఏది ఏమైనా, ప్రతి ఏటా ఈ శాంతి సదస్సులో పాల్గొంటున్న మనం, నిస్సందేహంగా శాంతిని నెలకొల్పాలనే ఒక ఆశయాన్ని కలిగియున్నాము. అంతే కాకుండా, అన్ని మతాలలోనూ, అన్ని జాతీయతల్లోనూ, అన్ని వర్ణాలలోనూ మరియు నిజంగా మనుషులందరిలోనూ ప్రేమ, భూతదయ మరియు సౌభ్రాతృత్వము వెల్లివిరియాలనే మన మనోభావాలు మరియు అనుభూతులను తప్పకుండా వ్యక్తపరుస్తాము.

దురదృష్టవశాత్తూ, ఈ దార్శనికతను వెలుగులోనికి తేవాలంటే మనము శక్తిహీనులమై ఉన్నాము. మనం కోరుకుంటున్న ఫలితాలు సాధించాలంటే మనకు అధికారాలు గానీ మార్గాలు గానీ లేవు. దాదాపు రెండేళ్ళ క్రితం ఈ హాలులోనే జరిగిన మన శాంతి సదస్సులోనే ప్రపంచ శాంతిని నెలకొల్పడానికి ఉన్న మార్గాలు మరియు విధానాల గురించి నేను ఉపన్యసించిన విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఐక్యరాజ్యసమితి ఎలా పని చేయాల్సి ఉన్నదనే విషయం గురించి కూడా నేను మాట్లాడాను. దాని తర్వాత, ఈ ఉపన్యాసాన్ని ఐక్యరాజ్యసమితిలోనే చేసి యుంటే మరింత బాగుండేదని మన ప్రియమైన మరియు గౌరవనీయ మిత్రులు లార్డ్ ఎరిక్ అవేబురీ గారు వ్యాఖ్యానించడం జరిగింది.

ఏది ఏమైనా,దయతో ఎంతో గొప్పదైన వ్యాఖ్య చేసి వారు తమ ఘనమైన సద్గుణాన్ని ప్రదర్శించుకొన్నారు.అయినప్పటికీ, కేవలం ఒక ఉపన్యాసము లేదా ప్రసంగమును ఇవ్వడం లేదా వినడం మాత్రమే సరిపోదు. అంత మాత్రం చేత అది శాంతి స్థాపనకు దారితీస్తుందని చెప్పలేమని నేను తెలియజేసు కొంటున్నాను.

వాస్తవానికి, ఈప్రాథమిక లక్ష్యాన్ని నెరవేర్చడానికి కావాల్సిన ముఖ్యమైన అవసరము,అన్ని విషయాల్లోనూ సంపూర్ణ న్యాయము మరియు సమంజసమైన విధానాలు. పవిత్ర ఖురాన్,అధ్యాయము4, వచనము 136 లో, దీని గురించి మనకు మార్గదర్శనం కొరకై ఒక బంగారు సూత్రము మరియు పాఠము ఇవ్వబడి ఉంది. అది ఏమి చెబుతూ ఉన్నదంటే: న్యాయము యొక్క అవసరాలను తీర్చడానికై, నీవు, నీపట్లగానీ లేదా నీ తల్లిదండ్రులు లేదా నీ సన్నిహిత బంధువులు లేదా మిత్రులకు వ్యతిరేకంగా సాక్ష్యాన్ని ఇవ్వవలసి వచ్చినా కూడా నీవు అదే చేయాలి.

ఒక సాధారణ మంచి కోసం వ్యక్తిగత ప్రయోజనాలను ప్రక్కనపెట్టడం అనేది నిజమైన న్యాయము. ఒక సంఘటిత స్థాయిలో గనక ఈ సూత్రము గురించి మనం ఆలోచించినట్లయితే, ధనము మరియు పలుకుబడిపై ఆధారపడిన

అసమంజసమైన ప్రేరక విధానాలను రూపుమాపాల్సియుందని అప్పుడు మనం గ్రహిస్తాము. అంతే కాకుండా, ప్రతి దేశము యొక్క ప్రతినిధులు మరియు రాయబారులు, సమంజసమైన మరియు సమానత్వ సూత్రాలకు మద్దతునివ్వాలనే ఆకాంక్షతో నిజాయితీగా ముందుకు రావాల్సిఉంది.

శాంతిని నెలకొల్పాలంటే అన్ని రకాల వివక్షతలు మరియు పక్షపాత ధోరణులను పారద్రోలడమే మన ముందు ఉన్న ఏకైక మార్గము. ఐక్యరాజ్యసమితి సాధారణ సమావేశము లేదా భద్రతా మండలిని గనక మనం చూసినట్లయితే, తరచుగా అక్కడి ప్రకటనలు లేదా ఉపన్యాసాలు గొప్ప ప్రశంసలనూ మరియు గుర్తింపునూ పొందుతూ ఉంటాయి. అయితే అటువంటి అంజలి ఘటనలు అర్థరహితమైనవి. ఎందుకంటే, నిజమైన నిర్ణయాలు అంతకు ముందే ఎప్పుడో జరిగిపోయి ఉంటాయి.

కాబట్టి, అగ్ర శక్తుల లాబీయింగ్ లేదా ఒత్తిళ్ళ ఆధారంగా చేయబడే నిర్ణయాలను, న్యాయం కోసంఏదో ప్రజాస్వామికంగా నామమాత్రపు తీరుతో వ్యతిరేకించినప్పటికీ, అవి బూటకమైనవి, అర్థం లేనివి మరియు బయటి ప్రపంచపు దృష్టిని మళ్ళించి, వారిని ఆకట్టుకోవడానికి మాత్రమే పనికి వస్తాయి. ఏది ఏమైనప్పటికీ, దీని అర్థం ఇంతటితో మనం కేవలం నిరాశ చెంది మన ప్రయత్నాలన్నింటినీ వదిలేయాలని కాదు. అందుకు బదులుగా లక్ష్యసాధన మన ఉద్దేశ్యమై ఉండాలి. మిగతాది అక్కడి చట్టాలను బట్టి ఉంటుంది. సమయానికి తగ్గట్టుగా అవసరాల గురించి ప్రభుత్వాలకు గుర్తు చేయడాన్ని కొనసాగిస్తుండాలి. భౌగోళిక స్థాయిలో న్యాయము నిలిచి ఉండాలంటే, స్వార్థ ప్రయోజనాలను ఆశిస్తున్న సమూహాలకు మనం తగు సలహాలను ఇస్తూ ఉండాలి.

అప్పుడే మనం కోరుకొంటున్న మరియు ఆకాంక్షిస్తున్న శాంతి మరియు సామరస్యాలతో కూడిన భూతల స్వర్గాన్ని చూస్తాము. కాబట్టి, మన ప్రయత్నాలను మనం విడువకూడదు. క్రూరత్వము, అన్యాయాలకు వ్యతిరేకంగా మన గళాలను వినిపించడం మానివేసినట్లయితే, నైతిక విలువలు లేదాప్రమాణాలులేని వారెవరైనా సరే, మనం వారిలో ఒకరిగా చేరిపోతాము. మన స్వరాలను అవతలివాళ్ళు వింటారా లేదా,వాళ్ళపై ప్రభావాన్ని చూపుతాయా అనేది అప్రస్తుతం. శాంతి పట్ల మనం ఇతరులను ఒప్పించడాన్ని కొనసాగిస్తుండాలి. మతము లేదా జాతీయతా తేడాలు చూడకుండానే మానవ విలువలను నెత్తికెక్కించుకోవడం కోసం వినడానికై, నేర్చుకోవడానికై మరియు ప్రపంచమంతటా శాంతి మరియు భూతదయలను

నెలకొల్పడం గురించి మాట్లాడడానికై ఈ వేడుకకు హాజరవడం పట్ల నేను ఎల్లప్పుడూ చాలా సంతోషిస్తుంటాను. కావున, మీ సామర్థ్యానికి మించి శాంతిస్థాపన కోసం కృషి చేయవలసిందిగా నేను మిమ్మల్నందరినీ కోరుతున్నాను. అందువల్ల, ప్రపంచమంతటా నిజమైన శాంతి మరియు న్యాయము నెలకొల్పబడే సమయం వచ్చేటంతవరకూ మనం ఆ వెలుగురేఖను ప్రకాశింపజేస్తూనే ఉండవచ్చు.

ఎప్పుడైతేమానవ ప్రయత్నాలు విఫలమవుతాయో, అప్పుడు, దేవుడు మానవాళియొక్క అదృష్టాన్ని నిర్ధారణ చేయడానికి తగిన ఆదేశాన్ని జారీ చేస్తుంటాడని మనం గుర్తుంచుకోవాలి. దేవుడి ఆదేశం అమలయి, దేవుడి వైపుకు మరియు మానవాళి హక్కులను తీర్చే విధంగా ప్రజలను ముందుకు తోసే ముందుగా, ప్రపంచములోని ప్రజలందరూ ఈ క్రూరమైన చర్యల నివారణ పట్ల వారంతట వారే శ్రద్ధ తీసుకోగలిగితే ఎంతో మంచిదిగా ఉంటుంది. ఎందుకంటే, చర్య తీసుకోవడం దేవుడికి తప్పనిసరి అయినప్పుడు, అతడు ఆగ్రహముతో తీసుకొనే చర్య మానవాళిని తీవ్రమైన మరియు భయంకరమైన రీతిలో నిర్బంధించి వేస్తుంది.

నేటి ప్రపంచములో, దేవుడి ఆదేశమునకు సంబంధించిన ఒక భీకరమైన సన్నివేశము మరొక ప్రపంచ యుద్ధము రూపములో ఉండవచ్చు. అటువంటి యుద్ధము యొక్క ప్రభావము మరియు అది సృష్టించే వినాశనము ఆ యుద్ధానికే పరిమితం కాకుండా నేటి తరానికంతటి మీదా ప్రభావం చూపుతుందనడంలో ఏ మాత్రమూ సందేహము లేదు. వాస్తవానికి, దాని భయంకర పర్యవసానాలు రాబోయే అనేక తరాల మీద ప్రదర్శితమవుతాయి. మచ్చుకు అటువంటి యుద్ధము యొక్క ఒక విషాదకర పరిణామం ఏమిటంటే, ఆ ప్రభావం ఇప్పుడూ మరియు భవిష్యత్తులో కూడా అప్పుడే పుట్టే పిల్లల మీద అధికంగా ఉంటుంది.

నేడుఅందుబాటులో ఉన్న మారణాయుధాలు తరం తరువాత తరం పిల్లలు తీవ్రమైన జన్యు లోపాలు లేదా అంగ వైకల్యాలతో జన్మించేట్లుగా దారితీయ గలిగినంత మహా అత్యంత వినాశకరమైనవి.

రెండవ ప్రపంచ యుద్ధము సందర్భంగా అణుబాంబులతో దాడికి గురయిన స్థితిలో, అణు యుద్ధము యొక్క అసహాయకర పర్యవసానాలను అనుభవించిన ఏకైకదేశము జపాన్. నేటికి కూడా, మీరు గనక జపాన్ దేశాన్ని సందర్శించి అక్కడి ప్రజలను కలుసుకొన్నట్లయితే, వారు చెప్పే మాటల ద్వారా వారి కళ్ళలో సంపూర్ణమైన భయాందోళనలను మరియు ఆ భయానక

యుద్ధ పరిస్థితిని మీరు చూడవచ్చు. ఇంకా ఆ సమయములో ఉపయోగించిన అణుబాంబులు తీవ్రమైన విధ్వంసాన్ని సృష్టించాయి. అయితే, నేడు చిన్న చిన్న దేశాలు సైతము ప్రయోగించాలని చూస్తున్న అణ్వాయుధాల కంటే అవి తక్కువ శక్తివంతమైనవి.

జపాన్ లో, ఏడు దశాబ్దాలు గడచిపోయినప్పటికీ, ఆటం బాంబుల ప్రభావము నవజాత శిశువులపై పడడం ఇంకా కొనసాగుతూనే ఉందని చెప్పుకుంటున్నారు. ఒక వ్యక్తిని తుపాకీ తూటాతో కాల్చినట్లయితే, కొన్ని సమయాల్లో అతడు వైద్య చికిత్సద్వారా బ్రతికి బయట పడటం సాధ్యము కావచ్చు. ఐతే ఒక అణు యుద్ధము ప్రేలినట్లయితే, ఆ ప్రేలుడు పరిధిలో ఉన్న ఏ ఒక్కరికీ అటువంటి అదృష్టము ఉండదు. పైపెచ్చు, ఆ ప్రజలు అప్పటికప్పుడు మరణించి విగ్రహాలవలె బిగుసుకుపోవడం మరియు వారి చర్మం తేలిగ్గా కరిగిపోవడాన్ని మనం గమనిస్తాము. త్రాగునీరు, ఆహారము మరియు పచ్చదనము కలుషితమై పోయి అణుధార్మికతకు లోనవుతాయి. అటువంటి కాలుష్యము ఏ విధమైన జబ్బులకు దారి తీస్తుందో మనం ఊహించుకోవచ్చు. నేరుగా దాడికి గురికాని ప్రదేశాల్లోనూ మరియు అణు ధార్మికత ప్రభావము కొంతవరకు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కూడా, జబ్బులు మరియు రుగ్మతల ప్రమాదము ఎక్కువగా ఉండి భవిష్యత్ తరాల వారు కూడా అధిక ప్రమాదాలను భరించవలసి వస్తుంది.

కాబట్టి, నేను చెప్పినట్లుగా, అణుయుద్ధము వల్ల కలిగే వినాశకర మరియు విధ్వంసకర ప్రభావాలు, ఆ యుద్ధానికీ తదనంతర పరిణామాలకూ మాత్రమే పరిమితం కావు, అవి ఒక తరం నుండి మరో తరానికి కొనసాగుతుంటాయి. ఇవి, ఆ యుద్ధ పరిస్థితికి నిజమైన పర్యవసానాలు. అయినప్పటికీ, అటువంటి మారణ అణ్వాయుధాలను కనుగొన్న మూర్ఖులు నేటికి కూడా తామేదో ఘనకార్యం చేసినట్లుగా గర్వపడిపోతూ, తమ అన్వేషణతో ప్రపంచానికి ఒక వరాన్ని రూపొందించామని సంబరపడి పోతున్నారు.

అణుశక్తి మరియు సాంకేతిక పరిజ్ఞానాల నుండి ప్రయోజనకరమని భావించబడే అంశాలు సంపూర్ణంగా ప్రమాదభరితము కావచ్చు, మరియు వాటి వినియోగములో నిర్లక్ష్యము వల్ల గానీ లేదా ప్రమాదాల వల్ల గానీ విపరీతమైన విధ్వంసానికి దారి తీయవచ్చనేది వాస్తవమైన సత్యము. 1986 లో ఇప్పటి ఉక్రెయిన్ లోని చెర్నోబిల్ లో జరిగిన అటువంటి విపరీత సంఘటనను ఇప్పటికే మనం ప్రత్యక్షంగా చూసి ఉన్నాము. గత సంవత్సరమే

భూకంపము మరియు సునామీ సంభవించిన జపాన్ లో, ఆ తర్వాత కూడా అది గొప్ప ప్రమాదాన్ని కలిగించి దేశాన్ని భయభ్రాంత పరిస్థితుల్లోనికి నెట్టి వేసింది. ఎప్పుడు అటు వంటి సంఘటనలు జరిగినా, ఆ తర్వాత ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను తిరిగి నివసింపజేయడం చాలా కష్టమవుతోంది. వారి విశిష్ట మరియు విషాదకర అనుభవాల దృష్ట్యా, జపాన్ దేశస్థులు పూర్తిగా అప్రమత్తతతో ఉంటున్నారు, వారి భయాందోళనలు మరియు వాటి తీవ్రతకు నిజంగానే పూర్తిగా న్యాయం చేయబడింది.

ప్రజలుయుద్ధాలలో మరణించారనేదిసహజంగానే చేసే ప్రకటన. కాబట్టి, జపాన్ ఎప్పుడైతే రెండో ప్రపంచ యుద్ధములో ప్రవేశించిందో, కొందరు ప్రజలు చంపబడతారని ఆ ప్రభుత్వానికీ మరియు ప్రజలకూ బాగా తెలుసు. దాదాపుగా మూడు మిలియన్ల మంది ప్రజలు అంటే, ఆ దేశ జనాభాలో 4% మంది జపాన్ ప్రజలు చనిపోయారని పేర్కొనబడింది. అనేక ఇతర దేశాలలో కూడా చనిపోయిన వారిలో అధిక నిష్పత్తిలో తమ ప్రజల మరణాలను గణించుకొని ఉండవచ్చు. అయినా, యుద్ధము యొక్క భీకర మరియు హృదయ విదారక పరిస్థితికి ఇతరులతో పోలిస్తే జపానీయులే అధికసంఖ్యలో బలయ్యారు. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా జపాన్ మీద రెండు అణు బాంబులు వేయడం, మరియు వాటి పర్యవసానాలను వారు ప్రత్యక్షంగా అనుభవించి నేటికి కూడా భరిస్తూ తట్టుకొని ఉండగలగడమే దీనికి సులువైన కారణం కావచ్చు. అతి త్వరగానే ఆ పట్టణాలలో ప్రజలకు తిరిగి ఆశ్రయము మరియు పునరావాసము కల్పించడం ద్వారా తన గొప్పతనాన్ని మరియు తట్టుకొనే సామర్థ్యాన్ని జపాన్ నిరూపించుకొంది. అయినా, మళ్ళీ నేడు కూడా అణ్వాయుధాలను ఉపయోగించినట్లయితే కొన్ని దేశాల యొక్క భాగాలు ప్రపంచ పటం నుండి పూర్తిగా తుడిచిపెట్టుకు పోవడం దాదాపు ఖాయమని స్పష్టతగా ఉందాం.వాటి ఉనికి ప్రమాదములో బిగించుకుపోవచ్చు.

రెండవ ప్రపంచ యుద్ధములో మరణించిన వారి సంఖ్య దాదాపుగా 62 మిలియన్లు ఉండవచ్చుననీ, అందులో సమారు 40 మిలియన్ల మంది సాధారణ పౌరులని సాంప్రదాయిక అంచనాలు లెక్క కట్టాయి. అంటే, వేరే మాటల్లో చెప్పాలంటే, సైనికులకంటే ఎక్కువమంది పౌరులే చంపబడ్డారన్న మాట. వాస్తవానికి జపాన్ లోనే కాకుండా ప్రతిచోటా సాంప్రదాయిక మారణాయుధాలతో ఒక సాంప్రదాయ యుద్ధముతో అటువంటి వినాశనం జరిగింది.

యునైటెడ్ కింగ్ డమ్ దాదాపుగా అర మిలియన్ మంది ప్రజల్ని పోగొట్టుకోవాల్సి వచ్చింది. బహుశః ఇది, ఆ సమయములో ఇంకా ప్రాంతీయ శక్తుల క్రిందనే రాజ్యాధికారము ఉండి ఆయా ప్రాంతాల వారు కూడా ఆ శక్తుల తరఫున పోరాడడం వల్ల కావచ్చు. వారి నష్టాలను కూడా కలుపుకుంటే మరణాల సంఖ్య మిలియన్లకు చేరుతుంది.

కేవలంఇండియాలో మాత్రమే, దాదాపు 1.6 మిలియన్ల మంది తమ ప్రాణాలు పోగొట్టుకున్నారు. అయినా,నేడు పరిస్థితి మారింది. ఒకవేళ యుద్ధమంటూ జరిగితే, నాడు యునైటెడ్ కింగ్ డమ్ పాలనలో ఉండి, బ్రిటిష్ సామ్రాజ్యము తరఫున పోరాడిన చాలా దేశాలు నేడు గ్రేట్ బ్రిటన్ కు వ్యతిరేకంగా పోరాడవచ్చు. పైగా, నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, మరి కొన్ని చిన్న దేశాలు సైతమూ అణ్వాయుధాల్ని సొంతం చేసుకొన్నాయి.

నేడుఅత్యంత భయాన్ని కలిగిస్తున్నది సాంకేతిక పరిజ్ఞానమే. అటువంటి అణ్వాయుధాలు తగిన సమర్థత లేని వాళ్ళ చేతుల్లోనో లేదా తమ చర్యల పర్యవసానాల గురించి ఆలోచించడానికి ఇష్టపడని వాళ్ళ చేతుల్లోనో పడి సర్వనాశనం చేయవచ్చునేమో! నిజానికి, అటువంటి వాళ్ళు కనీసం పర్యవసానాల గురించి ఎంత మాత్రమూ ఆలోచించకుండా గురి పెట్టి ఆనందిస్తుంటారు.

అందువల్ల, అగ్ర రాజ్య శక్తులు న్యాయంగా ప్రవర్తించకపోయినట్లయితే, చిన్న దేశాల ఆందోళనలను దూరం చేయనట్లయితే, గొప్ప మరియు తెలివైన విధానాలను పాటించనట్లయితే, అప్పుడు పరిస్థితులు అదుపు తప్పి, మన ఊహలకు మరియు గ్రాహకశక్తికీ అందనంతగా అరాచకము మరియు విధ్వంసము పేట్రేగి పోతుంది. శాంతిని కోరుకొనే ప్రపంచము యొక్క అధిక భాగము సైతమూ ఈ విధ్వంసానికి ఆహుతయి పోతుంది.

కాబట్టి, అన్ని అగ్రరాజ్యాల అధినేతలు ఈ కఠోర వాస్తవాన్ని అర్థం చేసుకోవడానికి ముందుకు రావాలనీ, అంతే కాకుండా వారి లక్ష్యాలు మరియు ఉద్దేశ్యాలను సాధించడానికి బలప్రయోగము చేస్తూ, విరోధాన్ని పెంచే విధానాలను పాటించకుండా, న్యాయాన్ని పెంపొందించి సుస్థిరపరచే పద్ధతులను ప్రోత్సహించేందుకు కృషి చేయాలని నా ప్రగాఢ వాంఛ మరియు ఆకాంక్ష.

ఇటీవలనే, రష్యాకు చెందిన మిలిటరీ కమాండర్ ఒకరు అణుయుద్ధం జరగబోయే ప్రమాదం ఉన్నట్లుగా ఒక తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. ఆ యుద్ధము ఆసియాలోనో లేదా మరో చోటనో కాకుండా యూరప్ సరిహద్దులలో

జరుగవచ్చుననీ, అది తూర్పుయూరోపియన్ దేశాలలో ఉత్పన్నమై దానివల్ల ఆయా దేశాలకు ముప్పువాటిల్లవచ్చుననేది అతని అభిప్రాయం అయి ఉండొచ్చు. అనేకమంది అది కేవలంఅతని వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని చెప్పినా,అతని అంచనాలు కొట్టి పారేయదగినవని నేను విశ్వసించలేను. అందుకు తోడుగా, అటువంటి యుద్ధమే సంభవిస్తే, ఆసియా దేశాలు కూడా అందులో పాలు పంచుకొనే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నేను నమ్ముతాను.

ప్రసార సాధనాల ద్వారా ఇటీవలనే బహుళ ప్రాచుర్యము లోనికి వచ్చిన మరొక వార్తాంశము ఏమిటంటే, ఇజ్రాయెల్ యొక్క విశ్రాంత ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ముఖ్యుడు మొస్సాద్ గారి అభిప్రాయాల కథనం. ప్రఖ్యాతి గాంచిన అమెరికన్ టెలివిజన్ చానల్ సిబిఎస్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, ఇజ్రాయెల్ ప్రభుత్వము ఇరాన్ పై దాడి చేయాలని సంకల్పిస్తున్నట్లుగా కనిపిస్తోందని అతడు చెప్పాడు. అటువంటి దాడి జరిగినట్లయితే, ఎక్కడ, మరియు ఎలా ఆ యుద్ధానికి ముగింపు వస్తుందో తెలుసుకోవడం దాదాపు అసాధ్యం కావచ్చునని అతడు తెలియజేశాడు.

అలా,ఆయన ఎటువంటి దాడినైనా సరే అతడు గట్టిగా వ్యతిరేకించాడు. ఈ విషయంలో, అటువంటి యుద్ధము అణు విధ్వంసముతో ముగుస్తుందనేది నా వ్యక్తిగత అభిప్రాయము. ఆర్థిక విషయంగా మరియు రాజకీయ పరంగా కూడా 1932 లో ఉన్న పరిస్థితియే ప్రపంచములో ప్రస్తుతం నెలకొని ఉందంటూ ఒక రచయిత వ్రాసిన వ్యాసమునునేను ఇటీవలనే చదివాను. కొన్ని దేశాలలో ప్రజలకు తమ రాజకీయ నాయకులపై గానీ లేదా ఘనత వహించిన తమ ప్రజాస్వామ్యాలపై గానీ విశ్వాసం లేదని అతడు వ్రాశాడు.

అన్నింటినీ కలగలిపితే రెండవ ప్రపంచ యుద్ధము సంభవించడానికి ముందుగా చూసిన పరిస్థితులే మన కళ్ళ ముందు గోచరిస్తున్నాయనే అభిప్రాయాన్ని కలిగించేట్లుగా అనేకపోలికలు మరియు సమాంతరాలు ఉన్నాయని కూడా అతడు చెప్పాడు.

ఈ విశ్లేషణతో కొందరు ఏకీభవించక పోవచ్చు. అయితే, ఒక విధంగా నేను దీనికి ఒప్పుకుంటాను. అందుకే ప్రపంచములోని ప్రభుత్వాలుప్రస్తుత వ్యవహారాల పరిస్థితి గురించి తీవ్రంగా ఆందోళన చెందాల్సి ఉందని నేను విశ్వసిస్తున్నాను. అదే విధంగా, ఏవిధంగానైనా సరే లేదా ఎట్టిపరిస్థితుల్లోనూ అధికారములోనికి రావడమే ఏకైక ధ్యేయంగా కలిగినకొన్నిముస్లిమ్ దేశాలకు చెందిన మూర్ఖ నాయకులు వాస్తవాన్ని గ్రహించేందుకు ముందుకు రావాల్సి

ఉంది. లేదంటే, వారి చర్యలు మరియు మూర్ఖపు పోకడలు వారి అంతానికే కారణమై, వారి దేశాలను అత్యంత భయంకరమైన సంకట స్థితిలోనికి నెట్టివేసిన వారవుతారు.

ఆహ్మదియ్య ముస్లిమ్ సమాజము యొక్క సభ్యులమైన మేము, విధ్వంసము నుండి ప్రపంచము మరియు మానవాళిని రక్షించే దిశగా మా శాయ శక్తులా ప్రయత్నిస్తాము. ఎందుకంటే,ఈ శకంలో ప్రామాణిక మెస్సియా గా అల్లాహ్ చే పంపబడిన యుగపురుషుడు ఇమామ్ ను మేము ఆమోదించాము. అతడు పవిత్ర ప్రవక్త మొహమ్మదు (అతడిపై శాంతి ఉండు గాక)కు సేవకుడిగా వచ్చి, తనంతట తానే మానవాళి అంతటికీ కరుణతో ప్రసాదించబడ్డాడు.

ఎందుకంటే,పవిత్ర ప్రవక్త (అతడిపై శాంతి ఉండుగాక ) బోధనలను మేము అనుసరిస్తాము కాబట్టి, మేము ప్రపంచము నేడు ఉన్న స్థితి గురించి మా హృదయాల్లో అత్యంత బాధ మరియు వేదన చెందుతున్నాము. అదే బాధ, మానవాళిని విధ్వంసము మరియు బాధల నుండి రక్షించే దిశగా ప్రయత్నించడానికి కృషి చేసేలా మమ్మల్ని నడిపిస్తోంది. కాబట్టి,నేను మరియు ఇతర అహ్మదీ ముస్లిములు అందరూప్రపంచములో శాంతి సాధన దిశగా మా బాధ్యతలను నిర్వర్తించేందుకు కృషి చేస్తున్నాము.

కొందరు ప్రపంచ నాయకులకు నేను వ్రాస్తున్న ఒక లేఖా పరంపర ద్వారా శాంతిని పెంపొందించడానికి ఒక విధంగా ప్రయత్నం చేశాను. కొద్ది నెలల క్రితం, నేను పోప్ బెనెడిక్ట్ కు ఒక లేఖ పంపాను. దానిని నా వ్యక్తిగత అహ్మదీ ప్రతినిధి ద్వారా అతనికి అందేట్లుగా పంపించాను. ప్రపంచములోని అత్యధిక సంఖ్యాకులు గల మతానికి నాయకులుగా మీరు భవిష్యత్తులో ప్రపంచ శాంతి స్థాపనకు ప్రయత్నించ వలసిందిగా ఆ లేఖలో నేను అతనికి చెప్పాను.

అదే విధంగా, ఇటీవలనే ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య వైరుధ్యాలు ఒక అత్యంత ప్రమాదకర స్థాయిలో రగులుతుండడాన్ని గమనించిన మీదట, నేను ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ యెతన్యాహు మరియు ఇరాన్ అధ్యక్షుడు మహమూద్ అహ్మదీ నేజాద్ ఇద్దరికీ ఒక లేఖను పంపాను. మానవాళి కోసం తగు నిర్ణయాలు చేసేటప్పుడు అన్నిరకాల విసుగు మరియు నిర్లక్ష్యాలను వదిలేయమని నేను అందులో వారిని కోరాను.

అంతే కాకుండా నేను అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా మరియు కెనడా ప్రధాని స్టీఫెన్ హార్పర్ గార్లకు కూడా ఇటీవలనే ఒక లేఖ వ్రాశాను.

ప్రపంచములో శాంతి మరియు సౌభ్రాతృత్వాలను అభివృద్ధి పరచే దిశగా వారి పాత్ర పోషిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తించాలని వారిద్దరినీ కోరడం జరిగింది.

సమీప భవిష్యత్తులో ఇతర రాజ్యాల అధినేతలు మరియు నాయకులకు కూడా లేఖలు వ్రాసి హెచ్చరించాలని నేను అనుకుంటున్నాను. నేను వ్రాసిన లేఖలకు వివిధ నాయకులు ఏదైనా విలువ లేదా ప్రాధాన్యత ఇస్తారో లేదో నాకు తెలియదు. అయితే, వారి ప్రతిస్పందన ఏదైతేనేమి, ఒక ఖలీఫాగా మరియు ఆధ్యాత్మిక నాయకుడిగా, ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల కొద్దీ ఉన్న అహ్మదీ ముస్లిముల తరఫున ప్రపంచము యొక్క దయనీయ స్థితి గురించి వారి మనోభావాలు మరియు భావోద్వేగాలను తెలియ జేసేందుకు నా వైపు నుండి ఒక ప్రయత్నం చేయడం జరిగింది.

ఏదేని వ్యక్తిగత భయముతో నేను ఈ భావోద్వేగాలను వ్యక్తపరచలేదని ఇందుమూలంగా స్పష్టం చేస్తున్నాను. అయితే, మానవాళిపై ప్రేమతో నిజాయితీగా ప్రేరణ పొంది నేను ఆ పని చేశాను. పవిత్ర ప్రవక్త మొహమ్మదు (అతడిపై శాంతి ఉండుగాక) యొక్క బోధనలద్వారా మానవాళిపై ఈ ప్రేమ వృద్ధి చెంది నిజమైన ముస్లిములు అందరి మనసుల్లోనూ నాటుకు పోయింది. ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా, అతడు మానవాళి పట్ల దయ మరియు కరుణతో దేవుడిచే పంపించబడ్డాడు.

పవిత్ర ప్రవక్త (అతడిపై శాంతి ఉండుగాక) యొక్క బోధనల ప్రత్యక్ష ఫలితమే మానవాళి పట్ల మా ప్రేమ అని తెలుసుకోగానే బహుశః మీరు ఆశ్చర్యానికీ లేదా సంభ్రమానికి కూడా గురి కావచ్చు.

అయితే, ముస్లిమ్ ఉగ్రవాద సమూహాలు ఎందుకు అమాయక ప్రజలను చంపుతున్నారు, లేదా ఎందుకు ముస్లిమ్ ప్రభుత్వాలు తమ అధికార పదవులను, పీఠాలను కాపాడుకోవడానికి వారి యొక్క ప్రజల సామూహిక హత్యాకాండకు ఆదేశాలిస్తున్నాయి అనే ప్రశ్నలు మీ మనసుల్లో ఉదయించ వచ్చు.

దీని గురించి స్పష్టంగా తెలుసుకుందాం. వాస్తవానికి, అటువంటి క్రూరమైన, హేయమైన చర్యలు నిజమైనఇస్లామ్ బోధనలకు పూర్తిగా విరుద్ధం. ఎట్టి పరిస్థితుల్లోనూ, తీవ్రవాదానికీ లేదా ఉగ్రవాదానికీ పవిత్ర ఖురాన్ అనుమతినివ్వదు.

ఈ శకములో, మా విశ్వాసాల ప్రకారము, దేవుడు, అహ్మదియ్య ముస్లిమ్ జమాయెత్ యొక్క వ్యవస్థాపకుడు, ఖాదియాన్ యొక్క హద్రత్ మిర్జా గులామ్ అహమద్ (అతడిపై శాంతి ఉండుగాక ) వారిని ప్రామాణిత మెస్సియా

మరియు ఇమామ్ మాహ్దీ గా పవిత్ర ప్రవక్త మొహమ్మదు (అతడిపై శాంతి ఉండుగాక) వారి సంపూర్ణ సమర్పణకు పంపించాడు. ప్రామాణిత మెస్సియా (అతడిపై శాంతి ఉండుగాక), నిజమైనమరియు సత్యమైన ఇస్లామ్ యొక్క బోధనలు మరియు పవిత్ర ఖురాన్ లను ప్రచారము చేయుటకై పంపించబడ్డాడు. మానవుడికి మరియు దేవుడికీ మధ్య బంధాన్ని నెలకొల్పుటకై ఆయన పంపబడ్డాడు. మనిషి పరస్పరము పొందుతున్న హక్కులను గుర్తింపజేసి గ్రహింపజేయుటకై ఆయన పంపబడ్డాడు. అన్ని విధాలైన మత యుద్ధాలను అంతం చేయడానికై ఆయన పంపబడ్డాడు.ప్రతి మతము యొక్క వ్యవస్థాపకుడు మరియు ప్రతి ప్రవక్త యొక్క మర్యాద, హుందాతనము మరియు గౌరవాలను నిలబెట్టడానికి ఆయన పంపబడ్డాడు. నైతిక విలువల యొక్క అత్యున్నత ప్రమాణాలను సాధించే దిశగా అందరి దృష్టినీ మరల్చడానికీ మరియు ప్రపంచమంతటా శాంతి, ప్రేమ, దయ మరియు సౌభ్రాతృత్వాలను నెలకొల్పడానికై ఆయన పంపబడ్డాడు. మీరు ప్రపంచములో ఏ మూలకు వెళ్ళినా, నిజమైన అహమదీముస్లిములు అందరిలోనూ మూర్తీభవించిన ఈ విధమైన సుగుణాలను మీరు కనుగొంటారు. మాకు తీవ్రవాదులు గానీ లేదా ఉగ్రవాదులు గానీ ఆదర్శము కాదు. అలాగే, క్రూరమైన ముస్లిమ్ నియంతలు గానీ లేదా పాశ్చాత్య శక్తులు గానీ మాకు ఆదర్శము కాదు.

మేము అనుసరించే ఆదర్శమూర్తి ఇస్లామ్ మత వ్యవస్థాపకుడు అయినపవిత్ర ప్రవక్త మొహమ్మదు (అతడిపై శాంతి ఉండుగాక) మరియు మాకు మార్గదర్శనం పవిత్ర ఖురాన్ మాత్రమే.

అందుకనే, ఈ శాంతి సదస్సు నుండి నేను సమస్త ప్రపంచానికీ ఒక సందేశాన్ని పంపుతున్నాను. అదేమిటంటే, ప్రేమ, దయ, కరుణ మరియు శాంతియేఇస్లామ్ యొక్క సందేశము మరియు బోధనలు.

విచారకరంగా, ఒక స్వల్ప సంఖ్యాకులైన ముస్లిములుమాత్రమే ఇస్లామ్ యొక్క చిత్రణ గురించి పూర్తిగా వక్రీకరిస్తూ, తప్పుడు విశ్వాసాలతో తప్పుదోవలో నడుస్తున్నట్లుగా మనం గమనిస్తున్నాము. నిజమైన ఇస్లామ్ కు చెందిన వారుగా మీరు దీనిని నమ్మకూడదని మీ అందరికీ నేను విన్నవిస్తున్నాను. అలా తప్పుదారి పట్టించే చర్యలను శాంతి యుతంగా జీవిస్తున్న అధిక సంఖ్యాకులైన ముస్లిముల మనోభావాలను గాయపరచేందుకు అనుమతిగా ఉపయోగించవద్దు లేదా వారిని క్రూరత్వం వైపుకు గురిపెట్టి నడిపించేలా చేయవద్దని కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

పవిత్ర ఖురాన్ అనేది ముస్లిములందరికీ పరమ పవిత్రము మరియు దైవ గ్రంధము. కాబట్టి, దానిపై అశ్లీల మరియు అనైతిక భాష ఉపయోగించడం లేదా దానిని దహించడం వల్ల అసంఖ్యాకముస్లిముల మనోభావాలు అతి తీవ్రంగా దెబ్బ తింటాయి. ఇటువంటిది జరిగినప్పుడు తరచుగా అది పూర్తిగా తప్పు దిశలో నడిచేందుకు దారితీసి, ఉగ్రవాద ముస్లిములచే తగని ప్రతీకార చర్యలను మనం చూశాము.

ఇటీవలనే,ఆఫ్ఘనిస్థాన్ లో రెండు సంఘటనల గురించి మేము విన్నాము. అక్కడ కొందరు అమెరికన్ సైనికులు పవిత్ర ఖురాన్ పట్ల అమర్యాదకరంగా ప్రవర్తించారు మరియు అమాయక మహిళలను మరియు పిల్లలనూ వారి ఇళ్ళల్లోనే చంపివేశారు. అదే రీతిలో, ఎటువంటి కారణమూ లేకుండానే ఒక వ్యక్తి కొందరు ఫ్రెంచి సైనికులను కనికరం లేకుండా దక్షిణ ఫ్రాన్సులో కాల్చి చంపారు. మరి కొన్ని రోజుల తర్వాత, ఆ వ్యక్తి ఒక స్కూలులో ప్రవేశించి విచక్షణా రహితంగా ముగ్గురు యూదు పిల్లలను మరియు ఒక ఉపాధ్యాయుణ్ణి చంపాడు.

ఇటువంటి ప్రవర్తన పూర్తిగా తప్పు మరియు ఇది ఎప్పటికీ శాంతికి దారి తీయదని మనం గమనిస్తున్నాము. అటువంటి క్రూరచర్యలు క్రమం తప్పకుండా పాకిస్థాన్ తదితర ప్రదేశాల్లో జరుగుతుండడం, ఈ చర్యలన్నీ ఇస్లామ్ వ్యతిరేకుల కుటిలచర్యలకు ఆజ్యం పోస్తూ వారి లక్ష్యాలకు భారీ యెత్తున మద్దతు ఇస్తుండడాన్ని కూడా మనం చూస్తున్నాము. వ్యక్తిగత శతృత్వాలు లేదా వైరుధ్యాల రీత్యా చేపట్టిన అటువంటి అనాగరిక చర్యలను చిన్న స్థాయిలో నిర్వహించడం లేదు. అయితే, వాస్తవానికిస్థానిక మరియు అంతర్జాతీయ స్థాయిలలో కొన్నిప్రభుత్వాలు అవలంబించిన అన్యాయమైన విధానాల ఫలితమే ఇది.

అలా, ప్రపంచములో శాంతిని నెలకొల్పడానికై, ప్రతిస్థాయిలోనూ మరియు ప్రపంచములోని ప్రతి దేశము లోనూ కొన్ని విధాల సరియైన న్యాయ ప్రమాణాలను రూపొందించవలసిన అవసరం ఉంది. ఎటువంటి కారణం లేకుండానే ఒక అమాయక వ్యక్తిని చంపడం, మానవాళినంతటినీ చంపడంతో సరిసమానమని పవిత్ర ఖురాన్ చెబుతోంది.

కాబట్టి, ఒక ముస్లిమ్ గా క్రూరత్వాన్ని లేదా అణచివేతను ఇస్లామ్ ఏ మార్గములోనూ, ఏ విధంగానూ, ఏరూపములోనూ అనుమతించదని మరొక్క సారి సంపూర్ణంగా స్పష్టం చేయదలచుకొన్నాను. ఇది ఎటువంటి మినహాయింపు లేని సంపూర్ణమైన ఆదేశము.ఇంకా, ఏ దేశమయినా లేదా

ప్రజలయినా మీ పట్ల వైరాన్ని ప్రదర్శిస్తే, వారి పట్ల పూర్తి న్యాయము మరియు సమంజసమైన రీతిలో వ్యవహరించడానికి అది అడ్డంకి కాకూడదని ఖురాన్ చెబుతోంది. అటువంటి ఏ వైరాలయినా లేదా శతృత్వాలయినా మిమ్మల్ని ప్రతీకారం తీర్చుకోవడానికి గానీ లేదా అసమంజసంగా ప్రవర్తించడానికి గానీ ప్రేరేపించకూడదు. ఇతరుల సంపద మరియు వనరులను వైరి భావము లేదా ద్వేష భావముతో చూడరాదనేదిపవిత్ర ఖురాన్చే మనకు ఇవ్వబడిన మరొక ముఖ్యమైన ఆదేశము.

నేను కేవలం కొన్ని అంశాలను మాత్రమే ప్రస్తావించాను. అయితే, ఇవి చాలా కీలకమైన ముఖ్యమైన అంశాలు. ఎందుకంటే, అవి సమాజములోనూ మరియు సువిశాల ప్రపంచ వ్యాప్తంగా శాంతి మరియు న్యాయ స్థాపనకై పునాదులు వేయగలిగినంతటి ముఖ్యమైనవి. ఈ కీలకమైన అంశాల పట్ల ప్రపంచము దృష్టి నిలపాలని నేను ప్రార్థిస్తున్నాను. అందువల్ల అన్యాయమైన మరియు నిజాయితీ లేని వాళ్ళ వైపుకు మనల్ని తోసివేయగల ప్రపంచ వినాశనము నుండి మనం రక్షింపబడతాము.

నేను మీయొక్క చాలా విలువైన సమయాన్ని అధికంగా తీసుకున్నాను. అందుకై క్షమాపణ చెప్పేందుకు ఈ అవకాశమును వినియోగించుకోవాలను కుంటున్నాను. ఐతే, ప్రపంచములో శాంతిని నెలకొల్పాల్సిన విషయం మాత్రము నిజంగా ఎంతో విస్తృతమైన ప్రాధాన్యతను కలిగియుంది. కాలం వేగంగా పరుగిడుతోంది. మరీ ఆలస్యం కాకుండా మనమందరం ఈ సమయానికి తగ్గట్టుగా అవసరమై యున్న శ్రద్ధాసక్తులను తప్పక చూపాల్సి ఉంది.

నా ఉపన్యాసాన్ని ముగించడానికి ముందుగా,నేను ఒక ముఖ్యమైన విషయం గురించి మాట్లాడాలని అనుకుంటున్నాను. మనకు అందరికీ తెలిసినట్లుగా, ఈ రోజుల్లో మాన్యులు ఎలిజబెత్ మహారాణి-II గారి వజ్రోత్సవ సంబరాలు జరగబోతున్నాయి. మనం ఒక్కసారి 1897 వరకు 115 ఏళ్ళ వెనక్కి తిరిగి చూశామంటే, విక్టోరియా మహారాణిగారి వజ్రోత్సవ సంబరాలు కూడా అప్పుడు జరిగాయి. ఆ సమయములో ఆహ్మదియ్య ముస్లిమ్ సమాజ వ్యవస్థాపకులు విక్టోరియా మహారాణి గారికి ఒక అభినందన సందేశాన్ని పంపించడం జరిగింది.

అతని సందేశములో, అతడు ఇస్లామ్ యొక్క బోధనలను మరియు బ్రిటిష్ ప్రభుత్వము, మహారాణి గారికి దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనా సందేశాన్నీ పంపిస్తూ శుభాకాంక్షలు తెలియబరచాడు. అతని సందేశములో, ప్రామాణిత

మెస్సీయా (అతడిపై శాంతి ఉండుగాక), మహారాణి గారి ప్రభుత్వ ప్రజారంజక పరిపాలనలో ప్రజలు అందరికీ మత స్వేచ్ఛ ప్రసాదించబడినట్లుగా వ్రాశాడు.

నేటి ప్రపంచములో, బ్రిటిష్ ప్రభుత్వము ఏ ఉపఖండాన్ని పరిపాలించడం లేదు. అయితే మత స్వాతంత్ర్యము యొక్క సూత్రాలు ఇంకా బ్రిటిష్ సమాజము మరియు దాని చట్టాలలో లోతుగా వేళ్ళూనుకొని ఉన్నాయి. వాటివల్ల ప్రతి వ్యక్తికీ మత స్వాతంత్ర్యము ప్రసాదించబడి ఉంది. నిజంగా, ఈ స్వేచ్ఛకు బహు సుందరమైన ప్రతీకగా, వివిధ విభిన్న విశ్వాసాలను, మతాలను మరియు నమ్మకాలను ఆచరించేవారు ఇక్కడ ఒకే చోట కలిసి, ప్రపంచ శాంతి స్థాపన కొరకై సాధారణ ఆశయముతో సంఘటితం కావడాన్ని ఈ రాత్రివేళ మనందరమూ కళ్ళారా చూస్తున్నాము.

కాబట్టి,ప్రామాణిత మెస్సీయా (అతడిపై శాంతి ఉండుగాక) నాడు ఉపయోగించిన అదే పదజాలము మరియు ప్రార్థనలను వాడుతూ ఎలిజబెత్ మహారాణి గారికి హృత్పూర్వకమైన అభినందనలను తెలియజేసేందుకు నేను ఈ వేదికను ఉపయోగించుకోదలచుకొన్నాను. ఆయన చెప్పినట్లుగా: సంతోషము మరియు కృతజ్ఞతతో నిండిన మన అభినందనలు దయామయురాలైన మహారాణికి అందుగాక. మరియు గౌరవనీయురాలైన మహారాణి గారు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో వర్ధిల్లుదురు గాక!

ప్రామాణిత మెస్సీయా (అతడిపై శాంతి ఉండుగాక)విక్టోరియా మహారాణి కొరకు ఇంకా ప్రార్థనలు చేశాడు, కాబట్టి ఎలిజబెత్ మహారాణి కోసం ప్రార్థించడానికి మళ్ళీ నేను అతని మాటలనే పలుకుతున్నాను:

ఓశక్తివంతమైన దివ్యమైన దేవుడా! మా గౌరవనీయ మహారాణివారి దయ మరియు చల్లనిపాలన క్రింద మేము ఎలా సంతోషంగా ఉన్నామో అదేవిధంగా ఆమెను కూడా నీ దయ మరియు ఆశీస్సులతో ఎల్లప్పుడూ సంతోషముగా ఉంచుము. మేము ఏ విధంగా ఆమె ఉదారమైన మరియు ఉత్తమ పరిపాలన లో శాంతితో జీవిస్తున్నామో అదే విధంగా ఆమెపై కరుణమరియు ప్రేమతో ఉండుము.

కావున, బ్రిటిష్ పౌరుడైన ప్రతిఅహమదీ ముస్లిమ్ యొక్క కృతజ్ఞతతో కూడిన ఈ భావోద్వేగాలు ఇవి. చివరగా, ఇక్కడికి రావడం ద్వారా ప్రేమ, ఆప్యాయత మరియు సౌభ్రాతృత్వములను చాటిన మీ అందరికీ నా హృదయపు లోతుల్లోంచి ప్రగాఢమైన కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు తెలియజేసు కోవాలను కుంటున్నాను. అనేక ధన్యవాదాలు.



# న్యాయ మార్గము
## దేశముల మధ్య న్యాయపూరిత సంబంధములు

---

కేపిటల్ హిల్

వాషింగ్టన్ డి.సి. అమెరికా క్రీ॥ శ॥ 2012





The first Muslim Congressman, Keith Ellison meeting Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba]



Brad Sherman (Democratic member of the United States House of Representatives) presenting American flag to Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba]




Ḥaḍrat Mirza Masroor Ahmad, Khalīfatul-Masīḥ V[aba] delivers his keynote address at U.S. Capitol Hill




Ḥaḍrat Mirza Masroor Ahmad, Khalīfatul-Masīḥ V[aba] leading silent prayer at U.S. Capitol Hill



Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] during his official tour of U.S. Capitol Hill



Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] in U.S. Capitol Hill after his historic address to the US Statesmen and Bureaucrats

# ఉపోద్ఘాతము

2012, జూన్ 27వ తేదీన, వాషింగ్టన్, డి.సి యందలి క్యాపిటల్ హిల్ లో ఒక చారిత్రాత్మక వేడుక జరిగింది. ప్రామాణిత మసీహ్ అలైహి స్సలాం అయిదవ వారసులు మరియు అహ్మదియ్య ముస్లిమ్ సమాజము యొక్క ఆద్యుడు ఎంతో మంది ప్రముఖ కాంగ్రెస్ మెన్, సెనేటర్లు, రాయబారులు, శ్వేత సౌధము మరియు స్టేట్ డిపార్ట్ మెంట్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నాయకులు, మత పెద్దలు, ప్రొఫెసర్లు, పాలసీ అడ్వైజర్లు, బ్యూరోక్రాట్లు, దౌత్య కార్యాలయాల అధికారులు, మేధావి ప్రతినిధులు మరియు పెంటగాన్ మరియు మీడియా పాత్రికేయులను ఉద్దేశించి ఉపన్యసించారు. ఈ సమావేశము మొట్టమొదటి సారిగా ప్రపంచ శాంతిపై గౌరవనీయులు న్యాన్సీ పెలోసీతో సహా యునైటెడ్ స్టేట్స్ లోని అత్యంత ప్రభావిత వ్యక్తులకు, ప్రతినిధుల సభలోని డెమొక్రాటిక్ నాయకులకు ప్రప్రథమ స్థాయి ఇస్లామ్ సందేశాన్ని వినే అవకాశమును కల్పించింది. ఈ వేడుక తరువాత, వారు యునైటెడ్ స్టేట్స్ సందర్శన పట్ల గౌరవార్థముగా ప్రతినిధుల సభలో ఒక తీర్మానము ప్రవేశపెట్టడానికి ముందుగా పరమ పూజ్యులు పూర్తి భద్రతతో క్యాపిటల్ హిల్ భవనాన్ని సందర్శించారు.

ఆ తీర్మానము యొక్క పరిచయ పేరాగ్రాఫు ఇలా తెలియజేసింది:

పరమ పూజ్యులు, అహ్మదియ్య ముస్లిమ్ సమాజము యొక్క ప్రపంచవ్యాప్త ఆధ్యాత్మిక మరియు పరిపాలనా ముఖ్యులు, హజ్రత్ మిర్జా మస్రూర్ అహమద్ గారిని వాషింగ్టన్, డిసి కి ఆహ్వానిస్తూ, ప్రపంచ శాంతి, న్యాయము, అహింస, మానవ హక్కులు, మత స్వేచ్ఛ మరియు ప్రజాస్వామ్యము పట్ల వారికి గల నిబద్ధతను గుర్తించడమైనది.....

The full list of attendees at the Capitol Hill event reads as follows:

- U.S. Senator Robert Casey, Sr. (Democrat Pennsylvania)
- U.S. Senator John Cornyn (Republican Texas)
- Democratic Leader Nancy Pelosi (Democrat California)
- U.S. Congressman Keith Ellison (Democrat Minnesota)
- U.S. Congressman Bradley Sherman (Democrat California)
- U.S. Congressman Frank Wolf (Republican Virginia)
- U.S. Congressman Michael Honda (Democrat California)
- U.S. Congressman Timothy Murphy (Republican Pennsylvania)
- U.S. Congresswoman Jeannette Schmidt (Republican Ohio)
- U.S. Congresswoman Janice Hahn (Democrat California)
- U.S. Congresswoman Janice Schakowsky (Democrat Illinois)
- U.S. Congresswoman Jackie Speier (Democrat California)
- U.S. Congresswoman Zoe Lofgren (Democrat California)
- U.S. Congresswoman Sheila Jackson Lee (Democrat Texas)
- U.S. Congressman Gary Peters (Democrat Michigan)
- U.S. Congressman Thomas Petri (Republican Wisconsin)
- U.S. Congressman Adam Schiff (Democrat California)
- U.S. Congressman Michael Capuano (Democrat (Massachusetts

- U.S. Congressman Howard Berman (Democrat California)
- U.S. Congresswoman Judy Chu (Democrat California)
- U.S. Congressman André Carson (Democrat Indiana)
- U.S. Congresswoman Laura Richardson (Democrat California
- U.S. Congressman Lloyd Poe (Republican Texas)
- U.S. Congressman Barney Frank (Democrat Massachusetts)
- U.S. Congressman. Bruce Braley (Democrat Iowa)
- U.S. Congressman Dennis Kucinich (Democrat Ohio)
- U.S. Congressman Trent Franks (Republican Arizona)
- U.S. Congressman Chris Murphy (Democrat Connecticut)
- U.S. Congressman Hank Johnson (Democrat Georgia)
- U.S. Congressman James Clyburn (Democrat South Carolina)
- His Excellency Bockari Kortu Stevens, Ambassador of Sierra Leone to the United States
- Dr. Katrina Lantos Swett, Chairwoman, United States Commission on International Religious Freedom
- Hon. Tim Kaine, Former Governor of Virginia
- Amb. Susan Burk, Special Representative of President Barack Obama for Nuclear Nonproliferation
- Amb. Suzan Johnson Cook, U.S. Ambassador at Large for International Religious Freedom
- Hon. Khaled Aljalahma, Deputy Chief of Mission, Embassy of the Kingdom of Bahrain to the United States

- Rev. Monsignor Jean-Francois Lantheaume, First Counselor (Deputy Chief of Mission), The Apostolic Nunciature of the Holy See to the United States
- Ms. Sara Al-Ojaili, Public Affairs/Liaison Officer, Embassy of the Sultanate of Oman to the United States
- Mr. Salim Al Kindie, First Secretary, Embassy of the Sultanate of Oman to the United States
- Ms. Fozia Fayyaz, Embassy of Pakistan to the United States
- Hon. Saida Zaid, Counselor, Embassy of Morocco to the United States
- Hon. Nabeel Munir, Minister-IV (Security Council), Pakistan Permanent Mission to the United Nations
- Hon. Josef Renggli, Minister-Counselor, Embassy of Switzerland to the United States
- Hon. Alyssa Ayres, Deputy Assistant Secretary for South and Central Asia, U.S. Department of State
- Amb. Karl Inderfurth, Senior Adviser and Wadhwani Chair in U.S.-India Policy Studies, Center for Strategic and International Studies
- Hon. Donald A. Camp, Senior Associate, Center for Strategic and International Studies
- Amb. Jackie Wolcott, Executive Director, U.S. Commission on International Religious Freedom
- Dr. Azizah al-Hibri, Commissioner, U.S. Commission on International Religious Freedom
- Mr. Isaiah Leggett, County Executive, Montgomery Count, Maryland
- Ms. Victoria Alvarado, Director, Office of International Religious Freedom, U.S. Department of State

- Dr. Imad Dean Ahmad, Director, Minaret of Freedom Institute
- Dr. Zainab Alwani, Assistant Professor of Islamic Studies, Howard University School of Divinity
- Ms. Deborah L. Benedict, Associate Counsel, U.S. Citizenship and Immigration Services, Department of Homeland Security
- Ms. Lora Berg, Senior Adviser to Special Representative to Muslim Communities, U.S. Department of State
- Dr. Charles Butterworth, Professor (Emeritus) of Government and Politics, University of Maryland, College Park
- Father John Crossin, Executive Director for Secretariat for Ecumenical and Interreligious Affairs, United States Conference of Catholic Bishops
- Major (Ret.) Franz Gayl, Senior Science Adviser, U.S. Marine Corps.
- Dr. Sue Gurawadena-Vaughn, Director of International Religious Freedom and South East Asia Programs, Freedom House
- Mr. Frank Jannuzi, Head of Washington Office, Amnesty International USA
- Mr. T. Kumar, International Advocacy Director, Amnesty International USA
- George Leventhal, Member of the Montgomery County Council
- Mr. Amer Latif, Visiting Fellow, Wadhwani Chair in U.S.-India Policy Studies, Center for Strategic and International Studies
- Mr. Tim Lenderking, Director of Pakistan Affairs, U.S. State Department

- Mr. Jalal Malik, International Affairs Officer, U.S. Army National Guard
- Mr. Naveed Malik, Foreign Service Officer, U.S. Department of State
- Ms. Dalia Mogahed, Senior Analyst and Executive Director, Gallup Center for Muslim Studies
- Mr. Paul Monteiro, Associate Director, White House Office of Public Engagement
- Major General David Quantock, United States Army Provost General
- Ms. Tina Ramirez, Director of International and Government Relations, The Becket Fund
- Rabbi David Saperstein, Director and Counsel, Religious Action Center for Reform Judaism
- Chaplain, Brigadier General Alphonse Stephenson, Director of the National Guard Bureau Office of the Chaplain
- Mr. Knox Thames, Director of Policy and Research, U.S. Commission on International Religious Freedom
- Mr. Eric Treene, Special Counsel for Religious Discrimination, Civil Rights Division, U.S. Department of Justice
- Dr. Hassan Abbas, Professor, Regional and Analytical Studies Department, National Defense University
- Mr. Malik Siraj Akbar, Reagan-Fascell Fellow, National Endowment for Democracy
- Mr. Matthew K. Asada, Congressional Fellow to Rep. Gary Peters

- Ms. Stacy Burdett, Director of Government and National Affairs, Anti-Defamation League
- Ms. Elizabeth Cassidy, Deputy Director for Policy and Research, U.S. Commission on International Religious Freedom
- Ms. Aimee Chiu, Director of Media, Communication, and Public Relations, American Islamic Congress
- Mr. Cornelius Cremin, Department of State, Bureau of Democracy, Human Rights and Labor, Acting Deputy Director and Foreign Affairs Officer for Pakistan
- Mr. Sadanand Dhume, Resident Fellow, American Enterprise Institute
- Dr. Richard Gathro, Dean of Nyack College, Washington D.C.
- Mr. Joe Grieboski, Chairman, The Institute on Religion and Public Policy
- Ms. Sarah Grieboski, The Institute on Religion and Public Policy
- Dr. Max Gross, Adjunct Professor, Prince Alwaleed Bin Talal Center for Muslim-Christian Understanding, Georgetown University
- Dr. Riaz Haider, Clinical Professor of Medicine, George Washington University
- Ms. Huma Haque, Assistant Director, South Asia Center, Atlantic Council
- Mr. Jay Kansara, Associate Director, Hindu American Foundation
- Mr. Hamid Khan, Senior Program Officer, Rule of Law Center, U.S. Institute for Peace
- Ms. Valerie Kirkpatrick, Associate for Refugees and U.S.

Center, U.S. Institute for Peace

- Ms. Valerie Kirkpatrick, Associate for Refugees and U.S. Advocacy, Human Rights Watch
- Mr. Alex Kronemer, Unity Productions
- Mr. Paul Liben, Executive Writer, U.S. Commission on International Religious Freedom
- Ms. Amy Lillis, Foreign Affairs Officer, U.S. Department of State
- Mr. Graham Mason, Legislative Assistant to Rep. Allyson Schwartz
- Ms. Lauren Markoe, Religion News Service
- Mr. Dan Merica, CNN.com
- Mr. Joseph V. Montville, Senior Associate, Merrimack

  College Center for the Study of Jewish-Christian-Muslim Relations
- Mr. Aaron Myers, Program Officer, Freedom House
- Ms. Attia Nasar, Regional Coordinating Officer, U.S. Department of State
- Ms. Melanie Nezer, Senior Director, US Policy and Advocacy, HIAS
- Dr. Elliott Parris, Bowie State University
- Mr. John Pinna, Director of Government and International Relations, American Islamic Congress
- Mr. Arif Rafiq, Adjunct Scholar, Middle East Institute
- Ms. Maya Rajaratnam, Amnesty International
- Ms. Rachel Sauer, Foreign Affairs Officer, U.S. Department of State
- Dr. Jerome Schiele, Dean of College of Professional

Studies, Bowie State University

- Ms. Samantha Schnitzer, Staff, United States Commission on International Religious Freedom
- Dr. Mary Hope Schwoebel, Senior Program Officer, Academy for International Conflict Management and Peacebuilding, U.S. Institute for Peace
- Ms. Sarah Schlesinger, International and Government Relations Associate, The Becket Fund
- Dr. Frank Sellin, Kyrgystan Desk Officer, U.S. Department of State
- Ms. Anna-Lee Stangl, Christian Solidarity Worldwide
- Ms. Kalinda Stephenson, Professional Staff, Tom Lantos Human Rights Commission
- Mr. Jordan Tama, Lead Democratic Staffer, Tom Lantos Human Rights Commission
- Mr. Shaun Tandon, AFP
- Dr. Wilhelmus Valkenberg, Professor of Religion and Culture, The Catholic University of America
- Mr. Anthony Vance, Director of External Affairs, Baha'is of the United States
- Mr. Jihad Saleh Williams, Government Affairs Representative, Islamic Relief USA
- Ms. Amelia Wang, Chief of Staff to Congresswoman Judy Chu
- Ms. Moh Sharma, Legislative Fellow to Congresswoman Judy Chu

# యు.ఎస్. కాంగ్రెస్ - సభా తీర్మానము 709

112వ కాంగ్రెస్

2వ సెషన్ **హెచ్. రెసి. 709**

పరమ పూజ్యులు, అహ్మదియ్యముస్లిమ్ సమాజము యొక్క ప్రపంచవ్యాప్త ఆధ్యాత్మిక మరియు పరిపాలనా ముఖ్యులు,హద్రత్ మిర్జా మస్రూర్ అహమద్ గారినివాషింగ్టన్, డిసి కి ఆహ్వానిస్తూ,ప్రపంచశాంతి, న్యాయము, అహింస, మానవ హక్కులు,మత స్వేచ్ఛ మరియు ప్రజాస్వామ్యము పట్ల వారికి గల నిబద్ధతను గుర్తించడమైనది.

ప్రతినిధుల సభ యందు

జూన్ 27, 2012.

కాలిఫోర్నియాకు చెందిన శ్రీమతి జో లాఫ్గ్రెన్ (తన తరఫున, శ్రీ షెర్మాన్, వర్జీనియాకు చెందిన శ్రీ కన్నోల్లీ, శ్రీ హింఛే, శ్రీమతి ఎషూ, శ్రీమతి స్పీయియర్, శ్రీమతి రిచర్డ్ సన్, శ్రీ ష్చిఫ్, శ్రీమతి ష్కా కౌస్కీ, శ్రీ హోండా, శ్రీ వూల్ఫ్, శ్రీ పీటర్స్, శ్రీ డెంట్, శ్రీమతి ఛూ, శ్రీ బెర్మన్, అరిజోనా కు చెందిన శ్రీ ఫ్రాంక్స్, టెక్సాస్ కు చెందిన శ్రీమతి జాక్సన్ లీ, శ్రీమతి ష్వార్ట్జ్, లోవా కు చెందిన శ్రీ బ్రేలీ మరియు శ్రీ మెక్ గవర్న్ గారలు)ఈ క్రింది తీర్మానమును ప్రవేశపెట్టడం జరిగింది. దానిని విదేశీ వ్యవహారాల కమిటీకి పంపడమైనది.

# తీర్మానము

పరమ పూజ్యులు, అహ్మదియ్యముస్లిమ్ సమాజము యొక్క ప్రపంచవ్యాప్త ఆధ్యాత్మిక మరియు పరిపాలనా ముఖ్యులు,హద్రత్ మిర్జా మస్రూర్ అహమద్ గారినివాషింగ్టన్, డిసి కి ఆహ్వానిస్తూ,ప్రపంచశాంతి, న్యాయము, అహింస, మానవ హక్కులు,మత స్వేచ్ఛ మరియు ప్రజాస్వామ్యము పట్ల వారికి గల నిబద్ధతను గుర్తించడమైనది.

అంతే గాక,2012 జూన్ 16 నుండి, 2012, జూలై 2 వరకు పరమ పూజ్యులు, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల కొద్దీ సభ్యులు గల ఒక అంతర్జాతీయ మత సంస్థ అయిన ఆహ్మదియ్యముస్లిమ్ సమాజము యొక్క ప్రపంచవ్యాప్త ఆధ్యాత్మిక మరియు పరిపాలనా ముఖ్యులు, హద్రత్ మిర్జా మస్రూర్ అహమద్ గారు యునైటెడ్ నేషన్స్ కు ఒక చారిత్రాత్మక పర్యటన చేస్తున్నారు;

అదే విధంగా,పరమ పూజ్యులు, మిర్జా గులామ్ అహమద్ కుజీవితకాల హోదాతో అయిదవ ఖలీఫాగా 2003 సంవత్సరం ఏప్రిల్ 22 వ తేదీన ఎన్నికయ్యారు;

అదే విధంగా,తన ఆధ్యాత్మిక ప్రసంగాలు, ఉపన్యాసాలు, వేడుకలు మరియు వ్యక్తిగత సమావేశాల ద్వారా ప్రపంచ శాంతి స్థాపనకు కృషిచేస్తున్న ముస్లిములలో అగ్రగణ్యులుగా ఉంటున్న పరమ పూజ్యులు నిరంతరంగా మానవాళికి ఆహ్మదియ్య సేవా విలువలు, ప్రాపంచిక మానవహక్కులు మరియు శాంతి, న్యాయముతో కూడిన సమాజము కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారు.

అదే విధంగా, ఆహ్మదియ్య ముస్లిమ్ సమాజము పదే పదే కష్టాలను, ఇబ్బందులను, వివక్షతను, నిర్దాక్షిణ్యాన్ని మరియు హింసనూ చవి చూసింది. 2010, మే నెల 28న, పాకిస్థాన్ లోని లాహోర్ యందు, ఆహ్మదియ్య వ్యతిరేక ఉగ్రవాదులు ఆహ్మదియ్య ముస్లిమ్ సమాజానికి చెందిన రెండు మశీదులపై దాడి చేసిన సందర్భంగా 86 మంది అహమదీ ముస్లిములు చంపబడ్డారు.

అహమదీ ముస్లిములు నిరంతరాయంగా వేధింపులను ఎదుర్కొంటు న్నప్పటికీ కూడా,పరమ పూజ్యులు హింసాత్మక విధానాలను వ్యతిరేకిస్తూ నిషేధిస్తున్నారు.

మానవాళికి సేవ చేయడం మరియు సేవను ప్రోత్సహించడం కొరకు, వివిధ దేశాల అధ్యక్షులను, ప్రధానమంత్రులను, పార్లమెంటు సభ్యులను మరియు దేశాల రాయబారులను కలుసుకోవడం కొరకు,పరమ పూజ్యులువిశ్వ వ్యాప్తముగా పర్యటించారు.

అదే విధంగా, ఐక్యరాజ్య సమితిని సందర్శించినప్పుడు,పరమ పూజ్యులు వేలకొలది అమెరికన్ ముస్లిములను కలుసుకొంటారు. అంతే కాకుండా ప్రజలందరికీ శాంతి మరియు న్యాయమును పెంపొందించు దిశగా వారితో సత్సంబంధాలను బలోపేతము చేసుకొను నిమిత్తము యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వ నాయకులను కూడా కలుసుకొంటారు; మరియు

2012, జూన్ 27 ఉదయము క్యాపిటల్ హిల్ వద్ద రేబర్న్ హౌస్ కార్యాలయ భవనములో జరిగే ఒక ప్రత్యేక ద్వైపాక్షిక ఆహ్వాన కార్యక్రమములో పరమ పూజ్యులు " శాంతికి మార్గము: దేశాల మధ్య న్యాయమైన సంబంధాలు" అనే అంశం గురించి ప్రధానోపన్యాసము గావిస్తారు.

కావున, ప్రస్తుతం ,

ప్రతినిధుల మహాసభ ఈ క్రింది విధంగా తీర్మానించడమైనది:-

పరమ పూజ్యులు మిర్జా మస్రూర్ అహమద్ గారిని వాషింగ్టన్,డిసి కి ఆహ్వానించడమైనది;

వ్యక్తిగత మరియు ప్రపంచ శాంతి మరియు వ్యక్తిగత మరియు ప్రాపంచిక న్యాయమును పెంపొందించడం పట్ల పరమ పూజ్యుల వారిని శ్లాఘించడమైనది; మరియు

తీవ్రమైన వేధింపు మరియు వివక్షలను ఎదుర్కొంటున్నప్పటికీ, అహమదీ ముస్లిములు ఎట్టి పరిస్థితుల్లోనూ ఏవిధమైన హింసాయుత చర్యలకయినా సరే, పాల్పడకుండా నిరంతరంగా ఆమోదింప జేస్తున్న ఆయన కృషిని కీర్తిస్తూ పరమ పూజ్యుల వారిని శ్లాఘించడమైనది.

# న్యాయ మార్గము

## *దేశముల మధ్య న్యాయపూరిత సంబంధములు*

బిస్మిల్లాహిర్-రహమానిర్-రహీమ్-అల్లాహ్

పేరున,అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు.

ప్రియమైన ప్రత్యేక అతిథులారా — అస్సలాము అలైకుమ్ వ రహ్మాతుల్లాహి వ బరకాతుహు — అల్లాహ్ యొక్క శాంతి మరియు ఆశీస్సులు మీ అందరిపై సదా ఉండుగాక!.

ముందుకు వెళ్ళే ముందు, నేను మాట్లాడదలచుకొన్న విషయాలను వినేందుకు సమయము నిచ్చి ఇక్కడికి విచ్చేసిన మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ అవకాశాన్ని నేను వినియోగించు కోవాలని అనుకుంటున్నాను. ఒక విస్తృతమైన మరియు విశాలమైన విషయం గురించి మాట్లాడమని నన్ను కోరడం జరిగింది. అది అనేక విధాలుగా బహుముఖమైన అంశము. కాబట్టి,ఇంత తక్కువ సమయములో దాని గురించి విపులంగా మాట్లాడడం నాకు సాధ్యము కాదు. నన్ను మాట్లాడమని కోరిన అంశము, ప్రపంచశాంతిని స్థాపించడం గురించి. ఔను, తప్పకుండా ఇది చాలా ముఖ్యమైన మరియు ప్రపంచము నేడు ఎదుర్కొంటున్న కీలకమైన సమస్య. అయినప్పటికీ, సమయము తక్కువగా ఉంది కాబట్టి, ఇస్లామిక్ ధర్మము దృష్ట్యా, దేశాల మధ్య న్యాయమైన మరియు సమానత్వ సంబంధాల ద్వారా శాంతి స్థాపన గురించి క్లుప్తంగా మాత్రమే వివరిస్తాను.

నిజం ఏమిటంటే, శాంతి మరియు న్యాయము అనే రెండూ విడదీయ లేనివి. ఒకటి లేకుండా మరోదానిని మీరు పొందలేరు. తప్పకుండా ఈ సూత్రాన్ని తెలివైనవాళ్ళు మరియు మేధావులు అర్థం చేసుకొంటారు. ప్రపంచములో అశాంతిని సృష్టించేందుకు కంకణం కట్టుకొన్న కొందరిని ప్రక్కన పెడితే, న్యాయము మరియు సమత ఉన్న చోట అన్యాయమూ లేదా అశాంతి రాజ్యమేలడానికి ఏ సమాజమూ, ఏ దేశమూ లేదా మొత్తం ప్రపంచములోనే ఎవ్వరూ కోరుకోరు. ఏది ఏమైనప్పటికీ, ప్రపంచములోని చాలా భాగాల్లో అన్యాయము మరియు అశాంతి నెలకొని ఉండటాన్ని మనం చూస్తున్నాము. అటువంటి అస్తవ్యస్త పరిస్థితి వివిధ దేశాల మధ్య సంబంధాల విషయములో అంతర్గతంగా మరియు బయట కూడా కనిపిస్తోంది. న్యాయం మీద ఆధారపడే

తమ విధానాలుంటాయని అన్ని ప్రభుత్వాలు చెప్పినప్పటికీ కూడా అటువంటి స్థితి మరియు ఘర్షణ వాతావరణం కనిపిస్తుంటుంది. శాంతిస్థాపనయే తమ ప్రాథమిక ధ్యేయమని అందరూ అంటారు. ఇంకా, సాధారణంగా, ప్రపంచములో తీరికలేనితనం మరియు ఉత్సుకత పెరిగిపోతోందనీ, అందువల్లనే అస్తవ్యస్త స్థితి వ్యాపిస్తూ ఉందని కొద్దిగా సందేహం ఉంది.రేఖ వెంబడి ఏదో ఒక చోట న్యాయావసరాలు తీరలేదని ఇది స్పష్టంగా నిరూపిస్తోంది.కాబట్టి, ఎక్కడైతే మరియు ఎప్పుడైతే అసమానత ఉంటుందో, అప్పుడు తక్షణమే దానిని నిర్మూలించే ప్రయత్నము జరగాల్సిన ఆవశ్యకత ఉంది. అందువల్ల, ప్రపంచ వ్యాప్త అహ్మదియ్య ముస్లిమ్ సమాజము యొక్క అధిపతిగా, న్యాయము ఆధారంగా శాంతి సాధన యొక్క ఆవశ్యకత గురించి నేను కొన్ని అంశాలను మీ ముందు ఉంచాలని భావిస్తున్నాను.

ఆహ్మదియ్య ముస్లిమ్ సమాజము పూర్తిగా ఒక మతపరమైన సమాజము. ఈ శకములో ఉద్భవించి, ఇస్లామ్ యొక్క నిజమైన బోధనల ద్వారా ప్రపంచానికి వెలుగును ప్రసాదించాల్సిన మెస్సియా మరియు సంస్కర్త నిజంగా ఆవిర్భవించాడనేది మా ధృఢమైన విశ్వాసము. మా సమాజము యొక్క వ్యవస్థాపకుడు ఖాదియాన్ యొక్క హద్రత్ మిర్జా గులామ్ అహమద్‌ఎఎస్, ప్రామాణిక మెస్సియా మరియు సంస్కర్త కాబట్టి మేము అతడిని స్వీకరించాము. పవిత్ర ఖురాన్ ఆధారితమైన ఇస్లామ్ యొక్క నిజమైన మరియు సత్యమైన బోధనల ప్రకారము నడచుకొని, దాని గురించి ప్రచారము చేయవలసిందిగా అతడు తన శిష్యులపై ఒత్తిడి తెచ్చాడు. కాబట్టి, శాంతి స్థాపన గురించి మరియు న్యాయమైన అంతర్జాతీయ సంబంధాలను నెలకొల్పే విషయంగా నేను చెప్పబోయే ప్రతి విషయమూ ఖురాన్ బోధనల ఆధారంగానే ఉంటుంది.

ప్రపంచ శాంతి స్థాపనకు సంబంధించి, మీరందరూ క్రమం తప్పకుండా మీ అభిప్రాయాలను వ్యక్తీకరిస్తూ, నిజంగా గొప్ప ప్రయత్నం చేస్తున్నారు. మీ సృజనాత్మక మరియు తెలివైన మనసులు గొప్ప ఆలోచనలను, ప్రణాళికలను మరియు నిజంగా శాంతి యొక్క దార్శనికతను వెలువరిస్తాయి. అందువల్ల, నేను ఈ సమస్య గురించి ప్రాపంచిక లేదా రాజకీయ ధృక్కోణముతో చూస్తూ ఎక్కువగా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే పూర్తిగా నా దృష్టి అంతా మతం ఆధారంగా శాంతిని నెలకొల్పడమెలాగా అనే అంశం పైనే ఉంటుంది.

ఈ కారణంగా, ఇంతకు మునుపు నేను చెప్పినట్లుగా, పవిత్ర ఖురాన్ యొక్క బోధనల ఆధారంగా కొన్ని అతి ముఖ్యమైన మార్గదర్శకాలను మీ

ముందు ఉంచబోతున్నాను. మానవ పరిజ్ఞానం మరియు తెలివితేటలు కచ్చితమైనవి కావనీ, అయితే వాస్తవంగా పరిమితమైనవనీ ఎల్లప్పుడూ గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. అందువల్ల, నిర్ణయాలు చేసేటప్పుడు లేదా ఆలోచించేటప్పుడు తరచుగా కొన్ని అంశాలు మనుషుల మనసుల్లో ప్రవేశిస్తుంటాయి. ఒక వ్యక్తి తన స్వంత హక్కులను తీర్చుకొనే ప్రయత్నాలకు దారి తీసేలా అవి తీర్పులను వెలువరించగలుగుతాయి. ఆఖరుకు, ఒక అన్యాయమైన ఫలితము వచ్చే నిర్ణయానికి ఇది దారి తీయగలదు. ఏది ఏమైనా, దేవుడి చట్టము కచ్చితమైనది మరియు ఎటువంటి స్వార్థ ప్రయోజనాలు లేదా అసమంజస విధానాలూ ఉండనిదీ. ఎందుకనగా, దేవుడు మాత్రమే మంచినీ మరియు తన సృష్టికి మంచి జరగాలనీ ఆశిస్తాడు, కాబట్టి, అతని చట్టము పూర్తిగా న్యాయముపైననే నిర్మితమై ఉంటుంది. ఎప్పుడైతే ఈ కీలకమైన అంశాన్ని ప్రపంచములోని ప్రజలందరూ గుర్తించి అర్థం చేసుకొనే రోజు వస్తుందో, ఆ రోజే నిజమైన మరియు శాశ్వతమైన శాంతి స్థాపనకు పునాదిరాయి పడుతుంది. లేకపోతే, ప్రపంచ శాంతి స్థాపనకు అవిశ్రాంతంగా ప్రయత్నాలు చేసినప్పటికీ అవి విలువైన ఫలితాలను అందించడానికి సరిపోవని మనం గమనిస్తూనే ఉంటాము.

మొదటి ప్రపంచ యుద్ధము ముగిసిన తర్వాత, భవిష్యత్తులో అన్ని దేశాల మధ్య మంచి మరియు శాంతియుత సంబంధాలు ఉండాలని కొన్ని దేశాల నాయకులు ఆశించారు. అందువల్ల, ప్రపంచ శాంతి సాధనకు చేసే ప్రయత్నములో దేశాల సమూహము ఏర్పడింది. ప్రపంచ శాంతిని సాధించి, భవిష్యత్తులో యుద్ధాలు సంభవించకుండా నివారించడమే దీని ప్రాథమిక లక్ష్యం.

దురదృష్టవశాత్తూ,ఈ సమూహపు నియమాలు మరియు అది చేసిన తీర్మానాలలో కొన్నిలోపాలు మరియు బలహీనతలు ఉండటంతో అవి అన్ని దేశాల యొక్క ప్రజలందరి హక్కులను సరిసమానంగా, సరైన విధంగా కాపాడలేక పోయాయి. దాని పర్యవసానముగా, ఉన్న అసమానతల ఫలితంగా, దీర్ఘకాలిక శాంతి నెలకొనలేక పోయింది. ఆ సమూహపు ప్రయత్నాలు విఫలమై ప్రత్యక్షంగా అది రెండవ ప్రపంచ యుద్ధానికి దారి తీసింది.

జరిగినఅసమాంతర విధ్వంసము మరియు వినాశనము వల్ల ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 75 మిలియన్ల మంది తమ ప్రాణాలు కోల్పోయారనీ, అందులో ఎక్కువమంది అమాయక పౌరులనే సంగతి మనందరికీ తెలుసు.

ఆ యుద్ధము, ప్రపంచము యొక్క కళ్ళు తెరిపించడానికి అవసరమైన దాని కంటే ఎక్కువే చేసింది. ప్రపంచములో శాంతి నెలకొల్పబడేలా చేయడానికై ప్రపంచ ప్రజలందరి న్యాయాధారిత హక్కులు రక్షింపబడడానికి అవసరమైన తెలివైన విధానాలను రూపొందించడానికి అది అవకాశమును కల్పించింది. ఆ సమయములో ప్రపంచము యొక్క ప్రభుత్వాలు ప్రపంచశాంతి స్థాపనకు కొంత వరకు ప్రయత్నాలు చేశాయి. ఆ ఫలితంగానే ఐక్యరాజ్య సమితి స్థాపించబడింది.

అయినప్పటికీ, ఐక్యరాజ్య సమితి ద్వారా ఆ మహోత్కృష్టమైన ఉద్దేశ్యము నెరవేరడం అసాధ్యమయ్యేలా కనిపించింది. ఆవైఫల్యానికి ఋజువుగా నిజంగానేడు కొన్ని ప్రభుత్వాలు బాహాటంగా ప్రకటనలు చేస్తున్నాయి. శాంతి స్థాపన కొరకై, న్యాయాధారితమైన అంతర్జాతీయ సంబంధాలకు సంబంధించి ఇస్లామ్ ఏమి చెబుతోంది? మన జాతీయతలు లేదా నైతిక నేపధ్యాలు మనకు ఒక గుర్తింపుగా పని చేస్తే, అవి ఏ రూపములోనూ ఎటువంటి ఆధిక్యతనూ ప్రదర్శించ జాలవని పవిత్ర ఖురాన్ లో, దేవుడు స్పష్టంగా పేర్కొన్నాడు.

అందువల్ల,మనుషులందరూ సమానముగా జన్మించారని ఖురాన్ స్పష్టం చేస్తోంది. పైగా, పవిత్ర ప్రవక్త మొహమ్మద్ఎస్ఎ చేసిన చివరి ప్రబోధ ఉపన్యాసములో ఒక అరబ్బు, అరబ్బు కాని మరొక వ్యక్తికి అధికుడు కాదనీ, అలాగే అరబ్బు కాని వ్యక్తి అరబ్బుకు అధికుడు కాదనే విషయాన్ని ముస్లిము లందరూ ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని సూచించాడు.

ఒక శ్వేత జాతి వ్యక్తి, నల్లజాతి వ్యక్తికి అధికుడు కాదనీ, అలాగే నల్లజాతి వ్యక్తి శ్వేత జాతి వ్యక్తికి అధికుడు కాదని ఆయన బోధించాడు. అందువల్ల అన్ని జాతుల మరియు అన్ని వర్ణాల ప్రజలూ సమానమే అనేది సుస్పష్టమైన ఇస్లామ్ బోధన. ఎటువంటి వివక్షలేదా పక్షపాతము లేకుండా ప్రజలందరికీ సమాన హక్కులు ఇవ్వాలనేది కూడాస్పష్టం చేయబడింది. వివిధ సమూహాలు మరియు దేశాల మధ్య సామరస్యానికీ మరియు శాంతి స్థాపనకు పునాది వేసేందుకు ఇది మూలభూతమైన బంగారుసూత్రము.

అయినప్పటికీ, నేడు శక్తివంతమైన మరియు బలహీనమైన దేశాల మధ్య ఒక విభజన రేఖ ఉందని మనం గమనిస్తున్నాము. ఉదాహరణకు, ఐక్యరాజ్య సమితిలో కొన్ని నిర్ణీత దేశాల మధ్య ఒక వ్యత్యాసాన్ని మనం చూస్తున్నాము. అందువల్ల, భద్రతా మండలిలో కొందరు శాశ్వత సభ్యులు మరికొందరు తాత్కాలిక సభ్యులు ఉన్నారు. ఈ విభజన అంతర్గతమైన ఆసక్తిని మరియు విసుగునూ కలిగిస్తున్నట్లుగా ఋజువుచేస్తోంది. అందువల్లనే కొన్ని దేశాలు

అసమానతకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లుగా మనం క్రమం తప్పని నివేదికలను వింటున్నాము. అన్ని విషయాల్లోనూ సంపూర్ణ న్యాయము మరియు సమానత్వమును ఇస్లామ్ బోధిస్తోంది. అందువల్లనే, పవిత్ర ఖురాన్ యొక్క ఆధ్యాయము 5, వచనము 3 యందు చాలా కీలకమైన మార్గదర్శక సూత్రాన్ని గమనిస్తాము.న్యాయము యొక్క అవసరాలను పూర్తిగా తీర్చేందుకై, ద్వేషము మరియు శతృత్వముతో హద్దులు మీరి నడచుకొనే వారిని కూడా సమంజసమైన మరియు సమానత్వమైన రీతిలో చూసుకోవాలని ఈ వచనము పేర్కొంటున్నది. మంచితనం మరియు ధర్మము గురించి మీకు ఎవ్వరు ఏమి చెప్పినా దానిని మీరు స్వీకరించాలి, మరియు పాపపు చర్య లేదా అన్యాయమైన ప్రవర్తన గురించి మీకు ఎవ్వరు ఏమి చెప్పినా దానిని మీరు తిరస్కరించాలని ఖురాన్ బోధిస్తున్నది.

ఎటువంటి న్యాయ ప్రామాణికతను ఇస్లామ్ కోరుకుంటున్నది అనేప్రశ్న సహజంగానే ఉదయించదా? ఆధ్యాయము 4, వచనము 136 లో, మీ గురించి మీచే స్వయంగా లేదా మీ తల్లిదండ్రులు లేదా మీకు అత్యంత ప్రీతిపాత్రమైన వారిచే పరీక్షింపబడినప్పటికీ, న్యాయమును మరియు సత్యమును పైకెత్తుకో వడానికై మీరు దానికి గురి కాక తప్పదని పవిత్ర ఖురాన్ పేర్కొంటున్నది.

శక్తివంతమైన మరియు ధనిక దేశాలు పేద మరియు బలహీన దేశాల యొక్క న్యాయమైన హక్కులను బలవంతముగా కాలరాయరాదు. అలాగే, పేద మరియు బలహీన దేశాలు తమ హక్కులను కాపాడుకొనే ప్రయత్నములో తమకంటే పేద అయిన దేశాలతో వారికి అన్యాయము కలుగు రీతిలో వ్యవహరించరాదు. మరో వైపున, ఎప్పుడు అవకాశం కలిగినప్పటికీ, పేద మరియు బలహీన దేశాలు, శక్తివంతమైన లేదా ధనిక దేశాలకు హాని కలిగించు చర్యలను చేపట్టరాదు.

అందుకు బదులు, ఇరు పక్షాలూ భవిష్యత్తులో న్యాయ సూత్రాలకు పూర్తిగా కట్టుబడే ప్రయత్నం చేయాలి. నిజంగా, దేశాల మధ్య శాంతియుత సంబంధాల నిర్వహణలో ఇది చాలా కీలక ప్రాధాన్యత కలిగిన అంశము. దేశాల మధ్య న్యాయం మీద ఆధారపడిన శాంతికి అవసరమైన మరొక అంశము గురించి పవిత్ర ఖురాన్ ఆధ్యాయము 15, వచనము 89 లో ఇవ్వబడింది. ఏ పక్షము కూడా ఇతర దేశాల సంపద మరియు వనరుల పట్ల శత్రు భావముతో చూడకూడదని అది చెబుతోంది. అదే విధంగా, వారికి సహాయం చేస్తున్నామని లేదా మద్దతునిస్తున్నామనే తప్పుడు కారణం చూపి, మరొక

దేశం యొక్క వనరులను అన్యాయముగా ఆక్రమించుకొనరాదు. అందువల్ల, సాంకేతిక నైపుణ్యమును అందజేస్తున్నామనే నెపముతో, ప్రభుత్వాలు అన్యాయ పూరితమైన వ్యాపార వ్యవహారాలు లేదా ఒప్పందాలను ఇతర దేశాలతో కుదుర్చుకొనే అవకాశాన్ని తీసుకోరాదు. అదే విధంగా, సాంకేతిక నైపుణ్యము లేదా సహాయమును అందజేస్తున్నామనే మిషతో, ప్రభుత్వాలు, అభివృద్ధి చెందుతున్న దేశాల సహజవనరుల లేదా ఆస్తులపై నియంత్రణ సాధించడానికి ప్రయత్నించరాదు. తమ సహజ వనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి తక్కువ చదువుకొన్న ప్రజలు లేదా ప్రభుత్వాలకు అవగాహన కల్పించాల్సి వచ్చిన చోట్ల, ఆ పని చేయాలి.

అప్పుడు, తక్కువ అదృష్టవంతులైన ప్రజలకు సేవ మరియు సహాయము చేసేందుకు ఆయా దేశాలు మరియు ప్రభుత్వాలు పని చేయాలి. అయినప్పటికీ, అటువంటి సేవను, జాతీయ లేదా రాజకీయ ప్రయోజనాలను పొందడానికి గానీ లేదా స్వార్థ ప్రయోజనాలను తీర్చుకొనే ఉద్దేశంతో గానీ అందించకూడదు.  గత ఆరు లేదా ఏడు దశాబ్దాలుగా,పేద దేశాల పురోగతికి సహకరించాలనే ఉద్దేశ్యముతో ఐక్య రాజ్య సమితి అనేక కార్యక్రమాలను లేదా ఫౌండేషన్లను ప్రారంభించడాన్ని మనం చూస్తున్నాము. ఈ ప్రయత్నం దిశగా అభివృద్ధి చెందుతున్న దేశాల సహజ వనరుల గురించి వారు ఆరా తీయడం జరిగింది.

ఈప్రయత్నాలు జరిగినప్పటికీ కూడా, ఏ ఒక్క పేద దేశము కూడా అభివృద్ధి చెందిన దేశపు స్థాయి లేదా దశకు చేరుకోలేదు. బహుశః అనేక అభివృద్ధి చెందని దేశాల యొక్క ప్రభుత్వాల శృతి మించిన అవినీతి దీనికి ఒక కారణమై ఉండవచ్చు.

విచారకరమైనప్పటికీ, ఇంత జరిగినప్పటికీ కూడా, తమ స్వీయ ప్రయోజనాల కోసం అభివృద్ధి చెందిన దేశాలు అటువంటి ప్రభుత్వాలతో వ్యవహారాలను కొనసాగిస్తూనే ఉన్నాయని నేను చెప్పక తప్పడం లేదు. వాణిజ్య వ్యవహారాలు, విదేశీ సహాయము మరియు వ్యాపార ఒప్పందాల ప్రక్రియలు కొనసాగుతూనే ఉన్నాయి. దీని ఫలితంగా, సమాజములోని పేద మరియు అణగారిన వర్గాలలో విసుగు మరియు అవిశ్రాంతతలు పెరిగిపోవడం కొనసాగుతూనే ఉంది. ఇది ఆయా దేశాలలో తిరుగుబాటుకు మరియు అంతర్గత అశాంతికీ దారి తీస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని పేద ప్రజలు మరింత విసిగిపోయి, వారి స్వంత నాయకుల మీద మాత్రమే కాకుండా

పెద్ద శక్తులకు కూడా ఎదురు తిరుగుతున్నారు. ఇది తీవ్రవాద సమూహాల చేతుల్లోనికి వెళ్ళి, వారు పేదల అసహనాన్ని అవకాశంగా తీసుకొని అటువంటి వారిని తమ సమూహాల్లోనికి చేరేలా ప్రోత్సహిస్తూ వారి ద్వేష పూరిత తీవ్రవాద విధానాలకు మద్దతు కూడగట్టుకొనేలా చేసింది. దీని చిట్ట చివరి ఫలితము ప్రపంచములో శాంతికి విఘాతాన్ని కలిగించింది.

అందువల్ల, శాంతి కోసం ఇస్లామ్ వివిధ రీతులుగా మన దృష్టిని మళ్ళించింది. అందుకోసం సంపూర్ణ న్యాయం అవసరం. దానికి ఎల్లప్పుడూ విశ్వసనీయ ధృవీకరణను ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. దానికి ఇతరుల సంపదపై ద్వేషపూరిత దిశలో మన దృష్టి పడకుండా ఉండడం కావాలి. అభివృద్ధి చెందిన దేశాలు తమ స్వార్థ ప్రయోజనాలను ప్రక్కకు పెట్టాలి, పై పెచ్చు తక్కువ అభివృద్ధి చెందిన మరియు పేద దేశాలకు నిజమైన నిస్వార్థ స్వభావముతో మరియు సేవా స్ఫూర్తితో సహాయము చేయడం దీనికి అవసరము. ఇవన్నీ జరిగినట్లయితేనే, నిజమైన శాంతి స్థాపన జరుగుతుంది.

పైన పేర్కొన్న అన్ని పద్ధతులు చేపట్టినప్పటికీ, ఏ దేశమైనా పరిమితులను మీరి మరొక దేశముపై దాడి చేసి, ఆ దేశపు సహజవనరులను అన్యాయంగా తన నియంత్రణలోనికి తీసుకున్నట్లు యితే, అటువంటి క్రూరమైన చర్యలను ఆపడానికి ఇతర దేశాలు తగిన చర్యలను చేపట్టాలి. అయితే అలా చేయడంలో వారు ఎల్లప్పుడూ న్యాయంగా ప్రవర్తించాలి.

ఇస్లామిక్ బోధనల ఆధారంగా చర్య తీసుకొనేందుకు అవసరమైన పరిస్థితులను ఖురాన్ అధ్యాయము49 లో వివరించబడి ఉంది. రెండుదేశాలు వివాదములో ఉండి, అది యుద్ధానికి దారితీసి నప్పుడు,చర్చలు మరియు దౌత్యం కోసం ఇతర ప్రభుత్వాలు వారికి నచ్చచెప్పడానికి గట్టిగా ప్రయత్నించాలనీ, అందువల్ల వారు ఒక ఒప్పందానికి వచ్చి చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి అవకాశం కలుగుతుందని అది బోధిస్తుంది. అయినా, ఒకవేళ, ఏదో ఒక పక్షము ఒప్పందము యొక్క నియమనిబంధనలకు అంగీకరించక,యుద్ధాన్నే కోరుకున్నట్లయితే, అప్పుడు మిగతా దేశాలన్నీ ఐక్యమై ఆ దురాగతానికి కారణమైన దేశాన్ని ఆపేందుకు పోరాడాలి. ఎప్పుడైతే ఆ దురాగత దేశము ఓడిపోయి పరస్పర బేరసారాలకు అంగీకరిస్తుందో, అప్పుడు అన్ని పక్షాలూ సమస్య పరిష్కారముతో పాటుగా దీర్ఘకాలిక శాంతి స్థాపన దిశగా ఒప్పందానికై కృషి చేయాలి.

ఏ దేశము కూడా చేతులు కట్టివేయబడేందుకు దారి తీయునట్లుగా కఠినమైన మరియు అసమంజసమైన పరిస్థితులను ప్రేరేపించరాదు.

ఎందుకంటే, దీర్ఘకాలములో అది ముదిరిపోయి,అవిశ్రాంతత వ్యాప్తికి దారితీయ గలదు. అటువంటి అవిశ్రాంతత యొక్క ఫలితము మరొక రుగ్మత అవుతుంది. రెండు పక్షాల మధ్య మంచి సామరస్యత కోసం ఒక మూడవ పక్షపు ప్రభుత్వము ప్రవేశించిన చోట, అది పూర్తి నిష్పాక్షికంగా నిజాయితీగా పని చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఒక పక్షము తనకు వ్యతిరేకంగా మాట్లాడినప్పటికీ ఈ నిష్పాక్షికత అలాగే నిలిచి ఉండాలి. కాబట్టి, అటువంటి పరిస్థితుల్లో మూడవ పక్షము ఎటువంటి కోపతాపాలను ప్రదర్శించరాదు, ప్రతీకారము తీర్చుకొనరాదు మరియు అసమంజసంగా ప్రవర్తించరాదు. అన్ని పక్షాలూ వారి వారి హక్కులను వినియోగించుకొనేలా చూడాలి. అందువల్ల, కల్పించవలసిన న్యాయావసరాల కొరకు, పరిష్కారం కోసం రాయబారము సలుపు దేశాలు, ఎవరికి వారు,వారి వ్యక్తిగత ప్రయోజనాలను తీర్చుకొనుటకు కాకుండా, లేదా ఏ దేశము నుండి అయినా ప్రయోజనాన్ని పొందేందుకు ప్రయత్నించకుండా ఉండాల్సిన ఆవశ్యకత ఉంది.

ఏ పక్షము యొక్క వ్యవహారములో కూడా అన్యాయముగా లేదా ఒత్తిడితో గానీ వారు జోక్యం చేసుకోకూడదు. ఏ దేశము యొక్క సహజ వనరులనయినా అవకాశముగా తీసుకొనరాదు. ఏ దేశముపైననూ అనవసరమైన మరియు అసమంజసమైన హద్దులను విధించరాదు. ఎందుకంటే, అది న్యాయమూ కాదు, లేదాదేశాలమధ్య సంబంధాలను మెరుగు పరచగల మార్గము కూడా కాదు.

సమయాభావము దృష్ట్యా, నేను ఈ విషయాల గురించి చాలా క్లుప్తంగా మాత్రమే మాట్లాడాను. సంక్షిప్తంగా, మనం ప్రపంచములో శాంతి స్థాపనను గనక ఆశిస్తున్నట్లయితే, అప్పుడు మనం గొప్పమంచి కోసం మన వ్యక్తిగత మరియు జాతీయ ప్రయోజనాలను ప్రక్కనబెట్టి, అందుకు బదులుగా మనం పూర్తిగా న్యాయముపై ఆధారపడియున్న పరస్పర సంబంధాలను స్థాపించాలి. లేదంటే, కూటముల వల్ల భవిష్యత్తులో వర్గాలు ఏర్పడవచ్చు, లేదా, వాటి ప్రారంభం మొదలైందని కూడా నేను చెప్పగలను, మరియుప్రపంచములో ఈ జాఢ్యం పెరగడమనేది కొనసాగవచ్చు, చివరికి అది మహా వినాశనానికి కూడా దారి తీయవచ్చుననే నా మాటలతో మీలో కొందరైనా ఏకీభవిస్తారు. అటువంటి మహా విధ్వంసము లేదా మారణహోమము యొక్క ప్రభావము తప్పనిసరిగా అనేక తరాల పాటుగా నిలిచిఉంటుంది.

కాబట్టి, నేను వివరించినట్లుగా ప్రపంచము యొక్క అతి పెద్ద అగ్ర రాజ్యంగా యునైటెడ్ స్టేట్స్, నిజమైన న్యాయము మరియు సదుద్దేశాలతో

ప్రపంచ శాంతి స్థాపనలో కీలక పాత్రను పోషించాల్సి ఉంది. ఒకవేళ అలా జరిగినట్లయితే, మీ గొప్ప ప్రయత్నాలను,కృషినీ ప్రపంచము ఎప్పటికీ గుర్తు పెట్టుకొంటుంది. ఇది నిజం కావాలని నా ప్రార్థన.

అనేక ధన్యవాదాలు. మరొక్కసారి కృతజ్ఞతలు.

మన సాంప్రదాయము ప్రకారము సమావేశము తర్వాత సాధారణంగా మేము ఒక మౌన ప్రార్థన చేస్తాము. కావున, నేను మౌన ప్రార్థన చేస్తాను, మిగతా అహమదీలందరూ నన్ను అనుసరిస్తారు. మిగిలిన మీరందరూ, మా అతిథులు. మీ స్వంత పద్ధతిలో మీరు ప్రార్థన చేసుకోవచ్చు.



# అంతార్జతీయ ఐక్యత
# శాంతికి మూలము

యూరోపియన్ పార్లమెంట్

బ్రెసిల్స్ బెల్జియమ్ క్రీ॥ శ॥ 2012





Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] being welcomed by Martin Schulz, President of European Parliament




His Holiness leading silent prayer at conclusion of the European Parliament event.
Seated to his right: Dr. Charles Tannock (MEP-UK), left: Rafiq Hayat (National Amir AMA UK)




Ḥaḍrat Mirza Masroor Ahmad, Khalīfatul-Masīḥ V[aba] delivers the keynote address at the European Parliament event





Press Conference with Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] at European Parliament. Seated with His Holiness is Dr. Charles Tannock (MEP-UK and Chair of European Parliament Friends of Ahmadiyya Muslims Group)



Tunne Kelam (MEP Estonia & Vice-Chair of European Parliament Friends of Ahmadiyya Muslims Group) meeting with His Holiness



Phil Bennion (MEP West Midlands and member of European Parliament's South Asia Delegation) meeting with His Holiness



# ఉపోద్ఘాతము

2012, డిసెంబరు 3 మరియు 4 వ తేదీలలో, ప్రామాణిక మసీహ్ అయిదవ వారసులు మరియు ప్రపంచ వ్యాప్త అహ్మదియ్య ముస్లిమ్ సమాజము అధిపతి అయిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ వి గారు బ్రస్సెల్స్ లోని యూరోపియన్ పార్లమెంటును మొదటి సారిగా సందర్శించి, అక్కడ 30 దేశాల నుండి 350 మంది ప్రతినిధులు హాజరైన క్రిక్కిరిసిన సమావేశము నందు చారిత్రాత్మకమైన ప్రధానోపన్యాసము గావించారు.

ఈ వేడుకను, యూరోపియన్ పార్లమెంటులో అన్ని పక్షాల నుండి ప్రాతినిధ్యం గలిగి, కొత్తగా ప్రారంభమైన "అహ్మదియ్య ముస్లిముల సమూహము మిత్రమండలి" వారు డా. చార్లెస్ టాన్నోక్ (ఎంఇపి-యుకె) అధ్యక్షతన నిర్వహించారు. ఇదిసర్వ పక్షాల మరియు ఎంఇపి ల పాన్-యూరోపియన్ సమూహము. అహ్మదియ్య ముస్లిమ్ సమాజమును యూరోపియన్ పార్లమెంటులో ప్రోత్సహించడం కొరకు మరియు వారి ఆసక్తులను యూరప్ లోనూ మరియు మిగతా ప్రపంచమంతటా విస్తరింపజేయడం కొరకుదీనిని ఏర్పాటు చేయడం జరిగింది. సందర్శన సందర్భంగా,హద్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు, పార్లమెంటేరియన్లు మరియు ఇతర అధినాయకుల తో కూడా అనేక సమావేశాలను నిర్వహించారు.

వారిని కలుసుకున్న వారిలో ఈ క్రింది వారు ఉన్నారు:

*డా. చార్లెస్ టాన్నోక్ (ఎంఇపి-యుకె)*—యూరోపియన్ పార్లమెంటు యొక్క విదేశీ వ్యవహారాల కమిటీ సభ్యులు,మానవ హక్కులపై ఉప సంఘము సభ్యులు, నాటో పార్లమెంటరీ అసెంబ్లీతో సంబంధాల గురించి ప్రతినిధి వర్గ ఉపాధ్యక్షులు మరియు యూరోపియన్ పార్లమెంటు

యొక్క ఆహ్మదియ్య ముస్లిముల సమూహము మిత్రమండలి అధ్యక్షులు.

*టున్నె కేలమ్ (ఎంఇపి- ఎస్టోనియా)*—యూరోపియన్ పార్లమెంటు యొక్క విదేశీ వ్యవహారాల కమిటీ సభ్యులు, భద్రతమరియు రక్షణ ఉప సంఘము మరియు యూరోపియన్ పార్లమెంటు యొక్క ఆహ్మదియ్య ముస్లిముల సమూహము ఉపాధ్యక్షులు.

*క్లాడ్ మోరేస్ (ఎంఇపి-యుకె)*— అరబ్ పెనిన్సులాతో సంబంధాల కొరకు ప్రతినిధి వర్గ ఉపాధ్యక్షులు, పౌర హక్కులు, న్యాయము మరియు దేశీయ వ్యవహారాలపై కమిటీ సభ్యులు,యూరోపియన్ పార్లమెంటరీ లేబర్ పార్టీ ఉప నాయకులు మరియు యూరోపియన్ పార్లమెంటు యొక్క ఆహ్మదియ్య ముస్లిముల సమూహము ఉపాధ్యక్షులు.

*బార్బరా లోచ్ బిహ్లెర్ (ఎంఇపి-జర్మనీ)*—మానవ హక్కుల పై యూరోపియన్ పార్లమెంటు ఉప సంఘము అధ్యక్షులు.

*జీన్ ల్యాంబర్ట్ (ఎంఇపి-యుకె)*—యూరోపియన్ పార్లమెంటు దక్షిణాసియా ప్రతినిధి వర్గ అధ్యక్షులు.

*ఫిల్ బెన్నియన్ (ఎంఇపి-యుకె)*—యూరోపియన్ పార్లమెంటు దక్షిణాసియా ప్రతినిధి వర్గ సభ్యులు మరియు లిబ్ డెమ్ యూరోపియన్ గ్రూపు అధ్యక్షులు.

ప్రధాన వేడుకకు ముందు యూరోపియన్ పార్లమెంటు ప్రెస్ భవనములో డిసెంబరు 4 వ తేదీన, ఒక అంతర్జాతీయ పాత్రికేయుల సమావేశము జరిగింది. పరమపూజ్యులు అందులో ప్రధానోపన్యాసము గావించారు.

యునైటెడ్ కింగ్ డమ్, స్పెయిన్, ఫ్రాన్స్, బెల్జియమ్, పాకిస్థాన్ మరియు ఇతర దేశాల నుండి హాజరైన జర్నలిస్టులు మరియు మీడియా సంస్థలతో నలభై నిముషాల పాటు సాగిన పాత్రికేయుల

సమావేశములో పరమ పవిత్రులు అనేక ప్రశ్నల శ్రేణికి సమాధానాలిచ్చారు. ప్రపంచములో ఇస్లామ్ యొక్క పాత్రకు సంబంధించి బిబిసి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పరమ పవిత్రులు, "ఇస్లామ్ యొక్క శాంతి సందేశము సార్వజనీనమైనది. అందుకే "అందరితోనూ ప్రేమ, వైరము ఎవ్వరితోనూ లేదు" అనేదే మా ధ్యేయము. స్పానిష్ మీడియా యొక్క ప్రతినిధి అడిగిన ఒక ప్రశ్నకు పరమ పవిత్రులు సమాధానమిస్తూ, అన్ని మతాలూ తమ సహజ రూపములో, శాంతి సందేశాన్ని బోధించాయనీ, కాబట్టి నిజమైన ముస్లిములు ప్రవక్తలందరినీ విశ్వసించారని అన్నారు. ప్రతి ప్రవక్త కూడా దేవుడు ఒక్కడే అనే సందేశాన్ని తెచ్చాడని ఆయన అన్నారు. మాల్టా'స్ మీడియా ప్రతినిధి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పరమ పవిత్రులు, మానవాళినంతటినీ దేవుడికి దగ్గరగా తీసుకు రావడం మరియు ఒకరి హక్కులు మరొకరు కాపాడేట్లుగా ప్రపంచ ప్రజలకు వారి కర్తవ్యము పట్ల అవగాహన కల్పించడమే అహ్మదీ ముస్లిముల విధి అని అన్నారు.

ఒక క్రిక్కిరిసిన ప్రేక్షకుల ముందు ఈ ప్రధాన సమావేశం జరిగింది. యూరోపియన్ పార్లమెంటు లోనిఅహ్మదియ్య ముస్లిముల సమూహాపు మిత్ర మండలి అధ్యక్ష ఉపాధ్యక్షులు, ప్రపంచ వ్యాప్తఅహ్మదియ్య ముస్లిమ్ సమాజము యొక్క అధిపతి అయినహద్రత్ మిర్జా మస్రూర్ అహమద్ అయ్యదహుల్లాహు వారిని మరియు ప్రేక్షకులనూ సాదరముగా ఆహ్వానిస్తూ పరమ పవిత్రుల వారిని వేదిక మీదకు తోడ్కొని వెళ్ళారు. ఎంఇపి మరియు యూరోపియన్ పార్లమెంటు అధ్యక్షులు శ్రీ మార్టిన్ షుల్జ్ గారు కూడా పరమపవిత్రుల వారిని కలుసుకొనుటకై ప్రత్యేకముగా విచ్చేశారు.

పరమప విత్రుల వారు తమ ప్రధానోపన్యాసము గావించడానికి ముందు, సభను ఉద్దేశించి అనేక మంది యూరోపియన్ పార్లమెంటు

సభ్యులు ప్రసంగిస్తూ, అహ్మదియ్య ముస్లిమ్ జమాత్ బోధిస్తున్న ఇస్లామ్ శాంతి సందేశాన్ని వారి ఆరాధనా భావము గురించి కొనియాడారు. యూరోపియన్ పార్లమెంటు లోని అహ్మదియ్య ముస్లిముల సమూహపు మిత్రమండలి అధ్యక్షులు మరియు ఎంఇపి డా. చార్లెస్ టాన్నోక్ "ప్రపంచములో సహనానికి మారుపేరు అహమదీ ముస్లిములు" అని శ్లాఘించారు.

ఖలీఫతుల్-మసీహ్, ప్రపంచవ్యాప్త అహ్మదియ్య ముస్లిమ్ సమాజము అధిపతి అయిన హద్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు గారు గావించిన చారిత్రక ప్రధానోపన్యాసమును ఇక్కడ పొందు పరుస్తున్నాము.

# అంతర్జాతీయ ఐక్యత శాంతికి మూలము

బిస్మిల్లాహిర్-రహమానిర్-రహీమ్-
అల్లాహ్ పేరున,అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు.

ప్రియమైన ప్రత్యేక అతిథులారా — అస్సలాము అలైకుమ్ వ రహమతుల్లాహి వా బరకతుహు — అల్లాహ్ యొక్క శాంతి మరియు ఆశీస్సులు మీ అందరిపై సదా ఉండుగాక!.

యూరోపియన్ పార్లమెంటు వద్ద మీ అందరితో మాట్లాడడానికి అవకాశం కల్పిస్తున్న ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు మొదటగా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎంతో శ్రమకోర్చి ఈ సమావేశానికి హాజరయిన వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు మరియు ఇతర అతిథులందరికీ కూడా నేను ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను.

అహ్మదియ్య ముస్లిమ్ జమాత్ తో మంచి అనుబంధము, సాహచర్యము ఉన్న ప్రజలు లేదా కమ్యూనిటీ, లేదా తక్కువ పరిచయము ఉండి కూడా అహ్మదీలతో వ్యక్తిగత అనుబంధము ఉన్నవారు కూడా, ఒక కమ్యూనిటీగా మేము శాంతి స్థాపన మరియు భద్రత వైపుకు క్రమం తప్పకుండా ప్రపంచము యొక్క దృష్టిని ఆకర్షిస్తామనే పూర్తి అవగాహనను కలిగి ఉంటారు. ఈలక్ష్యాలను చేరుకొనేదిశగా మేము తప్పకుండా మా పూర్తి ప్రయత్నాలన్నింటినీ చేస్తాము.

అహ్మదియ్య ముస్లిమ్ జమాత్ అధిపతిగా, అవకాశము వచ్చినప్పుడల్లా అటువంటి విషయాల గురించి నేను క్రమం తప్పకుండా ప్రసంగిస్తుంటాను. శాంతి మరియు పరస్పర ప్రేమ యొక్క అవసరము గురించి నేను మాట్లాడే వాస్తవము అహ్మదియ్య సమాజము ద్వారా వచ్చిన ఏ కొత్త బోధన వల్లనో

కాదు. అయితే శాంతి మరియు సయోధ్య తీసుకురావడం ఆహ్మదియ్యా ముస్లిమ్ సమాజము యొక్క వ్యవస్థాపకుల రాకకుముఖ్యమైన ఉద్దేశ్యాలలో ఒకటనేది నిజంగా వాస్తవము. ఇస్లామ్ యొక్క మూలపురుషుడయిన పవిత్ర ప్రవక్త మహమ్మదుసావారి బోధనల వల్లనే మన అందరి చర్యలు అతనికి సమర్పితమవుతాయనేది నిజమైన వాస్తవం. పవిత్ర ప్రవక్తసా వారి కాలము ననుసరించి 1400 సంవత్సరంలో అతడు బోధించిన నిజమైన బోధనలను దురదృష్టవశాత్తూ అధికభాగం మంది ముస్లిములు సుదీర్ఘకాలం పాటు మరచిపోయారు. అందువల్ల నిజమైన ఇస్లామును పునరుజ్జీవింపజేయడం కోసం దేవుడు అల్లాహ్, ఇస్లామ్ యొక్క పవిత్ర ప్రవక్తసా యొక్క పవిత్ర సిద్ధాంతము ప్రకారము ఆహ్మదియ్య ముస్లిమ్ సమాజ వ్యవస్థాపకుడు ఖాదియాన్ యొక్క హద్రత్ మిర్జా గులామ్ అహమద్ఎఎస్ వారిని పంపించాడు. ప్రపంచములో శాంతి, సామరస్యాలను నెలకొల్పుటకు సంబంధించి ఇస్లామ్ యొక్క బోధనల గురించి నేను మాట్లాడేటప్పుడు ఈ విషయాన్ని మనసులో ఉంచుకొమ్మని మీ అందరినీ నేను అభ్యర్థిస్తున్నాను.

'శాంతి' మరియు 'భద్రత' గురించి చర్చలో బహుముఖ అంశాలు ఉన్నాయని కూడా నేను ప్రస్తావిస్తున్నాను. ప్రతి వ్యక్తి యొక్క అభిప్రాయంలో వారి స్వంత హక్కు అనేది ముఖ్యమైన విషయం. అదే సమయములో ప్రతి అంశానికి మరొక దానితో గల అంతః సంధానమయ్యే తీరు కూడా ఎంతో ముఖ్యమైనది. ఉదాహరణకు, సమాజములో శాంతి స్థాపనకు ప్రాథమిక పునాది రాయి, ఇంట్లో ప్రశాంతత మరియు సామరస్యపూర్వక వాతావరణమే. ఇంటి లోపలి పరిస్థితి పరిమితమైనదేమీ కాదు, అయితే అది స్థానిక ప్రదేశము యొక్క శాంతిపై ప్రభావాన్ని చూపుతుంది, ఆ తర్వాత పట్టణం లేదా నగరముపై విస్తృత ప్రభావాన్ని చూపుతుంది. ఒక వేళ ఇంట్లో అశాంతి లేదా అసహనము గనక ఉన్నట్లయితే, అది స్థానిక ప్రదేశము పైనా, తదుపరి పట్టణం లేదా నగరముపైనా వ్యతిరేక ప్రభావాన్ని చూపుతుంది.

అదే విధంగా, పట్టణము లేదా నగరము యొక్క స్థితి ఆ దేశము యొక్క స్థితి అంతటిపైనా ప్రభావము చూపుతుంది, ఆఖరుకు ఒక దేశము యొక్క స్థితి ఆ ప్రాంతము లేదా మొత్తము ప్రపంచము యొక్క శాంతి మరియు సామరస్యాలపై ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి, మీరు శాంతి యొక్క ఒక్కఅంశం గురించి కనీసం చర్చించదలచినా, దాని అవకాశం పరిమితము కాదనీ, అది విస్తృతంగా కొనసాగుతూనే ఉంటుందనీ మీరు గమనిస్తారనేది సుస్పష్టం. అదే మాదిరిగానే, శాంతికి ఎక్కడైతే లోపం ఉంటుందో, అక్కడ

నెలకొని యున్న పరిస్థితుల ఆధారంగా సమస్యను పరిష్కరించడానికి వివిధ మార్గాలు అవసరం కావడాన్నీ, మరియు శాంతి మరియు భద్రతకు సంబంధించిన నిర్ణీత అంశాలు ఉల్లంఘించ బడటాన్నీ మనం గమనిస్తాము. దీనిని మనం మనసులో భరించగలిగి నప్పుడు, ఈ సమస్యల గురించి పూర్తిగా చర్చించి వీటిపట్ల వివరంగా ప్రస్తావించడానికి ప్రస్తుతం ఉన్న సమయము కంటే మరింత ఎక్కువగా వెచ్చించాల్సిన అవసరం సహజంగానే ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ, ఇస్లామ్ యొక్క నిజమైన బోధనల గురించి కనీసం కొన్ని అంశాలనైనా ముచ్చటించేందుకు నేను ప్రయత్నిస్తాను.

ఆధునిక ప్రపంచములో ఇస్లామ్ కు వ్యతిరేకంగా అనేక అభ్యంతరాలు లేవనెత్తడాన్నీ, మరియు ప్రపంచంలో అన్ని అవకరాలకూ మరియు ఘర్షణలనూ మతానికి ఆపాదిస్తూ నిందించడాన్నీ మనం గమనిస్తుంటాము. ఇస్లామ్ అంటే 'శాంతి' మరియు 'భద్రత' అనే అర్థము వస్తుందని తెలిసినప్పటికీ కూడా అటువంటి ఆరోపణలు చేస్తున్నారు. పై పెచ్చు, శాంతిని ఎలా నెలకొల్పాలో నిర్దిష్టమైన మార్గదర్శనం ఇస్తూ, దీనిని సాధించడానికి కొన్ని నియమ నిబంధనలను ఏర్పరచిన మతము ఇస్లామ్. ఇస్లామ్ యొక్క నిజమైన మరియు సత్యమైన బోధనల గురించిన చిత్రణను మీ ముందు ఉంచడానికి ముందుగా, ప్రపంచము యొక్క ప్రస్తుత స్థితి గురించి నేను క్లుప్తంగా చర్చించదలచుకొన్నాను. ఈ విషయాల గురించి మీకు ఇప్పటికే బాగా తెలుసునని నాకు బాగా తెలుసు. అయినా,శాంతి మరియు సామరస్యాల గురించి ఇస్లామ్ యొక్క బోధనల గురించి నేను చర్చించే సందర్భంగా వాటిని దృష్టిలో ఉంచుకోగలరనే ఉద్దేశంతో వాటి గురించి ప్రస్తావిస్తాను. నేటి ప్రపంచము ఒక భౌగోళిక కుగ్రామంగా మారిపోయిందనే విషయాన్ని మనందరమూ ఒప్పుకుంటామని మీకందరికీ తెలుసు. ఆధునిక రీతుల రవాణా పద్ధతుల మూలంగా నైతే నేమి, మీడియా మరియు అంతర్జాల విధానాల వల్ల నైతే నేమి, లేదా ఇతర మార్గాలలో వివిధ రకాలుగా మనం అనుసంధానమై ఉన్నాము. ప్రపంచములోని దేశాలు ఇంతకు మునుపెన్నడూ లేనంతగా ఒకదానితో మరొకటి మరింత సన్నిహితం అయ్యేందుకు ఈ అంశాలన్నీ దోహదపడుతున్నాయి.

పెద్దదేశాలలో అన్నివర్ణాలకూ,మతాలకూ మరియు జాతులకూ చెందిన ప్రజలు స్థిరపడిపోయి కలిసి జీవిస్తూ ఉండటాన్ని మనం గమనిస్తున్నాము. నిజంగా, అనేక దేశాలలో విదేశాలనుండి వలస వచ్చి స్థిరపడ్డ ప్రజలు గణనీయమైన సంఖ్యలో ఉంటున్నారు.

విదేశాల నుండివలస వచ్చి స్థిరపడినవారు ఇప్పుడు ఎంత బాగా అల్లుకుపోయారంటే, ప్రభుత్వాలు గానీ లేదా స్థానిక ప్రజలు కానీ వారిని అక్కడినుండి విడదీయడం ఎంతోకష్టము, లేదా అసాధ్యము కూడా. వలసలను అరికట్టడానికి ప్రయత్నాలు చేస్తూ, కొన్ని షరతులను విధించడాన్ని ముమ్మరం చేసినప్పటికీ కూడా,ఇంకా అనేక మార్గాల ద్వారా ఒక దేశానికి చెందిన పౌరుడు మరొక దేశములో ప్రవేశించగలుగుతున్నాడు. నిజంగా చట్ట వ్యతిరేక వలసలను ప్రక్కనబెడితే, కొన్ని నిజాయితీ గల కారణాలతో తప్పనిసరి వలసలకు దోహదపడే కొన్ని అంతర్జాతీయ చట్టాలు ఉండడాన్ని మనం గమనిస్తున్నాము.

మూకుమ్మడి వలసల ఫలితంగా, కొన్ని దేశాలలో అవిశ్రాంతత మరియు ఉత్సుకతలు వ్యాపిస్తుండడాన్ని కూడా మనం గమనిస్తున్నాము. వలసదారులు మరియు స్థానిక ప్రజలు రెండు పక్షాల మీదా దీనికి సంబంధించి జవాబుదారీ ఉంటుంది. ఒక వైపు కొందరు వలసదార్లు ఏ స్థాయిలోనూ స్థానికులతో కలిసి పోయేందుకు వ్యతిరేకతను వెలిబుచ్చుతుండగా, మరో వైపు కొందరు స్థానికులు ఓర్పు మరియు సహృదయతల లేమిని కనబరుస్తున్నారు. సమయ సమయానికీ ద్వేష భావనలు మరీ ప్రమాదకర స్థాయికి చేరుతున్నాయి. ప్రత్యేకించి, కొంతమంది ముస్లిముల, ప్రత్యేకంగా వలసదారు ముస్లిముల వ్యతిరేక ప్రవర్తనల మూలంగా, పాశ్చాత్య దేశాలలోని స్థానికులలో ఇస్లామ్ పట్ల ద్వేషము లేదా వైరభావము తరచుగా బయట పడుతూ ఉంటుంది. ఆ కోపము లేదా ప్రతిచర్య మామూలుగా తక్కువ స్థాయిలో ఉండదు, అది ఎంతటి ఎత్తుకైనా వెళ్ళగలుగుతుంది, అందుకనే పాశ్చాత్య నాయకులు పదే పదే ఆ సమస్యల గురించి మాట్లాడుతూ ఉంటారు. కాబట్టి,ఆయా సందర్భాలను బట్టి, ముస్లిములు జర్మనీలో ఒక భాగం అని జర్మన్ చాన్సలర్ మాట్లాడుతూ ఉండటాన్నీ, ముస్లిములు కలిసిపోవాల్సిన ఆవశ్యకత గురించి యునైటెడ్ కింగ్ డమ్ ప్రధాని మాట్లాడుతూ ఉండటాన్నీ, కొన్ని దేశాల నాయకులయితే ముస్లిములను హెచ్చరించేటంత దూరం వరకూ వెళ్ళడాన్నీ మనం గమనిస్తున్నాము.

అంతర్గతవిభేదాల స్థితి అంతగా పాడుకానప్పటికీ, ఎంతో కొంత ఆందోళన కలిగిస్తున్న అంశంగా తయారైంది. ఈ సంగతులు మరింత వేడెక్కి శాంతి వినాశనానికి కూడా దారి తీయవచ్చు. అటువంటి తగాదాల ప్రభావాలు పశ్చిమానికే పరిమితము కావు, మొత్తం ప్రపంచాన్నీ ప్రత్యేకించి ముస్లిం

దేశాలను ప్రభావితం చేస్తాయి అని చెప్పడంలో ఎటువంటి సందేహమూ ఉండదు. ఇది, పశ్చిమ మరియు తూర్పు ప్రపంచ దేశాల మధ్య సంబంధాలు మరింత తీవ్రంగా దెబ్బతినేందుకు కారణమవుతుంది. కాబట్టి, పరిస్థితిని మెరుగుపరచి, శాంతిని వృద్ధి చేయడానికై అన్ని పక్షాలూ కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధానాలను లేదా వారికి ఎటువంటి హానినైనా కలిగించే స్థితిని త్రిప్పికొట్టడం ద్వారా పరస్పర గౌరవాన్ని నెలకొల్పుతూ, దానిని పరిరక్షించడానికై ప్రభుత్వాలు తగిన విధాన నిర్ణయాలను చేయాలి.

వలసదారుల విషయానికి వస్తే, వాళ్ళు స్థానిక ప్రజలతో కలిసి పోయేందుకు సిద్ధపడి ప్రవేశించాలి. అదే సమయములో స్థానిక ప్రజలు కూడా విశాల హృదయముతో తగిన ఓర్పును ప్రదర్శించేందుకు ముందుకు రావాలి. పైపెచ్చు, కేవలం ముస్లిములకు వ్యతిరేకంగా కొన్ని రకాల షరతులు విధించినంత మాత్రాన అది శాంతికి దారి తీయదు. ఎందుకంటే, వాళ్ళు మాత్రమే ప్రజల మనసులను మరియు వారి అభిప్రాయాలనూ మార్చలేరు. ఇది ముస్లిములకే ప్రత్యేకము కాదు, అయితే ఏ వ్యక్తి అయినా ఎప్పుడైనా అతని మతము లేదా విశ్వాసానికి సంబంధించి అణచి వేతకు గురయినట్లయితే, అది శాంతికి తీవ్రమైన విఘాతం కలిగించేట్లుగా వ్యతిరేక ప్రతిక్రియకు దారి తీస్తుంది. నేను ఇంతకు ముందుగానే చెప్పినట్లుగా, కొన్ని దేశాలలో, ప్రత్యేకించి స్థానిక ప్రజలు మరియు ముస్లిమ్ వలసదారుల మధ్య తగాదాలు, వివాదాలు పెరుగుతూనే ఉన్న విషయాన్ని మనం గమనిస్తున్నాము. రెండు వైపులా తక్కువ సహనము ఉన్నట్లుగానూ మరియు ఒకరి గురించి మరొకరు తెలుసుకోవడంలో నిరాసక్తత ఉన్నట్లుగానూ స్పష్టంగా కనిపిస్తోంది.

ఈ వాస్తవాన్ని యూరోపియన్ నాయకత్వము అంగీకరిస్తూ, పరస్పర మత గౌరవాలు మరియు సహనాన్ని నెలకొల్పాల్సిన బాధ్యత తనపై ఉందని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. యూరోపియన్ దేశము లోపల, మరియు యూరోపియన్, ముస్లిమ్ దేశాల మధ్య, మంచి సుహృద్భావము నెలకొనే వాతావరణము ఏర్పడేలాగా తద్వారా ప్రపంచ శాంతికి విఘాతం కలుగకుండునట్లుగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అటువంటి తగాదాలకు మరియు విభజనలకు మతము లేదా విశ్వాసాలు మాత్రమే కారణం కాదనీ, అది పాశ్చాత్య మరియు ముస్లిమ్ దేశాల మధ్య విభేదాల ప్రశ్న మాత్రమే కాదని కూడా నేను విశ్వసిస్తున్నాను. వాస్తవానికి,

ఈ సమన్వయ లోపానికి ప్రధాన కారణం భౌగోళిక ఆర్థిక సంక్షోభమే. ద్రవ్య మాంద్యము లేదా ఋణభారము లేనప్పుడు, ఎవ్వరూ కూడా వలసదారుల ప్రవాహము ముస్లిములా, లేదా ముస్లిమేతరులా లేదా ఆఫ్రికా దేశీయులా అనే విషయాన్ని పట్టించుకోరు. అయినప్పటికీ, ఇప్పుడు ఉన్నపరిస్థితి భిన్నమైనది. అదే ఇన్నింటికీ కారణమైంది. అది యూరోపియన్ దేశాల యొక్క పరస్పర సంబంధాలను కూడా ప్రభావితం చేసింది. అందువల్ల, కొన్ని యూరోపియన్ దేశాల ప్రజలు మరికొన్ని ఇతర యూరోపియన్ దేశాల ప్రజల మధ్య రోజురోజుకూ కోపతాపాలు పెరిగిపోయేట్లుగా చేస్తోంది. ఈ నిరాశాజనక స్థితి ప్రతి చోటా కనిపిస్తోంది.

యూరోపియన్ దేశాల వైపు నుంచి చూస్తే యూరోపియన్ యూనియన్ ఏర్పాటు ఒక గొప్ప సాధన. అది యూరోపియన్ దేశాలను ఖండములో ఏకత్రాటిపైకి తేగలిగింది. అందువల్ల,ప్రతియొక్కరి హక్కులను గౌరవించడం ద్వారా ఈ ఐక్యతను నిలపడానికి మీరు సాధ్యమైనన్ని ప్రయత్నాలను చేయాల్సి ఉంటుంది. సాధారణ ప్రజానీకము యొక్క భయాలను మరియు ఆందోళనలనూ పోగొట్టాల్సి ఉంటుంది. పరస్పర సమాజాలను రక్షించు కోవడానికై, అవతలి వ్యక్తుల సమంజసమైన మరియు న్యాయమైన కోరికలను మీరు అంగీకరించడానికి సిద్ధపడాల్సి ఉంటుంది. ప్రతిదేశము యొక్క ప్రజలనుండి కూడా సమంజసమైన మరియు న్యాయమైన కోర్కెలే రావాల్సిన అవసరం కూడా ఉంటుంది మరి.

యూరప్ యొక్క శక్తి ఐక్యతగా ఉండడం మరియు కలిసి ఉండడం ద్వారా దానిమీదనే ఆధారపడి ఉంటుంది. అటువంటి ఐక్యత, కేవలం ఇక్కడ యూరప్ లో మాత్రమే గాక, భౌగోళికవ్యాప్త స్థాయిలో కూడా ఈ ఖండము తనయొక్క శక్తి మరియు ప్రభావాన్ని నిలబెట్టుకొనేంతటి ప్రయోజనాలను కలిగిస్తుంది. వాస్తవానికి, ఇస్లామిక్ ధృక్పథముతో మాట్లాడాలంటే, ప్రపంచమంతా ఐక్యంగా ఉండేందుకు మనం కృషి చేయాల్సి ఉంటుంది. ద్రవ్య పరిభాషలో కూడా ప్రపంచమంతా ఐక్యంగా ఉండాలి. స్వేచ్ఛాయుత వ్యాపార మరియు వాణిజ్య విషయాల్లో కూడా, తిరిగే స్వేచ్ఛ మరియు వలస వెళ్ళే స్వేచ్ఛల విషయంగా ప్రపంచము ఐక్యంగా ఉండాలి. సుహృద్భావ మరియు ఆచరణాత్మక విధాన నిర్ణయాలను వృద్ధి చేసుకోవాలి. అప్పుడే ప్రపంచము ఐకమత్యముగా ఉండగలుగుతుంది.

అంతే కాకుండా, అటువంటి విభజన ఐక్యతకు మారునట్లుగా ఆయా దేశాలు పరస్పరం సహాయ సహకారాలు ఇచ్చి పుచ్చుకోవాలి. ఈ

విషయాలను గనక పరిగణన లోనికి తీసుకొని, ప్రతి దేశమూ తన బాధ్యతను గుర్తెరిగి నిజమైన న్యాయ విధానాలను అవలంబించి నట్లయితే, ప్రస్తుతం నెలకొనియున్న విభేదాలు, తగాదాలు పటాపంచలై శాంతి సామరస్యాలు మరియు పరస్పర గౌరవ మర్యాదలూ పెరుగుతాయి. ఇది ఇస్లామిక్ బోధన అయినప్పటికీ, ఇస్లామిక్ దేశాలు తమలో తాము ఐకమత్యంగా ఉండలేకపోతున్నాయని నేను చాలా విచారిస్తూ చెప్పక తప్పడం లేదు. వారు నిజంగా పరస్పరం సహకరించుకొని, ఐకమత్యంగా ఉండి ఉంటే, ఇస్లామిక్ దేశాలుతమ అంతర్గత ఇబ్బందులను మరియు అవసరాలను పారద్రోలడానికై తరచుగా పాశ్చాత్యదేశాల సహాయముపై ఆధారపడుతూ ఉండే అవసరం వచ్చేది కాదు.

ఈ మాటలతో, ఇప్పుడు నేను, ప్రపంచములో దీర్ఘకాలిక శాంతి స్థాపనకు సంబంధించి, నిజమైన ఇస్లామిక్ బోధనల గురించి మాట్లాడ బోతున్నాను. అన్నింటి కంటే ముందుగా,నిజమైన ముస్లిమ్ అనే వ్యక్తి యొక్క వాచా మరియు కర్మణా ఇతర శాంతికాముక ప్రజలందరూ సురక్షితంగా ఉంటారనేది ప్రాథమికమైన మరియు ఆద్యమైన ఇస్లామిక్ బోధన. ముస్లిమ్ అంటే, పవిత్ర ప్రవక్త మహమ్మద్సా యొక్క నిర్వచనము ఇది. ఈ ప్రాథమిక మరియు సుందరమైన సూత్రమును విన్న తర్వాత, ఇస్లామ్ మీద ఏదైనా ఆరోపణను గానీ లేదా ఫిర్యాదును గానీ ఆపాదించగలమా?ఏ మాత్రమూ చేయజాలము. అన్యాయము మరియు ద్వేషమును వ్యాప్తి చేయడానికి తమ మాటలను మరియు చేతలనూ ఉపయోగించేవారు మాత్రమే శిక్షార్హులని ఇస్లామ్ భోస్తున్నది. అందువల్ల, ఒక ప్రాంతపు స్థాయి నుండి విశ్వస్థాయి వరకూ అందరూ ఈ బంగారు సూత్రానికి లోబడి యున్నట్లయితే, ఎప్పటికీ మతపరమైన విద్వేషాలు ఉండని పరిస్థితిని మనం చూడగలము. ఎప్పటికీ రాజకీయపరమైన ఘర్షణ గానీ లేదా అధికారాన్ని పొందాలనే ఆకాంక్ష ఆధారంగా వర్ణపరమైన వివక్షత గానీ ఉండదు. ఈ నిజమైన ఇస్లామిక్ బోధనలను గనక అనుసరించినట్లయితే, అప్పుడు దేశాల లోపల, సాధారణ ప్రజానీకము తమ మరియు ఎదుటివారి హక్కులు మరియు మనోభావాలను పరిరక్షించుకోగలుగుతారు, మరియు ప్రభుత్వాలు కూడా పౌరులందరినీ రక్షించే తమ బాధ్యతలను నిర్వర్తించగలుగుతాయి.

అంతర్జాతీయ స్థాయిలో ప్రతి దేశమూ పరస్పరమూ ఒకరిపట్ల మరొకరు నిజమైన సానుభూతి మరియు దయల స్ఫూర్తితో కలిసి పని చేయాల్సిన ఆవశ్యకత ఉంది.

శాంతిని నెలకొల్పడానికి చేసే ప్రయత్నములో అన్నిపక్షాలూ ఏరూపములోనూ ఎటువంటి గర్వభావమును గానీ లేదా నియంతృత్వ వైఖరిని గానీ చూపించకూడదనేది ఇస్లామ్ బోధించే మరొక ముఖ్య సూత్రము. ఒక నల్లజాతి వ్యక్తి శ్వేతజాతీయుడికి అధికుడుకాదనీ, అలాగే శ్వేతజాతి వ్యక్తి నల్లజాతి వ్యక్తికి అధికుడు కాదని గొప్పగా చెబుతూ దీనినిపవిత్ర ప్రవక్త మహమ్మద్సా కచ్చితంగా చేసి చూపించారు. ఒకయూరప్ దేశస్థుడుమరే ఇతర దేశస్థుడి కంటే, వారు ఆఫ్రికన్లు గానీ, ఆసియన్లు గానీ లేదా ప్రపంచము లోని ఏ భాగానికి చెందిన వ్యక్తికి అయినా కూడా అధికుడు లేదాగొప్పవాడు కాడు. జాతీయత, వర్ణము లేదా జాతి భేదాలు కేవలం గుర్తింపుకు మాత్రమే పనికి వస్తాయి.

ఆధునిక ప్రపంచములో ఒకరిపై మరొకరు ఆధారపడుతున్నామనేది సత్యము. ఈ రోజుల్లో యూరప్ లేదా యునైటెడ్ స్టేట్స్ వంటి అగ్రరాజ్యాలు కూడా మిగతా వారందరితోనూ సంపూర్ణంగా విడిగా ఉంటూ ఒంటరిగా జీవించలేవు. ఆఫ్రికా దేశాలు ఒంటరిగా మనుగడ సాగించి, అభివృద్ధి చెందలేవు. అలాగే ఆసియా దేశాలు మరియు ప్రపంచములోని ఏ ఇతర ప్రదేశము కూడా. ఉదాహరణకు, మీ ఆర్థిక పరిస్థితి వికసించాలంటే, మీరు అంతర్జాతీయ వాణిజ్యము నెరపుటకు ఆసక్తి కలిగి ఉండాలి. గత కొద్ది సంవత్సరాలుగా యూరప్ లేదా ప్రపంచము యొక్క ఆర్థిక సంక్షోభము, ఇంచు మించుగా, దాదాపు ప్రపంచంలో ప్రతి దేశము యొక్క ఆర్థిక స్థితీ వ్యతిరేకముగా ప్రభావితమై ఎలా ఇప్పుడు అనుసంధానమై ఉందో తెలియజేస్తున్న వాస్తవమే ఇందుకు స్పష్టమైన ఉదాహరణ. పై పెచ్చు, శాస్త్రీయ రంగములో, లేదా మరే ఇతర నైపుణ్య రంగములోనైనా రాణిస్తూ ముందడుగు వేస్తున్న దేశాలకు పరస్పరము సహకరించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడుతున్నది.

ప్రపంచ ప్రజలు, వాళ్ళు ఆఫ్రికా వారైనా, యూరప్ వారైనా, ఆసియా వారైనా, లేదా ఎక్కడి వారైనా, వారందరికీ భగవంతుడైన అల్లాహ్ చే గొప్ప మేధా శక్తి సామర్థ్యాలు ప్రసాదించబడ్డాయనే విషయాన్ని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. ఒకవేళ అందరూ భగవంతుడిచే ప్రసాదించబడిన సామర్థ్యాలను మానవాళి ప్రయోజనాల కోసం గనక ఉపయోగించినట్లయితే, ప్రపంచము ఒక శాంతి ధామంగా, భూతల స్వర్గంగా తయారు కావడాన్ని మనం చూడగలుగుతాము.

ఏది ఏమైనప్పటికీ, అభివృద్ధి చెందిన దేశాలు, తక్కువ అభివృద్ధి చెందిన దేశాల లేదా అభివృద్ధి చెందుతున్న దేశాల పురోగతిని లేదా ఎదుగుదలను అణచి వేయడానికి గనక ప్రయత్నిస్తూ, ఆ దేశాల ప్రజల సర్వతోముఖ అభివృద్ధికి అవకాశాలను ఇవ్వనట్లయితే, అప్పుడు నిస్సందేహంగా ఉత్సుకతలు పెరిగిపోయి, అంతర్జాతీయ స్థాయిలో శాంతి మరియు భద్రతను పాడు చేసి, అవిశ్రాంతతను తప్పనిసరిగా వ్యాపింపజేస్తాయి.

మనం ఇతరుల పట్ల అన్యాయము చేయడాన్ని లేదా వారి హక్కులను బలవంతంగా లాక్కోవడాన్ని సహించరాదనేది శాంతిని పెంపొందించ డానికి ఇస్లామ్ యొక్క మరొక సూత్రము. అదే విధంగా మన స్వంత హక్కులను మరొకరు లాక్కోవడాన్ని మనము అంగీకరించకూడదు మరియు ఇతరుల కోసము దానిని స్వీకరించడానికి సిద్ధపడకూడదు. ప్రాయశ్చిత్తము అవసరమైన చోట దానికి తగ్గట్టుగా శృతిమించిన దోషపూరిత చర్య ఉండాలని ఇస్లామ్ బోధిస్తుంది. అయినప్పటికీ, ఒకవేళ క్షమాగుణము అనేది ఆ వ్యక్తి పునరుద్ధరణకు దారి తీసేటట్లయితే, అప్పుడు క్షమించడం గురించి ఆలోచన చేపట్టాలి. నిజమైన మరియు ప్రబలమైన ఉద్దేశాలు ఎల్లప్పుడూ తిరిగి బాగు పడడానికి,సయోధ్యకు మరియు దీర్ఘకాలిక శాంతి వృద్ధికీ తోడ్పడాలి. అయినా, ఈ రోజున వాస్తవంగా ఏమి జరుగుతోంది? ఒకవేళ ఎవరైనా ఏదైనా తప్పుకు లేదా అన్యాయానికి గనక పాల్పడినట్లయితే, అప్పుడు బాధితులు పూర్తిగా తప్పుకు మించిన మరియు వాస్తవంగా తమకు జరిగిన అన్యాయము కంటే ఎక్కువగా ప్రతీకారం తీర్చుకోవడానికే ప్రయత్నిస్తారు.

ఈ రోజుల్లో వాస్తవంగా ఇజ్రాయెల్ మరియు పాలస్థీనా దేశాల మధ్య ఉధృతమవుతున్న వివాదములో కచ్చితంగా ఇలాంటి పరిస్థితినే మనం చూస్తున్నాము. వారి అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకొంటున్నారనే వాదన ఉన్నప్పటికీ కూడా, సిరియా, లిబియా లేదా ఈజిప్టులోని పరిస్థితుల గురించి అగ్ర రాజ్యాలు వారి ఆందోళనను బాహాటంగానే వ్యక్తపరుస్తున్నాయి. ఇంకా,పాలస్థీన్ ప్రజలు ఆందోళన చెందుతున్నంత సహజంగా వారు ఆందోళన చెందుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ద్వంద్వ ప్రమాణాలు అభ్యర్థనలకు మరియు ముస్లిమ్ దేశాల ప్రజల హృదయాలలో ప్రపంచ అగ్ర రాజ్యాలకు వ్యతిరేకంగా దుర్బుద్ధిని పెంచేందుకు కారణం అవుతున్నట్లుగానూ అనిపిస్తోంది. ఈ కోపము మరియు ద్వేష భావాలు అత్యంత ప్రమాదకరము మరియు ఏ సమయములో నైనా వేడెక్కి విస్ఫోటనం చెందవచ్చు.

దాని ఫలితం ఎలా ఉండబోతోంది? అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి ఎంతటి వినాశనాన్ని కలిగించ బోతోంది? వారు కనీసం నిలదొక్కుకో గలరా? అభివృద్ధి చెందిన దేశాలు ఎంతమేరకు ప్రభావితమవుతాయి? ఇటువంటి ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఆ దేవుడికి మాత్రమే తెలుసు. నేను ఈ ప్రశ్నలకు జవాబులు చెప్పలేను, మరెవ్వరు కూడా చెప్పలేరు. ప్రపంచ శాంతి పాడయి పోతుందనేది మాత్రం మనం కచ్చితంగా భావించవచ్చు.

నేను ప్రత్యేకించి ఏ యొక్క దేశానికీ మద్దతుగా గానీ అనుకూలంగా గానీ మాట్లాడడం లేదనేది స్పష్టం చేస్తున్నాను. నేను చెప్పాలనుకుంటున్నది ఏమిటంటే, అన్ని రూపాలలోని క్రూరత్వాలను, అవి ఎక్కడున్నా సరే ఆ దుష్కృత్యాలను చేస్తున్నది పాలస్తీన్ ప్రజలు, ఇజ్రాయెల్ ప్రజలు, లేదా మరే ఇతర దేశ ప్రజలు అనే దానితో నిమిత్తము లేకుండా, వాటిని సమూలంగా నిర్మూలించి, తక్షణం ఆపు చేయాలి. క్రూరమైన చర్యలు వ్యాపించునట్లుగా అనుమతిస్తే, ప్రస్తుత ఆర్థిక సంక్షోభము సృష్టిస్తున్న ఇబ్బందుల గురించి ప్రజలు త్వరలోనే మరచి పోయేటంతగా ద్వేషజ్వాలలు రగిలి, ప్రపంచము మొత్తాన్నీ దహించివేస్తాయి కాబట్టి వాటిని ఆపు చేయాలి. అంతే కాకుండా, వారి వ్యవహారాల్లో వారు మరింత భయంకర స్థితిని ఎదుర్కొంటారు. మనం కనీసం ఊహించలేనంతగా ఎనలేని ప్రాణనష్టము జరిగే అవకాశం ఉంటుంది.

అందువల్ల, రెండవ ప్రపంచ యుద్ధములో ఎవరైతే భారీగా నష్టపోవడం జరిగిందో, ఆ యూరోపియన్ దేశాలు వారి గతం నుండి పాఠాలు నేర్చుకొని, విధ్వంసమునకు గురి కాకుండా ప్రపంచాన్ని రక్షించడం వారి కర్తవ్యము. ఇది చేయడానికై, న్యాయానికి అవసరమైన నియమాలను తీరుస్తూ వారి బాధ్యతలను స్వీకరించడానికి సిద్ధపడి ఉండడం అవసరము.

ఎల్లప్పుడూ సమంజసమైన మరియు న్యాయమైన రీతిలో ప్రవర్తించాల్సిన అవసరాన్ని ఇస్లామ్ గట్టిగా నొక్కి చెబుతుంది. ఏ ఒక్క పక్షముతో కూడా అనుకూలమైన ధోరణితో పక్షపాతముగా వ్యవహరించకూడదని అది బోధిస్తుంది. ఏ దేశము పట్ల నయినా తాను అన్యాయముగా ప్రవర్తించడానికి ప్రయత్నించినట్లయితే, అది ఎంతటిదైనా లేదా ఏ స్థితిలోనిది అయినా అలా చేయడానికి అంతర్జాతీయ సమాజము అనుమతించదని తప్పు చేసే వాడు తెలుసు కోగలగాలి. ఐక్యరాజ్య సమితి యొక్క సభ్యదేశాలు, యూరోపియన్ యూనియన్ నుండి ప్రయోజనం పొందుతున్న దేశాలు మరియు అగ్రరాజ్యాల యొక్క ప్రభావముతో వారి నీడన ఉంటున్న దేశాలు లేదా అభివృద్ధి చెందని

దేశాలు సైతమూ కలసి కట్టుగా దీనిని అంగీకరించినట్లయితే, అప్పుడే, అప్పుడు మాత్రమే ప్రపంచ శాంతి ఆవిర్భవిస్తుంది.

పైగా, ఒకవేళ ఐక్యరాజ్యసమితిలో వీటో అధికారము కలిగియున్న దేశాలు తమ చర్యలకు తామే బాధ్యత వహించాల్సి ఉంటుందని గనక గుర్తెరిగినట్లయితే మాత్రమేనిజంగా న్యాయాన్ని నెలకొల్పినట్లవుతుంది. వాస్తవానికి, నేను మరో అడుగు ముందుకు వేసి, వీటో అధికారపు హక్కు ఎప్పటికీ శాంతి స్థాపనకు వీలు కలుగ జేయదు లేదా సానుకూల పరచదని చెప్పగలను. ఎందుకంటే అన్నిదేశాలూ ఒకే విధమైన స్పష్టతలో లేవు. ఈ ఏడాది ప్రారంభములో క్యాపిటల్ హిల్ వద్ద పేరొందిన రాజకీయవేత్తలు మరియు ఐక్యరాజ్యసమితికి చెందిన విధాన నిర్ణేతలతో మాట్లాడినప్పుడు నేను ఈ అంశాన్ని ఇంతకు ముందే పేర్కొన్నాను. ఐక్యరాజ్య సమితి యొక్క వోటింగ్ చరిత్రను గనక మనం చూసినట్లయితే, అణచి వేయబడుతున్న వారికి లేదా సరయిన మార్గములో నడచుకొంటున్న వారికి సహాయము చేయడానికే వీటో అధికారమును ఎల్లప్పుడూ ఉపయోగించలేదని మనకు తెలుస్తుంది. వాస్తవానికి, కొన్ని సందర్భాలలో క్రూరత్వ చర్యల నివారణకు కాకుండా, అందుకు సహాయము చేసి సహకరించడానికై వీటో అధికారమును దుర్వినియోగము చేయడాన్ని మనం చూశాము. ఇది దాచిపెట్టినదీ కాదు లేదా ఎవ్వరికీ తెలియనిదీ కాదు. అనేకమంది వ్యాఖ్యాతలు, విశ్లేషకులు బహిరంగంగానే దీని గురించి వ్రాశారు లేదా మాట్లాడారు.

సమాజములో శాంతికోసం నిజాయితీ మరియు న్యాయ సూత్రాలపై చెలాయింపు చేయకుండా,ప్రతి ఒక్కరూ తమ క్రోధాన్ని అణచివేయాల్సిన అవసరం ఉంటుందనేది ఇస్లామ్ బోధించిన మరొక సుందరమైన సూత్రము. నిజమైన ముస్లిములు ఎల్లప్పుడూ ఈ సూత్రము మీదనే పని చేశారనీ, మరియు ఎవరైతే చేయలేదో వారు పవిత్ర ప్రవక్త మహమ్మద్సా చే తీవ్రంగా చీవాట్లకు గురయ్యారనీ ఇస్లామ్యొక్క గత చరిత్ర తెలియజేస్తుంది. ఇంకా, ఈ రోజున, దురదృష్టవశాత్తూ, ఇది ఎల్లప్పుడూ జరగటం లేదు. శాంతిని నెలకొల్పడానికి పంపబడిన సైన్యాలు లేదా సైనికులు సైతమూ వారి ప్రకటిత లక్ష్యాలకు విరుద్ధంగా తమంతట తాము ఇష్టానుసారముగా వ్యవహరించిన ఉదంతాలు ఉన్నాయి. ఉదాహరణకు, కొన్ని దేశాలలో విదేశీ సైనికులు, వారి బాధితుల మృతదేహాల పట్ల అత్యంత అమర్యాదకర రీతిలో బాధాకరమైన విధంగా ప్రవర్తించారు. ఇటువంటి మార్గములో శాంతి స్థాపన సాధ్యమవుతుందా? అటువంటి ప్రవర్తన పట్ల ప్రతిక్రియ కేవలం ప్రభావిత

దేశానికి మాత్రమే పరిమితం కానేరదు. ప్రపంచమంతటా దాని గుర్తులు ప్రదర్శితమవుతాయి.

సహజంగా, ముస్లిములను అగౌరవపరిస్తే,ఇస్లామ్ యొక్క బోధనలకు వ్యతిరేకమైనప్పటికీ కూడా ముస్లిమ్ తీవ్రవాదులు దానిని అవకాశంగా తీసుకొంటారు, తద్వారా ప్రపంచ శాంతి పటాపంచలవుతుంది. పూర్తిగా నిష్పక్షపాతమయిన రీతిలో, స్వార్థ ప్రయోజనాలకు అతీతంగా అణచి వేయబడినవారికీ మరియు అణచివేసిన వారికీ కూడా సహాయపడుతూ, అన్ని శతృత్వాలనూ పోగొట్టినట్లయితే మాత్రమే శాంతిని నెలకొల్పవచ్చు నని ఇస్లామ్ బోధిస్తుంది. అన్ని పక్షాలకూ ఒక సమాన వేదికను మరియు తగు స్థానాన్నీ ఇవ్వగలిగి నప్పుడే శాంతి స్థాపించబడుతుంది.

సమయము తక్కువగా ఉన్నందువల్ల, నేను కేవలం మరొక అంశం గురించి ప్రస్తావిస్తాను. అది, ఇతరుల సంపద మరియు వనరులను ద్వేష భావముతో చూడకూడదని ఇస్లామ్ బోధిస్తుంది. ఇతరుల సొత్తుపై మనం ఆశ పడకూడదు. ఎందుకంటే, శాంతి విఘాతానికి ఇది కూడా ఒక కారణము. ఒకవేళ ధనిక దేశాలు గనక, తమ స్వంత ప్రయోజనాలను ఈడేర్చుకోవడం కోసం తక్కువ అభివృద్ధి చెందిన దేశాల సంపద లేదా వనరులను దోచుకోవడానికి ప్రయత్నించినట్లయితే, అప్పుడు సహజంగానే అసహనము వ్యాప్తి చెందుతుంది. సరియైనచోట, అభివృద్ధి చెందిన దేశాలు స్వల్పమైన మరియు సమంజసమైన మొత్తాన్ని వారి సేవలకు ప్రతిఫలంగా తీసుకోవచ్చు. అలా, అధిక భాగం వనరులను అభివృద్ధి చెందని దేశాల ప్రజల యొక్క జీవన ప్రమాణాలను పెంచడానికి వినియోగించాలి. అభివృద్ధి చెందిన దేశాల లాగానే తమ స్థాయిని పెంచుకోవడానికి చేసే ప్రయత్నాలకు సహాయం చేసి, పురోగమించేట్లుగా వాటిని అనుమతించాలి. ఎందుకంటే, అప్పుడే, అంటే అప్పుడు మాత్రమే శాంతి స్థాపన జరుగుతుంది. ఆ దేశాల నాయకత్వాలు నిజాయితీగా ఉండకపోతే, అప్పుడు పాశ్చాత్యదేశాలు లేదా అభివృద్ధి చెందిన దేశాలు, తమంత తాముగా పర్యవేక్షించి, ఆ దేశానికి సహాయము చేయడం ద్వారా ఆ దేశాభివృద్ధికి చేయూతనివ్వాలి.

నేనుఇంకా చెప్పుకు పోవాలంటే అనేక ఇతర విషయాలు ఉన్నాయి. అయితే సమయాభావము దృష్ట్యా, నేను నావరకు నేను చెప్పిన కొన్ని అంశాలకే పరిమితమవుతాను. నేను ఏ విషయాలనైతే వివరించానో అవి నిజమైన ఇస్లామ్ బోధనలు. తప్పకుండా మీ మనసుల్లో ఒక ప్రశ్న ఉదయించవచ్చు, దాని గురించి మీ కంటే ముందుగానే ప్రస్తావిస్తాను. ఇవి

నిజంగా నిజమైన ఇస్లామ్ బోధనలే అయితే, ముస్లిమ్ సమాజములోనే ఎందుకు అన్ని విభజనలు మరియు రుగ్మతలు నెలకొని ఉన్నాయి? అని మీరు అడగవచ్చు.

అహ్మదియ్య ముస్లిమ్ సమాజము యొక్క మూలపురుషుడని మనం విశ్వసించేఒక సంస్కర్త రావాల్సినఅవసరాన్ని పేర్కొంటూ నేను దీనికి ఇంతకు మునుపే సమాధానమిచ్చాను. అహ్మదియ్య ముస్లిమ్ జమాత్ అయిన మేము, ఈ నిజమైన బోధనలను మాకు సాధ్యమైనంత ఎక్కువ మంది శ్రోతలకు తెలియబరచడానికి ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాము. ఈ సమస్యల గురించి మీరు కూడా మీ స్వంత ప్రభావిత వలయాల లోపల అవగాహన పెంపొందించడానికి ప్రయత్నాలు చేయాలనీ, అందువల్ల ప్రపంచములోని అన్ని భాగాల్లోనూ శాశ్వత శాంతిని వృద్ధి చేయవచ్చుననీ మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను.

ఈ పనిలో మనము విఫలమైనట్లయితే, ప్రపంచములో ఏ ఒక్క భాగము కూడా భయానక యుద్ధ మేఘాలు కమ్ముకోకుండా మరియు యుద్ధ విధ్వంస ప్రభావాలకు దూరముగా సురక్షితంగా ఉండజాలదు. ప్రపంచ ప్రజలు తమ స్వీయ ప్రయోజనాలు, ఆకాంక్షలకు అతీతంగా, జరగబోయే విధ్వంసము నుండి ప్రపంచాన్ని రక్షించేందుకై తమ గళాలను విప్పగలిగేలా చైతన్య వంతులను చేయాలని సర్వవ్యాపి భగవంతుడయిన అల్లాహ్ ను నేను ప్రార్థిస్తున్నాను. నేటి ప్రపంచములో అత్యధిక శక్తివంతమైన దేశాలుగా పాశ్చాత్య దేశాలే గుర్తింపు కలిగియున్నాయి. అందువల్ల, అందరికంటే కూడా ఈ కీలక విషయాలపై తక్షణం అత్యధిక ప్రాముఖ్యతను ఇవ్వడం వారి విధి. చివరగా, ఇక్కడికి వచ్చి,నేను చెప్పిన విషయాలను వినేందుకు మీ అమూల్యమైన సమయాన్ని కేటాయించినందులకు మరొక్కమారు మీ అందరికీ ధన్యవాదాలు తెలియ జేసుకొంటున్నాను.

అల్లాహ్ మిమ్ములను ఆశీర్వదించు గాక.

అనేక ధన్యవాదములు.




# ముస్లిములు పశ్చిమ సమాజములో ఇమిడి పోగలరా ?

---

మస్జిద్ బైతుర్రషీద్

హేంబర్గ్ జర్మనీ క్రీ॥ శ॥ 2012





Ḥaḍrat Mirza Masroor Ahmad, Khalīfatul-Masīḥ V[aba] delivers the keynote address at Baitur-Rasheed Mosque






FRIEDEN
FREIHEIT
LOYALITÄT
15



# ముస్లిములు పశ్చిమ సమాజములో ఇమిడిపోగలరా?

బిస్మిల్లాహిర్-రహమానిర్-రహీమ్-అల్లాహ్

పేరున,అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు.

ప్రియమైన ప్రత్యేక అతిథులారా— అస్సలాము అలైకుమ్ వ రహమతుల్లాహి వా బరకతుహు — అల్లాహ్ యొక్క శాంతి మరియు ఆశీస్సులు మీ అందరిపై సదా ఉండుగాక!.

అన్నింటికంటే ముందుగా, మా ఆహ్వానాన్ని మన్నించి ఈ సమావేశానికి హాజరైన అతిథులందరికీ నేను కృతజ్ఞతలు తెలియజేసు కొంటున్నాను. మీలో చాలా మందికి మా సమాజముతో బాగా పరిచయం ఉంది, లేదా అహమదీ ముస్లిములతో పాత బంధాలు లేదా స్నేహం ఉంటుంది. కేవలం ఇటీవలనే మా అహ్మదియ్య సమాజముతో కొత్తగా పరిచయము ఏర్పడిన వారు ఇప్పటికే జమాత్ గురించి మరింత తెలుసుకోవాలనే ఆసక్తితో కూడిన ఆకాంక్షను హృదయము నిండా నింపుకొని ఉన్నారని నాకు తెలుసు. అహమదీ ముస్లిములతో సమావేశం కావడంలో గానీ మరియు వారితో సంప్రదిస్తూ ఉండడంలో గానీ మరియు వారితో కలిసి మశీదులకు వెళ్ళడంలో గానీ ఎటువంటి ప్రమాదమూ లేదా ముప్పు లేదని మీరు నమ్ముతున్నారని మీ అందరి హాజరు ఋజువు చేస్తోంది.

నేటి వాతావరణములో ఎక్కువ వార్తలు మరియు నివేదికలు ఇస్లామ్ గురించి పూర్తిగా వ్యతిరేకంగా వస్తూ ఉండడం వల్ల, ముస్లిమేతరులైన మీరు, ఒక అహ్మదీ మసీదును సందర్శించి నట్లయితే, అది చాలారకాల ఇబ్బందుల ా లేదా గొప్ప హాని జరగడానికీ దారితీస్తుందని ఎంతో సులువుగా ఆందోళను పెంచుకుంటారనేది వాస్తవం. అయినప్పటికీ, నేను చెప్పినట్లుగా, మీరు ఈ కార్యక్రమానికి హాజరు కావడం ద్వారా అహమదీ ముస్లిముల వల్ల మీకేమీ భయం లేదనీ, వారిని ఒక ముప్పుగా మీరు పరిగణించడం లేదనీ తెలుస్తోంది. మీరు అహమదీ ముస్లిముల ు విలువ ఇస్తున్నారనీ, వారిని నమ్మకస్థులైన వారిగానూ మరియు మీ వంటి మరియు అధిక భాగం ప్రజల వలె మర్యాద కలిగిన వారుగా భావిస్తున్నారనీ ఇది తెలియజేస్తోంది.

ఈ మాటలు అంటున్నప్పుడు, ఈ రోజున ఇక్కడికి వచ్చినప్పటికీ కూడా మీలో తక్కువ సంఖ్యాకులు,ఇలా హాజరయినందుకు ఎంతో కొంత చెడు పర్యవసానాలుంటాయేమోనని ఇంకా అనుమానాలకు మరియు ఆందోళనలకూ తావు ఇవ్వగలిగిన అవకాశాలను నేను తక్కువగా అంచనా వేయలేను. తీవ్రవాద పోకడలు లేదా మనోభావాలు గలిగిన వారి ప్రక్కన మేము కూర్చున్నామని మీరు భయపడే ఆస్కారముంది. ఒకవేళ మీలో ఎవరికైనా అటువంటి భయాలు గనక ఉన్నట్లయితే, తక్షణం మీ మనసుల్లోంచి వాటిని తీసేయండి. మేము ఈ విషయంగా అత్యంత నిఘా కలిగి యుంటూ, ఒకవేళ అటువంటి తీవ్రవాద వ్యక్తి ఎవరైనా ఈ మశీదు లేదా మన ప్రాంతం లోనికి ప్రవేశించే ప్రయత్నం గనక చేసినట్లయితే,ఈ భవనం నుండి తక్షణమే పంపివేసే చర్యలను చేపడతామని భరోసా ఇస్తున్నాను. కాబట్టి, సురక్షిత ప్రదేశము లోఉన్నామని ధైర్యంగా ఉండండి.

నిజంగానే, ఆహ్మదియ్యా ముస్లిం జమాత్ అనేది, ఎవరైనా ఒక సభ్యుడు ఏ సమయములోనైనా, ఎక్కడైనా తీవ్రవాద చర్యలకు గనక పాల్పడినా, నియమాలను ఉల్లంఘించినా, లేదా శాంతికి విఘాతం కలిగించినా, వారిని జమాత్ నుండి బహిష్కరించే కట్టుదిట్టమైన నీతి నియమాలు కలిగిన ఒక సమాజము. అక్షరాలా 'శాంతి' మరియు ' భద్రత' అని అర్థం వచ్చే 'ఇస్లామ్' అనే పదము పట్ల మేము సంపూర్ణమైన గౌరవముతో ఉన్నాము కాబట్టి, అటువంటి గట్టి చర్య తీసుకోవడానికి మేము సర్వదా కట్టుబడి ఉన్నాము. 'ఇస్లామ్' అనే పదానికి మా సమాజము నిజమైన ప్రాతినిధ్యము వహిస్తోంది. ఇస్లామ్ యొక్క నిజమైన చిత్రణను వాస్తవంగా దాదాపు 1400 సంవత్సరాల క్రితమే, ఇస్లామ్ యొక్క మూలపురుషుడు పవిత్ర ప్రవక్త మహమ్మద్సా ఒక గొప్ప ప్రవచనములో ముందుగానే పేర్కొన్నారు. ముస్లిములలో అధిక సంఖ్యాకులు ఇస్లామ్ యొక్క నిజమైన మరియు పరిశుద్ధమైన బోధనలను మరచిపోయే సమయము వస్తుందని ఆ ప్రవచనములో పవిత్ర ప్రవక్త సల్లం, చెప్పారు.

ఆ ప్రవచనము ప్రకారము, అటువంటి సమయములో, ప్రపంచములో నిజమైన ఇస్లామ్ యొక్క పునఃస్థాపన కోసం అల్లాహ్, సంస్కర్తగా మసీహ్ మరియు మాహ్దీ అనే ఒక వ్యక్తిని పంపిస్తాడని చెప్పబడింది.

ఆహ్మదియ్యా ముస్లిమ్ జమాత్ అయిన మేము, ఆ గొప్ప ప్రవచనమును నిజం చేయుటకు పంపబడిన వ్యక్తిగా మా సమాజపు మూలపురుషుడు ఖాదియాన్ యొక్క హద్రత్ మిర్జా గులామ్ అహ్మద్ అలైహిస్సలాం అని

విశ్వసిస్తాము. అల్లాహ్ దయవల్ల, ఈ సమాజము బాగా వికసించి, ప్రపంచములోని 202 దేశాలకు విస్తరించింది. ప్రతిదేశములోనూ అన్ని రంగాలకూ మరియు అన్ని విశ్వాసాలకూ చెందిన స్థానిక ప్రజలు అహమదియ్యత్ ను స్వీకరించారు.

ఆహ్మదియ్య ముస్లిములుగా ఉండడమే కాకుండా, వారు, తమ తమ దేశాల యొక్క నిజాయితీ గల పౌరులుగా వారి పాత్రను పోషిస్తూనే ఉంటున్నారు. ఇస్లామ్ పట్ల మరియు వారి దేశము పట్ల వారి ప్రేమల మధ్య ఎటువంటి వైరుధ్యము గానీ లేదా వివాదము గానీ లేవు. వాస్తవానికి, ఈ రెండు విశ్వసనీయతలూ ఒక దానితో మరొకటి ముడిపడి అనుసంధానమై ఉన్నాయి. ఎక్కడ నివాసం ఉంటున్నా, ఆహ్మదియ్య ముస్లిములు, దేశం అంతటా చట్టాన్ని గౌరవించే నిబద్ధత గలిగిన పౌరులుగా ఉంటున్నారు.

ఈ సుగుణాలన్నీ గణనీయమైన సంఖ్యలో మా జమాత్ సభ్యులలో ఉంటాయని ఛాయా మాత్రమైనా సందేహం లేకుండా నేను కచ్చితంగా చెప్పగలను. ఎందువల్ల ననగా, ఆహ్మదియ్య ముస్లిములు ఒక దేశము నుండి మరో దేశానికి ఎప్పుడు వలస వెళ్ళినా లేదా స్థానికప్రజలు అహమదియ్యత్ లోనికి మారిన ఉదంతము లోనూ, వారి కొత్త సమాజములో మిళితమై పోవడానికి అహమదీలు ఎప్పుడు కూడా ఎటువంటి ఆందోళననూ ఎదుర్కోలేదు; లేదా తమను స్వీకరించిన దేశాల జాతీయ ప్రయోజనాలను ముందుకు తీసుకువెళ్ళే విస్తృత అవకాశాలలో తమ వంతు పాత్రను పోషించేందుకువారు ఎప్పుడూ భయపడలేదు.

అహమదీలు ఎక్కడికి వెళ్ళినా అక్కడి నిజమైన పౌరుల లాగానే వారు ఆ దేశమును ప్రేమిస్తారు. ఆ దేశము యొక్క మంచికీ మరియు పురోగతికై చురుగ్గా తమ జీవితాలను వెచ్చిస్తారు. ఈ విధంగా జీవించమని ఇస్లామ్ మాకు బోధించింది. నిజంగా కేవలం మాటలలో చెప్పడమే గాకుండా, వాస్తవంగా సంపూర్ణ నిజాయితీతో మరియు నివశిస్తున్న దేశముపై సద్భక్తితో ఆచరణాత్మకంగా ఉండాలని అది ఉద్బోధిస్తుంది.

నిజంగా, ఒక వ్యక్తి యొక్క దేశము పట్ల ప్రేమ నిజమైన ఏ ముస్లిము కయినా అతని విశ్వాసములో భాగమేనని పవిత్ర ప్రవక్త సా ప్రత్యేకించి నొక్కి చెప్పారు. నివశిస్తున్న దేశాన్ని ప్రేమించడమే ఇస్లామ్ యొక్క ప్రాథమిక లక్షణం అయినప్పుడు, ఏ ముస్లిం అయినా తన అవిధేయతను ఎలా ప్రకటిస్తాడు లేదా తన దేశానికి ఎలా ద్రోహం చేసి, తన విశ్వాసాన్ని మరచిపోతాడు?. అహ్మదీ ముస్లిముల విషయములో, మేము నిర్వహించే

పెద్ద కార్యక్రమాల్లో, పురుషులయినా, మహిళలయినా, పిల్లలయినా లేదా పెద్దవాళ్ళయినా సరే,  అందరూ లేచి నిలబడి దేవుడి సాక్షిగా ప్రతిజ్ఞ తీసుకోవాలి. ఆ ప్రతిజ్ఞలో వారు కేవలం తమ మతం కోసం మాత్రమే కాక, తమ జాతి మరియు దేశం కోసం తమ ప్రాణాలను, సంపదను, సమయాన్ని మరియు గౌరవాన్ని సైతము త్యాగము చేయడానికి వెనుకాడమని ప్రమాణము చేస్తారు. కాబట్టి, తమ దేశానికి సేవ చేయాలని పదే పదే జ్ఞాపకం చేయబడుతున్న వారు,లేదా వారి విశ్వాసము, జాతి మరియు దేశము కోసం అన్ని త్యాగాలూ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని పదే పదే ప్రతిజ్ఞ తీసుకోబడుతున్నవారు -ఎవరు ఎక్కువ గొప్ప విధేయులుగా పేర్కొనబడతారు?

ఇక్కడ జర్మనీలో, ఎక్కువ భాగం ముస్లిములు పాకిస్థాన్, టర్కీ లేదా ఇతర ఆసియా దేశాలనుండి వస్తుంటారు, తమ దేశాల కోసం త్యాగాలు చేయవలసిన సమయం వచ్చినపుడు, వారు జర్మనీ వైపు కాకుండా, తాము పుట్టిన దేశాలవైపే మొగ్గు చేపే అవకాశముంటుంది కదా అనే ప్రశ్న కొందరి మనసుల్లో ఉదయించవచ్చు. అందువల్ల, ఒక వ్యక్తి జర్మనీ జాతీయతను లేదా మరే దేశపు జాతీయతనైనా పొందినట్లయితే, అప్పుడు అతడు పూర్తిగా ఆ దేశ పౌరుడవుతాడని నేను స్పష్టం చేస్తూ వివరిస్తున్నాను. జర్మన్ మిలిటరీ ప్రధాన స్థావరము కొబ్లెంజ్ నందు ఈ ఏడాది మొదట్లో నేను మాట్లాడిన ఒక సందర్భంలో ఈ విషయాన్ని నేను స్పష్టం చేశాను. ఇస్లామిక్ బోధనల ప్రకారము, జర్మనీ, తన పౌరుడిగా మారిన ఒక వలసదారుని స్వదేశముతో ఒక యుద్ధములో పాల్గొనవలసి వస్తే, ఏమి జరుగుతుందో నేను వివరించాను.

ఒకవేళ వలసదారుడు తన స్వదేశము పట్ల సానుభూతి భావనతో గనక ఉండి, తాను జర్మనీకి హాని తలపెట్టే అవకాశము లేదా ప్రమాదము ఉన్నట్లుగా భావించినట్లయితే, అటువంటి వ్యక్తి తక్షణమే తన జర్మనీ పౌరసత్వాన్ని లేదా వలస స్థితిని రద్దు చేయించుకొని తన స్వదేశానికి తిరిగి వెళ్ళాలి.

అయినప్పటికీ, అతడు అక్కడే ఉండాలనుకుంటే, అప్పుడు ఎటువంటిదైనా సరే, దేశము పట్ల అవిధేయతను ఇస్లామ్ ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించదు. ఇది సంపూర్ణమైన మరియు అసమానమైన బోధన. ఇస్లామ్ ఎట్టి పరిస్థితుల్లోనూ తిరుగుబాటు ప్రవర్తనను గానీ, లేదా ఒక పౌరుడు, అతడు జన్మతః పౌరుడైనా లేదా పౌరసత్వము ఇవ్వబడిన వాడైనా, తన దేశమునకు వ్యతిరేకంగా కుట్ర చేసే ధోరణిని గానీ లేదా మరే రూపము

లోనూ హాని తలపెట్టడాన్ని అనుమతించదు. ఒక వ్యక్తి తనను స్వీకరించిన దేశానికి వ్యతిరేకంగా పని చేసినా లేదా హాని తలపెట్టినా, అతణ్ణి దేశద్రోహిగానే పరిగణించి, ఆ దేశపు చట్టాలకు అనుగుణంగా శిక్షించాలి.

ఒక ముస్లిమ్ వలసదారుడి విషయములో ఈ పరిస్థితి చాలా స్పష్టతను ఇస్తోంది. ఒక స్థానిక జర్మనీ వ్యక్తి లేదా ఏ దేశానికి చెందిన వ్యక్తి అయినా, ఇస్లామ్ మతాన్ని స్వీకరించి ఉంటే, తన గొప్ప దేశము పట్ల సంపూర్ణమైన విధేయతను చూపించడం తప్ప అతనికి లేదా ఆమెకు మరో మార్గం ఉండదనేది సుస్పష్టము.

కొన్ని సందర్భాల్లో మరో ప్రశ్న కూడా ఉదయిస్తుంది, అదేమిటంటే: ఒక పాశ్చాత్య దేశము ఒక ముస్లిమ్ దేశముతో యుద్ధము చేపట్టినట్లయితే, ఆ పాశ్చాత్య దేశములో ఉన్న ఒక ముస్లిమ్ ఏ చర్య తీసుకోవాలి?దీనికి జవాబు చెప్పడానికై, నేను మొట్టమొదటగా, మనం ఇప్పుడు మతయుద్ధాలు పూర్తిగా ముగిసిపోయిన శకములో ఉన్నాము అని మన సమాజము యొక్క మూల పురుషుడు, ప్రామాణిక మెస్సీయాఎఎస్ చెప్పిన మాటలను పేర్కొనవలసి ఉంటుంది. చరిత్ర గమనములో ముస్లిములు మరియు ఇతర మతాలకు చెందిన వారి మధ్య యుద్ధాలు మరియు పోరాటాలు జరిగే కాలాలు ఉండేవి. ఆ యుద్ధాలలో ముస్లిమేతరుల ఏకైక లక్ష్యము, ముస్లిములను ఊచకోత కోసి ఇస్లామును తుదముట్టించడమే పనిగా ఉండేది.

ఇంతకు మునుపు జరిగిన యుద్ధాలలో, ముస్లిములు తమను మరియు తమ మతాన్ని రక్షించుకోవడం తప్ప మరో గత్యంతరం లేని విధంగా ముస్లిమేతరులు మొదటనే దూకుడు చర్యలు తీసుకొనే వారు. అయినప్పటికీ, అటువంటి పరిస్థితులు ఎంతో కాలం ఉండవనీ, ఎందుకంటే ఈ ఆధునిక కాలములో ఏ ప్రభుత్వాలు కూడా ఇస్లామును రూపు మాపే ప్రయత్నములో యుద్ధాలను ప్రకటించడం లేదా దండెత్తడం వంటివి చేయవని ప్రామాణిక మెస్సీయాఎఎస్ వివరించారు.

పరస్పర విరుద్ధంగా, పాశ్చాత్య మరియు ముస్లిమేతర దేశాలలో ఎక్కువ వాటిలో ఎంతో మత పరమైన స్వేచ్ఛ కనిపిస్తోంది. అటువంటి మత స్వేచ్ఛ ఉన్నట్లయితే, మా జమాత్ ఎంతగానో కృతజ్ఞతగా ఉంటుంది. దీనివల్ల ముస్లిమేతర దేశాలలో అహమదీ ముస్లిములుఇస్లామ్ యొక్క సందేశము గురించి ప్రచారము నిర్వహించడానికి వీలు కలుగుతుంది. కాబట్టి, మేము పాశ్చాత్య ప్రపంచానికి, శాంతి మరియు సామరస్యాలు అనబడే నిజమైన మరియు సుందరమైన ఇస్లామ్ బోధనలను పరిచయం చేయగలుగు

తున్నాము. నేడు నేను మీ ముందు నిలబడి నిజమైన ఇస్లాం గురించి చెప్పగలుగుతున్నానంటే, తప్పకుండా, ఇది మత స్వేచ్ఛ మరియు పరమత సహనము వల్లనే. అందుకే,నేడు మత యుద్ధాల గురించిన ప్రస్తావన లేదు. ఎక్కడైతే, అత్యధిక ముస్లిమ్ జనాభా ఉన్నదేశము మరియు అత్యధిక క్రైస్తవ జనాభా ఉన్నదేశము, లేదా ఏ ఇతర దేశమైనా, ఒక మతేతర యుద్ధములో పాల్గొన్నట్లయితే అక్కడ అటువంటి పరిస్థితి ఉత్పన్నము కావచ్చు.

క్రైస్తవ దేశమైనా, లేదా మరే ఇతర మతానికి చెందిన దేశమైనా, ఆ దేశాలలో నివశిస్తున్న ఒక ముస్లిమ్ అటువంటి పరిస్థితులకు ఎలా స్పందించాలి? ఈ ప్రశ్నకు జవాబివ్వడానికై, ఒక వ్యక్తి క్రూరత్వానికి గానీ లేదా అణచివేతకు గానీ ఎప్పుడూ సహకరించకూడదని ఇస్లామ్ ఒక బంగారు సూత్రాన్ని అందించింది. కాబట్టి, ఒక ముస్లిమ్ దేశము క్రూరత్వానికి గానీ లేదా అణచివేతకు గానీ పాల్పడినట్లయితే, దానిని నిలిపివేయాల్సి ఉంటుంది. ఒక క్రైస్తవ దేశము అలాంటి క్రూరత్వానికి పాల్పడినా, దానిని కూడా నిలిపివేయాల్సి ఉంటుంది. ఒక పౌరుడు తన స్వంత దేశము క్రూరత్వము లేదా అన్యాయము చేయకుండా ఎలా ఆపగలడు? దీనికి జవాబు చాలా సులభం. నేటి రోజున, పాశ్చాత్య ప్రపంచమంతటా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది. న్యాయాన్ని ఆశించే ఒక పౌరుడు, తన ప్రభుత్వముఒక తప్పుడు మార్గములో నడుస్తున్నట్లుగా గమనించినట్లయితే, అప్పుడతడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తన గళాన్ని వినిపించి, తన దేశము సక్రమమైన మార్గములో నడచునట్లుగా మార్గదర్శనం చేయాలి. ఒక ప్రజా సమూహము కూడా ఈ పని చేయవచ్చు. ఒక పౌరుడు, తన దేశము మరొక దేశము యొక్క సార్వభౌమాధికారమును ఉల్లంఘించినట్లుగా గనక గమనించినట్లయితే, అప్పుడు అతడు దాని పట్ల తన ప్రభుత్వ దృష్టిని ఆకర్షించి తన ఆందోళనను తెలియబరచాలి. అలా ఎలుగెత్తడం మరియు శాంతియుతంగా మీ ఆందోళనను తెలియ బరచడం అనేవి తిరుగుబాటు చర్యలు గానీ లేదా ధిక్కార చర్యలు గానీ కానేరవు.

వాస్తవానికి, అది మీ దేశముపట్ల మీరు వ్యక్తపరచే నిజమైన ప్రేమ అవుతుంది. తన దేశము యొక్క పరువు ప్రతిష్టలు దిగజారిపోవడాన్ని లేదా అంతర్జాతీయ సమాజము మధ్యన కనీసం తప్పుపట్టడాన్ని నిజమైన పౌరుడు ఎవ్వడూ భరించి సహించజాలడు. అందువల్లనే తన దేశము పట్ల ప్రేమ మరియు విధేయతను ప్రదర్శించడానికే తన దేశము యొక్క జవాబుదారీ తనాన్ని గుర్తు చేస్తుంటాడు.

అంతర్జాతీయ సమాజము, దాని సంస్థలను బట్టి చూస్తే, ఒక దేశము మరో దేశముపై అన్యాయంగా దాడి చేస్తే, ఇతర దేశాలన్నీ ఐక్యమై, ఆ దురాక్రమణ దేశాన్ని ఆపాలని ఇస్లామ్ బోధిస్తుంది. ఒకవేళ ఆ దురాక్రమణ దేశము తన తప్పును తెలుసుకొని, దాడిని ఉపసంహ రించుకొంటే, అప్పుడు ప్రతీకారము తీసుకొనుటకు గానీ లేదా ఆ పరిస్థితిని అవకాశముగా తీసుకొని దానిపై క్రూరమైన శిక్షలు మరియు అసమంజసమైన నిర్ణయాలను రుద్దకూడదు. కాబట్టి, అన్ని పరిస్థితులకు ఇస్లామ్ సాధ్యమైన పరిష్కారాలను మరియు మార్గాలనూ తెలియజేస్తుంది. ఏ వ్యక్తి మాటలు, చేతులలో ఇతర శాంతియుత వ్యక్తులందరూ సురక్షితంగా ఉంటారో అతడే ముస్లిమ్ అనిపవిత్ర ప్రవక్తసా నిర్వచించియున్నారు, కాబట్టి, మీరు సాధ్యమైనంత వరకూ శాంతిని వ్యాపింపజేయాలి అనేది ఇస్లామిక్ బోధనల సుగంధము.

నేను ఇంతకు ముందుగానే చెప్పినట్లుగా, మీరు ఎప్పుడూ క్రూరత్వ లేదా అణచివేత చర్యలకు సహకరించ కూడదని ఇస్లామ్ బోధించింది. ఒక నిజమైన ముస్లిమ్, తాను నివశిస్తున్న ఏ దేశములో నయినా సరే, గౌరవమైన మరియు హుందాతనముతో కూడిన స్థితిని పొందడానికి దారితీసే చాలా సుందరమైన మరియు తెలివైన బోధన. నిజాయితీ గలిగిన మంచి వ్యక్తులందరూ తమ సమాజాలలో అటువంటి శాంతియుతమైన మరియు గణనీయమైన వ్యక్తులను కలిగి యుండాలని కోరుకోవడంలో సందేహము లేదు. పవిత్ర ప్రవక్త మొహమ్మద్ సల్లం ముస్లిముల జీవితాలకు మరొక అందమైన బోధనను అందించాడు. నిజమైన నమ్మకస్థుడు మంచి మరియు శుద్ధమైనది ఏదైనా సరే దానిని అన్వేషించాలని అతడు బోధించాడు. జ్ఞానమునకు లేదా ఏదైనా సరే మంచికి సంబంధించిన విషయం గురించి తన పరిధిలోనికి వస్తే, ఒక ముస్లిమ్ దానిని తన స్వంత వారసత్వముగా చూసుకోవాలని అతడు బోధించాడు.

కావున, ఒక వ్యక్తి తన హక్కుతో కూడిన వారసత్వమును పొందిన నిర్ధారణతో, మంచి ఎక్కడున్నా సరే,తెలివైన సలహాలు మరియు మంచితనముతో ప్రయోజనం పొందేందుకు ముస్లిములు కృషి చేయాలని బోధించబడింది.

వలసదారులు మిళితమై పోవడాన్ని గురించిన అనేక సందేహాలు ఉన్న ఈ తరుణములో ఇది ఎంత మంచి మరియు కచ్చితమైన మార్గదర్శక సూత్రమిది. వారిని తమ స్థానిక సమాజాలలో కలుపుకొని పరస్పర గౌరవ మర్యాదలను పెంపొందించుకోవడానికై, ప్రతి సమాజము, ప్రతి ప్రాంతము, ప్రతి

నగరము మరియు ప్రతి దేశము యొక్క మంచి విషయాల గురించి నేర్చుకోవాలని ముస్లిములకుబోధించబడి ఉంది. ఇది కేవలం ఊరకనే అటువంటి విలువల గురించి నేర్చుకోవడం మాత్రమే కాదు, అయితే, వాటిని తమ స్వీయ జీవితాలకు అన్వయించుకోవడానికి ముస్లిము లుతప్పక ప్రయత్నించాలి. ఈ మార్గదర్శకత్వము నిజంగా మనకు సంఘటితత్వము మరియు పరస్పర విశ్వాసము మరియు ప్రేమల స్ఫూర్తిని నేర్పుతుంది.

నిజంగా, తన విశ్వాసము యొక్క అవసరాలను తీర్చుకుంటూ, తన లేదా మరే ఇతర సమాజములోని మంచి అంశాలనన్నింటినీ అవలంబించడానికి ప్రయత్నించే వ్యక్తి కంటే, శాంతిని విశ్వసించే నిజమైన వ్యక్తి మరెవరుంటారు? అతనికంటే మెరుగ్గా మరెవరు శాంతి మరియు భద్రత గురించి చాటగలరు? నేడు మనకు అందుతున్న సమాచారము ప్రకారము ప్రపంచము నేడొక భౌగోళిక కుగ్రామముగా మారిపోయింది. ఇది, నాడు అనగా 1400 ఏళ్ళ క్రితం పవిత్ర ప్రవక్తsaప్రవచించిన విషయాన్ని నిజం చేస్తోంది. ప్రపంచము ఏకమయ్యే సమయము వస్తుంది, అప్పుడు దూరాలన్నీ తగ్గిపోయి అదృశ్య మవుతాయి అని ఆయన ప్రవచించారు. వేగమైన మరియు ఆధునిక సమాచార ప్రక్రియల మూలంగా, ప్రజలు మొత్తం ప్రపంచాన్ని చూడగలుతారని ఆయన అన్నారు. వాస్తవానికి, ఇది ఆయన సుదీర్ఘముగా వివరించిన పవిత్ర ఖురాన్ యొక్క ప్రవచనము. దీనికి సంబంధించి, అటువంటి సమయము వచ్చినప్పుడు, ఒకరి మంచి విషయాల గురించి మరొకరు నేర్చుకొని పాటించాలనీ, అదే విధంగా తాము కోల్పోయిన మానవత్వ ఆస్తిని మళ్ళీ సంపాదించుకోవాలనీ పవిత్ర ప్రవక్త సల్లం బోధించారు. మరో రకంగా చెప్పాలంటే, అన్ని సానుకూల అంశాలనూ నేర్చుకొని పాటించాలి, అన్ని రకాల చెడు అంశాలనూ దూరంగా ఉంచాలి అని చెప్పవచ్చు. ఎవడు మంచిని ఆస్వాదించి చెడును వదిలేస్తాడో వాడే నిజమైన ముస్లిమ్ అని చెప్పడం ద్వారా పవిత్రఖురాన్ ఈ ఆదేశమును వివరించింది. వీటన్నింటినీ మనసులో జ్ఞాపకం ఉంచుకొని, తాము, శాంతిని ప్రేమించే ముస్లిములను లేదా ఇస్లామ్ ను భరించజాలమని లేదా తమలోనికి స్వీకరించజాలమని ఏ దేశము లేదా ఏ సమాజము చెప్పగలుగుతుంది?

బెర్లిన్ యొక్క మేయరును కలుసుకొనే అవకాశం గత సంవత్సరం నాకు లభించింది. ఏ దేశానికి సంబంధించిన ప్రతి మంచి అంశాన్నయినా సరే, దానిని మీ స్వంత వ్యక్తిగత ఆస్తి లాగా చూసుకోవాలనిఇస్లామ్ బోధిస్తోందని అతనికి వివరించడం జరిగింది.

అందుకు బదులుగా, ఈ బోధన మీదనే మీరు పని చేయగలిగితే సర్వ ప్రపంచమూ మీతో చేతులు కలిపి మీకు మద్దతునిస్తుందనడంలో ఎటువంటి సందేహమూ లేదని అతడు అన్నాడు. జర్మనీ లోని కొన్ని ప్రాంతాల్లో తమను జర్మనీ సమాజము లోనికి కలపడానికి ముస్లిములకుగానీ లేదాఇస్లామ్ కుగానీ తగిన సామర్థ్యాలు లేవని కొందరు చెప్పగా విన్నప్పుడు నేను చాలా ఆశ్చర్యపోయి విచారించాను. తప్పకుండా, తీవ్రవాదులు లేదా ఉగ్రవాదులు ప్రదర్శించిన ఇస్లామునకు, కేవలం జర్మనీనే కాదు, మరే దేశాన్నయినా లేదా ఏ సమాజాన్నయినా కలిపేటటువంటి శక్తి సామర్థ్యాలు లేవనేదినిజం.నిజంగా, అటువంటి తీవ్రవాద సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ముస్లిము దేశాలలో కూడా గట్టిగా గళమెత్తే సమయము తప్పకుండా వస్తుంది. అయినా కూడా, పవిత్ర ప్రవక్తsa,ద్వారా తీసుకురాబడిన నిజమైనఇస్లామ్, నిజాయితీ గల మరియు మంచి వ్యక్తులను ఎల్లప్పుడూ తప్పకుండా తనవైపుకు ఆకర్షిస్తుంది. ఈ శకములో, నిజమైన బోధనలను అందించేందుకై అల్లాహ్,పవిత్ర ప్రవక్తsa కు సేవకుడిగా ప్రామాణిక మెస్సియాను పంపించాడు. అందుకనే అతని సమాజము నిజమైన ఇస్లామ్ సందేశమును అభ్యసిస్తూ బోధిస్తున్నది.

నిజమైనఇస్లామ్ ఏ సమాజములోనికి అయినా కలిసిపోజాలదని ఏ ఒక్కరూ న్యాయబద్ధంగా పేర్కొనలేరని కచ్చితంగా స్పష్టం చేస్తున్నాను. నిజమైన ఇస్లామ్ నీతి నియమాలను మరియు మంచితనాన్ని వ్యాపింపజేసి, అన్ని రకాల చెడునూ మరియు చెడు చేయడాన్నీ విరోధిస్తుంది. చెడు మరియు క్రూరత్వము ఎక్కడున్నా వాటిని నిషేధించాలని నిజమైనఇస్లామ్ ముస్లిములకు బోధిస్తుంది. కావున, సంఘటితం చేయుటలో విఫలం కావడమనేది అటుంచి, నిజమైన ఇస్లామ్ సహజంగా ఆ సమాజమును ఒక అయస్కాంతము లాగా తనవైపుకు లాగుతుంది. ఒక వ్యక్తి కేవలం తన కోసం మాత్రమే శాంతిని పొందడం లేదా ఆకాంక్షించడం కోసం కృషి చేయడం కాకుండా, తనకు లాగానే ఇతరులు కూడా శాంతిని పొందాలనే తాపత్రయంతో ఇతరులకు కూడా శాంతి, సామరస్యాలను వ్యాప్తి చేయడానికి పూర్తిగా తన వంతు ప్రయత్నాలు చేయాలని ఇస్లామ్ బోధిస్తుంది. ఈ నిస్వార్థ స్వభావమే ప్రపంచ శాంతి స్థాపనకు మార్గము.

అటువంటి బోధనలను అభినందించకుండా, అటువంటి విధానమును ఆమోదించకుండా ఉండే సమాజము ఎక్కడైనా ఉంటుందా? కచ్చితంగా, ఒక మంచి సమాజము తనలో అవినీతిని మరియు చెడు పోకడలను

వ్యాపింపజేయాలని ఆకాంక్షించదు, మరియు మంచితనాన్నీ, శాంతినీ పెంపొందించే చర్యలను వ్యతిరేకించదు.

మనం 'మంచితనం' గురించి నిర్వచించాల్సి వస్తే,దాని గురించి వ్యక్తీకరణ లో ఒక మతపరమైన వ్యక్తికీ మరియు మతపరం కాని వ్యక్తికీ మధ్య అభిప్రాయ భేదాలు కచ్చితంగా ఉంటాయి. ఇస్లామ్ చెప్పే మంచితనము మరియు ధర్మము అనే అంశాలలో రెండు ప్రశస్తమైన విధులు ఉన్నాయి. వీటి ద్వారా మంచితనమునకు సంబంధించిన ఇతర రూపాలు ఉద్భవిస్తాయి. ఒక సరియైన విధి దేవుడయిన అల్లాహ్ మరియు మరొక విధి మానవాళికై చేయునది. ఒక మత వ్యక్తికీ మరియు ఒక మతేతర వ్యక్తికీ మధ్య ఒక విధి అంశానికి సంబంధించిన నిర్వచనములో తేడాలు ఉంటాయి. మరో విధికి సంబంధించి, అదే మానవాళికై చేయు విధిలో ఏమీ తేడా ఉండదు. అల్లాహ్కు సంబంధించిన విధులు ఆరాధనకు సంబంధించినవి, అన్ని మతాలూ తమ అనుచరులకు ఈ విషయంగా దిశానిర్దేశం చేస్తాయి. మానవుని పట్ల విధులకు సంబంధించి, ఆయా మతాలు, సమాజాలు రెండూ మానవాళికి వీటి గురించి అవగాహనను కల్పించాయి. మానవాళి పట్ల మన విధులకు సంబంధించి, వివరాలను చాలా లోతుగా ఇస్లామ్ మనకు బోధిస్తుంది. అన్ని బోధనలనూ ఈ సమయములో పాటించడం సాధ్యము కాకపోవచ్చు. అయితే, సమాజము లోపల శాంతిని పెంపొందించడానికి అవసరమైనవిగా ఇస్లామ్ పేర్కొన్న కొన్ని ముఖ్యమైన విధులను నేను ఉదహరిస్తాను.

ఇతర ప్రజల మనోభావాలను మీరు తప్పక గౌరవించి తగు శ్రద్ధ తీసుకోవాలని ఇస్లామ్ బోధిస్తుంది.దీనిలో సాధారణ సామాజిక సమస్యలకు సంబంధించి, మత సంబంధిత మనోభావాలు మరియు ఇతరుల అనుభూతులూ చేరి ఉంటాయి. ఒక సందర్భములో, యూదుల సున్నితత్వాలను కాపాడడానికై,పవిత్ర ప్రవక్తsa ఒక యూదుకూ మరియు ముస్లిమునకు మధ్య జరిగిన వాదనను తనకు నివేదించిన తర్వాత యూదు వ్యక్తి పక్షమే వహించాడు. యూదు వ్యక్తి యొక్క మనోభావాలను గౌరవించడానికై, ఆఖరి చట్టబద్ధ గ్రంధమును తెచ్చినట్లుగా తనకు తెలిసినప్పటికీ కూడా, మోషే కంటే పవిత్ర ప్రవక్తsa అధికుడు అని వాదించడం తగదని పవిత్ర ప్రవక్తsa ముస్లిముకే చీవాట్లు పెట్టాడు. ఇతరుల మనో భావాలను ఈ విధంగా గౌరవించి, సమాజము లోపల శాంతిని స్థాపించడానికి పవిత్ర ప్రవక్తsa శ్రద్ధ తీసుకొన్నారు.

పేద మరియు అణగారిన ప్రజల హక్కులు తీర్చబడాలనేది ఇస్లామ్ యొక్క మరొక గొప్ప బోధన.ఇది చేయాలంటే, ప్రజలు, సమాజములోని అణగారిన వర్గాల సామాజిక నిలకడ మెరుగుపడడానికి అవసరమయ్యే అవకాశాల కోసం అన్వేషించాలని అది బోధిస్తుంది. నిస్సహాయులైన ప్రజలకు నిస్వార్థమైన రీతిలో సహాయపడడానికై మనము కృషిచేయాలి మరియు ఏ విధంగానూ ఎప్పటికీ వారిని దోచుకోవడానికి చూడరాదు.

దురదృష్టవశాత్తూ, నేటి సమాజములో అణగారిన వర్గాల వారికి సహాయపడటం కోసం సృష్టించిన పథకాలు లేదా అవకాశాలు, తరచుగా ఋణము ఆధారంగా రూపొందించబడ్డాయి. వీటి తిరిగి చెల్లింపులలో వడ్డీని కలిపి చెల్లించాల్సియుంటుంది.

ఉదాహరణకు, విద్యార్థులు తమ చదువులు పూర్తి చేసుకోవడంలో సహాయపడడానికీ, లేదా వ్యాపారాలను ప్రారంభించడానికీ ప్రజలు అప్పుతీసుకొంటారు. వాటిని తిరిగి వాపసు చెల్లించడానికి వారికి సంవత్సరాలు, చివరికి దశాబ్దాలు కూడా పడుతుంది. ఒకవేళ కొన్ని సంవత్సరాల పోరాటం తర్వాత, లేదా ఒక ఆర్థిక సంక్షోభము ఏర్పడితే, అప్పుడు అవి మొదట అప్పు తీసుకొన్న స్థాయిలో లేదా సాధ్యమైతే అంతకంటే తక్కువ స్థాయిలో ముగిసిపోతాయి. ప్రపంచములోని అనేక ప్రాంతాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోయి నప్పుడు గత కొన్ని సంవత్సరాలుగాఇలాంటి అసంఖ్యాకమైన ఉదాహరణలను మనం ప్రత్యక్షంగా చూశాము లేదా విన్నాము.

ఇస్లామ్ మహిళలను సరియైన లేదా సమానమైన రీతిలో చూడడం లేదనేది దానికి వ్యతిరేకంగా చేయబడే సాధారణమైన ఆరోపణ. అయినప్పటికీ, ఈ ఆరోపణ ఎలాంటి పునాది లేదా ఆధారం లేనిది. ఇస్లామ్ మహిళలకు మర్యాదను, గౌరవాన్ని ఇచ్చింది; ఇందుకు నేను ఒకటి లేదా రెండు ఉదాహరణలు ఇవ్వగలను. మహిళను ఒక స్వాధీనపు ఆస్తిగా లేదా చరాస్తిగా మాత్రమే భావించే రోజుల్లో తన భర్త తప్పుగా ప్రవర్తిస్తే, అతని నుండి విడాకులు తీసుకొనే హక్కును మహిళకు ఇస్లామ్ కల్పించింది.గత శతాబ్దములో మాత్రమే అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ హక్కును మహిళలకు సరైన విధంగా కల్పించడం జరిగింది.

పైపెచ్చు, ఇస్లామ్, మహిళలకు సరయిన స్థానము లేదా గౌరవము లేనప్పుడు వారికి వారసత్వపు హక్కును ఇచ్చింది. క్రమేపీ ఈ హక్కును ఈ

మధ్యనే యూరప్ లోని మహిళలకు మాత్రమే కల్పించడం జరిగింది. ఒక వ్యక్తికి ఇరుగు పొరుగుగా ఉండే హక్కును కూడా ఇస్లామ్ అందజేస్తుంది.

మీ ఇరుగు పొరుగుగా ఎవరు పేర్కొనబడతారో, వారి హక్కులు ఏమిటోఅనే విషయంపై ఖురాన్ సవివరమైన మార్గదర్శనాన్ని ఇస్తోంది. ఇరుగుపొరుగు వారు అంటే, మీ ప్రక్కన కూర్చొనేవారు, దగ్గరగా ఉన్న ఇళ్ళు, మీకు తెలిసిన వాళ్ళు, మీకు తెలియకపోయినా, మీ ఇంటి చుట్టూ ఉంటున్న నలభై ఇళ్ళవారిని చేర్చవచ్చు. మీతో కలిసి ప్రయాణము చేసే వాళ్ళను కూడా పొరుగువారిగా పేర్కొనవచ్చు, ఎందుకంటే, ప్రయాణ కాలములో వారి బాగోగులను మనం చూసుకోవాల్సి ఉంటుంది కాబట్టి. నిర్దిష్ట వారసులలో పొరుగువారిని కూడా చేర్చవచ్చునని ఈహక్కు గురించి పవిత్ర ప్రవక్త సల్లం ఎంతో ఎక్కువగా నొక్కి చెప్పారు. వాస్తవానికి, ఇరుగు పొరుగున ఉన్న వ్యక్తిచే సురక్షితముగా ఉండని పరిస్థితి ఉన్నట్లయితే, అతడిని ఒక నమ్మకస్థుడిగా లేదా ఒక ముస్లిముగా భావించలేమని పవిత్ర ప్రవక్త సల్లం చెప్పేటంత దూరం వరకూ వెళ్ళారనేది గమనించాల్సిన అంశము.

బలహీన వర్గాలు మరియు నిస్సహాయుల స్థితులను మెరుగు పరచడానికై, తమ విధులను నిర్వర్తించడంలో అన్ని పక్షాలూ ఒకరికొకరు సహకరించుకుంటూ, పరస్పరం మద్దతును ఇచ్చుకోవడం అవసరమనేది ఇతరుల సంక్షేమము కొరకు ఇస్లామ్ ఇచ్చిన మరొక ఆదేశము. అందువల్ల, తన విధి నిర్వహణకు మరియు ఈ బోధనలను అమలు పరచడానికై, అహ్మదియ్య ముస్లిమ్ జమాత్,ప్రపంచములోని పేద మరియు అణగారిన వర్గాలు ఉన్న ప్రాంతాలలో ప్రాథమిక మరియు ఉన్నత విద్యను అందిస్తోంది. మేము పాఠశాలలను నిర్మించి, వాటిని నడుపుతూ, ఉన్నత విద్యకు బోధనా రుసుములు మరియు ఉపకార వేతనాలను అందిస్తున్నాము. అందువల్ల, అణగారిన వర్గాలవారు తమ స్వంత కాళ్ళపై తాము నిలుచునే పరిస్థితి పొందగలుగుతున్నారు.

మీరు చేసిన ప్రతిజ్ఞలు నెరవేర్చి, మరియు హామీలను నిలబెట్టుకోవాలనేది ఇస్లామ్ ఇచ్చిన మరొక ఆదేశము. మరొకరికి మీరు చేసిన వాగ్దానాలు కూడా ఇందులో చేరి ఉంటాయి. అంతే కాకుండా, ఒక పౌరుడిగా తన దేశము పట్ల ఒక ముస్లిమ్ వ్యక్తి, తాను చేసిన విశ్వాస ప్రతిజ్ఞను నెరవేర్చుకొని తీరాలని అది బోధిస్తోంది. దీని గురించి నేను ఇంతకు ముందే మాట్లాడి ఉన్నాను.

ఇవి,ఇస్లామ్ ఎంత దయాపూరితమైన మరియు ప్రేమతో కూడిన మతమో మీకు తెలియజేయడానికి నేను ఉదహరించిన కొన్ని అంశాలు మాత్రమే. ప్రపంచ శాంతి కోసం ఇస్లామ్ ఎంత శక్తివంతంగా తెలియజేస్తూ, ఉద్బోధిస్తున్నదో, దాని నిజమైన బోధనలతో సాహచర్యం లేని వారు లేదా ఇస్లామ్ వ్యతిరేకులు అంతే శక్తివంతంగా అర్థం లేని ఆరోపణలను సంధిస్తుండడం ఎంతో విచారించదగ్గ విషయము.

నేను చెప్పినట్లుగా, ఈ శకంలో, అహ్మదియ్య ముస్లిమ్ జమాత్,ఇస్లామ్ యొక్క నిజమైన సందేశాన్ని ప్రచారం చేస్తూ ప్రదర్శిస్తోంది. ఈ దిశలో,ముస్లిములలో కొందరు చేసే చర్యల ఆధారంగాఇస్లామ్ కు వ్యతిరేకంగా అభ్యంతరాలు వ్యక్తం చేసే వారు, ఆ చర్యలను చేసే వ్యక్తులను పట్టుకొని తప్పకుండా ప్రశ్నించమని నేను కోరుతున్నాను. అంతే కానీ, నిజమైన ఇస్లామ్ బోధనలకు అపవాదును కలిగించడానికి లేదా అవమానించడానికి, అట్టి ఉదాహరణలను తీసుకోకూడదు. ఇస్లామ్ బోధనలు ప్రమాదకరమైనవని గానీ లేదా జర్మనీకి గానీ లేదా మరే దేశానికైనా గానీ ఒక ఆపద అని గానీ మీరు భావించరాదు. ఒక ముస్లిమ్ జర్మనీ సమాజములో కలిసిపోగలరా లేదా అనేది మీకు ఒక సమస్య కానే కాకూడదు.

నేను ఇంతకు ముందుగానే చెప్పినట్లుగా,మంచి విషయాలన్నింటినీ అలవరచుకొమ్మని ఇస్లామ్ ముస్లిములకు బోధించడమే ఓ ప్రత్యేకమైన గొప్ప విషయము. ముస్లిములు ఏ సమాజములోనైనా ఇట్టే కలిసిపోయి జీవించగలరు అనడంలో ఎటువంటి సందేహమూ లేదు. అందుకు వ్యతిరేకంగా ఎవరైనా ఏదైనా చేస్తే,అతడు పేరుకే ముస్లిమ్ కానీ,ఇస్లామ్ యొక్క నిజమైన బోధనలను పాటించు వాడు కాడు. వాస్తవంగా, ఒకవేళ ఏదైనా తప్పు పని చేయమని గానీ లేదా నైతికమైన సూత్రాలకు సంబంధించి పవిత్ర ఖురాన్ యొక్క సూచనలను పెడచెవిన పెట్టమని ముస్లిములను ఎవరైనా అడిగినట్లయితే, మతము యొక్క పవిత్రతను బట్టి లేదా నీతికి వ్యతిరేకంగా నడచుకోవడమవుతుందని వారు అలా చేయలేరు. ఏది ఏమైనా, అటువంటి విషయాలు కేవలం కలిసి జీవించడానికి మాత్రమే గాక, వాస్తవంగా ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రశ్న అవుతుంది.

మత స్వేచ్ఛ ఉల్లంఘన, కేవలం ముస్లిములు మాత్రమే దానికి వ్యతిరేకంగా లేచి నిలబడి పోరాడడానికి సంబంధించిన అంశము కాదు. అయితే, వాస్తవానికి నిజాయితీగల మరియు మంచి వ్యక్తులందరూ ఎలుగెత్తి దానికి వ్యతిరేకంగా ఉద్యమించి, ఏ ప్రభుత్వము లేదా ఏ సమాజము కూడా

వ్యక్తిగత మత హక్కుల విషయములో జోక్యం చేసుకోకూడదని బహిరంగంగా ప్రకటించాల్సిన అంశము. జర్మనీ, మరియు వాస్తవంగా ఐతే వివిధ జాతీయతలు మరియు సంస్కృతులకు ఆలవాలమైన ప్రతిదేశానికి సంబంధించిన వ్యక్తులూ, తమపరస్పర అనుభూతులు మరియు మనోభావాల పరిరక్షణకై సహనము మరియు గౌరవాల అత్యున్నత ప్రమాణాలను పాటించగల ఆశావహులుగా మారాలనేది నా ప్రార్థన. ఈ విధంగా, వారు పరస్పర ప్రేమ, దయ  మరియు శాంతిని ప్రదర్శించే ఆదర్శప్రాయులు కాగలరు. ఇది ప్రపంచములో శాశ్వత శాంతి మరియు భద్రతకు హామీ కాగలదు. అందువల్ల, పరస్పర సహనము సంపూర్ణంగా లోపించిన ఫలితంగా వినాశనం దిశగా సాగుతున్న విధ్వంసము నుండి ప్రపంచము రక్షింప బడగలదు.

భయానక విధ్వంసము యొక్క అవరోధము మన చుట్టూ అల్లుకుపోతూనే ఉంది. అటువంటి భీకర స్థితి నుండి మనలను రక్షించుకోవడానికై, ప్రతి దేశము, ప్రతి వ్యక్తీ, వారు మతానికి చెందిన వారైనా, కాకపోయినా, చాలా చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.  ఈ ప్రపంచములోని ప్రతి వ్యక్తీ ఈ వాస్తవాన్ని గుర్తెరుగుదురు గాక! ఆఖరుగా,ఈ రోజున నేను చెప్పే మాటలను వినడానికి మీ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి, ఇక్కడికి హాజరైన మీ అందరికీ మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అల్లాహ్ మిమ్మల్నందరినీ దీవించు గాక.

అనేక ధన్యవాదాలు.



# ఇస్లాం ఒక శాంతి సామరస్యమైన ధర్మము

ఇంగ్లాండ్ పార్లమెంట్

లండన్ ఇంగ్లాండ్ క్రీ॥ శ॥ 2013








The Deputy Prime Minister, Rt. Hon. Nick Clegg in discussion with Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba], House of Commons, London, 11th June 2013



The Home Secretary, Rt. Hon. Theresa May MP with Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba]



The Shadow Foreign Minister Rt. Hon. Douglas Alexander with Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba]



Rt. Hon. Ed Davey MP with Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba]



Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] received at the House of Commons by Rt. Hon. Ed Davey MP
London, 11th June 2013



Rt. Hon. Ed Davey MP escorts Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] through Westminster Hall, House of Commons, London, 11th June 2013



Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] delivering his historic speech to Parliamentarians, VIPs and diplomats at the House of Commons, London, 11th June 2013

# ఉపోద్ఘాతము

2013, జూన్ 11 వ తేదీన,పరమ పవిత్రులు, ప్రపంచ వ్యాప్త ఆహ్మదియ్య ముస్లిమ్ సమాజము అధిపతిమిర్జా మస్రూర్ అహమద్, ఖలీఫాతుల్-మాసిహ్వాబా (అల్లాహ్అతనికి తోడు ఉండు గాక), యునైటెడ్ కింగ్ డమ్ లోని ఆహ్మదియ్య ముస్లిమ్ సమాజము యొక్క శతాబ్ది ఉత్సవాలను జరుపుకొనేందుకు లండన్ లోని పార్లమెంటు సభలలో నిర్వహించిన వేడుక యందు ఒక ఉపన్యాసం చేశారు.

శతాబ్ది ఉత్సవాలకు30 మంది పార్లమెంటు సభ్యులు మరియు 12 మంది హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యులు, 6 మంది క్యాబినెట్ మంత్రులు మరియు ఇద్దరు మంత్రులతో సహా మొత్తం 68 మంది గౌరవ అతిథులు హాజరయ్యారు. బిబిసి, స్కై టివి, మరియు ఐటివి తో సహా వివిధ మీడియా సంస్థలకు చెందిన ప్రతినిధులు కూడా ఈ వేడుకను కవర్ చేయడానికి విచ్చేశారు. హాజరయిన ఇతరుల్లో, శక్తివనరులు మరియు వాతావరణ మార్పు విభాగము యొక్క సహాయ కార్యదర్శి రి.గౌ. ఎడ్ దావే ఎం.పి, డిప్యూటీ ప్రధాన మంత్రిరి.గౌ. నిక్ క్లెగ్ ఎం.పి, హోమ్ కార్యదర్శి రి.గౌ. థెరెస్సా మే ఎం.పి, షాడో విదేశాంగ కార్యదర్శి రి.గౌ.

డగ్లాస్ అలెగ్జాండర్,ఎం.పి, హోమ్ వ్యవహారాల ఎంపిక కమిటీ చైర్మన్ రి.గౌ. కీత్ వాజ్ ఎం.పి మరియు మిచ్చం మరియు మోర్డన్ సియోబైన్ పార్లమెంటు సభ్యులు  మెక్ డోనాఫ్ ఎం.పి ఉన్నారు.

# ఇస్లామ్ ఒక  శాంతి సామరస్యమైన ధర్మము

*బిస్మిల్లాహిర్-రహమానిర్-రహీమ్*—అల్లాహ్ పేరున, అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు.

ప్రియమైన గౌరవ అతిథులారా— *అస్సలాము అలైకుమ్ వ రహమతుల్లాహి వ బరకాతుహు* —అల్లాహ్యొక్క శాంతి మరియు ఆశీస్సులు సదా మీపై ఉండుగాక.

అన్నింటికంటే ముందుగా,మనతో గల సాన్నిహిత్యము మరియు స్నేహానికి గుర్తుగా వ్యక్తీకరించడానికై మన సమాజము యొక్క శతాబ్ది ఉత్సవాల ఈ వేడుకను ఎంతో శ్రమకోర్చి యునైటెడ్ కింగ్ డమ్ లోని పార్లమెంటు సభలలో నిర్వహించుటకు కృషి చేసిన అహ్మదియ్య ముస్లిమ్ సమాజము యొక్క మిత్రులందరికీ నేను ధన్యవాదాలు తెలియజేయాలనుకుంటున్నాను. ఈ వేడుక విజయవంతము మరియు విలువైనది అని భరోసా కలిగించేలా నేడు ఈ ఉత్సవాల ు భారీ సంఖ్యలో హాజరయిన అతిథుల ు  ాడా నేను ధన్యవాదాలు తెలియజేయాలను కుంటున్నాను. ఇక్కడ ఆసీనులై యున్న మీలో అధిక సంఖ్యాకులు మరే విధమైన కార్య్రమములోనూ లేదా సమావేశములోనూ భాగస్వామ్యం వహించడం లేదని తెలుసుకొన్నందుకు గాను  నేను ఎంతగానో సంతోషిస్తున్నాను.

నా ధన్యవాదములు మరియు అభినందనల సమర్పణతో పాటుగా ఈ ఆకాంక్షకు జవాబుగా, ఈ గొప్ప మరియు సుందరమైన భవనములో పని చేస్తున్న అన్ని విభాగాలు మరియు వ్యక్తులు ఈ దేశము మరియు దాని ప్రజలకు సేవ చేసే హక్కును సమర్థతతో తీర్చగలవారుగా ఉండాలని నా ఆశాభావము మరియు ప్రార్థన  ాడా అని నేను చెప్పాలను కుంటున్నాను. ఇతర దేశాలతో మంచి సంబంధాలను నెలకొల్పుకొనే దిశగా వారు అత్యుత్తమమైన రీతిలో పని చేయగలరని, న్యాయంగా నడచుకోవడానికి మరియు అన్ని పక్షాల వారికీ ప్రయోజనం  లిగించు రీతిలో వారు నిర్ణయాలు

తీసుకోగలరనీ కూడా నేను మనస్ఫూర్తిగా ఆశిస్తూ ప్రార్థిస్తున్నాను. ఒకవేళ ఈ స్ఫూర్తిని గనక పాటించినట్లయితే, అది ప్రేమ, ఆప్యాయత మరియు సోదర భావముతో కూడిన అత్యుత్తమ ఫలాలను అందిస్తుందనీ మరియు అది ప్రపంచాన్ని శాంతి మరియు సౌహార్ద్రతలతో కూడిన భూతల స్వర్గంగా మార్చేందుకు దారి తీస్తుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. నా ఈ ఆకాంక్ష, ప్రార్థన అహమదీ ముస్లిములు అందరితోనూ పంచుకొంటున్నాను. ఎందుకంటే, తన దేశముపై మరియు మానవతపై ప్రతి వ్యక్తికీ అపారమైన ప్రేమాభిమానాలు ఉండడం అవసరమనిమేము విశ్వసిస్తాము. నిజంగా, వ్యక్తికి తన దేశముపై ప్రేమ ఉండడం విశ్వాసములో ముఖ్యమైన భాగంగా అహ్మదీ ముస్లిములు విశ్వసిస్తారు. ఎందుకనగా ఇస్లామ్ స్థాపకుడైన పవిత్ర ప్రవక్త మొహమ్మద్[సా]దీనిని ఆదేశిస్తూ బోధించాడు. కాబట్టి,బ్రిటిష్ పౌరుడైన ప్రతి అహమదీ ముస్లిమ్, అతడు ఇక్కడ యుకె లో జన్మించియున్నా, లేదా విదేశాలనుండి వచ్చియున్నా, పూర్తిగా ఈ దేశానికి నిజాయితీతో కట్టుబడి ప్రేమించాలని నేను స్పష్టం చేయదలచుకొన్నాను. వారు ఈ గొప్ప దేశము యొక్క పురోగతినీ మరియు శ్రేయస్సునూ ఆకాంక్షించాలి.

ప్రస్తుతం యుకె లో నివశిస్తున్న ఇతర దేశాల ప్రజల సంఖ్య చాలా గణనీయంగానే ఈ దేశపు మొత్తము జనాభాలో దాదాపు 14-15% శాతంగా అంచనా వేయబడి ఉంది.కాబట్టి, ప్రవాసులను తమ దేశపౌరులుగా ఆమోదించుటలో మరియు బ్రిటిష్ సమాజ వస్త్రమునందు వారిని కూడా ఒక భాగంగా అంగీకరించుటలోనూ బ్రిటిష్ ప్రజలు చూపించిన ఔదార్యము, సహృదయత మరియు వారు ప్రదర్శించిన సహనము వంటి గొప్ప లక్షణాలను నేను ఉదహరించకుండా మరియు వారిని ప్రశంసించకుండా ముందుకు సాగలేను. ఈ దశలో, ఈ దేశములో స్థిరపడేందుకు వచ్చిన వారు తాము నిజాయితీ గల పౌరులుగా ఋజువు చేసుకొని, అన్ని విధాలైన రుగ్మతలు మరియు అనిశ్చితులను పరిష్కరించేందుకు ప్రభుత్వము తీసుకొనే చర్యలకు మద్దతుగా ఉండడమనేది వారి అనివార్యమైన నైతిక ధర్మంగా ఉంటుంది. సాధ్యమైనంతవరకు అహ్మదియ్య ముస్లిమ్ సమాజమునకుసంబంధించి, తాము ఏ దేశములో నివశిస్తున్నా సమాజ సభ్యులు ఈ సూత్రానికి కట్టుబడి ప్రవర్తిస్తారు.

మీ అందరికీ తెలిసియున్నట్లుగా, మనము ప్రస్తుతం యునైటెడ్ కింగ్ డమ్ లో అహ్మదియ్య ముస్లిమ్ సమాజము యొక్క శతాబ్ది ఉత్సవాలను జరుపుకొంటున్నాము. అహ్మదియ్య సమాజము యొక్క సభ్యులు

ఎల్లప్పుడూ తమ దేశానికి విధేయతగా ఉండాల్సిన అవసరాన్ని నెరవేరుస్తూ వచ్చారని, మరియు ఎప్పుడూ అన్ని విధాలైన తీవ్రవాదము, వ్యతిరేకవాదము మరియు ఇతర రుగ్మతలకు దూరంగా నడుస్తూ వచ్చారనే వాస్తవాన్ని గడచిన ఈ 100 సంవత్సరాలు ఋజువు చేస్తూ అందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. నిజానికి ఆహ్మదియ్య ముస్లిమ్ సమాజము ఒక నిజమైన ఇస్లామిక్ మత సమాజము కావడమే ఇటువంటి విధేయత మరియు ప్రేమించే విధానానికి సంపూర్ణమైన మూలకారణము. మనము ప్రపంచ మానవాళికి నిరంతరంగా నిజమైన మరియు శాంతియుతమైన ఇస్లామ్ బోధనలను పరిచయము చేశాము కాబట్టి, ఆ నిజమైన బోధనలే నిజమైన ఇస్లామ్ అని ఆమోదింపజేయడానికి మనము ఎల్లప్పుడూ కృషి చేశాము కాబట్టి,మన సమాజము వేరుగా నిలుస్తుంది.

ఆ కొద్ది పరిచయ వాక్యాలతో, ఇప్పుడు నేను నా ఉపన్యాసము యొక్క ముఖ్యోద్దేశ్యము పట్ల మళ్ళాలని భావిస్తున్నాను. శాంతి, పునఃసమ్మతి మరియు సామరస్యాలకు మన సమాజము ప్రామాణిక వాహకము కాబట్టి, మా లక్ష్యము 'అందరినీ ప్రేమించు, ఎవ్వరినీ ద్వేషించకు' అనే విధముగా ఉంటుంది. కొందరుముస్లిమేతరులు మనకు తెలిసిన వారుగా ఉన్న విషయం, లేదా మనతో సన్నిహితంగా ఉంటున్న విషయం వాస్తవమైనప్పటికీ, ఆహ్మదియ్య ముస్లిమ్ సమాజము దానియొక్క శాంతి మరియు సౌభ్రాతృత్వపు సందేశాన్ని ఇస్లామ్ కు నేరుగా అందిస్తున్నందుకు వారు నిజంగా ఎంతో ఆశ్చర్యపోతున్నారు. వారి సంభ్రమాశ్చర్యాలకు కారణం, అనేకమంది ఇతర ఇస్లామిక్ మత ఛాందసవాదులు మరియు సంస్థలు సంపూర్ణంగా ఒక భిన్నరీతిలో వ్యవహరిస్తూ, భిన్నంగా మాట్లాడుతూ ఒక విభిన్నమైన సందేశాన్ని ఇస్తూ ఉండడాన్ని వారు చూసియుండడమే.

ఈ వ్యత్యాసాన్ని వివరించడానికై, అహమదీ ముస్లిములమైన మేము, ఈ శకములో హింసాత్మక సిద్ధాంతమైన 'కత్తితో జీహాద్' అనేది పూర్తిగా తప్పు, దానిని వ్యతిరేకించాలని విశ్వసిస్తుండగా, మరి కొందరు ముస్లిమ్ పండితులు దీనిని ప్రోత్సహించడమే గాక ఆచరిస్తున్నారని కూడా నేను స్పష్టం చేయదలచుకొన్నాను. వారి ఈ నమ్మకాలు, ప్రపంచములోని వివిధ భాగాల్లో ముస్లిముల మధ్య అనేక తీవ్రవాద చర్యలు మరియు ఉగ్రవాద సంస్థల ఏర్పాటుకు దారి తీస్తున్నాయి.

ఇది కేవలం అటువంటి సమూహాలు పుట్టుకొస్తున్నాయని మాత్రమే కాకుండా, కొందరు వ్యక్తులు దీనిని ఒక అవకాశంగా తీసుకుంటూ, ఈ తప్పుడు

విశ్వాసాలను ఆచరిస్తున్నారని కూడా మేము గమనిస్తున్నాము. దీనికి ఇటీవలి ఉదాహరణగా,లండన్ వీధుల్లో ఒక అమాయక బ్రిటిష్ సైనికుడిని అతి దారుణంగా హతమార్చిన సంఘటనను చెప్పుకోవచ్చు. అది,ఇస్లామ్ యొక్క నిజమైన బోధనలతో ఏ మాత్రమూ సంబంధము లేని పైశాచికమైన దాడి; పైగా,ఇస్లామిక్ బోధనలు అటువంటి చర్యలను నిర్ద్వంద్వంగా ఖండిస్తాయి. అటువంటి దుశ్చర్యలు నిజమైన ఇస్లామిక్ బోధనలు మరియు ముస్లిములమని చెప్పుకొనేవారి దురుద్దేశ పూరిత కుహనావాద బోధనలకూ మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని చూపిస్తాయి. కొన్ని స్థానిక సమూహాల ప్రతిక్రియ సరిగా లేదని మరియు అది సమాజములోని శాంతిని పాడు చేయగలదని కూడా ఇందుమూలంగా నేను చెప్పదలచుకొన్నాను.
మనం నమ్ముతున్న ఇస్లామిక్ బోధనలు సరియైనవనే మన వాదనకు మద్దతునిస్తూ నిరూపించుటకు ఆధారమేమున్నది? గమనించదగ్గ అంశము ఏమిటంటే,ఇస్లామ్ కు వ్యతిరేకంగా మతయుద్ధం ప్రయోగించ బడినప్పుడు కత్తిని లేదా బలాన్ని ఉపయోగించడం మాత్రమే అనుమతించబడుతుంది. నేటి ప్రపంచములోఒక దేశము గానీ లేదా ఒక మతము గానీ మతమును ఆధారంగా చేసుకొని ఇస్లామ్ పై యుద్ధం ప్రకటించి భౌతికంగా దాడికి దిగడం లేదు. కాబట్టి, ముస్లిములుఏ ఇతర పక్షము మీద నైనా దాడికి దిగడం ఏ విధంగానూ న్యాయసమ్మతము కాదు, ఎందుకంటే, ఇది ఖురాన్ బోధనలను స్పష్టంగా ఉల్లంఘిస్తుంది.
ఇస్లామ్ కు వ్యతిరేకంగా ఎవరైతే యుద్ధం ప్రకటించి కత్తి దూస్తారో వారికి వ్యతిరేకంగా శక్తిని ప్రయోగించమని మాత్రమే ఖురాన్ అనుమతించింది. మరొక కీలకమైన అంశము ఏమిటంటే, ఒక పౌరుడు గనక తన దేశానికి లేదా తోటి దేశవాసులకు ఏవిధమైన హాని తలపెట్టినా, అప్పుడు ఆ వ్యక్తి స్పష్టంగా ఇస్లామ్ బోధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించినట్లు అవుతుంది. ఏ వ్యక్తి అయితే అమాయక వ్యక్తుల రక్తాన్ని చిందిస్తారో, ఆ వ్యక్తి ముస్లిము కానే కాడని పవిత్ర ప్రవక్త మొహమ్మద్ ఎస్ఎచెప్పారు. అటువంటి వ్యక్తులు విశ్వాసములో బలహీనులు మరియు పాపులు అని పవిత్ర ప్రవక్తసా పేర్కొన్నారు.
నేనిప్పుడు, నిజంగా ఇస్లామ్ బోధనలు ఎంత పవిత్రమైనవో, అవి ఎంత ప్రభావవంతంగా జ్ఞానోదయాన్ని కలిగిస్తాయో నిరూపించే ఇస్లామ్ యొక్క ఇతర అంశాల గురించి ప్రస్తావిస్తాను. కొందరు కుహనా ముస్లిము సమూహాలు ఇస్లామ్ ను ప్రదర్శించే మార్గము మతము యొక్క నిజమైన బోధనలకు ఏ విధంగానూ లేదా ఏ రూపములోనూ ప్రాతినిధ్యము వహించదనే విషయము

గురించి నేను వివరిస్తాను. వారి స్వంత ప్రయోజనాలు తీర్చుకోవాలనే ఏకైక ఆశయముతో నిర్వర్తించబడే వారి అసభ్యకర చర్యలను సమర్థించుకోవడానికి ఇస్లామ్ ను దుర్వినియోగము చేయడం జరుగుతున్నదని దీని ద్వారా స్పష్టమవుతుంది. అటువంటి ఉన్నత ప్రమాణాలను మరెక్కడా కనుగొనడం అసాధ్యమనిపించే విధంగా పరమత సహనము యొక్క ప్రాముఖ్యతపై ఇస్లామ్ ఎంతగానో కృషి చేస్తుంది. ఇతర మతాలు తప్పుడువని ఋజువయ్యేవరకూ, తమ మతము యొక్క సత్యాన్ని ఋజువు చేసుకోజాలరని ఇతర వ్యక్తులు సహజంగానే విశ్వసిస్తారు. ఇస్లామ్ యొక్క విధానము చాలా భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే,ఇస్లామ్ ఒక నిజమైన మతముగా సర్వ మానవాళికీ పంపబడి ఉండగా, దైవ ప్రవక్తలందరూ ప్రజలందరి వద్దకూ మరియు ప్రపంచదేశాలన్నింటికీ పంపబడియున్నారని అది బోధిస్తుంది. పవిత్ర ఖురాన్ లో ఇది స్పష్టంగా పేర్కొనబడి ఉంది.

ప్రేమ మరియు ఆప్యాయతలనే బోధనలతో ప్రవక్తలందరూ తన చేతనే పంపించబడ్డారనీ, కాబట్టి నిజమైన ముస్లిములందరూ వారిని ఆమోదించాలని అల్లాహ్చెప్పారు. ప్రతి విశ్వాసాన్నీ, ప్రతి దేశాన్నీ ఉద్దేశపూరితంగా, బహిరంగంగా ఇస్లామ్ ప్రశంసించి నంతగా మరే ఇతర మతమూ ప్రశంసించదు. ఎందుకంటే, దైవ ప్రవక్తలందరూ ప్రజలందరి వద్దకూ మరియు ప్రపంచదేశాలన్నింటికీ పంపబడియున్నారని వారు ఎప్పటికీ తప్పుగా పరిగణించబడరనీ ముస్లిములు విశ్వసిస్తారు. కాబట్టి, ముస్లిములు ఏ దైవ ప్రవక్తను కూడా అగౌరవపరచలేరు, వారిని వేళాకోళం చేయరు లేదా అవమానపరచరు, లేదా ఏ మతమును అనుసరించే ప్రజల మనోభావాలనైనా గాయపరచజాలరు.

ఇంకా, కొందరు ముస్లిమేతరుల స్వభావ ప్రవర్తన పూర్తిగా వ్యతిరేకంగా ఉండటం విచారకరం. వారుఇస్లామ్ వ్యవస్థాపకుడి [ఎస్ఎ]ని వేళాకోళము చేసి, అపవాదు వేయడానికీ, మరియు ముస్లిముల మనోభావాలను తీవ్రంగా గాయపరచడానికీ వచ్చే ఏ అవకాశాన్నీ వదులుకోరు. మేము నమ్మే విశ్వాసాల ప్రకారము మేము నిజంగా మత సహనాన్ని మరియు పరస్పర అవగాహనను ఆకాంక్షిస్తున్నాము. ఏది ఏమైనా, దురదృష్టవశాత్తూ కొన్ని అనివార్య పరిస్థితుల్లో, ముస్లిముల మనోభావాలతో కొన్ని శక్తులు ఆడుకొన్నప్పుడు, కొందరు కుహనా ముస్లిములు అందుకు ప్రతిగా పూర్తిగా తప్పుడు రీతిలో ఏ మాత్రమూ జవాబుదారీ లేకుండా ప్రవర్తించడానికి ఇది దారి తీస్తోంది. వారి ప్రతిక్రియ మరియు స్పందనలకు ఇస్లామ్ బోధనలతో

ఎటువంటి సంబంధమూ ఉండదు, మరియు ఎంతగా రెచ్చగొట్టినప్పటికీ , ఏ అహమదీ ముస్లిమ్ కూడా అటువంటి వ్యతిరేకమైన తీరులో ప్రతిస్పందించరని మీరు తప్పకుండా తెలుసుకొంటారు.

ఇస్లామ్సా వ్యవస్థాపకుడు మరియు ఖురాన్ కు వ్యతిరేకంగా మోపబడుతున్న మరొక తీవ్రమైన అభియోగము ఏమిటంటే, వారు తీవ్రవాదముతో కూడిన బోధనలు చేస్తారనీ మరియు ఇస్లామ్ సందేశాన్ని ప్రచారం చేసేందుకు శక్తిని ప్రయోగించారనీ. ఈ అభియోగాన్ని విశ్లేషించడానికి మరియు వాస్తవాన్ని గ్రహించడానికీ మనం ఖురాన్ నే పరిశీలిద్దాం. దేవదేవుడైనఅల్లాహ్ఇలా చెబుతున్నారు: మరియు దేవుడు గనక తన శక్తిని ప్రయోగించినట్లయితే, కచ్చితంగా, ఈ భూమిపై ఉన్నవారందరూ కలిసే విశ్వసిస్తారు. కావున, అప్పుడు ప్రజలను విశ్వసనీయులుగా మనము చేయగలమా?(చ. 10: వ. 100)

దేవుడు, సర్వ శక్తులనూ స్వాధీనం చేసుకొన్న అధిపతి, చాలా సులువుగా ప్రజలందరూ అదే మతాన్ని అవలంబించేలా శక్తులను ఒడ్డగలడని ఈ వచనము స్పష్టంగా తెలియజేస్తుంది; అయినప్పటికీ, అతడు అలా చేయకుండా, ప్రపంచ ప్రజలు స్వతంత్రంగా స్వేచ్ఛగా, దానిని నమ్మాలా లేదా నమ్మకూడదా అని ఎంచుకొనే అవకాశాన్ని కల్పించాడు.

మరియు కాబట్టి, దేవుడు గనక ఎంపిక చేసుకొనే ఈ అవకాశాన్ని మానవాళికి ఇచ్చియుంటే,పవిత్ర ప్రవక్త మొహమ్మద్ ఎస్ఎలేదా అతని శిష్యులు ఎవరినైనా ముస్లిముగా మారమని ఎలా బలవంతము లేదా ఒత్తిడి చేయగలరు? దేవదేవుడైన అల్లాహ్ ఖురాన్ యందు ఈ విధంగా కూడా తెలియజేశాడు:

*...మీ దేవుడి నుండి ఇది సత్యము;నమ్మేవారిని నమ్మనివ్వండి, నమ్మని వారిని నమ్మకుండా ఉండనివ్వండి...* (చ. 18:వ.30)

ఇది ఇస్లామ్ యొక్క వాస్తవ సత్యము. ఇది దానియొక్క నిజమైన బోధన. ఒక వ్యక్తి హృదయము గనక ఆకాంక్షిస్తే,ఇస్లామ్ ను స్వీకరించడానికి వారికి స్వేచ్ఛ ఉంటుంది, అయితే, వారి హృదయాలు గనక ఇస్లామ్ ను స్వీకరించడానికి సమ్మతించనట్లయితే, వారికి తిరస్కరించే స్వేచ్ఛ కూడా ఉంటుంది. కాబట్టి, బలవంతము చేయడానికీ మరియు తీవ్రవాదానికీ ఇస్లామ్ పూర్తిగా వ్యతిరేకము; పైగా, అది సమాజము యొక్క అన్ని స్థాయిలలోనూ శాంతి మరియు సామరస్యాలను ప్రబోధిస్తుంది. హింసను బోధించడం లేదా ఒత్తిడి చేయడం ఇస్లామ్ కు సాధ్యము కానే కాదు, ఎందుకంటే, 'ఇస్లామ్ '

అంటే శాంతితో జీవించమని మరియు ఇతరులు అందరికీ శాంతిని అందించమని ప్రాథమికంగా అర్థము.

ఏది ఏమైనప్పటికినీ, మన మతపరమైన మనోభావాలు దెబ్బతిన్నప్పుడు, అది మనకు అత్యంత బాధను మరియు ఉత్సుకతను కలుగజేస్తుంది. పవిత్ర ప్రవక్త మొహమ్మద్ ఎస్ఏ గురించి ఎవరైనా, ఏదైనా అగౌరవంగా మాట్లాడినప్పుడు, అది మన హృదయాలను పిండివేసి, గాయపరుస్తుంది. ఇస్లామ్ [ఎస్ఏ] వ్యవస్థాపకుడు మన హృదయాల్లో దేవుడి పట్ల ప్రేమను మరియు అతని సృష్టి పట్ల ప్రేమను వృద్ధి చేశాడు. అతడే మనలోని అన్ని మతాలు మరియు మానవాళి అందరికీ అమూల్యమైన ప్రేమ మరియు గౌరవాలను స్థాపించాడు. పవిత్ర ప్రవక్త[సా] ఇస్లామ్ యొక్క బోధనలను మరియు సందేశాన్ని వినిపించినప్పుడు, అతని వ్యతిరేకులచే ఇవ్వబడిన స్పందనల కంటేఇస్లామ్ యొక్క శాంతి బోధనలకు పెద్ద ఋజువులు ఏమి కావాలి మరి. ఇస్లామ్ లో చేరమని ఆహ్వానించడం ద్వారా పవిత్ర ప్రవక్త సల్లం ఏవేని క్రూరత్వ చర్యలకు లేదా తప్పు పనులకు పాల్పడమని అన్నారని వారు చెప్పలేదు. పైగా,వారు ప్రవక్త బోధనలను గనక స్వీకరించినట్లయితే, వారి సంపద మరియు స్థితి ఆందోళనకరంగా ఉండవచ్చుననీ లేదా జాలి, దయలేని క్రూరులచే స్వాధీనం చేసుకోబడేదనీ వారు జవాబిచ్చారు. ఎందుకంటే, పవిత్ర ప్రవక్త సల్లం కేవలం శాంతి మరియు సామరస్యాలకే కృషి చేశారు కాబట్టి. ఒకవేళవారు గనక ఇస్లామ్ ను స్వీకరించి, శాంతిని చేపట్టియున్నట్లయితే, ఇరుగుపొరుగువారు, గిరిజనులు లేదా దేశాలు సైతము దీనిని అవకాశంగా తీసుకొని తమను నాశనం చేసి ఉండేవారనే భయపడినట్లుగా వారుఅంగీకరించారు.

క్లుప్తంగా చెప్పాలంటే, ఇస్లామ్ గనక హింసను ప్రేరేపించి యుంటే, మరియు ముస్లిములను గనకకత్తులు దూసి యుద్ధాన్ని ప్రకటించమని పిలుపు ఇచ్చియుంటే, అప్పుడు ఇస్లామును నమ్మనివారికి స్పష్టంగా ఈ సహేతుక న్యాయము ఇవ్వబడేది కాదు. ఇస్లామ్ ను స్వీకరించుటలో వారి వైఫల్యము భయం లేనిదనీ, దాని యొక్క శాంతి బోధనలు ప్రపంచ ప్రజల చేతుల్లో వారి నాశనానికి దారితీసి ఉండేవనీ వారు చెప్పి ఉండేవారు కాదు.

దేవుడి యొక్క గుణగణాల్లో ఒకటి 'సలామ్' అనగా అతడు 'శాంతికి మార్గము' అని పవిత్రఖురాన్ చెబుతుంది. దేవుడు గనక నిజంగా 'శాంతికి మార్గము' అయినట్లయితే, అప్పుడు అతని శాంతి అన్ని రకాల అతని సృష్టి మరియు సర్వమానవాళిపై ప్రసరించాలి గానీ ఏ ఒక్క నిర్దిష్ట ప్రజా సమూహానికి పరిమితం కాకూడదనే నియమాన్ని అది పాటిస్తుంది. దేవుడి యొక్క శాంతి

గనక కేవలం కొంత మంది ప్రజలను రక్షించడానికే రూపొందించబడి ఉంటే మాత్రం అతడు సర్వ ప్రపంచానికీ దేవుడని చెప్పజాలము. భగవంతుడైన అల్లాహ్ఈ విషయానికి ఖురాన్ లో సమాధానమిచ్చాడు. అల్లాహ్ఇలా చెబుతున్నారు:

ఈ ప్రజలు విశ్వసించబోరని నేను పదే పదే అతని పిలుపైన "ఓ నా దేవుడా!" అనే పదముతో ప్రమాణము చేస్తున్నాను. కాబట్టి, వారి వైపు నుండి ఇటు తిరిగి, మరీ "శాంతి" అని చెప్పండి; అప్పుడు త్వరలోనే వారు తెలుసుకొంటారు.(చ.43:వ. 89-90). పవిత్ర ప్రవక్త మొహమ్మద్ [ఎస్ఎ]సర్వ మానవాళికీ దయ మరియు జాలికి మార్గము అయిన బోధనను తీసుకువచ్చాడని, అందుకే అది సర్వ మానవాళికీ శాంతిని కలిగించిందని ఈ పదాలు తెలియజేస్తాయి. పవిత్ర ప్రవక్త [ఎస్ఎ] యొక్క శాంతి సందేశానికి స్పందనగాఅతని వ్యతిరేకులు కేవలం అతని బోధనలను తిరస్కరించడమే కాకుండా, అతడిని ఎగతాళి చేసి అవమానించారని కూడా ఈ వచనము తెలియజేస్తుంది. నిజంగా, వారు అంతకంటే కూడా ముందుకు వెళ్ళి, శతృత్వముతో అతడిని వ్యతిరేకించి, ఘర్షణ వాతావరణాన్ని సృష్టించారు. వీటన్నింటినీ భరిస్తూనే,'నేను *వారికి శాంతిని ఇవాలని ఆశిస్తున్నా*ను *కానీ వారు నాకు శాంతిని ఇవ్వడం లేదు. వారిని అలాగే వదిలేస్తే వారు మరింతగా నాకు బాధ మరియు వేదనను కలిగించడానికి ప్రయత్నిస్తారు*'పవిత్ర ప్రవక్త [ఎస్ఎ] దేవుడితో మొర పెట్టుకొన్నాడు.

అందుకు జవాబుగా, అల్లాహ్,'వారు ఏమి చేసినా అలక్ష్యము చెయ్యి మరియు వారికి దూరంగా ఉండు. ప్రపంచములో శాంతిని వ్యాపింపజేసి దానిని స్థాపించడమే నీ యొక్క ఏకైక కార్యము. వారి ద్వేషపూరిత అతిక్రమణలకు జవాబుగా 'మీతో శాంతి ఉండుగాక' అని సులువుగా చెబుతూ 'మీ కోసం నేను శాంతిని తెచ్చాను' అని నీవు జవాబివ్వాలని చెబుతూ అతడిని ఓదార్చాడు.

అలా, పవిత్ర ప్రవక్త సల్లం తన జీవితాన్నంతటినీ ప్రపంచములో శాంతిని వ్యాపింపజేయడానికే వెచ్చించాడు. అది అతని పవిత్ర కార్యమయింది. అతడు ఎటువంటి తీవ్రవాద బోధనలనూ తీసుకురాలేదని ప్రపంచ ప్రజలు గుర్తెరిగి అర్థం చేసుకొనే రోజు తప్పకుండా వస్తుంది. అతడు తెచ్చిందల్లా శాంతి సందేశము, ప్రేమ మరియు దయయేనని వారు గుర్తిస్తారు. ఇంకనూ, ఈ పవిత్ర సందేశకుణ్ణి అనుసరించేవారు, క్రూరత్వాలకు మరియు అన్యాయాలకూ అదే ప్రేమపూర్వకరీతిలో గనక స్పందించగలిగితే, అప్పుడు, ఇస్లామ్ యొక్క గొప్ప బోధనలకు వ్యతిరేకంగా అభ్యంతరాలు లేవనెత్తేవారు ఏదో ఒక రోజున ఈ

సత్యము మరియు సౌందర్యాన్ని అంగీకరించి, దానికి ఆకర్షితులవుతారనడంలో సందేహమే లేదు. అహ్మదియ్య ముస్లిమ్ సమాజము ఈ బోధనలను పాటించి వాటి ద్వారానే జీవిస్తుంది. అవగాహన, సహనము మరియు దయతో కూడిన ఈ బోధనలనే మేము ప్రపంచపు మూలమూలలకూ ప్రోత్సహించి వ్యాపింపజేస్తాము. అనేక సంవత్సరాల పాటు అత్యంత చేదు అనుభవాలు, భయంకర క్రూరత్వము మరియు హింసను ఎదుర్కొన్న అనంతరం విజయవంతంగా మక్కా వీధులలోనికి తిరిగి ప్రవేశించగలిగిన పవిత్ర ప్రవక్త మహమ్మద్ సల్లం ప్రదర్శించిన దయ మరియు కనికరముతో కూడిన చారిత్రక మరియు అసమానమైన ఉదాహరణను మేము అనుసరిస్తాము.

అనేక సంవత్సరాలుగా అతడు మరియు అతని శిష్యులు, అత్యంత కనీస ప్రాథమికావసరాలైన తిండి మరియు నీటిని సైతము అందుబాటు కాకుండా నివారించబడ్డారు. అందువల్ల, వారు అనేక దినములు ఆకలి దప్పులతో బాధపడుతూనే గడిపారు. అతని శిష్యులు అనేక మందిపై దాడి జరిగింది, మరియు కొందరు అత్యంత క్రూరంగా కనికరము లేని తీరులో కనీసం ఎవ్వరూ ఊహించలేని విధంగా హతమార్చబడ్డారు కూడా. వయోవృద్ధులైన ముస్లిములను సైతము, ముస్లిమ్ మహిళలను మరియు ముస్లిమ్ బాలలను కూడా వదల్లేదు; పైగా, వాళ్ళను కూడా అత్యంత భయానకంగా మరియు క్రూరంగా హింసించారు.అయినా,పవిత్ర ప్రవక్త సల్లం మక్కాకు విజయంతో తిరిగి వచ్చినప్పుడు కూడా అతడు ప్రతీకారము తీర్చుకోలేదు.

పైపెచ్చు, *'నేను మిమ్మల్నందరినీ క్షమించాను, కాబట్టి, మీలో ఎవ్వరిపైనా ఎటువంటి శిక్ష ఉండబోదు. నేను ప్రేమ మరియు శాంతిని పంచే దూతను. "నేను శాంతికిమార్గము' గా ఉంటూ, అల్లాహ్ యొక్క అత్యంత గొప్పదైన జ్ఞానమును పొందియున్నాను– అతడొక్కడే శాంతిని ఇచ్చువాడు. అలా, గత అతిక్రమణలన్నింటి నుండి నేను మిమ్మల్ని క్షమిస్తూ, శాంతి మరియు భద్రతకు మీకు భరోసా ఇస్తున్నాను. మీరు స్వేచ్ఛగా మక్కాలో ఉండేందుకు మరియు మీ మతాన్ని స్వేచ్ఛగా పాటించేందుకు స్వాతంత్ర్యం ఉంది. ఎవ్వరూ ఏ విధంగానూ బలవంతము లేదా ఒత్తిడి చేయబడరు.'*అని అతడు ప్రకటించాడు.

కరడు గట్టిన అవిధేయులు కొందరు శిక్ష పడుతుందేమోనన్న భయముతో మక్కాను వదిలి పారిపోయారు. ఎందుకంటే,ముస్లిములకు వ్యతిరేకంగా అతి క్రూరమైన ప్రవర్తనకు సంబంధించి అన్ని రకాల హద్దులనూ అతిక్రమించామని వారికి తెలుసు. అయినప్పటికీ, దయ మరియు కనికరముతో కూడిన

విరోధము లేని చర్యలను మరియు శాంతి, సామరస్యాల విశిష్ట ప్రదర్శననూ ప్రత్యక్షంగా చూసిన తర్వాత, ఆ అవిధేయుల యొక్క బంధువులు తిరిగి రమ్మని వారికి సందేశము పంపారు. శాంతిని మరియు భద్రతను కల్పించడం తప్ప, పవిత్ర ప్రవక్త సల్లం మరేమీ చేయలేదని వారికి తెలియజేయబడి నందున, వారు మక్కాకు తిరిగి వచ్చారు.

అంతకు మునుపు ఇస్లామ్ యొక్క అత్యంత విరోధులయిన ఆ వ్యక్తులు ఎప్పుడైతే పవిత్ర ప్రవక్త సల్లం యొక్క ధర్మ గుణాన్ని మరియు దయను వారంతట వారుగా చూశారో,అప్పుడే వారు తమంతట తాము స్వేచ్ఛగా ఇస్లామ్ ను స్వీకరించారు.

నేను ఇంతవరకూ చెప్పినదంతా చరిత్రలో నమోదయిఉన్న భాగమే మరియు ముస్లిమేతర చరిత్రకారుల్లో అత్యధికులు మరియు బోధకులు సైతమూ ఈ సత్యాన్ని ధృవీకరించియున్నారు. ఇవిఇస్లామ్ యొక్క నిజమైన బోధనలు మరియు ఇది పవిత్ర ప్రవక్త మొహమ్మద్ సల్లం యొక్క పవిత్రమైన ఉదాహరణ. కాబట్టి, ఇస్లామ్ మరియు దాని వ్యవస్థాపకుడికి వ్యతిరేకంగా హింసాత్మక ముద్ర వేసి, అటువంటి అభియోగాలు మోపడమనేది అత్యంత క్రూరమైన అన్యాయము అవుతుంది. అటువంటి తప్పుడు అభియోగాలు ఎక్కడ మోపబడినా, మేము ఎంతగానో దుఃఖితులవుతామనటంలో ఎటువంటి సందేహమూ లేదు.

నేడు అహ్మదియ్య ముస్లిమ్ సమాజము అయిన మన సమాజము,ఇస్లామ్ యొక్క వాస్తవ మరియు శాంతియుత బోధనలను అనుసరించి అందుకు అనుగుణంగా జీవిస్తుందని నేను మళ్ళీ చెప్పగలను. తీవ్రవాద సంస్థలచే లేదా వ్యక్తులచే ప్రేరేపించబడుతున్న ద్వేషపూరితమైన చర్యలతో ఇస్లామ్ యొక్క నిజమైన బోధనలకు ఎటువంటి సంబంధమూ లేదని కూడా నేను మళ్ళీ మళ్ళీ చెప్పగలను.

ఒక మతానికి సంబంధించిన బోధనలను స్వార్థ ప్రయోజనాలను ఆశించే వ్యక్తులు లేదా సమూహాలకు ఆపాదించకూడదు అనేదే నిజమైన న్యాయము. ఏ మతము పైన గానీ లేదా దాని వ్యవస్థాపకుడి పైన గానీ అసమంజసమైన విమర్శలు చేయడానికి అటువంటి చర్యలను ఒక సాకుగా ఉపయోగించ కూడదు. ప్రపంచ శాంతి మరియు సామరస్యాలను స్థాపించే ప్రయత్నములో, ప్రజలందరూ ఒకరినొకరు మరియు అన్ని మతాల పట్ల పరస్పర గౌరవ మర్యాదలను ప్రదర్శించడం ఈ సమయానికి అత్యంత తక్షణావసరము.

ప్రత్యామ్నాయాలు చాలా భయంకరంగా ఉన్నాయి. ప్రపంచము ఒక కుగ్రామంగా మారిపోయింది. కాబట్టి, పరస్పర గౌరవము లోపించడం మరియు శాంతిని పెంపొందించడానికి సంఘటితం కావడంలో వైఫల్యము, స్థానిక ప్రదేశము, నగరము లేదా దేశానికి హాని చేయడం మాత్రమే కాకుండా, వాస్తవంగా, ఆఖరుకు యావత్ ప్రపంచాన్నీ విధ్వంసము చేసే పరిస్థితికి చివరికి దారి తీస్తుంది. గత రెండు ప్రపంచ యుద్ధాల వల్ల జరిగిన భయంకర విధ్వంసము గురించి మనందరికీ బాగా తెలుసు. కొన్ని దేశాల చర్యల మూలంగా మరొక ప్రపంచ యుద్ధము పొంచి యున్నదని సంకేతాలు వస్తున్నాయి. ఒకవేళ మరొక ప్రపంచ యుద్ధము గనక నిజంగా సంభవించినట్లయితే, ఎంతో కాలంపాటు కొనసాగే దాని విధ్వంసకర పర్యవసానాల మూలంగా పాశ్చాత్య దేశాలు కూడా చాలా తీవ్రంగా ప్రభావితమవుతాయి.

అటువంటి విధ్వంసము నుండి మనల్ని మనమే రక్షించుకొందాం. యుద్ధం వల్ల కలిగే దయనీయమైన మరియు అతి తీవ్రమైన పరిణామాల నుండి మన భవిష్యత్ తరాల వారిని కాపాడుకుందాం. సహజంగానే అత్యంత భయానక రకమైన యుద్ధము ఒక అణుయుద్ధమే అవుతుంది, మరియు ప్రపంచము ముందుకు సాగుతున్న ధోరణి చూస్తుంటే, ఒక పరమాణు యుద్ధ విస్ఫోటనము జరిగే నిజమైన ప్రమాదము వైపుకు పయనిస్తోందని అనిపిస్తుంది. అటువంటి భయంకర ఫలితాన్ని నివారించుట కోసం మనము న్యాయాన్ని, సమగ్రతను మరియు నిజాయితీని ఆచరిస్తూ, అందరమూ కలిసి ఆ వినాశనాన్ని ఆపేందుకు సంఘటితమై, ప్రపంచ శాంతిని నాశనం చేయాలనుకొనే ఆ సమూహాలు విద్వేషాలను వ్యాప్తి చేయకుండా అరికట్టాలి.

ఈ ప్రయత్నములో అత్యంత సమంజసమైన మరియు న్యాయమైన రీతిలో ప్రపంచ ఆధిపత్య శక్తులు వారి విధులను జవాబుదారీయుతంగా నిర్వర్తించేందుకు వారికి దేవుడు మంచి బుద్ధి ప్రసాదించగలడని నా ఆశాభావము మరియు ప్రార్థన-ఆమీన్. ముగించే ముందుగా, ఈ రోజున ఇక్కడికి వచ్చి, మీ సమయాన్ని వెచ్చించినందులకై నేను మీ అందరికీ మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అల్లాహ్ మిమ్మల్నందరినీ దీవించు గాక. అనేక ధన్యవాదములు.



# ప్రపంచ శాతి నేటి అవసరము

న్యూజిల్యాండ్ జాతీయ పార్లమెంట్

విలింగ్టన్ న్యూజిల్యాండ్ క్రీ॥ శ॥ 2013







Hon. Kanwaljit Singh Bakshi (MP) receiving the Holy Qur'an from Ḥaḍrat Khalīfatul-Masīḥ Vaba



Iranian ambassador Seyed Majid Tafreshi Khameneh meeting Ḥaḍrat Khalīfatul-Masīḥ Vaba



Det. Rakesh Naidoo meeting Ḥaḍrat Khalīfatul-Masīḥ Vaba in representation of the Commissioner of Police New Zealand



Ḥaḍrat Khalīfatul-Masīḥ Vaba leading silent prayers at the conclusion of the official function in the Grand Hall, New Zealand Parliament



Dr. Cam Calder MP meeting Ḥaḍrat Khalīfatul-Masīḥ Vaba



Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] delivering the keynote address at the Grand Hall, in the New Zealand Parliament. 4th Nov 2013



Hon. Kanwaljit Singh Bakshi (MP) with Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] and his entourage in front of the New Zealand Parliament

# ఉపోద్ఘాతము

ఆహ్మదియ్య ముస్లిమ్ సమాజపు ప్రపంచ వ్యాప్త అధిపతి , హద్రత్మిర్జా మస్రూర్ అహమద్ఖలీఫాతుల్-మాసిహ్ ^వా బా^ గారు, 2013, నవంబరు 4 వ తేదీన, న్యూజిలాండ్ లోని వెల్లింగ్టన్ యందు గల జాతీయ పార్లమెంటుభవనమునందుఒక చారిత్రక ఉపన్యాసం గావించారు. వివిధ పార్లమెంటేరియన్లు, రాజ్యాల రాయబారులు,విద్యావేత్తలు మరియు ఇతర అతిథుల శ్రేణి శ్రోతల ముందు ప్రామాణిక మెస్సీయా ^ఎ ఎస్^ యొక్క *ఖలీఫా*గారు, ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పెరిగిపోతున్న ఉద్విగ్నతలు మరియు సంక్షోభాల నేపధ్యంలో ప్రపంచ శాంతిని వృద్ధి చేసి న్యాయము చేయాల్సియున్న తక్షణ అవసరం గురించి పిలుపు నిచ్చారు. వారి కీలకోపన్యాసము తరువాత, ఇతర ప్రతినిధులు కూడా సభను ఉద్దేశించి ఉపన్యసించారు. గౌరవపార్లమెంటు సభ్యులు కన్వల్జిత్ సింగ్ బక్షి గారు మాట్లాడుతూ ఇలా అన్నారు: "పరమ పవిత్రులుహద్రత్మిర్జా మస్రూర్ అహమద్గారు ఇక్కడ న్యూజిలాండ్ పార్లమెంటుభవనములోతమ అపార పరిజ్ఞానము మరియు

ఆలోచనలను పంచుకోవడం మాకు లభించిన గొప్ప గౌరవము." పార్లమెంటు సభ్యులు డా. రాజన్ ప్రసాద్ గారు మాట్లాడుతూ: "పరమ పవిత్రుల వారిని న్యూజిలాండ్ పార్లమెంటుకు ఆహ్వానించడం మాకు ఎంతో సంతృప్తిని కలిగిస్తోంది. అహమదీయులు దేశ పౌరులుగా జీవనము గడుపుతూ వారి శాంతి సందేశాన్ని ఏ విధంగా అందజేస్తున్నారో తెలుసుకొని నేను ఎల్లప్పుడూ చాలా సంతోషి స్తుంటాను." అని అన్నారు. ఈ వేడుక ముగిసిన తర్వాత,హద్రత్ మిర్జా మస్రూర్ అహమద్ ^వా^గారుఇరాన్ మరియు ఇజ్రాయెల్ దేశాల రాయబారులతో సహా వివిధ ప్రతినిధులను కలుసుకొన్నారు. ఆ తర్వాత,పరమ పవిత్రులు గారికిపార్లమెంటు సభ్యులు కన్వల్జిత్ సింగ్ బక్షి గారిచే పార్లమెంటుయాత్రను గావింపజేశారు.

# ప్రపంచ శాంతి

# నేటి అవసరము

*బిస్మిల్లాహిర్-రహమానిర్-రహీమ్—*
అల్లాహ్ పేరున, అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు.
ప్రియమైన గౌరవ అతిథులారా— *అస్సలాము అలైకుమ్ వ రహమతుల్లాహి వా బరకతుహు.* అల్లాహ్ శాంతి మరియు ఆశీస్సులు సదా మీపై ఉండుగాక.
మొట్టమొదటగా, ఈ వేడుకను ఏర్పాటు చేసిన వారందరికీ, ప్రత్యేకించి ఈ రోజున మీ అందరితో మాట్లాడే మహదవకాశం కల్పించిన గౌరవపార్లమెంటు సభ్యులు కన్వల్జిత్ సింగ్ బక్షి గారికి ధన్యవాదాలు తెలియ జేసేందుకు ఈ వేదికను ఒక అవకాశంగా తీసుకొంటున్నాను. రెండవదిగా, నా మాటలను వినాలని ఇక్కడికి విచ్చేసిన మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేయాలను కుంటున్నాను. ఈ పార్లమెంటు భవనములో దేశాన్ని పురోగమనం వైపుకు నడిపించగల విధాన నిర్ణయాలు మరియు ప్రజానుకూల చట్టాలను రూపొందించేందుకై వివిధ రాజకీయవేత్తలు మరియు పార్లమెంటు సభ్యులూ క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకొని ఉండవచ్చు. అంతే కాకుండా, దీనితో పాటుగా, అనేక లౌకిక లేదా ప్రపంచ నాయకులు ఇక్కడికి వచ్చి, వారి పరిజ్ఞానము, నైపుణ్యము మరియు గత అనుభవాల ఆధారంగా మీతో ప్రసంగించి ఉంటారని కూడా నాకు కచ్చితంగా తెలుసు.
అయినప్పటికీ, చాలా అరుదుగా, లేదా ఎప్పుడైనా కూడా,ఒక మత సమాజపు పెద్ద, ప్రత్యేకించి ఒక ముస్లిమ్ నాయకుడి ఉపన్యాసమును వినాలని అనుకొంటున్నారా?. అయితే, ఒక స్వచ్ఛమైన ఇస్లామిక్ సంస్థ అయి ఉండి, ఇస్లామ్ యొక్క నిజమైన బోధనలను వ్యాప్తి చేయడమే దాని ఏకైక లక్ష్యము అయి ఉన్నఆహ్మదియ్య ముస్లిమ్ సమాజపు ప్రపంచ వ్యాప్త అధిపతిగా మీతో మాట్లాడేందుకు నాకు ఒక్క అవకాశం ఇవ్వగలిగితే, అది మీ

ఉదార హృదయానికీ మరియు మీ అత్యున్నత స్థాయి సహనానికీ చిహ్నము కాగలదు.

కాబట్టి, ఈ విధమైన ఊహాగానానికి నేను ధన్యవాదాలు తెలియ జేసేందుకు బద్ధుడనై ఉన్నాను. ఈ ధన్యవాద పలుకులతో, నా ఉపన్యాసము యొక్క ప్రధానభాగానికి నేను వెళ్ళదలచుకొన్నాను, మరియు ఇస్లామ్ యొక్క సుందరమైన బోధనల గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను.నా అభిప్రాయములో ఈ సమయానికి కీలకంగా అవసరమైనట్టిదీ,ప్రపంచ శాంతి స్థాపనకు సంబంధించినదీ అయిన ఆ సమస్య గురించి మాట్లాడతాను. ఒక లౌకిక ధృక్పథం నుండి చూస్తే, మీలో చాలా మంది, రాజకీయ వేత్తలు వ్యక్తిగత స్థాయిలో మరియు ప్రభుత్వముకూడా సంఘటితంగా శాంతి సాధన కోసం కృషి చేస్తున్నారు. మీ ప్రయత్నాలు మంచి ఉద్దేశ్యముతో ప్రేరేపించబడి, మీరు ఈ ప్రయత్నాల్లో కొంత విజయాన్ని సాధిస్తారు. అంతే కాకుండా, రాబోవు సంవత్సరాల్లో, మీప్రభుత్వము శాంతి మరియు సామరస్యపూర్వక ప్రపంచము యొక్క ఆవశ్యకత గురించి ఇతర అగ్ర రాజ్యాలకు సలహా ఇవ్వవచ్చు.

నేడు ప్రపంచము ఉంటున్న స్థితి మరియు పరిస్థితులు భద్రత లేని విధంగా, చాలా తీవ్రంగా హెచ్చరిక చేసే విధంగా, యావత్ ప్రపంచానికీ ఆందోళనకరంగా ఉన్నాయనడంలో ఎటువంటి సందేహమూ లేదు. అరబ్ ప్రపంచములో నేడు కొన్ని పెద్ద సంక్షోభాలు నెలకొని ఉండగా, అటువంటి సంక్షోభాలు కేవలం ఆ ప్రాంతానికి మాత్రమే పరిమితంగా ఉండవని కనీసంగా తెలివితేటలు లేదా పరిజ్ఞానము ఉన్న ఏ వ్యక్తికైనా ఇట్టే తెలిసి పోతుంది. ఒకప్రభుత్వముమరియు దాని ప్రజల మధ్య ఉండే సంఘర్షణ పెరిగి పెద్దదై ఒక అంతర్జాతీయ వివాదంగా మారగలదనడంలో ఏ మాత్రమూ సందేహము లేదు. ఇప్పటికే, అగ్ర రాజ్యాల మధ్య రెండు విభజనలు ఏర్పడినట్లుగా మనం గమనిస్తున్నాము. ఒక విభజన సిరియాప్రభుత్వానికిమద్దతును ఇస్తుండగా, మరో విభజన దాని వ్యతిరేక శక్తులకు మద్దతునిస్తున్నాయి.ఈ పరిస్థితి చాలా స్పష్టంగా కేవలం ముస్లిమ్ దేశాలకు సమాధి వంటిది మాత్రమే కాకుండా, మిగతా ప్రపంచానికి కూడా తీవ్రమైన ప్రమాదకర మార్గము కాగలదు.

గత శతాబ్దములో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలలో జరిగిన హృదయ విదారక అనుభవాల్ని మనం ఎప్పుడూ మరచిపోకూడదు. అవి సృష్టించిన భీకర విధ్వంసాలు, ప్రత్యేకించి రెండవ ప్రపంచ యుద్ధములో జరిగినవి ఎవ్వరూ ఊహించని రీతిలో జరిగాయి. కేవలం సాంప్రదాయక మారణాయుధాలను ఉపయోగించడం ద్వారానే భారీ జనాభాకల ప్రాంతాలు

మరియు జన సమ్మర్ధము గల పట్టణాలు మరియు నగరాలు అతి భీకరంగా నేలమట్టమై, సంపూర్ణ వినాశనం జరిగి లక్షలాది మంది ప్రజలు హతమయ్యారు. ఇంకా, రెండవ ప్రపంచ యుద్ధము సందర్భంగా, జపాన్ మీద ప్రయోగించిన అణుబాంబు సృష్టించిన నిజమైన భీకర భయోత్పాతాన్ని ప్రపంచము ప్రత్యక్షంగా చూసింది. అది ఎటువంటి వినాశనమంటే, దాని ప్రళయ భయంకర శబ్దాలు విన్నవ్యక్తులు సైతము తీవ్ర భయముతో కంపించి పోయారు. హిరోషిమా మరియు నాగసాకిలో ఉన్న మ్యూజియములు ఆ భయంకర సంఘటనలో జరిగిన విధ్వంసానికి సాక్ష్యాలుగా, ఆ భీకర పరిస్థితికి తగిన జ్ఞాపకాలుగా ఉంటున్నాయి.

రెండవ ప్రపంచ యుద్ధములో దాదాపు 70 మిలియన్ల మంది ప్రజలు చంపబడ్డారు. అందులో మరణించిన సుమారు 40 మిలియన్ల మంది సామాన్య పౌరులని అంటున్నారు. అలా, సైనిక సిబ్బంది కంటే ఎక్కువ మంది పౌరులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారు. ఇంకా, యుద్ధానంతర పర్యవసానాలు నిజంగా భీతి గొలిపాయి. యుద్ధము తర్వాత సంభవించిన మరణాలు మిలియన్ల సంఖ్యలోనికి వెళ్ళాయి. అణుబాంబులు ప్రయోగించిన అనేక సంవత్సరాల తరువాత కూడా అణు ధార్మికత కొనసాగి,నవజాత శిశువులపై భయంకర ప్రమాదకర ప్రభావాలను చూపాయి.

నేటి ప్రపంచములో, కొన్నిచిన్న దేశాలు సైతము అణ్వాయుధాలను స్వంతం చేసుకోవడానికి ఏర్పాట్లు చేసుకొంటున్నాయి మరియు వాటి నేతలు కూడా సంతోషంగా ఆ ప్రయత్నం చేస్తున్నారు. చూస్తుంటే, వారి చర్యల వల్ల జరిగే అనర్థాలు మరియు విధ్వంసకర పర్యవసానాలపట్ల వారికి లేశమాత్రమయినా లక్ష్యము లేదు. కాబట్టి, నేడు ఒక అణుయుద్ధము జరగబోతోందని గనక మనం ఊహించుకొంటే, దానికి గురైన వ్యక్తి చిగురుటాకులా వణికిపోతున్న భయానక చిత్రం మన కళ్ళముందు మెదులుతుంది. నేడు చిన్న దేశాలు స్వంతం చేసుకొన్న అణుబాంబులు బహుశః రెండవ ప్రపంచ యుద్ధములో ఉపయోగించిన వాటికంటే అత్యంత శక్తిమంతమైనవి కావచ్చు. కాబట్టి, శాంతిని స్థాపించాలనుకుంటున్న వారికి మరియు ఆ దిశగా కృషి చేస్తున్న వారికీ, ఈ సంఘర్షణాత్మక మరియు అస్థిర పరిస్థితి గొప్ప ఆందోళన కారకమవుతుంది.

నేటి ప్రపంచము యొక్క స్థితి మనసుల్ని కలచివేస్తుండగా ఒక స్థాయిలో ప్రజలు శాంతి స్థాపన గురించి మాట్లాడుకొంటున్నారు, మరొక స్థాయిలో వారు తమ అహంభావ ప్రవర్తన మార్గాలలో మునిగి, గర్వము మరియు

అహంకారము అనే ముసుగులో చుట్టిపేయబడుతున్నారు. వారి ఆధిపత్యము, బలాన్ని ప్రదర్శించుకొనేందుకు ప్రతి శక్తివంతమైన ప్రభుత్వమూ శాయశక్తులా ప్రయత్నం చేయడానికి సిద్ధమవుతుంది.

రెండవ ప్రపంచ యుద్ధము ముగిసిన తర్వాత, ప్రపంచములో దీర్ఘకాలిక శాంతి స్థాపన కొరకు మరియు భవిష్యత్ యుద్ధాల నివారణకు చేసే కృషిలో,ఐక్యరాజ్య సమితి అను ఒక సంస్థగా ఏర్పడేందుకు దేశాలు కలిసి కట్టుగా సంఘటిత మయ్యాయి. అయినప్పటికీ, కేవలం దేశాల సమూహము తన ఉద్దేశ్యాలలో దారుణంగా విఫలమై ఐక్యరాజ్య సమితి యొక్క స్థితి మరియు గౌరవము రోజురోజుకూ దిగజారిపోతున్నట్లుగా కనిపిస్తోంది. న్యాయావసరాలను గనక తీర్చకపోతే, అప్పుడు శాంతి స్థాపన కోసం ఎన్ని సంస్థలు ఏర్పడినా, ఎటువంటి సందేహమూ లేకుండా వారి ప్రయత్నాలన్నీ నిష్ఫలమయినవిగా ఋజువవుతాయి. నేను కేవలం దేశాల సమితి యొక్క వైఫల్యము గురించి మాత్రమే ఉదహరించాను.

ప్రపంచ శాంతిని పరిరక్షించడమనే ఏకైక ఉద్దేశ్యముతో మొదటి ప్రపంచ యుద్ధము తరువాత ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది; అయినప్పటికీ, నేను ఇంతకు ముందే చెప్పినట్లుగా ఎంతో విధ్వంసాన్ని మరియు నష్టాలనూ మిగిల్చిన రెండవ ప్రపంచ యుద్ధము ప్రారంభాన్ని అది ఆపలేకపోయింది. యుద్ధము యొక్క ప్రభావ ఫలితంగా న్యూజిలాండ్ కూడా ఎంతో మంది ప్రాణాలను పోగొట్టుకొంది. అది దాదాపు 11,000 మంది ప్రజలను పోగొట్టు కొన్నట్లుగా చెప్పబడింది. వాళ్ళందరూ కూడా మిలిటరీకి సంబంధించిన వ్యక్తులే కావడం గమనార్హం.

న్యూజిలాండ్, యుద్ధ క్షేత్రము నుండి దూరంగా ఉంచబడినందువల్ల, అది సామాన్య పౌరుల మరణాలతో బాధపడలేదు. అయినప్పటికీ,నేను ఇంతకు మునుపే చెప్పినట్లుగా, మొత్తం మీద ఆ యుద్ధములో సైనిక సిబ్బంది కంటే ఎక్కువమంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. కేవలం ఊహించండి: ఎటువంటి నేరమూ చేయక పోయినా, అసంఖ్యాకులైన మహిళలు, పిల్లలతో సహా సామాన్య అమాయక పౌరులు అనేకమంది విచక్షణా రహితంగా చంపబడ్డారు.

ఈ కారణంగానే, కూడిన ఆ యుద్ధములో ప్రత్యక్షంగా పాల్గొన్న దేశాలలో నివశిస్తున్న ప్రజల హృదయాలలో అంతర్లీనముగా ఆ యుద్ధము పట్లనే గూడు కట్టుకొన్న ద్వేషభావమును మీరు గమనిస్తారు. తప్పకుండా, తన దేశముపై దాడి గనక ఎప్పుడు జరిగినా, ప్రతి పౌరుడూ దానిని ఎదుర్కొని దేశ

రక్షణ మరియు గౌరవము కోసం త్యాగము చేయాల్సిన విద్యుక్త ధర్మము ఉండునంతగా ఇది దేశము పట్ల ప్రేమకు సంబంధించిన విషయము. ఏది ఏమైనప్పటికినీ, వివాదము గనక చర్చలు లేదా దౌత్యము ద్వారా సామరస్యపూర్వకంగా లేదా శాంతియుతంగా పరిష్కారము అయినట్లయితే, అనవసరంగా ఎవ్వరూ ప్రాణాలు కోల్పోవలసిన పరిస్థితి రాదు. పూర్వపు రోజుల్లో యుద్ధాలు జరిగినప్పుడు, అతి కొద్ది సంఖ్యలో పౌరుల మరణాలతో ప్రధానంగా సైనికుల ప్రాణాలకే ముప్పు వాటిల్లేది. అయినా, నేటి యుద్ధాలకు అర్థము విమానాల ద్వారా బాంబుదాడులు, విషవాయు ప్రయోగాలు మరియు రసాయనిక మారణాయుధాలు సైతమూ పరిపాటిగా అయింది. అంతే కాకుండా, నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, అత్యంత వినాశకారక మారణాయుధమైన పరమాణు బాంబు ప్రయోగానికి కూడా సాధ్యతావకాశాలు ఉన్నాయి. పర్యవసానంగా, నేటి యుద్ధాలు గతంలోని యుద్ధాలతో పోలిస్తే సంపూర్ణంగా విభిన్నమైనవిగా, భూమి మీద నుండి మానవ జాతిని సమూలంగా తుడిచి పెట్టే విధంగా పరిణమించ బోతున్నాయి.

ఈ సందర్భంగా నన్ను, శాంతి స్థాపనకు సంబంధించి పవిత్ర ఖురాన్ యొక్క సుందరమైన బోధనను పరిచయం చేయనివ్వండి. ఖురాన్ ఇలా చెబుతోంది: మంచి మరియు చెడు పనులు ఒకే విధంగా ఉండవు. ఏది అత్యుత్తమమో దానితో చెడును త్రిప్పికొట్టండి. అంతే కాకుండా, ఎవరి మధ్య శతృత్వము ఉంటుందో, వారు పరస్పరము సౌహార్ద్ర స్నేహితులుగా మారిపోతారు. (చ. 41: వ. 35)

ఆ విధంగా,సాధ్యమైనంతవరకు, ఎటువంటి శతృత్వాలు లేదా స్పర్ధలు అయినా పరస్పర సమాచార వినిమయము మరియు సౌహార్ద్ర పూర్వక చర్చలు, సంభాషణల ద్వారా పరిష్కరించుకోవచ్చునని ఖురాన్ బోధిస్తుంది. సర్వ సాధారణంగా ఒక వ్యక్తితో దయతో మరియు జ్ఞానము తో మాట్లాడితే మాత్రమే హృదయాల్లో సానుకూలమైన మరియు చిరస్థాయిగా నిలిచిపోయే ప్రభావము కలుగుతుంది, మనసునుండి ద్వేషాలు, స్పర్ధలూ పైదొలగే స్పందన లభిస్తుంది.

ఈ కాలములో మనం ఎంతో అధునాతన నాగరికతలో ఉంటున్నామని విశ్వసిస్తున్నామనడంలో ఎటువంటి సందేహమూ లేదు. మనం, పిల్లలకు ఆరోగ్య సంరక్షణ మరియు విద్యను లేదా తల్లులకు ఆరోగ్య సంరక్షణను అందించే వివిధ అంతర్జాతీయ ధార్మిక సంస్థలను మరియు ఫౌండేషన్లను ఏర్పాటు చేశాము. అదే విధంగా, మానవ సానుభూతి మరియు భూతదయ

దృష్ట్యా అసంఖ్యాకమైన ఇతర ధార్మిక సంస్థలు స్థాపించబడ్డాయి. ఇదంతా చేసిన మనము, ఈ కాలానికి అత్యవసరమైన అంశానికి స్పందించి శ్రద్ధ చూపాల్సి ఉంది, మరియు విధ్వంసము, వినాశనమునుండి ఇతరులను రక్షించడంతో పాటుగా మనల్ని మనము ఎలా కాపాడుకోవాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది.

గత ఆరు లేదా ఏడు దశాబ్దాల క్రితంనాటితో పోలిస్తే, ఇప్పుడు ప్రపంచము చాలా సన్నిహితమయిందనే విషయాన్ని మనము జ్ఞాపకం ఉంచుకోవాలి. అరవై లేదా డెబ్బై సంవత్సరాల క్రితం న్యూజిలాండ్, ఆసియా మరియు ఐరోపాలకు ఒక సుదూర దేశము. అయితే, నేడది ప్రపంచ సాధారణ సమాజములో విడదీయలేని అంతర్భాగమయింది. అందువల్ల, ఒక యుద్ధపరిస్థితిలో, ఏ దేశము లేదా ఏ మతమూ కూడా సురక్షితంగా ఉండదు. మీ నాయకులు మరియు మీ రాజకీయవేత్తలు దేశానికి సంరక్షకులు. దేశ భద్రతకు మరియు దాని నిరంతర పురోగతి మరియు సంక్షేమానికి వారు జవాబుదారీ వహించాలి.కాబట్టి, స్థానిక యుద్ధాల ద్వారానే విధ్వంసము మరియు వినాశనము విస్తృతమై వేగంగా వ్యాప్తి చెందుతాయనే కీలక విషయాన్ని వారు ఎల్లప్పుడూ మనసులో ఉంచుకోవడం అత్యంత అవసరం.

ప్రపంచము ఎదుర్కోబోయే ప్రమాదం ఉన్న తీవ్ర విధ్వంసమును సృష్టించే యుద్ధాన్ని నివారించుటకు తగిన చర్యలు చేపట్టాలనే మంచి బుద్ధినీ మరియు జ్ఞానాన్ని ఇటీవలనే కొన్ని అగ్ర రాజ్యాలకు ప్రసాదించినందుకు మనందేవుడికి కృతజ్ఞులై ఉండాలి. ఇందుకు సంబంధించి ఇటీవలనే రష్యా అధ్యక్షుడు, సిరియాపై దాడిని వాపసు తీసుకోవలసిందిగా ఇతర అగ్ర రాజ్యాలను ఒప్పించే ప్రయత్నాలు చేశారు. చిన్నవైనా, పెద్దవైనా, అన్ని దేశాలనూ ఒకే విధంగా సమాన భావముతో చూడాలనిఅతడు స్పష్టం చేశాడు. న్యాయానికి కావాల్సియున్న అవసరాలను గనక తీర్చకపోతే, మరియు ఇతర దేశాలు గనక స్వతంత్రంగా యుద్ధానికి వెళ్ళినట్లయితే, అప్పుడు దేశాల కూటమిగా ఐక్యరాజ్య సమితి కూడా అదే విధమైన బాధను అనుభవించాల్సి వస్తుందని కూడా అతడు చెప్పాడు. ఈ విశ్లేషణలో అతడు పూర్తిగా సరియని నేను విశ్వసిస్తాను. నేను అతడి విధానాలన్నింటినీ సమర్థించనప్పటికీ,ఒక తెలివైన పనిని ఆమోదించి తీరాలి.

అతడు ఒక అడుగు ముందుకు వేసి, ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో ఐదు శాశ్వత సభ్యదేశాల యొక్క వీటో అధికారము హక్కు ఎప్పటికీ ముగిసిపోవాలని, అప్పుడే అన్ని దేశాల మధ్య నిజమైన న్యాయము

మరియు సమానత్వము నిలిచియుంటుందని చెప్పాలని మాత్రమే నేను కోరుకుంటాను.

గత సంవత్సరం, వాషింగ్టన్ డి.సి. లోని క్యాపిటల్ హిల్ లో ఉపన్యసించే అవకాశం నాకు కలిగింది. సభికులలో అనేకమంది సెనెటర్లు, కాంగ్రెస్ ప్రముఖులు, మెధో ప్రతినిధులు మరియు వివిధ రంగాలకు చెందిన అనేక ఇతర విద్యావేత్తలు ఉన్నారు. అన్ని పక్షాలను మరియు ప్రజలందరినీ సమానముగా చూసినప్పుడు మాత్రమే న్యాయానికి కావాల్సిన అవసరాలు తీరయాయని నేను వారికి స్పష్టంగా చెప్పాను. మీరు గనక పెద్ద మరియు చిన్న దేశాలు, ధనిక మరియు పేద దేశాల మధ్య వ్యత్యాసాన్ని గనక ఎత్తి చూపాలనుకుంటే, మరియు వీటో అధికారము యొక్క అన్యాయాన్ని అలాగే కొనసాగించాలనుకుంటే, అప్పుడు అవిశ్రాంతత మరియు సంఘర్షణలు తప్పనిసరిగా బలపడతాయనినేను వారికి చెప్పాను. నిజంగానే అటువంటి ఆందోళనలు ప్రపంచములో ఇప్పటికే పొడసూపుతున్నాయి.

కాబట్టి, ప్రపంచవ్యాప్త ముస్లిమ్ సమాజపు అధిపతిగా, శాంతి స్థాపన వైపుకు ప్రపంచము యొక్క దృష్టిని మళ్ళింపజేయడం నా విద్యుక్త ధర్మము. నేను దీనిని నా బాధ్యతగా పరిగణిస్తాను, ఎందుకంటే, ఇస్లామ్ యొక్క అసలైన అర్థము శాంతి మరియు భద్రత. కొన్ని నిర్దిష్టముస్లిమ్ దేశాలుగనక ద్వేష పూరిత తీవ్రవాద చర్యలను ప్రోత్సహించినా లేదా చేపట్టినా, ఇస్లామిక్ బోధనలు అశాంతినీ లేదా బాధనూ కలిగిస్తాయనే ముగింపుకు దారితీయకూడదు. నేను కేవలం పవిత్ర ఖురాన్ యొక్క ఒక వచనమును మాత్రమే ఉదహరించాను. అందులోనే శాంతిని ఎలా నెలకొల్పాలో అనే పాఠము ఉంది.

ఇంకా, ఎల్లప్పుడూ "సలామ్" ఇవ్వమని, అనగా ఎల్లప్పుడూ శాంతి సందేశాన్ని వ్యాపింపజేయమని ఇస్లామ్ వ్యవస్థాపకుడు, పవిత్ర ప్రవక్త ముహమ్మద్ సల్లం తన శిష్యులకు బోధించాడు. ముస్లిమేతరు లందరిలోనూ, వారు యూదులైనా, క్రైస్తవులైనా లేదా మరే ఇతర విశ్వాసాలు లేదా ఆచారాలకు సంబంధించినా, అతడు శాంతిని నెలకొల్పగలడని అతని ఆశీర్వాద పూర్వక ఉదాహరణ నుండి మనముతెలుసుకుంటాము. ప్రజలందరూ దేవుడి సృష్టిలో భాగంగానే ఏర్పడ్డారని అతడు అర్థం చేసుకొన్నాడు కాబట్టి, దేవుళ్ళలో ఒకరిపేరు "శాంతికి మూలము" కాబట్టి, సర్వమానవాళికీ శాంతి మరియు భద్రతను అతడు కోరుకొంటున్నాడు కాబట్టి, అతడు అలా చేశాడు.

శాంతికి సంబంధించి ఇస్లామ్ యొక్క కొన్ని బోధనలను నేను ఉదహరించియున్నాను. అయితే సమయాభావము దృష్ట్యా, నేను కొన్ని అంశాలను మాత్రమే పేర్కొన్నానని నేను స్పష్టం చేయాల్సి ఉంది. నిజానికి, ఇస్లామ్, ప్రజలందరికీ శాంతి మరియు భద్రతల గురించిన ఆదేశాలు మరియు బోధనలతో సంపూర్ణంగా నిండి ఉంది.

మరియు న్యాయ స్థాపనకు సంబంధించి ఖురాన్ ఏమి చెబుతోంది? అధ్యాయము 5, వచనము 9లో, అల్లాహ్ఇలా చెబుతున్నారు: ఓ విశ్వసించు వారలారా! అల్లాహ్ విషయంగా, సమానతకు సాక్ష్యంగా దానిని భరిస్తూ స్థిరచిత్తముతో ఉండండి; మరియు న్యాయము తప్పి ప్రవర్తించే విధంగా మనుషుల్లో గల శత్రుత్వ భావనలను మీలో ప్రవేశించనీయకండి. ఎల్లప్పుడూ న్యాయముగా ఉండండి, అది ధర్మానికి దగ్గరగా ఉంటుంది. మరియుఅల్లాహ్ పట్ల భయభక్తులతో ఉండండి. కచ్చితంగా మీరేమి చేస్తున్నారో అల్లాహ్ గమనిస్తూనే ఉంటాడు.

కావున, ఈ వచనములో న్యాయము యొక్క అత్యున్నత సాధ్యతా ప్రమాణాల గురించి ఖురాన్ స్పష్టము చేస్తుంది. ఈ ఆదేశము ముస్లిములమని చెప్పుకొని వేధింపులు మరియు క్రూరత్వాలకు పాల్పడే వ్యక్తులకు ఎటువంటి అవకాశాన్నీ కలిగించదు. ఇస్లామ్ ను ఒక హింసాత్మక మరియు తీవ్రవాద మతముగా భావించి పూజించే వ్యక్తుల నుండి అది ఎటువంటి విమర్శకూ చోటివ్వదు. ఇంకా ఖురాన్ న్యాయము మరియు సమంజసత యొక్క అత్యంత శ్రేష్టమైన ప్రమాణాలను ఏర్పరచింది. అది కేవలం న్యాయముగా ఉండడమే కాదు,అయితే వాస్తవానికి సమానత్వమును సాధ్యమైనంతవరకూ పాటించి ఇలా చెబుతుంది:

ఓ విశ్వసించు వారలారా! న్యాయమును పాటించుటలో కచ్చితంగా ఉండండి మరియు అల్లాహ్ కొరకు సాక్ష్యముగా ఉండండి, అది మీకు లేదా మీ తల్లిదండ్రులకు లేదా మీ సంతానానికి వ్యతిరేకముగా ఉన్నా సరే. ఒకవేళ అతడు, ఎవరికి వ్యతిరేకంగానైతే సాక్ష్యము భరించబడి ఉన్నదో,ధనికుడైనా, పేద అయినా వారి పట్ల మీకంటే ఎక్కువగా అల్లాహ్ఎంతో విశ్వాసపాత్రంగా ఉంటాడు. కాబట్టి, మీరు సమానత్వము తో చేయగలిగినా తక్కువ ఆకాంక్షలను అనుసరించవద్దు. మరియు ఒకవేళ మీరు నిజాన్ని దాచినా లేదా రూపుమాపినా, అల్లాహ్ మీరు చేస్తున్న దానిని చూస్తూనే ఉంటాడని తెలుసుకోండి. (చ. 4: వ. 136)

కాబట్టి, అంతర్జాతీయ ధృక్కోణము ద్వారా అత్యంత ప్రాథమిక సామాజిక మూలాల నుండి చూస్తే, ఇవి ప్రపంచములో శాంతిని స్థాపించే న్యాయము యొక్క సూత్రీకృతమైనట్టి ప్రమాణాలు అవుతాయి. ఇస్లామ్ యొక్క వ్యవస్థాపకుడు పవిత్ర ప్రవక్త ముహమ్మద్ సల్లం ఈ బోధన ప్రకారము ప్రవర్తించి, ప్రపంచపు అన్ని మూలలకూ విస్తరింపజేశారనడానికి చరిత్ర వాస్తవానికి సాక్షీభూతంగా నిలుస్తుంది. మరియు ఇప్పుడు ఈ శకంలో, పవిత్ర ప్రవక్త సల్లం యొక్క నిజమైన భక్తులు, అహ్మదియ్య ముస్లిమ్ జమాఅత్ (సమాజము) యొక్క వ్యవస్థాపకులు, ఖాదియాన్ యొక్క హజ్రత్ మీర్జా గులామ్ అహ్మద్ అలైహిస్సలాం గారు ఈ బోధనలను విశ్వవ్యాప్తంగా ప్రచారము చేయుటకై నడుం బిగించి, శాంతిని విస్తరింప జేయవలసిందిగా తన శిష్యులను కూడా పురమాయించారు. ఇంకా అతడు, దేవుడి హక్కులను మరియు దేవుడి సృష్టి యొక్క హక్కులను నెరవేర్చుదిశగా మానవాళి దృష్టిని ఆకర్షించవలసిందిగా తన శిష్యులకు సూచించాడు.

ఈ కారణంగానే అల్లాహ్ యొక్క మరియు అతడి సృష్టి యొక్క హక్కులను నెరవేర్చుట మరియు అత్యంత ఉత్కృష్టమైన ప్రమాణాలతో కూడిన న్యాయమును స్థాపించవలసిన కీలకమైన ఆవశ్యకతను అహ్మదియ్య సమాజము ప్రజలందరికీ నొక్కి చెబుతుంది. మనలో ప్రతి ఒక్కరమూ, మతముతో లేదా విశ్వాసాలతో నిమిత్తము లేకుండా, పరస్పర హక్కులను గౌరవించుకుంటూ, ప్రపంచాన్ని శాంతి మరియు సామరస్యాల స్వర్గంగా మార్చడానికి కృషి చేయవలసిందిగా నా సవినయ ప్రార్థన.

ఈ కొద్దిపాటి మాటలతో నేను నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను. నన్ను ఇక్కడికి ఆహ్వానించి నా యొక్క ఈ పలుకులను శ్రద్ధగా ఆలకించి నందులకు మీకుమరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.



# ప్రపంచ శాంతి, రక్షణ
# ప్రస్తుత క్లిష్టమైన సమస్యలు

---

డచ్ జాతీయ లోక్ సభ, బేనిన్ హొఫ్,

హేగ్ నెదర్‌ల్యాండ్ క్రీ॥ శ॥ 2015





Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] at a special session of the Standing Committee for Foreign Affairs at the Netherlands National Parliament.



Members of the Standing Committee for Foreign Affairs at the Netherlands National Parliament with Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba]




Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] delivering his historic address at a special session of the Standing Committee for Foreign Affairs at the Netherlands National Parliament.



Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] answering a question about a range of political and religious issues.

# ఉపోద్ఘాతము

అంతర్జాతీయ అహ్మదియ్యా జమాఅత్ ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 6 అక్టోబర్ 2015 తేదీన హాలేండ్ (నెదర్‌ల్యాండ్) రాజధాని హేగ్‌లో నెదర్‌ల్యాండ్ జాతీయ లోక్‌సభ విదేశీ వ్యవహారాల స్టాండింగ్ కమిటి ప్రత్యేక సమావేశములో 100కు పైగా పాల్గొన్న అతిథులు, ప్రముఖ వ్యక్తులనుద్దేశించి చరిత్రాత్మక ఉపన్యాసము చేశారు. ఈ సమావేశ ప్రారంభములో గౌ॥ వేన్ బోమల్ గారు లోక్‌సభలో హుజూరె అన్వర్‌కు స్వాగతం పలుకుచు కమిటి సభ్యులను పరిచయం చేశారు. అనంతరం విదేశి లోక్ సభ సభ్యులు, వివిధ దేశముల ప్రతినిధులు, అల్బానియా, క్రోషియా, మోంటినెగ్రో, స్పెయిన్, స్వీడన్‌లకు కూడ స్వాగతం పలికారు.

# ప్రపంచ శాంతి, రక్షణ
# ప్రస్తుత క్లిష్టమైన సమస్యలు

హాలేండ్ (నెదర్ల్యాండ్) లోక్‌సభలో 6 అక్టోబర్ 2015 తేదీన చేసిన ఉపన్యాసము

తషహ్హుద్, తఅవ్వుజ్ తరువాత హ(జత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

సమస్త గౌరవనీయ అథితులకు అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు. మీరందరిని అల్లాహ్ తఆలా రక్షించుచు శుభములు కలిగించుగాక!

ఇక్కడ ఉపన్యాసము చేయుటకు నన్ను అహ్వానించినందుకు నేను మొదట ఈ ఆహ్వానితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపదలచినాను.

కొన్ని సమస్యలను నేడు మన కాలపు అన్నిటికంటే ముఖ్యమైన సమస్యలుగా చూపుచున్నట్లు మనము నేడు చూడవచ్చును. ఉదా॥ కొందరు గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పుల వైపు అధిక దృష్టి సారించుచున్నారు. మరి కొందరు పెరుగుచున్న వివాదములు, మారుచున్న ప్రపంచ క్లిష్టమైన పరిస్థితులపై ఆందోళన చెందుచున్నారు. కాని ప్రపంచ శాంతి, రక్షణయే ఈ కాలములో అన్నిటి కంటే పెద్ద సమస్య. నిస్సందేహముగా గడుచుచున్న ప్రతి రోజు ప్రపంచము క్లిష్టమైన, ప్రమాదకరముగా మారుచున్నది. ఈ పరిస్థితికి కొన్ని కారణాలు కూడ గలవు. ప్రపంచములోని అనేక ప్రాంతములను ప్రభావితం చేసిన ఆర్థిక సంక్షోభము ఆయా కారణములలో ఒకటి.

మరో కారణము న్యాయము, నిజాయితి లేమి తనము కూడ. కొందరు పాలకులు తమ పాలితులతోనే కాక ఇతర జాతీయులతో కూడ

అన్యాయముగా వ్యవహరించుచున్నారు. కొందరు మత నాయకులు తమ కర్తవ్యములను సరిగ్గా చెల్లించక పోవడమే విశాల, మెరుగైన ప్రయోజనాలకు కాక స్వార్థములకు ప్రాధాన్యతనివ్వడం కూడ ఒక కారణము కావచ్చును. అంతార్జతీయ సంబంధములను సమీక్షించగా ధనిక, పేద దేశముల మధ్య గల వివాదమే కలహాలకు పెద్ద కారణముగా కనిపించును. శక్తివంతమైన దేశములు పేద దేశములకు వారి నిర్ణీత హక్కులు చెల్లించకుండానే వారి సహజ వనరుల నుండి లబ్ది పొందుచున్నారని మనము చూడవచ్చును.

కనుక ప్రపంచ శాంతికి అవరోధముగా మారుచున్న కారణముల సుదీర్ఘ పట్టిక కలదు. వాటిలో కొన్నిటిని నేనిప్పుడు ప్రస్తావించాను. ప్రస్తుత తరంలో అన్నిటి కంటే క్లిష్టమైన సమస్య ప్రపంచములో శాంతి లేకపోవడమేనని నేను నమ్ముచున్నాను. ముస్లిం దేశములే అందరి కంటే ఎక్కువ అశాంతిని ఎదుర్కొంటున్నాయి, ప్రపంచములో అశాంతికి మూల కారణం ముస్లిం ప్రపంచములో అశాంతి ఏర్పడడమేనని మీలోని కొందరు అభిప్రాయపడవచ్చును.

ఒక అంతర్జాతీయ ముస్లిం సంస్థ అనగా అహ్మదియ్య ముస్లిం సంస్థకు మార్గదర్శకున్ని అయినందున ఇందుకు నేను కూడ ఈ స్థితికి బాధ్యుడనని మీలోని కొందరు భావించవచ్చును. ఉగ్రవాద మూలాలు బయటపడడానికి, ఉగ్రవాదము పెరుగుటకు కారణము ఇస్లామీయ బోధనలేనని కూడ మీరు భావించవచ్చును. కాని ఈ ద్వేషము, అశాంతిని ఇస్లాంతో జోడించడం తీవ్ర అన్యాయమగును.

ప్రస్తుతం మతముల చరిత్రపై వివరంగా చర్చించుట నా ఉద్ధేశం కాదు. అన్ని మతాలను సంక్షిప్తంగా పరిశీలించినచో సమయము గడిచిన కొద్ది ప్రతి మతములోని అనుచరులు తమ నిజమైన బోధనల నుండి దూరమైనందున అంతర్గత విభేదములు, వర్గపోరు తలెత్తెను. తద్వారా హింసలు అధికమై ఎంతో ప్రాణ నష్టము జరిగెనని మాత్రం నేను తప్పక

చెప్పగలను.

ఈ వాస్తవికతను దృష్టి యందుంచుకొని సమయము గడిచిన కొద్ది ముస్లిములు సైతం ఇస్లాం నిజమైన బోధనల నుండి దూరమైనారని నేను మనస్ఫూర్తిగా అంగీకరించుచున్నాను. ఫలితముగా నిరాశ, పోటీతత్వం ఏర్పడెను. దీని మరిన్ని ఫలితములు వర్గపోరు, కఠినత్వము, అన్యా రూపంలో బహిర్గతమయ్యెను. అయినను ఒక స్వచ్ఛమైన ముస్లిం ఆలోచనా దృష్టితో ఇస్లాం క్షీణతను చూచి నా విశ్వాసము తగ్గదు. ఎందుకనగా 14 వందల సంవత్సరముల క్రితం క్రమేణా ఇస్లాం బోధనలలో సమతుల్యత లోపించి, ముస్లిములు ప్రవర్తనల సంక్షోభంలో పడిపోవుదురని ఇస్లాం స్థాపకులు హ[జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసి యుండిరి. కాని దానికి తోడు ఆ ఆధ్యాత్మిక అంధకార కాలములో అల్లాహ్ తఆలా ఒక సంస్కర్తను మసీహ్ మౌవూద్, ఇమామ్ మహ్దీ రూపంలో పంపును, అతడు ఇస్లాం స్వచ్ఛమైన, శాంతియుత బోధనల వైపు మానవజాతిని తీసుకెళ్లునని కూడ వారు సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసి యుండిరి. హ[జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణి ప్రకారము హ[జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇస్లాం స్వచ్ఛమైన, పూర్తిగా శాంతియుతమైన బోధనల జ్ఞానము ప్రసాదించిరి. అందుకే నేడు అశాంతి, అందోళనను వ్యాపింపజేసే శక్తులతో అహ్మదీయులమైన మాకు సంబంధ లేదు. ప్రపంచములో శాంతి ఏర్పడాలని మేము ఆశించుచున్నాము.

ప్రపంచ స్థితిని మెరుగు పరచుటకు చికిత్స చేయాలని మేము కృషి చేయుచున్నాము. మానవ జాతిని ఏకము చేయాలని మేము కోరుచున్నాము. వివిధ ద్వేషములను, శత్రుత్వములను ఆప్యాయత, సామరస్యములో మార్చదలచిన వారము మేము. ప్రపంచ శాంతి స్థాపన కొరకు సాధ్యమైన ప్రతి ప్రయత్నము చేయదలచిన వారము మేము. పరస్పరం ఆరోపించుకోవడం, ఒకరు మరొకరిని రెచ్చగొట్టే బదులు

వాస్తవము, కలకాలం నిలిచే ప్రపంచ శాంతి కొరకు మనము సన్నద్ధం కావలెనని ఒక ధార్మిక మార్గదర్శకునిగా నేను చెప్పదలచితిని.

ఈ కోణంలో దేవుని లక్షణములను తమలో కల్పించుకొనుటకు, అనంతరం వాటిని పూర్తిగా ఆచరించుటకు మానవుడు శక్తిమేర కృషి చేయవలెనని అహ్మదియ్యా సంస్థ స్థాపకులు ఒక గొప్ప సూత్రమును మనకు తెలిపిరి.

మానవజాతి శాశ్వత అభివృద్ధి, ప్రగతి కొరకు ఇదొక ముఖ్యమైన విషయమని వారు సూచించిరి. దేవుని లక్షణములను పరిశీలించుటలోనే నిశ్చయముగా మానవజాతి ప్రాపంచిక, ఆధ్యాత్మిక అభివృద్ధి, ప్రగతి ఆధారపడియున్నది. దేవుడే సకల లోకాలకు సంరక్షకుడని తెలిపిన పవిత్ర ఖుర్ఆన్ మొదటి సూక్తితోనే ఈ యదార్థము స్పష్టమైనది. ప్రతి మానవునికే గాక సమస్త సృష్టికి అతడే పోషకుడు, ఆహారము నొసంగు, సర్వ స్థితికి కారకుడు. అతడు ముస్లిములకు మాత్రమే పోషకుడు కాడు, యూదులు, హిందువులతో పాటు కుల మతాలకతీతంగా సమస్త జాతులకు అతడే పోషకుడు.

తన సృష్టితో దేవుని ప్రేమ, ఆప్యాయత నిరుపమానమైనది, సాటిలేనిది. అతడు దయామయుడు, పరమకారుణ్యమూర్తి, శాంతికి మూలము కూడ. ఒక ముస్లిం స్వయముగా దేవుని లక్షణములను అలవర్చుకోవాలని సూచించినప్పుడు ఒక ముస్లిం మరొకరి నష్టమునకు కారకుడు కాలేడు. మానవజాతిని ప్రేమించాలని, ప్రతి వ్యక్తితో గౌరవము, ఆప్యాయత, అనురాగముతో వ్యవహరించాలని ఒక నిజమైన ముస్లిమును బాధ్యునిగా చేయును.

ఇస్లాం శాంతియుత ధర్మమైనచో పవిత్ర ఖుర్ఆన్‌లో యుద్ధమునకు అనుమతి ఎందుకివ్వబడెను. అను ప్రశ్న తరచుగా అడుగుతారు. నేనిప్పుడు తెలిపిన విషయము ప్రకారము సరియైన కోణములో ఈ అనుమతిని అర్థము చేసుకోవలెను. శాశ్వత శాంతి స్థాపనయే ప్రాథమిక,

అసలు ఉద్దేశము. దీనిని పొందుటకు కొన్ని సార్లు హెచ్చరించవలసిన లేదా శిక్షించవలసిన అవసరము కూడ యుండును. శాంతిని కొనసాగించుటకు, ఆత్మ రక్షణ కొరకే అల్లాహ్ తఆలా యుద్దమునకు అనమతించెను. కనుక పవిత్ర ఖుర్ఆన్, ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హింస, కఠినత్వమును కొన్ని వర్గములు లేదా వ్యక్తులు జోడించుట తీవ్ర అన్యాయము. పవిత్ర ఖుర్ఆన్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రను నిష్పక్షపాతంగా పఠించినచో ఇస్లాం అన్ని రకాల కఠినత్వము, రక్తపాతమునకు విరుద్ధమని తెలియును.

సమయభావము వలన దీనిని నేను వివరంగా తెలుపలేక పోవచ్చును. కాని ఇప్పుడు నేను ఇస్లాంలోని కొన్ని ప్రాథమిక బోధనలను ప్రస్తావింతును. ఇస్లాం ఒక శాంతియుత ధర్మమని ఇవి నిశ్చయముగా నిరూపించును. నేనింతకు ముందే చెప్పినట్లు ఉగ్రవాదము, రక్తపాతమును ఇస్లాం ప్రోత్సహించునని ఒక విమర్శ చేయబడును. కాని ఇది పూర్తిగా వాస్తవరహితమైన ఆరోపణ. పవిత్ర ఖుర్ఆన్‌లోని అల్‌బఖరహ్ ఆధ్యాయపు 191వ సూక్తిలో ఆత్మ రక్షణ కొరకు చేయబడిన యుద్ధము మాత్రమే సముచితమైనదని అల్లాహ్ తఆలా తెలిపెను. ఇదే విషయమును అల్‌హజ్ అధ్యాయములోని 40వ సూక్తిలో స్పష్టముగా ఇట్లు తెలిపెను. దాడికి గురైన లేదా యుద్ధము బలవంతముగా రుద్ధబడిన వారికి మాత్రమే యుద్ధము చేయు అనుమతి నొసంగబడెను. ధార్మిక, అభిప్రాయ స్వేచ్ఛను స్థాపించుటకే అల్లాహ్ తఆలా ఇస్లామీయ ప్రభుత్వములకు యుద్ధము చేయుటకు అనుమతినిచ్చెను. కనుక మత సామరస్యము కొనసాగుచున్న ప్రాంతములో యుద్ధము చేయు అనుమతి లేదని అల్‌బఖరహ్ ఆధ్యాయపు 194వ సూక్తిలో అల్లాహ్ తఆలా ముస్లిములకు ఆదేశించెను. అందుకే ఒక ప్రభుత్వము లేదా దాని ప్రజలకు విరుద్ధముగా హింస, యుద్ధము, చట్టవ్యతిరేకతలో భాగస్వామి అగుట ఏ ముస్లిం దేశము, సంస్థ లేదా

వ్యక్తికి హక్కు లేదు. యూరప్, పశ్చిమ దేశములలో ధార్మిక ఆధారముగా ప్రభుత్వములు లేవను విషయము సుస్పష్టమైనది. కనుక చట్టమును వ్యతిరేకించుట, ప్రభుత్వమును ఉగ్రవాద రూపంలో వ్యతిరేకించుట లేదా ఎటువంటి తిరగుబాటుకు పాల్పడుట ఒక ముస్లిమునకు సముచితం కాదు. ఒక ముస్లమేతర దేశములో నివసించుచున్న వ్యక్తికి ధార్మిక స్వాతంత్ర్యయము లేదనే భావన కలిగినచో చట్టమును వ్యతిరేకించే హక్కు అతనికి లేదు, పరిస్థితులు అనుకూలంగా యున్న మరో ప్రాంతమునకు అతడు వలస పోవలెనని ఇస్లాం నిజమైన బోధన సూచించును.

పవిత్ర ఖుర్ఆన్‌లోని అన్నహల్ అధ్యాయములోని 127వ సూక్తిలో ముస్లిం ప్రభుత్వములను అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించెను. ఎప్పుడైనా వారిపై దాడి జరిగినచో ఆత్మ రక్షణ మేరకు మాత్రమే వారు సమాధానము ఇవ్వవలెను. జరిగిన నేరము ప్రకారమే శిక్ష యుండవలెనని పవిత్ర ఖుర్ఆన్ బోధన స్పష్టముగా యున్నది. అన్ఫాల్ అధ్యాయములోని సూక్తి 62లో అల్లాహ్ తఆలా ఇట్లు బోధించెను. మీ శత్రువు దురుద్దేశముతో మీపై దాడి చేయుటకు సంకల్పించిన తరువాత అతడు మనసు మార్చుకొని సంధి కొరకు ముందుకు వచ్చినచో మీరు సత్వరమే అతని వినతిని స్వీకరించుచు, అతని ఉద్ధేశమును విస్మరించి శాంతియుత సంధి కొరకు ముందంజ వేయుము.

అంతర్జాతీయ శాంతి, భద్రత స్థాపన కొరకు పవిత్ర ఖుర్ఆన్ ఈ బోధన ఒక గొప్ప సూత్రము. కేవలం అపోహకు గురై కొన్ని దేశములు ఒక దేశపు ఊహాజనిత దౌర్జన్యములకు వ్యతిరేకంగా కఠినత్వముతో కూడిన ప్రణాళికను ఆచరించిన అనేక ఉదాహరణలు నేడు ప్రపంచములో గలవు. "శత్రువు దాడి చేయకముందే మీరు దాడి చేయండి" అను సూత్రమును వారు ఆచరించుచున్నట్లు కనిపించుచున్నది. శాంతి స్థాపనకై గల అవకాశము పట్ల ఆశ ఊహాజనితమైనను దానిని వృధా చేయకూడదని ఇస్లాం బోధించును. పవిత్ర ఖుర్ఆన్ అధ్యాయము అల్ మాయిదహ్‌లోని

9వ సూక్తిలో అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. ఒక జాతి పట్ల మీకున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక! యుద్ధ వాతావరణములో కూడ న్యాయము, నిజాయితి స్థాపన ఎంతో కీలకమైనది. యుద్ధము తరువాత విజయులు తప్పక న్యాయముతో వ్యవహరించవలెను, దౌర్జన్యమునకు పాల్పడకూడదు.

కాని నేడు ప్రపంచములో ఇటువంటి గొప్ప ప్రవర్తనల ఉదాహరణలు మనకు కనిపించడం లేదు. ఇందుకు భిన్నంగా విజయులైన దేశములు ఓటమికి గురైన దేశ ప్రగతి అవకాశములను పరిమితం చేసి, ఆయా జాతుల స్వాతంత్ర్యము, అధికారమును నిలిపివేసే విధంగా ఆంక్షలు, శిక్షలు విధించుచున్నారు. ఇటువంటి చర్య అంతర్జాతీయ సంబంధములను తలక్రిందులు చేయుటకు కారణమగును. వాటి ఫలితము అశాంతి, ప్రతికూల ప్రభావములు తప్ప మరేమి యుండదు. సమాజములోని ప్రతి దశలో న్యాయమును స్థాపించనిదే శాశ్వత శాంతి ఏర్పడదను విషయము విధితమే. యుద్ధ ఖైదీలను యుద్ధ ప్రాంతము నుండి మరో ప్రాంతానికి తరలించుట సమంజసము కాదను ఒక ముఖ్యమైన ఇస్లామీయ బోధన అన్ఫాల్ అధ్యాయములోని 68వ సూక్తిలో మనకు లభించును. కనుక ఖైదీలను ఉగ్రవాదులు లేదా ఉగ్రవాద సంస్థలు ఇతర ప్రాంతాలకు తరలించుచున్నందున వారు ఇస్లాం బోధనకు విరుద్ధముగా వ్యవహరించుచున్నారు. అందుచున్న సమాచారము ప్రకారము ఖైదీలుగా తీసుకెళ్లుటమే కాక ఆయా ఖైదీలను అతి క్రూరంగా హింసించుచున్నారు కూడ.

ఉగ్రవాద సంస్థల ఈ చర్యలు తీవ్రంగా ఖండించదగ్గవి. యుద్ధ ఖైదీలుగా బంధించే అవకాశము వచ్చినను వారితో మృదువుగా వ్యవహరించాలని, సాధ్యమైనంత త్వరలో వారిని విడుదల చేయాలని కూడ పవిత్ర ఖుర్ఆన్ బోధించుచున్నది.

శాంతి స్థాపన కొరకు మరో గొప్ప సూత్రము అల్‌హుజురాత్

అధ్యాయములోని 10వ సూక్తిలో ఇట్లు తెలుపబడెను. రెండు వర్గముల మధ్య ఏదేని వివాదము ఏర్పడినచో మరో జాతి లేదా వర్గము మధ్యవర్తి పాత్ర పోషించుచు ఆ వివాదమును సంధితో పరిష్కరించుటకు ప్రయత్నించవలెను. సంధి ఏర్పడిన తరువాత రెండు వర్గములలోని ఒక వర్గము అక్రమంగా సంధి నియమములను ఉల్లఘించినచో ఇతర వర్గములు ఏకమై క్రూరునికి ఆటంకముగా మారవలెను. ఇందుకు అవసరమున్నచో శక్తినుపయోగించుటకు కూడ వెనుకాడకూడదు. అనంతరం క్రూరుడు వెనుకంజ వేసినచో అతన్ని నిందించుటకు లేదా అతనిపై ఆంక్షలు విధించే బదులు ఒక స్వతంత్ర జాతిగా, స్వతంత్ర సమాజముగా అభివృద్ధి చెందుటకు ప్రోత్సహించవలెను. ప్రస్తుత కాలములో ప్రత్యేకంగా పెద్ద శక్తులకు, అంతర్జాతీయ సంస్థలు ఉదా॥ ఐక్య రాజ్య సమితి వంటి సంస్థలకు ఈ సూత్రము ఎంతో ముఖ్యమైనది.

ప్రపంచ శాంతి స్థాపన కొరకు అంతర్జాతీయ స్థాయిలో మత సామరస్య వాతావరణమును ఏర్పాటు చేయుటకు ఆధారమైన మరో ముఖ్యమైన గొప్ప సూత్రము పవిత్ర ఖుర్ఆన్ అల్‌హజ్ అధ్యాయములోని 41వ సూక్తిలో ఇట్లు ప్రస్తావించబడెను.

యుద్ధమునకు అనుమతి ఇవ్వకపోయినచో మస్జిదులతో పాటు చర్చిలు, సన్యాస గృహములు, మందిరములు, ఇతర మతపరమైన ప్రార్థనాలయములన్ని ప్రమాదమునకు గురయ్యేవి. ఇస్లాంను మాత్రమే దృష్టిలో యుంచుకొని ఇస్లాం శక్తినుపయోగించు అనుమతి ఇవ్వక మతమునకు అన్ని విధాలా రక్షణ కల్పించు ఉద్దేశముతో ఇచ్చెను. కనుక ఇస్లాం సర్వ మతాల స్వతంత్ర్యము, సామరస్యము, రక్షణకు హామీ ఇచ్చునను విషయము వాస్తవమైనది. తనకిష్టమున్న మతము లేదా విశ్వాసమును ఆచరించు హక్కు ప్రతి వ్యక్తికి కల్పించును. సమాజములోని ప్రతి దశలో ప్రపంచములోని ప్రతి చోట ఐకమత్యము సృష్టించుటకు పవిత్ర ఖుర్ఆన్ బోధనల నుండి కొన్ని సూచనలను నేను మీ ముందు

ప్రస్తావించితిని. శాంతి స్థాపన ఉద్దేశముతో ప్రపంచవాసులకు పవిత్ర ఖుర్ఆన్ అందించిన అద్భుత సూత్రములివి. ఇస్లాం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు ఆదర్శవంతముగా ఆచరించిన సూత్రములివి. సక్షిప్తముగా మరల తెలుపుచున్నాను. నేడు ప్రపంచానికి శాంతి, భద్రత అత్యంత ఆవశ్యకమైనది. మన హయాంలో ఇదే తక్షణ, అనివార్య సమస్య. మతము లేదా ఏ పేరున అయినను దౌర్జన్యము, హింస, అన్యాయమును నివారించుటకు సకల దేశములు, సమస్త వర్గములు ఏకము కావలెను. పరమతమును కించపరచు విషయము కూడ అభద్రత, అశాంతి ఏర్పడుటకు కారణమయ్యే అవకాశమున్నది. మతము పేరున సక్రమమని తెలిపి ఉగ్రవాద సంస్థలు ద్వేషించదగ్గ చర్యలకు పాల్పడుచున్నవి.

ప్రతి దేశము తన సామర్థ్యములను గుర్తించుటకు, ప్రగతి పథంలో నడుచుటకు మనము సమస్త జాతులతో న్యాయముగా వ్యవహరించవలెను, వారికి సహకరించవలెను. అసూయ, వ్యాకులత, ఉద్రిక్తతతో కూడిన ప్రస్తుత వాతావరణము ధనార్జన అత్యాశ ఫలితమే. దీనిని గురించి పవిత్ర ఖుర్ఆన్ ఒక అద్భుత సూత్రమును సూచించుచు అత్యాశతో ఇతరుల ధనమును హరించకూడదని బోధించెను. ఈ బోధనను ఆచరించినచో తప్పక ప్రపంచ శాంతికి మార్గం సుగమమగును. ప్రతి వ్యక్తి కుల మతాలకతీతంగా గౌరవము, మర్యాదతో జీవించుటకు సమాజములోని ప్రతి దశలో న్యాయ ఆవశ్యకతలను పూరించవలసిన అవసరమున్నది. అభివృద్ధి చెందిన దేశములు నేడు అభివృద్ధి చెందుచున్న దేశములలో పెట్టుబడులు పెట్టు ధోరణి అధికంగా కనిపించుచున్నది. ప్రకృతి వనరులు, తక్కువ ధర కూలీలను తమ దేశ లాభము, ప్రయోజనము కొరకు మాత్రమే ఉపయోగించు కోకుండా న్యాయంగా వ్యవహరించవలెను. స్థానిక ప్రజలు కూడ ప్రగతి, శ్రేయస్సు వైపు పయనించుటకు ఆయా దేశముల నుండి లభించిన లాభములలోని అధిక

భాగమును తిరిగి ఆ దేశములలోనే పెట్టుబడిగా పెట్టవలెను. ఆయా పేద దేశముల సహాయ ఉద్దేశముతో అభివృద్ధి చెందిన దేశములు ఇలా చేసినచో పేద దేశములకు ప్రయోజనము చెందడమే కాక దీని లాభములు ఇరువురికి లభించును. అనగా తద్వారా పరస్పరం నమ్మకమైన వాతావరణము ఏర్పడును. నేటి నిరాశ, ఆందోళన తగ్గును. ధనిక దేశములు స్వార్థపరులు, పేద, నిస్సహాయ దేశముల నుండి అక్రమ ప్రయోజనములు పొందుచున్నవనే భావన కూడ ఇలా తొలగిపోవును. ఇంకా స్థానిక ఆర్థిక పరిస్థితి కూడ మెరుగుపడును. అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక స్థితి కూడ మెరుగుపడును.

దీని ద్వారా నిశ్చయముగా అంతర్జాతీయ స్థాయిలో ప్రేమానురాగము, సోదరభావము, ఐక్యత వాతావరణము ఏర్పడును. దీనిని మించిన విషయమేమనగా ఈ పద్ధతితో ప్రపంచ శాంతి స్థాపనకు పునాది పడును. ఇప్పటి నుండే ఇటు వైపు శ్రద్ధ చూపనిచో నేటి ప్రపంచ స్థితి ప్రపంచ యుద్ధమునకు దారితీయును. దాని దుష్ప్రభావములు మన సంతానము పై పడును. తద్వారా మన సంతానము మనల్ని క్షమించదు.

ఈ వినుతులతో నేను మీతో సెలవు తీసుకొంటున్నాను. అల్లాహ్ తఆలా ప్రపంచములో శాంతిని ఏర్పాటు చేయుగాక! అందరికి కృతజ్ఞతలు.




# పపంచ శాంతికి
# అవసరమున్న కీలక అంశము

---

టోక్య జాపాన్ క్రీ॥ శ॥ 2015





Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] leading silent prayer at a special reception in Tokyo, Japan.





Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] watering a plant at a special reception in Tokyo, Japan.



Ḥaḍrat Khalīfatul-Masīḥ V[aba] delivering keynote address at a special reception in Tokyo, Japan.

# ముందుమాట

అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 23 నవంబర్ 2015వ తేదీన హిల్టన్ హోటల్, ఒడాయిబా, టోక్యోలో తమ సత్కారము కొరకు నిర్వహించిన వేడుకలో కీలక ఉపన్యాసము చేశారు. ఈ వేడుకలో 60 మంది కంటే ఎక్కువ అథితులు పాల్గొన్నారు. 70 సంవత్సరముల క్రితం హిరోషిమా, నాగాసాకిపై జరిగిన అణు దాడుల గురించి తమ అభిప్రాయములను వ్యక్తపరచిరి. అంతకు ముందు ఇద్దరు అథితులు శ్రీ॥ డా॥ మాయిక్ సాటాయావు షేకూ చైర్మన్ టోక్యో గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్, 2011 సం॥లో సంభవించిన భూకంపం సందర్భమున అన్నిటికంటే ఎక్కువ ప్రభావితమైన ప్రాంతము టోహోకో నివాసి శ్రీ॥ ఎండోషేనీ చీ గారు కూడ సభలో ప్రసంగించిరి.

# ప్రపంచ శాంతికి అవసరమున్న
# కీలకమైన అంశము

23 నవంబర్ 2015 – హిల్టన్ హోటల్ టోక్యో, జాపాన్

తషహ్హుద్, తఅవ్వుజ్ తరువాత హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అథితులనుద్దేశించి ఇట్లు ప్రసంగించిరి.

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు. అల్లాహ్ తఆలా దయ కరుణ మీకు కలుగుగాక!

నేటి ఈ వేడుక కొరకు మా ఆహ్వానాన్ని స్వీకరించిన అథితులందరికి మొదట నేను కృతజ్ఞతలు తెలుపదలచితిని. ప్రపంచము అతి భయానక స్థితికి చేరుకున్నటువంటి ప్రమాదకర, అంధకార కాలములో మనము యున్నాము. విభేదములు, అశాంతి ప్రపంచమును చుట్టిముట్టి అంతర్జాతీయ శాంతి, భద్రతకు ప్రమాదకరంగా మారెను.

ముస్లిం ప్రపంచమును చూచినచో అనేక దేశముల ప్రభుత్వములు తమ పౌరులతోనే అంతర్గత యుద్ధమునకు పాల్పడుచున్నవి. విచ్చలవిడిగా ఉగ్రవాదము, రక్తపాతము ఆయా దేశముల మూలాలను నాశనం చేయుచున్నవి. ఫలితముగా అధికారములో ఏర్పడిన లోపముతో అక్రమ పద్ధతిలో లబ్ది పొందుచు ఉగ్రవాద సంస్థలు కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకొని తమ అనాధికార ప్రభుత్వములను ఏర్పాటు చేసుకున్నవి. వారు అతి క్రూరమైన పద్ధతిలో తమ దేశములలో ఘోరమైన హింసలకు మాత్రమే పాల్పడకుండా ఐరోపా వరకు చేరుకున్నారు. మొన్ననే పేరిస్‌లో జరిగిన దాడి ఈ హింస, క్రూరమునకు ఒక ఉదాహరణ.

తూర్పు ఐరోపాను చూచినచో రష్యా, యుక్రేన్‌తో పాటు మరి కొన్ని ఐరోపా దేశములు పరస్పర హింసలలో వేగంగా ముందడుగు

వేయుచున్నవి. దీనికి తోడు ఒక అమెరికన్ యుద్ధ నౌక దక్షిణ చైనా సముద్రమునకు చేరడంతో అమెరికా, చైనా మధ్య కూడ ఆందోళన స్థితి పెరిగినది. చైనా, జాపాన్ మధ్య వివాదాస్పద ద్వీపాల గూర్చి సుదీర్ఘ కాలంగా రాయభార ఆందోళన కొనసాగుచున్న విషయము మీకు తెలిసినదే.

కశ్మీర్ సమస్య భారత్, పాకిస్తాన్ మధ్య శాశ్వత విభేదముగా యున్నది. దీనికి పరిష్కార స్థితి కనిపించడం లేదు. ఇదే విధముగా ఇజ్రాయిల్, ఫలస్తీన్ మధ్య గల స్థితి కూడ ఆ ప్రాంతములో శాంతిని నాశనం చేసెను.

ఆఫ్రీకాలో కొన్ని ఉగ్రవాద సంస్థలు కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకొని, అధికారము సాధించుకొని విస్తృత స్థాయిలో వినాశనమును సృష్టించుచున్నాయి. ప్రపంచము నేడు ఎదుర్కొంటున్న అనేక సమస్యలలోని కొన్నిటిని నేను ప్రస్తావించితిని. కాని ప్రపంచ అశాంతి, సంక్షోభమునకు కారణమైన ఇంకా ఎన్నో ఉదాహరణలు గలవు.

చివరకు వెలువడే ఫలితమేమనగా ప్రపంచము నేడు ఉగ్రవాదము, అశాంతిని ఎదుర్కొంటున్నది. నేటి కాలములో యుద్ధము, రక్తపాత పరిధి గతము కంటే ఎన్నో రెట్లు ఎక్కువ వ్యాపించినది. ప్రపంచములోని ఒక ప్రాంత వివాదములు స్థానిక స్థాయి వరకే పరిమితం కాక వాటి ప్రభావములు, ఫలితములు సుదూర ప్రాంతములకు పాకును.

ఆధునిక, వేగవంతమైన ప్రసార సాధనములు ప్రపంచమును ఒక గ్లోబల్ విలేజ్ (అంతర్జాతీయ నగరము)గా మార్చి వేసెను. గతములో సంబంధిత ప్రాంతముల వరకే యుద్ధము పరిమితమై యుండే అవకాశముండెను. కాని నేడు ప్రతి వివాదము, యుద్ధ ఫలితములు తక్షణమే ప్రపంచ స్థాయిలో బహిర్గతమగుచున్నవి. వాస్తవానికి ప్రపంచములోని ఒక ప్రాంతములోని యుద్ధము ఇతర ప్రాంతముల శాంతి, భద్రతలను కూడ ప్రభావితం చేయునను వాస్తవమును అర్థము

చేసుకోవలెనని నేను కొన్ని సంవత్సరముల నుండి ప్రపంచాన్ని హెచ్చరించుచున్నాను.

20వ శతాబ్దములోని రెండు ప్రపంచ యుద్ధములను చూచినచో ఆ కాలములో అందుబాటులో యున్న యుద్ధ ఆయుధములను నేటి ఆయుధములతో పోల్చినచో అవి అంతగా ఆధునిక లేదా వినాశనకరమైనవి కావు. అయినను కేవలం రెండవ ప్రపంచ యుద్ధములోనే సుమారు 7 కోట్ల ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అంటారు. వీరిలో అధికులు అమాయక పౌరులే. నేటి కాలములో సంభవించగల వినాశనము ఊహకందడము కూడ కష్టమే. రెండవ ప్రపంచ యుద్ధము సందర్భమున అమెరికా అణు ఆయుధముల శక్తి నేటి ఆధునిక పరమాణు ఆయుధముల తో పోల్చినచో శూన్యమే. ఇప్పుడు పరమాణు ఆయుధములు పెద్ద పెద్ద శక్తులనబడు దేశముల వద్దనే కాక కొన్ని చిన్న చిన్న దేశముల వద్ద కూడ గలవు. ముందు జాగ్రత్తగా పెద్ద పెద్ద దేశములు ఈ ఆయుధములను వుంచుకొనగా చిన్న చిన్న దేశములు కూడ అలాగే చేయుదురనే నమ్మకమేమి లేదు. అవి వాటిని ఉపయోగించవనే నమ్మకమేమి మనకు లేదు. కనుక ప్రపంచము వినాశన ద్వారమున నిలిచియున్నదనుటలో సందేహం లేదు.

రెండవ ప్రపంచ యుద్ధ ముగింపు ప్రక్రియలలో మీ దేశము కూడ ఒక అనూహ్య వినాశనము, విధ్వంస బాధను ఎదుర్కొనెను. మీ లక్షలాది పౌరులు నిర్ధాక్షిన్యముగా హతమార్చబడిరి. మానవజాతి కూడ సిగ్గు పడేలా మీ రెండు నగరములను న్యూక్లియర్ పరమాణు దాడితో నామరూపాల్లేకుండా చేసెను. ఇటువంటి భయంకర విపత్తును తిలకించిన, అనుభవించిన జాపాన్ ఇటువంటి దాడి జాపాన్‌లో కాదు ప్రపంచములో ఏ ప్రాంతములో కూడ మరల సంభవించ కూడదని జాపానీ పౌరులు కోరెదరు. న్యూక్లియర్ వినాశనకర ప్రభావములు బాగుగా తెలిసిన వారు మీరు. ఇటువంటి వినాశనకర ఆయుధములతో ఏర్పడే దుష్ప్రభావములు,

దుష్ఫలితములు ఒక తరం వరకు పరిమితం కాక రాబోవు కొన్ని తరాల వరకు కొనసాగునని మీకు తెలుసు. న్యూక్లియర్ ఆయుధముల సాటిలేని దుష్ప్రభావముల గురించి మీరు సాక్ష్యమివ్వగలరు. ప్రపంచ శాంతి, భద్రతలను జాపానీ పౌరుల కంటే ఎక్కువ గౌరవించే ప్రజలు మరెవ్వరు లేరు.

పునరావాస దశలను దాటి జాపాన్ ఒక అభివృద్ధి చెందిన దేశముగా మారుట హర్షించదగ్గ విషయము. తన గతమును దృష్టి యందుంచుకొని ప్రపంచ శాంతి స్థాపన కొరకు జాపాన్ తన వంతు పాత్ర పోషించవలెను. రెండవ ప్రపంచ యుద్ధ ముగింపులో జాపాన్‌పై విధించిన ఆంక్షలు, నియంత్రణల వలన మీరు అంతర్జాతీయ స్థాయిలో సంధికి ముఖ్యమైన చర్యలు చేపట్టలేక పోవడం విచారించదగ్గ విషయము. అయినను ఇప్పటికి మీ దేశము అంతర్జాతీయ సమస్యలు, రాజకీయ విషయములలో కీలక పాత్ర పోషించుచున్నది. కనుక మీరు మీ ప్రాబల్యమును ఉత్తమ రీతిలో వినియోగించుచు జాతులు, దేశముల మధ్య శాంతి స్థాపనకు కృషి చేయవలెను.

హిరోషీమా, నాగాసాకిపై అణు బాంబుల దాడి చేసి మీ జాతిని వినాశనము, బాధ, హింసకు గురి చేసిన చరిత్రలోని ఆ అంధకార రోజులకు ఈ సంవత్సరంతో 70 సంవత్సరములు గడిచిపోయినవి. ఆ వినాశనము, విపత్తును కల్లకు అద్దినట్లు చూపించు ఉద్దేశముతో ఒక మ్యూజియమ్‌ను ఏర్పాటు చేసినందున, అణు బాంబు ప్రభావములు నేటికి కొనసాగుచున్నందున జాపానీ దేశస్తులు యుద్ధము, రక్తపాత ప్రమాదములను సులభంగా అర్థము చేసుకోవచ్చును.

యుద్ధము తరువాత జాపాన్ మీద విధించిన అనవసర క్రూర అంక్షలు కూడ మీపై జరిగిన ఈ విపత్తులోని ఒక భాగమని నేనతితంకు ముందే సంజ్ఞారూపంలో తెలిపినాను. కొన్ని దశకములు జరిగిన కొద్ది యుద్ధ వినాశనకర ప్రభావములతో పాటు ఈ అంక్షలు కూడ సదా గుర్తుకు

వచ్చేవి కావచ్చును.

జాపాన్ మీద అణు దాడి జరిగినప్పుడు అప్పటి ఇమామ్ అహ్మదియ్య జమాఅత్‌గా యున్న ద్వితీయ ఖలీఫా ఈ దాడులను గట్టిగా ఖండించుచు ఇట్లనిరి.

“ఈ క్రూరమైన చర్య, ఈ రక్తపాతమును ఎటువంటి స్థితిలోనైనను సమంజసమని భావించకూడదని మనము ప్రపంచము ముందు ప్రకటించాలని మన ధార్మిక, ప్రవర్తనల బోధనలు ఆశించుచున్నవి. నా ఈ ప్రకటనను కొన్ని ప్రభత్వములు ఇష్టపడవను విషయమును నేను లెక్క చేయను.”

ద్వితీయ ఖలీఫా రజియల్లాహు అన్‌హు గారింకా ఇట్లు తెలిపిరి. యుద్ధము, రక్తపాతము భవిష్యత్తులో తగ్గునని నేను భావించడం లేదు. కఠినత్వము, వివాదములు పెరుగుచున్నట్లు వారు భావించిరి. వారి హెచ్చరిక నేడు వంద శాతం నిజమైనది. మూడవ ప్రపంచ యుద్ధమును అధికారికంగా ప్రకటించ కున్నను ఒక రకమైన ప్రపంచ యుద్ధము కొనసాగుచున్నది విధితమే. ప్రపంచమంతటా స్త్రీ, పురుషులతో పాటు పిల్లలను కూడ అతి క్రూరమైన హింసలకు గురి చేసి హతమార్చుచున్నారు.

మా విషయానికి వచ్చినచో ప్రపంచములోని ఏ మూలకు జరిగినా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ అన్ని రకాల హింస, దౌర్జన్యమును ఖండించెను. అన్యాయమును వ్యతిరేకించి, పీడిత జాతికి సహకరించాలని ఇస్లామీయ బోధనలు మమ్ములను ఆదేశించును. జాపాన్ మీద జరిగిన దాడిని ద్వితీయ ఖలీఫా రజియల్లాహు అన్‌హు ఎలా ఖండించినారో నేనింతకు ముందే తెలిపితిని. ప్రపంచ స్థాయిలో గొప్ప ఖ్యాతి గడించిన ప్రముఖ అహ్మదీ జాపాన్ ప్రజల సహాకారమునకు కంకణం కట్టుకొనిరి. అనగా సర్ చౌధ్రి ముహమ్మద్ జఫ్రుల్లాహ్ ఖాన్ గారు అనేక అంతర్జాతీయ కీలక పదవులను అలంకరించడంతో పాటు పాకిస్తాన్‌కు ప్రథమ విదేశీ వ్యవహారాల మంత్రిగా యుండిరి. అనంతరం ఐక్య రాజ్య సమితి జనరల్

అసెంబ్లీకి అధ్యక్షులుగా కూడ యుండిరి. కొన్ని శక్తులు రెండవ ప్రపంచ యుద్ధము తరువాత జాపాన్ మీద ఆంక్షలు విధించడంను వారు తీవ్రంగా ఖండించిరి. 1951 సం॥లో సాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన Peace Summit లో పాకిస్తానీ బృందమునకు నయాకత్వం వహించుచు చౌధ్రి జఫ్రుల్లాహ్ ఖాన్ గారిట్లనిరి.

"హింస, దౌర్జన్యముతో కాక న్యాయము, సంధితో జాపాన్‌తో శాంతికి పునాది వేయవలెను. భవిష్యత్తులో జాపాన్ తన రాజకీయ, సామాజిక ప్రణాళిక, సంస్కరణపై కీలక పాత్ర పోషించును. అవి ప్రగతికి పూచీకత్తు ఇచ్చుచు జాపాన్‌ను శాంతిని కాంక్షించే దేశముల జాబితాలో సమాన స్థాయిని ప్రసాదించును."

వారి ఉపన్యాసము పవిత్ర ఖుర్ఆన్ బోధనలు, ఇస్లాం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ ప్రకారమే యుండెను. ఓటమికి గురైన వారి ప్రగతి, సంపన్నతకు భవిష్యత్తులో ఆటంకముగా మారే అక్రమ ఆంక్షలు విజయము పొందిన వారి వైపున విధించకూడదని వారు ఇస్లాం నిజమైన బోధనలను ఆధారముగా చేసుకొని సూచించిరి. జాపాన్‌ను బలపరచచు చౌధ్రి జఫ్రుల్లాహ్ ఖాన్ గారీ చారిత్రాత్మక ప్రకటన చేసిరి. ఒక అహ్మదీ ముస్లిం అయినందున వారు పాకిస్తాన్ దేశము తరపున మాత్రమే ప్రాతినిథ్యము వహించక అంతకు మించి వారు ఇస్లాం బోధనలకు కూడ ప్రాతినిథ్యము వహించుచుండిరి.

యుద్ధము, రక్తపాతమును ఇతర జాతుల కంటే ఎక్కువ అర్థము చేసుకోగల వ్యక్తులు మీరేనని నేనింతకు ముందే ప్రస్తావించితిని. సాధ్యమైన ప్రతి పద్ధతి, ప్రతి స్థాయిలో అన్ని రకాల క్రూరమైన వ్యవహారము, హింస, అన్యాయమును ఎదురించుచు దానిని నిలువరించవలెను. తమపై జరిగిన క్రూర, హింసాత్మక దాడి మరెక్కడ, మరెవ్వరిపై జరగకూడదని వారు ప్రయత్నించవలెను.

యుద్ధ వాతావరణము ఎక్కడ రాజ్యమేలుచున్నా అక్కడ జాపానీ

నాయకులు, ప్రజలు ఆందోళనను తగ్గించి, శాంతిని స్థాపించుటకు తమ వంతు పాత్ర పోషించవలెను. కొందరి దృష్టిలో ఇస్లాం ఒక క్రూరమైన, ఉగ్రవాద మతము. అనేక ముస్లిం దేశములలో యుద్ధ వాతావరణము, ఉగ్రవాదము విచ్చల విడిగా యుండుటను వారు తమ అభిప్రాయములకు పునాదిగా భావిస్తారు.

వాస్తవానికి వారీ అభిప్రాయములు పూర్తిగా సత్యదూరమైనవి. ఇస్లాం శాంతియుత బోధనలకు ప్రపంచ చరిత్రలో పోటీ లేనే లేదను విషయము నిజమే. అందుకే మీ జాతిపై జరిగిన హింసలకు విరుద్ధముగా ద్వితీయ ఖలీఫా గారు, చౌధ్రి ముహమ్మద్ జఫ్రుల్లాహ్ ఖాన్ గారు పిలుపునిచ్చిరి.

ఇస్లాం బోధనలను చాలా సంక్షిప్తముగా నేనిప్పుడు ప్రస్తావించదల చితిని. భౌగోళికంగా, రాజకీయ పునాదులపై లేదా ప్రకృతి వనరులను ఆక్రమించుకొని ఆర్థిక లాభములు పొందుటకు చేయబడే యుద్ధము సమంజసము కాదని ఇస్లాం ఒక ప్రాథమిక సూత్రమును తెలుపును. యుద్ధము సంభవించినచో నేరమును బట్టి శిక్ష యుండవలెను, అంతకు మించి యుండకూడదని పవిత్ర ఖుర్‌ఆన్‌లోని అన్నహ్‌ల్ అధ్యాయపు 127వ సూక్తిలో అల్లాహ్ తఆలా సూచించెను. యుద్ధము తరువాత క్షమించుట, సహనమును ప్రదిర్శంచుట ప్రశంసించదగ్గ విషయమని పవిత్ర ఖుర్‌ఆన్ బోధించును.

ఇరువురి సబంధములలో విభేదము ఏర్పడి యుద్ధమునకు సన్నాహాలు చేసుకుంటున్న సమయమున ఒక వ్యక్తి సంధిని కోరినచో ప్రతిపక్షము అతని వినతిని స్వాగతించి అల్లాహ్‌నే నమ్ముకోవలెనని పవిత్ర ఖుర్‌ఆన్‌లోని అన్ఫాల్ అధ్యాయపు 62వ సూక్తిలో బోధించబడెను. ఒక వ్యక్తి ఎదుటి వ్యక్తి ఉద్దేశము గురించి అపోహ పడక సంధికి పరిష్కార మార్గమును అన్వేషించవలెనని పవిత్ర ఖుర్‌ఆన్ సూచించును. ప్రపంచ శాంతి స్థాపన కొరకు పవిత్ర ఖుర్‌ఆన్ ఈ బోధన ఒక కీలకమైన సూత్రము.

ఒక జాతితో శత్రుత్వము వలన మీరు నీతి, నిజాయితి షరతులను విస్మరించునట్లు తమను ప్రత్సోహించకూడదని అల్‌మాయిదహ్ అధ్యాయములోని 9వ సూక్తిలో అల్లాహ్ తఆలా బోధించెను. ఎట్టి పరిస్థితిలో నైనను, ఎటువంటి కష్టములు ఎదురైనను నీతి, నిజాయితి నియమములను గట్టిగా పాటించవలెనని ఇస్లాం సూచించును. న్యాయముతోనే సంబంధములు మెరుగుపడును, విఫలము, యుద్ధ కారకులను తొలగించుటకు కారణమగును. యుద్ధము తరువాత యుద్ధ ఖైదీలను విడుదల చేయుటకు నగదు రూపంలో జరిమానా విధించినచో వారు సౌకర్యముగా చెల్లించేటట్లు సముచిత నియమములు విధించవలెను లేదా వాటిని కిస్తుల రూపంలో వసూలు చేసినచో ఉత్తమమని అన్ఫాల్ అధ్యాయపు 34వ సూక్తిలో పవిత్ర ఖుర్‌ఆన్ ఉపదేశించెను.

శాంతి స్థాపన కొరకు ఒక సువర్ణ సూత్రమును హుజురాత్ అధ్యాయములోని 10వ సూక్తిలో ఇట్లు తెలిపెను. రెండు జాతులు లేదా రెండు వర్గముల మధ్య వివాదము ఏర్పడినచో మూడవ జాతి లేదా వర్గము మధ్యవర్తిగా వ్యవహరించవలెను. సంపూర్ణ శాంతియుత పరిష్కారము ఏర్పడుటకు కృషి చేయవలెను. సంధి కుదిరిన తరువాత అక్రమంగా సంధి నియమములను ఇరువురిలో ఒకరు ఉల్లఘించినచో ఇతర వర్గములు ఏకమై క్రూరున్ని నిలువరించవలెను. ఇందుకు శక్తినుపయోగించవలసి వచ్చినను వెనుకాడకూడదు. క్రూరుడు పశ్చత్తాప పడినచో అతనిపై ఆంక్షలు విధించక ఒక స్వతంత్ర జాతిగా, అధికార సమాజముగా ప్రగతి చెందుటకు అనుమతివ్వవలెను. నేటి కాలములో ఐక్య రాజ్య సమితి వంటి పెద్ద శక్తులకు ప్రత్యేకంగా ఈ సూక్తి ఎంతో ప్రధానమైనది. ఈ విలువలను పాటించడం మొదలు పెట్టినచో ప్రపంచములో నిజమైన శాంతి, న్యాయము ఏర్పడవచ్చును. అనవసర అభద్రత, ఓటమి భావము సహజంగానే అదృశ్యమగును.

యుద్ధము, రక్తపాతమును నివారించి ప్రపంచములో శాంతి

స్థాపించుటకు మార్గదర్శనము చేయు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశములు ఇంకా చాలా యున్నవి. తన సృష్టి శాంతియుత సమాజములో యుండాలని, అన్ని రకాల ద్వేషము, అసూయ నుండి దూరముండాలని కోరుచున్న మన దయామయుడు, పరమకారుణ్యమూర్తి అయిన దేవుడు శాంతికి హామీనిచ్చెను.

తమ పలుకుబడిని ఉపయోగించుచు ప్రపంచములో శాంతి స్థాపనకు కృషి చేయాలని నేను మనవి చేయుచున్నాను. ప్రపంచములో ఎక్కడైనా అశాంతి, ఆందోళన ఏర్పడినచో న్యాయము కొరకు, శాంతి స్థాపన కొరకు ప్రయత్నించుట మనందరి కర్తవ్యము. తద్వారా నేటికి 70 సంవత్సరముల క్రితం జరిగిన భయంకర యుద్ధము నుండి మనము సురక్షితముగా యుండగలము. దాని వినాశనకర ప్రభావములు కొన్ని దశాబ్దాల వరకు వ్యాపించబడడమే కాక నేటికి అనుభవించుచున్నాము. పరిమిత పరిధిలో ఒక ప్రపంచ యుద్ధము మొదలైనది. కనుక మనము మన బాధ్యతలను తగిన సమయములో నిర్వర్తించవలెను. లేనిచో దీని ప్రభావములు వ్యాపించి ప్రపంచమంతటిని ఆవహించుకొనును. ఫలితముగా మన భావి తరాలను నాశనము చేసే రక్తసిక్త, వినాశనకర ఆయుధములు మరోసారి ఉపయోగించబడును.

కనుక మనమందరము కలిసి మన బాధ్యతలను నిర్వర్తించుటకు ముందడగు వేద్దాం! వ్యితిరేక వర్గమును ఏర్పాటు చేసుకునే బదులు మనమందరము ఏకమై పరస్పరం సహకరించుకోవలెను. మనకు మరో దారి లేదు. ఎందుకనగా మూడవ ప్రపంచ యుద్ధము అధికారికంగా ప్రారంభమైనచో ఫలితముగా సంభవించే వినాశనము, విధ్వంస పరంపర ఊహకందుట కష్టమే. ఇటువంటి పరిస్థితిలో మాజీ యుద్ధములను దీనితో పోల్చినచో అవి ఎంతో చిన్నవిగా అగుపించును.

ఆలస్యము కాక ముందే ప్రపంచము ఈ క్లిష్టమైన పరిస్థితిని అర్థము చేసుకోవాలని, మానవుడు అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లి

అతని హక్కులను చెల్లించుచు ప్రజల హక్కులు కూడ చెల్లించవలెనని నా ప్రార్థన.

మతము పేరున అశాంతి వాతావరణమును వ్యాపింపజేయుచున్న వారికి, ఆర్థిక లాభములు పొందుటకు భౌగోళిక, రాజకీయ యుద్ధములు చేయుచున్నవారికి కూడ అల్లాహ్ తఆలా సత్బుద్ధి ప్రసాదించుగాక! వారి ఉద్దేశములు ఎంత వరకు అవివేక, వినాశనకరమైనవో వారికి అర్థమగుగాక! ప్రపంచములోని ప్రతి ప్రాంతములో అల్లాహ్ తఆలా శాశ్వత శాంతిని ఏర్పాటు చేయుగాక! ఆమీన్

మీరు ఈ వేడుకలో పాల్గొన్నందుకు నేను ఈ విన్నపములతో మీకు మరోసారి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. అందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

# ప్రపంచ నాయకులకు లేఖలు

# పోప్ బెనెడిక్ట్ XVI గారికి లేఖ

بسم الله الرحمن الرحيم
نحمده و نصلي على رسوله الكريم
وعلى عبده المسيح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
ھو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

31 అక్టోబర్ 2011

పరమ పవిత్రులు పోప్ బెనెడిక్ట్ XVI గారికి,

దేవదేవుడైన అల్లాహ్ తన దయ మరియు ఆశీస్సులను సదా మీపై ఉంచాలని నా ప్రార్థన. ప్రపంచ వ్యాప్త అహ్మదీయ ముస్లిమ్ సమాజము అధిపతిగా, పరమ పవిత్రులు పోప్ వారికి పవిత్ర ఖురాన్ యొక్క సందేశమును అందిస్తున్నాను: 'ఓ గ్రంధము యొక్క ప్రజలారా! మాకు మరియు మీకు మధ్య సమానముగా ఉన్న ఈ పదము వద్దకు రండి- అది మనం అల్లాహ్ ను తప్ప మరొకరిని పూజించము, అతనితో పాటు ఏ భాగస్వామితోనూ అనుబంధము కలిగియుండము, మరియు మనలో కొందరు ఇతరులను అల్లాహ్ ప్రక్కన ప్రభువులుగా తీసుకువెళ్ళము.'

ఇస్లామ్, ప్రస్తుత రోజుల్లో, ప్రపంచములోని అందరి నోళ్ళలోనూ నానుతున్నది, తరచుగా అసత్య ఆరోపణలే లక్ష్యంగా చేసుకొన్నదీనూ. అయినప్పటికీ, ఇస్లామ్ యొక్క నిజమైన బోధనలను చదవని వారే ఈ అసత్య ఆరోపణలను లేవదీస్తున్నారు.

దురదృష్టవశాత్తూ, కొన్ని ముస్లిమ్ సంస్థలు కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసమే ఇస్లామ్ ను పూర్తిగా తప్పుదోవ పట్టిస్తున్నాయి. దాని ఫలితంగా, పాశ్చాత్య మరియు ముస్లిమేతర దేశాల ప్రజల హృదయాల్లో ముస్లిముల పట్ల, ఎంత తీవ్రంగా అపనమ్మకం పెరుగుతోందంటే, బాగా చదువుకొన్న

వాళ్ళు సైతము ఇస్లామ్ యొక్క వ్యవస్థాపకుడు, పవిత్ర ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై ఆధారాలు లేని అసత్య ఆరోపణలు చేస్తున్నారు. మానవతా విలువల స్థాపన కోసం మనిషిని భగవంతుడికి చేరువ చేయాలన్నదే అన్ని మతాల ఉద్దేశ్యము. ఏ మత స్థాపకుడు కూడా ఇతరుల హక్కులను కాలరాయమని, వారిపట్ల క్రూరంగా ప్రవర్తించమని తన శిష్యులకు ఎప్పుడూ బోధించలేదు. కావున, స్వల్ప సంఖ్యలో తప్పుదారి పట్టిన ముస్లిముల చర్యలను ఇస్లామ్ మరియు దాని పవిత్ర స్థాపకుడి సల్లల్లాహు అలైహి వసల్లం పై దాడికి ఒక సాకుగా పరిగణించకూడదు. అన్ని మతాల ప్రవక్తలనూ గౌరవించమని ఇస్లామ్ మనకు బోధిస్తుంది, అందుకే ఒక ముస్లిమ్, పవిత్ర బైబిలు లేదా పవిత్ర ఖురాన్ మరియు యేసు క్రీస్తు అలైహిస్సలామ్ తో సహా ప్రవక్తలందరినీ విశ్వసించడం అవసరం. మేము పవిత్ర ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వినమ్ర సేవకులము, కాబట్టి, మా పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై జరుగుతున్న దాడుల పట్ల తీవ్ర విచారాన్ని మరియు విషాదాన్ని వ్యక్తం చేస్తున్నాము. అయితే, అతని మంచి లక్షణాలను ప్రపంచానికి తెలియజేయడం మరియు పవిత్ర ఖురాన్ యొక్క మరిన్ని సుందరమైన బోధనలను వివరించడం కోసం సదా కృషి చేస్తూనే ఉంటాము.

ఒక వ్యక్తి గనక ఒక నిర్దిష్ట బోధనను బోధిస్తూ, దానిని తాను స్వయంగా ఆచరించనట్లయితే, ఆ వ్యక్తి బోధించడం లేదు, తప్పు చేస్తున్నాడు అని అర్థం. 'ఇస్లామ్' అను పదము యొక్క అర్థమే 'శాంతి, ప్రేమ మరియు భద్రత' అని. విశ్వాసము విషయములో ఎట్టి బలవంతమూ ఉండకూడదు అనేది ఖురాన్ యొక్క స్పష్టమైన ఆదేశము. ప్రారంభము నుండి ముగింపు వరకూ పవిత్ర ఖురాన్, ప్రేమ, ఆప్యాయత, శాంతి, పశ్చాత్తాపము మరియు త్యాగము యొక్క స్ఫూర్తినే బోధిస్తుంది. ధర్మాన్ని స్వీకరించని వ్యక్తి అల్లాహ్ నుండి దూరంగా ఉంచబడతాడు, తద్వారా ఇస్లామ్ యొక్క బోధనల నుంచి కూడా దూరమవుతాడు అని పవిత్ర ఖురాన్ పదేపదే చెబుతుంది. కాబట్టి, ఇస్లామ్ ను పాటించే ఏ వ్యక్తి అయినా, దానిని హింసతో కూడి, రక్తము చిందించే

బోధనగా భావించినట్లయితే, అటువంటి వాడికి నిజమైన ఇస్లామ్ తో ఎటువంటి సంబంధమూ ఉండదు.

అహమదీయ ముస్లిమ్ సమాజము నిజమైన ఇస్లామ్ ను మాత్రమే ఆచరిస్తూ, దేవుడిని సంతృప్తిపరచేందుకు పనిచేస్తుంది. ఒకవేళ ఏదేని చర్చి లేదా ఇతర ప్రార్థనా మందిరము రక్షణ అవసరములో గనక ఉన్నట్లయితే, వారితో భుజం భుజం కలపడానికి మేము సిద్ధంగా ఉన్నట్లుగా వారు గుర్తిస్తారు. మన మశీదుల నుండి ఒకవేళ ఏదేని సందేశము గనక వెలువడినట్లయితే, అది కేవలం అల్లాహ్ గొప్పతనాన్ని కీర్తించుటకు మరియు అతడు మరియు అల్లాహ్ దూత అయిన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను పూజించడానికి మాత్రమే సాక్షీభూతంగా ఉంటుంది.

కొందరు ప్రజలు తాము తెలివైనవాళ్ళమని, విద్యాధికులమని మరియు విముక్తి పొందినవాళ్ళమని అనుకుంటూ మత స్థాపకులను వెక్కిరించి హేళన చేయటానికి స్వేచ్ఛ కలిగియుండటం ప్రపంచ శాంతిని నాశనం చేయుటలో ప్రధాన పాత్ర పోషించే అంశము. సమాజములో శాంతిని నిర్వహించడానికి, వ్యక్తి హృదయము నుండి విరోధానికి సంబంధించిన అన్ని మనోభావాలనూ నిర్మూలించి, సహనము యొక్క స్థాయిని పెంచడం అత్యంత ఆవశ్యకం. మత ప్రవక్తలకు సంబంధించి ఆత్మరక్షణలో ఉంటూనే ఒకరినొకరు గౌరవించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ప్రపంచము అవిశ్రాంతత మరియు అసౌకర్యము వైపు పరుగులు పెడుతోంది, మరియు ప్రేమ మరియు ఆప్యాయతల వాతావరణమును సృష్టించుకోవడం  దీనికి అవసరము. ప్రేమ మరియు శాంతి సందేశాన్ని మన చుట్టుపట్ల ఉన్నవారికి అందించడం ద్వారా మనం ఈ ఉత్సుకత మరియు భయాన్ని తొలగిస్తాము. తద్వారా ఎప్పుడూ లేని గొప్ప సామరస్యము మరియు ఇంతకు ముందు కంటే మెరుగైన మార్గములో, మానవతా విలువలను గుర్తిస్తూ జీవించడాన్ని మనం నేర్చుకొంటాము.

నేడు చిన్నపాటి యుద్ధాల విస్ఫోటనం ప్రపంచాన్ని చుట్టుముడుతున్నాయి, ఇతర ప్రాంతాల్లో అగ్రరాజ్యాలు శాంతిని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పుకొంటున్నాయి. కొందరు మనకు బయటికి ఒక విషయం చెబుతారు,

అయితే పరదా వెనుక వారి నిజమైన ప్రాధాన్యతలు మరియు విధానాలు రహస్యంగా తీర్చుకొంటారనేది ఇక ఎంత మాత్రమూ రహస్యము కాదు. అటువంటి పరిస్థితుల్లో ప్రపంచములో శాంతి స్థాపితమవుతుందా అనేదే ప్రశ్న. మనం ప్రస్తుత ప్రపంచ పరిస్థితులను గనక నిశితంగా గమనించినట్లయితే, మరొక ప్రపంచ యుద్ధానికి ఇప్పటికే పునాదిరాయి పడిందని గమనించడం విచారకరం. ఒకవేళ రెండవ ప్రపంచ యుద్ధము తర్వాత, న్యాయానికి దారి తీసే సమానత్వ మార్గమును గనక మనం పాటించియుండినట్లయితే, ప్రపంచములో మళ్ళీ యుద్ధజ్వాలలు రగుల్కొనియున్న ఇప్పటి పరిస్థితిని చూసి ఉండే వాళ్ళం కాదు. అనేక దేశాలు అణు మారణాయుధాలను కలిగియున్న పర్యవసానంగా, కక్షలు మరియు విరోధాలు పెరిగిపోయి, ప్రపంచము వినాశనము అంచున కూర్చొని ఉంది. మహా విధ్వంసాన్ని సృష్టించే ఈ మారణాయుధాలు గనక విస్ఫోటనం చెందినట్లయితే, శాశ్వత వైకల్యాలు పొందిన అనేక భవిష్యత్ తరాలవారు మనల్ని క్షమించరు. సృష్టికర్త మరియు అతడు సృష్టించిన ప్రాణుల యొక్క హక్కుల పట్ల శ్రద్ధ చూపడానికి ప్రపంచానికి ఇంకా సమయము మించిపోలేదు.

ఇప్పుడు, ప్రపంచము యొక్క పురోగమనంపై దృష్టి పెట్టడానికి ముందుగా, ఈ విధ్వంసము నుండి ప్రపంచాన్ని కాపాడేందుకు మనం అత్యవసరంగా మన ప్రయత్నాలను ముమ్మరం చేయడం చాలా ముఖ్యమని, నిజంగా అవసరమని నేను నమ్ముతున్నాను. మానవత్వమును సజీవంగా ఉంచగల ఏకైక హామీదారుగా మానవాళి తన సృష్టికర్తను గుర్తించాల్సిన తక్షణావశ్యకత ఉంది. లేకపోతే, ప్రపంచము అతి వేగంగా స్వీయవిధ్వంసము వైపుకు అడుగులు వేస్తుంది. నేడు మానవుడు గనక నిజంగా శాంతిని నెలకొల్పుటలో విజయవంతము కావాలనుకొంటే, అప్పుడు ఇతరులలో తప్పులు వెతకడానికి బదులుగా తనలోని సైతాన్ ను అదుపు చేయడానికి ప్రయత్నించాలి. తనలోని చెడును తొలగించుకోవడం ద్వారా, ఒక వ్యక్తి న్యాయానికి సంబంధించి ఒక అద్భుతమైన ఉదాహరణను చూపాల్సి ఉంటుంది. ఇతరుల పట్ల ఈ మితిమీరిన శతృత్వాలు పూర్తిగా మానవ విలువలను

తుడిచివేస్తున్నాయని మరియు ప్రపంచాన్ని నిర్మూలించే వైపుకు నడిపిస్తున్నాయని నేను తరచుగా ప్రపంచానికి గుర్తు చేస్తున్నాను.

ప్రపంచములో మీకు చాలా పలుకుబడి ఉంది కాబట్టి, దేవుడు ఏర్పాటు చేసియున్న సహజ సమతుల్యతకు అడ్డంకులు కల్పించడం ద్వారా అవి అతి వేగంగా వినాశనం వైపుకు కదులుతున్నాయని ఈ సువిశాల ప్రపంచానికి మీరు తెలియ జేయవలసిందిగా నేను మిమ్మల్ని ఒత్తిడి చేస్తున్నాను. ఈ సందేశమును ఇంతకు మునుపటికంటే, మున్ముందుకు మరియు విస్తృతంగా ఎంతో అధిక ప్రాధాన్యతతో అందించవలసిన అవసరం ఎంతో ఉంది.

ప్రపంచములోని మతాలన్నింటికీ మత సామరస్యము యొక్క అవసరం ఉంది. ప్రపంచ ప్రజలందరూ ప్రేమ యొక్క స్ఫూర్తిని, ఆప్యాయతను మరియు సోదరభావాన్ని పెంపొందించుకొనాల్సి ఉంది. మనమందరమూ మన బాధ్యతలను అర్థం చేసుకొని శాంతి మరియు ప్రేమ భావాలను నెలకొల్పడానికి, మరియు ప్రపంచములో మన సృష్టికర్తను గుర్తించడంలో మన వంతు పాత్రను పోషించాల్సిందిగా నా ప్రార్థన. మనకు మనముగా ప్రార్థిద్దాం, మరియు ప్రపంచ విధ్వంసాన్ని నివారించమని మనం క్రమం తప్పకుండా అల్లాహ్ ను వేడుకొందాం. మనం ఆ విధ్వంసము నుండి రక్షింపబడాలని నేను ప్రార్థిస్తాను.

మీ విశ్వాసపాత్రుడు,

మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
31-10-2011

# ఇజ్రాయెల్ ప్రధాన మంత్రికి లేఖ

بسم الله الرحمن الرحيم
نحمده ونصلي على رسوله الكريم
وعلى عبده المسيح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
ھو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

శ్రీ బెంజమిన్ నెతన్యాహు గారి దివ్య సముఖమునకు
ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి
జెరూసలేమ్

26 ఫిబ్రవరి 2012

ప్రియమైన ప్రధాన మంత్రి గారూ,
నేను ఇటీవలనే గౌరవనీయులు ఇజ్రాయెల్ అధ్యక్షులు షిమోన్ పెరెస్ గారికి, ప్రస్తుతం ప్రపంచంలోఉత్పన్నమవుతున్న ప్రమాదకర వ్యవహారాలకు సంబంధించి ఒక లేఖను పంపించాను. అత్యంత వేగంగా మారుతున్న పరిణామాల నేపధ్యంలో, మీరు మీ దేశ ప్రభుత్వాధినేత కాబట్టి, నా సందేశాన్ని మీకు కూడా అందజేయడం అవసరమని నేను భావించాను.
మీ దేశ చరిత్ర, ప్రవక్తలతో మరియు దివ్య ప్రవచనాలతో చాలా దగ్గరి సంబంధము కలిగి ఉంది. నిజంగా, ఇజ్రాయెల్ బిడ్డల ప్రవక్తలు మీ దేశ భవిష్యత్తు గురించి చాలా స్పష్టమైన ప్రవచనాలు చేసియున్నారు. ప్రవక్త యొక్క బోధనల పట్ల అవిధేయత మరియు వారి ప్రవచనాల పట్ల నిర్లక్ష్యము ఫలితంగా, ఇజ్రాయెల్ బిడ్డలు కష్టాలు మరియు ఇబ్బందులతో బాధపడాల్సి వచ్చింది. ఒకవేళ మీ దేశ నాయకులు గనక ప్రవక్తలకు గట్టి విధేయులుగా ఉండినట్లయితే, వారు దురదృష్టాలు మరియు బాధల నుండి

రక్షింపబడియుండేవారు. కావున, ప్రవక్తల యొక్క ప్రవచనాలకు మరియు ఆదేశాలను అనుసరించడం మీ విద్యుక్త ధర్మము లేదా అంతకంటే ఎక్కువకావచ్చు.

పవిత్ర ప్రవక్త మొహమ్మద్(అల్లాహ్ యొక్క శాంతి మరియు ఆశీస్సులు అతనిపై ఉండు గాక) యొక్క సేవకుడిగా పంపబడిన ప్రామాణిక మెస్సియా మరియు ఇమామ్ మాహ్దీ (అతనిపై శాంతి ఉండుగాక) యొక్క ఖలీఫాగా నేను మీతో సంభాషిస్తున్నాను; మరియు పవిత్ర ప్రవక్త (అల్లాహ్ యొక్క శాంతి మరియు ఆశీస్సులు అతనిపై ఉండు గాక), మోషే (అతనిపై శాంతి ఉండుగాక) రూపములోని ఇజ్రాయెల్ బిడ్డల సహోదరులందరికీ దయను పంచాడు (ద్వితీయోపదేశ కాండము 18:18). అందువల్ల, దేవుడి సందేశాన్ని మీకు గుర్తు చేయడం నా ధర్మము. దేవుడి పిలుపును శ్రద్ధగా ఆలకించిన వారిలోనూ మరియు ఈ భూమి మరియు స్వర్గానికి అధిపతి అయిన సర్వోన్నతుడి మార్గదర్శకత్వమును అనుసరించి సరియైన మార్గమును ఎంచుకోవటంలో విజయవంతమైన వారిలోనూ మీరు కూడా లెక్కించబడగలరని నేను ఆశిస్తున్నాను.

మీరు ఇరాన్ పై దాడి చేసేందుకు సన్నద్ధమవుతున్నారని ఇటీవలి వార్తల్లో వింటున్నాము. ఇంకా, ఒక ప్రపంచ యుద్ధము యొక్క భయంకర ప్రభావము సరిగ్గా మీ ముందే నిలిచి ఉంది. గత ప్రపంచ యుద్ధములో, మిలియన్ల కొద్దీ ఇతర ప్రజలు మరణించగా, వందల వేల సంఖ్యలోని యూదులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ప్రధాన మంత్రిగా మీ దేశ ప్రజల ప్రాణాలను కాపాడటం మీ బాధ్యత. ప్రపంచయుద్ధము కేవలం రెండు దేశాల మధ్య మాత్రమే జరగడం లేదని, కొన్ని కూటములు ఏర్పాటు కాబోతున్నాయనీ ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు సూచిస్తున్నాయి.

ప్రపంచ యుద్ధ విస్ఫోటనం జరగబోతున్నదనే భయమే చాలా తీవ్రమైన విషయము. ముస్లిములు, క్రైస్తవులు మరియు యూదుల జీవితాలు అన్నీ అందుకు పణంగా ఉంచబడతాయి. అటువంటి యుద్ధమే గనక సంభవిస్తే, అది మానవ విధ్వంసానికి ఒక గొలుసు ప్రతిక్రియయే అవుతుంది. ఈ వినాశనం యొక్క ప్రభావాలు అంగవైకల్యముగా లేదా అవయవలోపాలతో జన్మించేలాగా

భవిష్యత్ తరాల వారికి శాపాలవుతాయి. నిస్సందేహంగా అట్టి యుద్ధ భూమి అణ్వాయుధాల రణరంగముగానే ఉంటుంది కాబట్టి ఇది అనివార్యమవుతుంది. కాబట్టి, ప్రపంచ యుద్ధపు గుప్పిట్లోకి ప్రపంచము వెళ్ళకుండా తగిన విధంగా కృషి చేసి, విశ్వ వినాశనము నుండి ప్రపంచాన్ని కాపాడవలసిందిగా నా ప్రార్థన. బలప్రయోగముతో వివాదాలను పరిష్కరించుకోవాలనుకునేదానికి బదులుగా, సామరస్య పూర్వక చర్చల ద్వారా పరిష్కరించుకొనేందుకు మీరు ప్రయత్నించాలి. తద్వారా భవిష్యత్ తరాల వారికి అంగవైకల్య మరియు అవయవలోపాల జీవితాన్ని కానుకగా ఇవ్వడానికి బదులుగా మంచి ఉజ్వల భవిష్యత్తును ఇవ్వగలుగుతారు.

మీ బోధనలలో మొదటగా జాబుర్ అధ్యాయము నుండి గ్రహించిన ఈ క్రింది వాక్యాల ద్వారా నా అభిప్రాయాలను వ్యక్తీకరించేందుకు ప్రయత్నిస్తాను:

'పాపము చేయువారి పట్ల కోపము వహించవద్దు. తప్పు చేయువారిని ద్వేషించవద్దు. త్వరలోనే వారు గడ్డిలాగా కోయబడుదురు, మరియు పచ్చగడ్డిలాగా తల వంచుకొందురు. దేవుడిపై విశ్వాసము ఉంచండి, మరియు మంచిని చేయండి. నేలపై సురక్షిత పచ్చికపై పరుండండి. మీకు మీరుగా దేవుడిని ఆస్వాదించండి, అతడు మీ హృదయములోని కోరికలను ఈడేరుస్తాడు. దేవుడి వైపుకు మీ మార్గానికి నిబద్ధులు కండి. అతనిలో విశ్వాసముంచండి, అతడు దానిని నెరవేరుస్తాడు: అతడు మీ ధర్మమును ఉషోదయము లాగా ముందుకు తీసుకువెళతాడు మరియు మీ న్యాయాన్ని మిట్టమధ్యాహ్నపు సూర్యుడిలాగా నిలబెడతాడు. మిగిలినదానిని దేవుడిపై వదిలేయండి, అతని కోసం ఓపికతో వేచి చూడండి. మనిషి చేసే వికృత చేష్టలను తన మార్గములో తాను చూస్తుంటాడు కాబట్టి అతడిపై కినుక వహించకు. కోపమును వదిలిపెట్టు, కోపము కేవలం తప్పులు చేయడానికే దారి తీస్తుంది. పాపము చేయువారు వదిలిపేయ బడతారు, అయితే దేవుడి కోసం వేచిచూసే వారు భూమికి వారసులుగా ఉండిపోతారు. ఇంకా, కొద్ది కాలము వేచి చూస్తే దుష్టులు ఉండబోరు. అవును, మీరు వారెక్కడున్నదీ చూడాలనుకున్నప్పటికీ, అతడు అక్కడ లేడు. అయితే, మర్యాదస్థులు

భూమికి వారసత్వంగా ఉంటారు, మరియు వారు సంపూర్ణమైన శాంతితో జీవిస్తారు.' (జాబుర్,37:1-11)

అదే విధంగా, మనము తోరాలో చూస్తాము:

'నీవు నీయొక్క భారమును అది చిన్నదైనా, పెద్దదైనా మోయవలసిన అవసరము లేదు. వారు గొప్ప మరియు చిన్న తారతమ్య భారమును కలిగి యుండరు. [అయితే] వారు ఖచ్చితమైన బరువు బాధ్యతలను కలిగియుంది, వాటిని న్యాయంగా కొలిచే జ్ఞానమును కలిగియుంటారు. వారికి రోజులు తేలికగా ఉండవచ్చు, ప్రభువు వారికి శక్తిని ప్రసాదించి ఉంటాడు. వారు చేయు పనులన్నింటిపైనా, [మరియు] వారు చేసే తప్పులన్నింటికీ, [ఉండి] ప్రభువును చేరుకొనుటకు అసహాయులై ఉంటారు.' (ద్వితీయోపదేశ కాండము, 25:13-16)

అందువల్ల, ప్రపంచ నాయకులు మరియు ప్రత్యేకించి మీరు పాలన తలంపును బలవంతంగా ఎత్తివేసి, బలహీనులను అణచివేయడం నుండి మిమ్మల్ని మీరు పునరుద్ధరించుకోవాలి. అందుకు బదులుగా, న్యాయము మరియు శాంతిని విస్తరింపజేయడానికి కృషి చేయాలి. అలా చేయడం వల్ల మీకు మీరుగా శాంతిగా ఉంటారు, మీరు బలోపేతమై, ప్రపంచ శాంతి కూడా వర్ధిల్లుతుంది.

మీరు మరియు ఇతర ప్రపంచ నాయకులు నా సందేశాన్ని అర్థం చేసుకొని, మీ గమ్యాన్ని మరియు స్థితిని గుర్తించి మీ బాధ్యతలను నిర్వర్తించవలసిందిగా మీకిదే నా ప్రార్థన.

మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
26-02-2012

# ఇరాన్ స్లామిక్ రిపబ్లిక్ అధ్యక్షుల వారికి లేఖ

بسم الله الرحمن الرحيم
نحمده و نصلي على رسوله الكريم
وعلى عبده المسيح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
هو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

అత్యంత గౌరవనీయులు
ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ అధ్యక్షులు మహమూద్ అహ్మదీ నేజాద్
టెహ్రాన్

7 మార్చి 2012

ప్రియమైన ప్రెసిడెంటు గారూ,
అస్సలామో అలైకుమ్ వా రహమతుల్లాహే వా బరకతోహు,

ప్రపంచములో నెలకొన్న నేటి భయంకర పరిస్థితుల నేపథ్యంలో, మీరు ఇరాన్ దేశమునకు అధ్యక్షులుగా ఉన్నారు కాబట్టి, మరియు మీ దేశ భవిష్యత్తు మరియు ఉత్తరోత్తరా ప్రపంచము యొక్క భవిష్యత్తు గురించిన నిర్ణయాధికారమును మీరు కలిగియున్నారు కాబట్టి మీకు ఈ లేఖ వ్రాయడం అవసరమని నాకు అనిపించింది. ప్రస్తుతము ప్రపంచములో గొప్ప సంఘర్షణ మరియు అవిశ్రాంతత నెలకొని ఉంది. కొన్ని ప్రాంతాలలో చిన్నపాటి యుద్ధాలు కూడా రగులుతున్నాయి. మరి కొన్ని చోట్ల అగ్ర రాజ్యాలు శాంతి నెలకొల్పే మిషతో ప్రయత్నం చేస్తున్నాయి. ప్రతి దేశము కూడా ఇతర దేశాలకు మద్దతును ఇవ్వడంలోనో లేదా వ్యతిరేకించడంలోనో నిమగ్నమై ఉన్నాయి. అయితే, న్యాయము యొక్క అవసరాలు మాత్రం తీరలేదు. మనం ప్రస్తుత

ప్రపంచ పరిస్థితులను గనక గమనించినట్లయితే, మరో ప్రపంచ యుద్ధానికి అంకురార్పణ జరిగిపోయిందనే విషయాన్ని గమనించడం విచారకరం. అనేక దేశాలు, పెద్దవీ, చిన్నవీ కూడా అణ్వాయుధాలను కలిగి ఉన్నాయి, కక్షలు, కార్పణ్యాలూ పెరిగిపోతున్నాయి.

అటువంటి సంకటపరిస్థితుల్లో, దాదాపుగా మన ముందు మూడవ ప్రపంచ యుద్ధము అల్లుకొంటోంది. మీకు అందరికీ తెలిసినట్లుగా అణ్వాయుధాలు అందుబాటులో ఉన్నాయంటే, మూడవ ప్రపంచ యుద్ధము అణ్వస్త్ర యుద్ధంగానే ఉంటుందని అర్థము. దాని ఆఖరి ఫలితం అతి భయంకరంగా ఉంటుంది. కాగా, దీర్ఘకాలిక ప్రభావాలు భవిష్యత్ తరాల వారిని అంగవైకల్యము కలవారిగానూ, లేదా లోపాలతో జన్మించిన వారిగానూ ఫలితాలనిస్తాయి.

ప్రపంచములో శాంతిని నెలకొల్పడానికి మరియు రహమతుల్లీల్ ఆలమీన్– మానవాళికి దయగా దేవుడిచే పంపబడిన పవిత్ర ప్రవక్త మొహమ్మద్ (pbuh) శిష్యులుగా, ప్రపంచము అటువంటి దురదృష్టముతో బాధ పడే పని చేయము మరియు చేయజాలమని నా నమ్మకం. అందుకనే, ప్రపంచములో ఇరాన్ కూడా ఒక గణనీయమైన శక్తి కల దేశమే కాబట్టి, మూడవ ప్రపంచ యుద్ధమును నివారించడానికి అది తన వంతు పాత్రను పోషించాలనేది మీకు నా అభ్యర్థన. అగ్ర రాజ్యాలు ద్వంద్వ ప్రమాణాలతో ప్రవర్తిస్తాయనేది నిర్ద్వంద్వంగా  వాస్తవము. వారి అన్యాయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు అవిశ్రాంతత మరియు ఆందోళనలు వ్యాపించేందుకు కారణమయ్యాయి. అయినప్పటికీ, కొన్ని ముస్లిమ్ సమూహాలు అసమంజసంగా ప్రవర్తిస్తూ, ఇస్లామ్ బోధనలకు వ్యతిరేకంగా పని చేస్తున్నాయనే వాస్తవాన్ని మనం విస్మరించలేము. ప్రపంచ అగ్రరాజ్యాలు తమ స్వార్థ ప్రయోజనాలను తీర్చుకొనేందుకు దీనిని పేద ముస్లిమ్ దేశాలకు వ్యతిరేకమైన అవకాశంగా తీసుకొంటున్నాయి. అందువల్ల, మీరు మూడవ ప్రపంచ యుద్ధము నుండి మానవాళిని కాపాడేందుకై అన్ని రకాల ప్రయత్నాలనూ మరియు శక్తి యుక్తులనూ ఉపయోగించాలని నేను మరొక్కసారి మిమ్ముల్ని కోరుతున్నాను. ఏ దేశము పట్ల వైరము అయినా న్యాయమైన రీతిలో

ప్రవర్తించుటకు అది ఆటంకం కాకూడదని పవిత్ర ఖురాన్ ముస్లిములకు బోధిస్తుంది. సూరాహ్ అల్ మైదాహ్ లో, అల్లాహ్ మనకు ఇలా సూచిస్తారు: "మరియు ప్రజల యొక్క శతృత్వము, పవిత్ర మశీదు నుండి మిమ్మల్ని దాచియున్నట్టిది, హద్దుమీరుటకు మీలో ప్రవేశించకుండు గాక! మరియు ధర్మము మరియు దైవభక్తి యందు ఒకరినొకరు సహాయము చేసుకొందురు గాక; అయితే, పాపము చేయుటలోను మరియు అతిక్రమించుటలోనూ మరొకరికి సాయపడకుందురు గాక! మరియు, అల్లాహ్ పట్ల భీతి వహించండి; కచ్చితంగా, శిక్షించుటలో అల్లాహ్ తీవ్రముగా ఉంటారు." (చ.5:వ.3) అదే విధంగా, పవిత్ర ఖురాన్ యొక్క అదే అధ్యాయమునందు, మనము ముస్లిములకు ఇవ్వబడిన ఈ క్రింది ఆదేశాలను కనుగొంటాము:

"ఓ విశ్వసించువారలారా! అల్లాహ్ విషయంగా, సమానతకు సాక్ష్యంగా దానిని భరిస్తూ స్థిరచిత్తముతో ఉండండి; మరియు న్యాయము తప్పి ప్రవర్తించే విధంగా మనుషుల్లో గల శతృత్వ భావనలను మీలో ప్రవేశించనీయకండి. ఎల్లప్పుడూ న్యాయముగా ఉండండి, అది ధర్మానికి దగ్గరగా ఉంటుంది. మరియు అల్లాహ్ పట్ల భయభక్తులతో ఉండండి. కచ్చితంగా మీరేమి చేస్తున్నారో అల్లాహ్ గమనిస్తూనే ఉంటాడు."(చ.5:వ.9)

కాబట్టి, కేవలం ద్వేషము మరియు వైరము ఆధారంగా చేసుకొని మీరు మరొక దేశాన్ని వ్యతిరేకించకూడదు. ఇజ్రాయెల్ తన హద్దులను మీరిందని మరియు దాని దృష్టి ఇరాన్ మీద పడిందనీ నేను ఒప్పుకొంటాను. నిజంగా, ఏదైనా దేశము మీ దేశానికి వ్యతిరేకంగా అతిక్రమిస్తే, సహజంగా మీకు మిమ్మల్ని సమర్థించుకొనే హక్కు ఉంటుంది. అయినప్పటికీ, సాధ్యమైనంత వరకూ వివాదాలను రాజీ చర్చలు మరియు దౌత్యము ద్వారా పరిష్కరించుకోవాలి. ఇది మీకు నా వినమ్ర పూర్వక అభ్యర్ధన. శక్తిని ఉపయోగించడం బదులుగా చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించండి.

నేను ఈ అభ్యర్ధన చేయడానికి కారణమేమిటంటే, నేను,ఈ శకానికి దేవుడు ఎంపిక చేసుకొని, పవిత్ర ప్రవక్త మొహమ్మద్ (pbuh) యొక్క నిజమైన

సేవకుడిగా వచ్చి, ప్రామాణిక మెస్సియా మరియు ఇమామ్ మాహ్దీగా చెప్పుకొన్న వ్యక్తి యొక్క అనుచరుడను. మానవాళిని దేవుడికి దగ్గరగా తీసుకురావడం మరియు మన గురువు, మార్గదర్శకుడు అయిన రహమతుల్లీల్ ఆలామీన్- సర్వమానవాళికీ దయామయుడు- పవిత్ర ప్రవక్త (pbuh) మనకు చూపిన రీతిలో ప్రజల హక్కులను పరిరక్షించడం అతని లక్ష్యము. సర్వ ప్రజలకూ దేవుడైన అల్లాహ్, ఈ సుందరమైన బోధనను అర్థం చేసుకొనేలా ముస్లిమ్ ఉమ్మాను ఆశీర్వదించుగాక!

వాస్సలామ్,
మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
07-03-2012

# అమెరికా సంయుక్త రాష్ట్రముల

# అధ్యక్షుల వారికి లేఖ

بسم الله الرحمن الرحيم
نحمده و نصلي على رسوله الكريم
وعلى عبده المسيح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
هو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

ప్రెసిడెంట్ బరాక్ ఒబామా గారు
అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షులు
ది వైట్ హౌస్
1600 పెన్సిల్వేనియా అవెన్యూ NW
వాషింగ్టన్ డి.సి.

8 మార్చి 2012

ప్రియమైన ప్రెసిడెంటు గారూ,

ప్రపంచములో నెలకొన్న నేటి భయంకర పరిస్థితుల నేపథ్యంలో, ప్రపంచము యొక్క అగ్రరాజ్యమైన అమెరికా సంయుక్త రాష్ట్రాలకు మీరు అధ్యక్షులుగా ఉన్నారు కాబట్టి, మరియు మీ దేశ భవిష్యత్తు మరియు ఉత్తరోత్తరా ప్రపంచము యొక్క భవిష్యత్తు గురించిన నిర్ణయాధికారమును మీరు కలిగియున్నారు కాబట్టి మీకు ఈ లేఖ వ్రాయడం అవసరమని నాకు అనిపించింది. దురదృష్టవశాత్తూ, ఈ సంక్షోభము నెలకొన్న ప్రాంతాల్లో శాంతిని స్థాపించే దిశగా చేసిన తమ ప్రయత్నాలలో అగ్రరాజ్యాలు ఆశించినంతగా విజయం సాధించలేకపోయాయి. ప్రపంచవ్యాప్తంగా, దాదాపుగా ప్రతి దేశమూ ఇతర దేశాలకు మద్దతునివ్వడంలోనో లేదా వ్యతిరేకించడంలోనో నిమగ్నమై ఉన్నట్లుగా మనం గమనిస్తున్నాము. అయినప్పటికీ, న్యాయానికి కావాల్సిన

అవసరాలు తీర్చబడలేదు. మనం ఇప్పుడు ప్రపంచ పరిస్థితులను గనక గమనించినట్లయితే, మరొక ప్రపంచ యుద్ధానికి పునాది పడినట్లుగా గమనించడం చాలా విచారించదగిన విషయము. అనేక పెద్ద మరియు చిన్న దేశాలు కూడా నేడు అణ్వాయుధాలను కలిగి ఉన్నాయి. దేశాల మధ్య కక్షలు కార్పణ్యాలు పెరిగిపోతున్నాయి. అటువంటి సంకటపరిస్థితుల్లో, దాదాపుగా మన ముందు మూడవ ప్రపంచ యుద్ధము అల్లుకొంటోంది. అటువంటి యుద్ధము కచ్చితంగా అణ్వాయుధాలతోనే కూడి ఉంటుంది; కాబట్టి, ఒక భయంకర మారణహోమం వైపుకు మనం అడుగులు వేస్తున్నాము. రెండవ ప్రపంచ యుద్ధము తర్వాత ఒకవేళ సమానత మరియు న్యాయము యొక్క మార్గమును గనక అనుసరించియుండినట్లయితే, మరొక్కసారి యుద్ధ కీలలు చుట్టుముట్టేట్లుగా ప్రపంచము ఉన్న ప్రస్తుత గంభీర స్థితిని మనం చూసి ఉండేవాళ్ళము కాదు.

మనందరికీ తెలిసినట్లుగా, దేశాల కూటమి యొక్క వైఫల్యము మరియు 1932 లో మొదలయిన ఆర్థిక సంక్షోభము రెండవ ప్రపంచ యుద్ధమునకు దారి తీసిన ప్రధాన కారణాలుగా ఉండినాయి. నేడు, 1932 నాటి ఆర్థిక సంక్షోభానికీ మరియు నేటి ఆర్థిక సంక్షోభానికీ మధ్య అనేక పోలికలు ఉన్నట్లుగా ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అటువంటి దేశాల మధ్యనే రాజకీయ మరియు ఆర్థిక సమస్యలు మరొక్క సారి యుద్ధాలకు మరియు అంతర్గత విభేదాలు అసమ్మతులకు దారితీసి, ఆ దేశాల మధ్య వైషమ్యాలకు దారితీస్తున్నట్లుగా మనం గమనిస్తున్నాము.

ఇది ఆఖరుకు, ప్రపంచ యుద్ధానికి సారథ్యము వహించే కొన్ని శక్తులు ప్రభుత్వ పగ్గాలు చేపట్టేలా ప్రభావాన్ని చూపుతుంది. చిన్న దేశాల తగాదాలను గనక రాజకీయచర్చలు లేదా దౌత్య పద్ధతుల ద్వారా పరిష్కరించలేనట్లయితే, అది ప్రపంచములో కొత్త కూటములు ఏర్పడటానికి దారి తీస్తుంది. ఇది ఒక మూడవ ప్రపంచ యుద్ధము యొక్క విస్ఫోటనానికి మొదటి మెట్టు కాగలదు. కాబట్టి ఇప్పుడు, ప్రపంచము యొక్క పురోగమనంపై దృష్టి పెట్టడానికి ముందుగా, ఈ విధ్వంసము నుండి

ప్రపచాన్ని కాపాడేందుకు మనం అత్యవసరంగా మన ప్రయత్నాలను ముమ్మరం చేయడం చాలా ముఖ్యమని, నిజంగా అవసరమని నేను నమ్ముతున్నాను. మానవత్వమును సజీవంగా ఉంచగల ఏకైక హామీ దారుగా మానవాళి తన సృష్టికర్తను గుర్తించాల్సిన తక్షణావశ్యకత ఉంది. లేకపోతే, ప్రపంచము అతి వేగంగా స్వీయ విధ్వంసము వైపుకు అడుగులు వేస్తుంది.

ఇతర దేశాలను అణచివేయడానికి బలప్రయోగము చేయడానికి బదులుగా, దౌత్యాన్ని, చర్చలను మరియు తెలివినీ ఉపయోగించ వలసిందిగా నేను మిమ్మల్ని మరియు నిజంగా ప్రపంచ నాయకులందరినీ కోరుతున్నాను. అమెరికా వంటి ప్రపంచ అగ్ర రాజ్యాలు శాంతి స్థాపన దిశగా తమ వంతు పాత్రను పోషించాల్సి ఉంది. ప్రపంచ సామరస్యతకు విఘాతం కలిగించే చిన్న దేశాల చర్యలను ఒక సాకుగా వారు తీసుకోకూడదు. ప్రస్తుతము, అణ్వాయుధాలు కేవలం ప్రపంచ అగ్రరాజ్యాల వద్ద మాత్రమే కాదు, చాలా చిన్న దేశాలు సైతమూ మహా విధ్వంసాన్ని సృష్టించగల మారణాయుధాలను కలిగి ఉన్నాయి. అధికారములో ఉన్న వారు తరచుగా ఆలోచన లేదా పరిగణన లేకుండా సంతోషంగా ఉండే నాయకులపై గురిపెడుతుంటారు. కావున, మూడవ ప్రపంచ యుద్ధము జరక్కుండా నివారించడానికై మీరు చేయగల సర్వ శక్తులనూ ఒడ్డవలసిందిగా నా వినమ్రపూర్వక ప్రార్థన.

ఈ కార్యములో గనక మనము విఫలమైతే, అటువంటి యుద్ధము యొక్క ప్రభావాలు మరియు యుద్ధానంతర పరిణామాలు కేవలం ఆసియా, ఐరోపా, మరియు అమెరికా లోని పేద దేశాలకు మాత్రమే పరిమితం కాదనే విషయానికి సంబంధించి మన మనసుల్లో ఎటువంటి సందేహమూ ఉండకూడదు; పైగా, మన చర్యల వల్ల కలిగే భయంకర పర్యవసానాలను మన భవిష్యత్ తరాలవారు భరించాల్సి యుంటుంది, మరియు ప్రపంచములో ప్రతి చోటా పిల్లలు అంగవైకల్యముతోనో లేదా లోపాలతోనో జన్మిస్తారు. ప్రపంచ విధ్వంసానికి కారణమైన తమ పెద్దలను వాళ్ళు ఎన్నటికీ క్షమించబోరు. కేవలం స్వార్థ ప్రయోజనాలు మాత్రమే చూసుకోకుండా,రాబోవు తరాల

సంక్షేమము మరియు వారి ఉజ్వల భవిష్యత్తు కొరకు మనం కృషి చేయాల్సిన అవసరం ఉంది.

నా ఈ సందేశాన్ని అర్థం చేసుకొని పాటించేలా ఆ సర్వవ్యాపి దేవదేవుడు మీకు, మరియు ప్రపంచ నాయకులకు అనుగ్రహం ప్రసాదించుగాక!

**మిర్జా మస్రూర్** అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
08-03-2012

# కెనడా ప్రధాన మంత్రికి లేఖ

بسم الله الرحمن الرحيم
نحمده و نصلي على رسوله الكريم
وعلى عبده المسيح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
هو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

శ్రీ స్టీఫెన్ హార్పర్
కెనడా ప్రధానమంత్రి గారికి,
ఒటావా, ఒంటారియో

8 మార్చి 2012

ప్రియమైన ప్రధాన మంత్రి గారూ,

ప్రపంచములో నెలకొన్న నేటి భయంకర పరిస్థితుల నేపధ్యంలో, కెనడా దేశానికి మీరు ప్రధాన మంత్రి కాబట్టి, మరియు మీ దేశ భవిష్యత్తు మరియు ఉత్తరోత్తరా ప్రపంచము యొక్క భవిష్యత్తు గురించిన నిర్ణయాధికారమును మీరు కలిగియున్నారు కాబట్టి మీకు ఈ లేఖ వ్రాయడం అవసరమని నాకు అనిపించింది. ప్రస్తుతము ప్రపంచమంతటా అవిశ్రాంతత మరియు తిరుగుబాటు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో చిన్న సైజు యుద్ధాలు కూడా పొడసూపుతున్నాయి.

దురదృష్టవశాత్తూ, ఈ సంక్షోభము నెలకొన్న ప్రాంతాల్లో శాంతిని స్థాపించే దిశగా చేసిన తమ ప్రయత్నాలలో అగ్రరాజ్యాలు ఆశించినంతగా విజయం సాధించలేకపోయాయి. ప్రపంచవ్యాప్తంగా, దాదాపుగా ప్రతి దేశమూ ఇతర దేశాలకు మద్దతునివ్వడంలోనో లేదా వ్యతిరేకించడంలోనో నిమగ్నమై

ఉన్నట్లుగా మనం గమనిస్తున్నాము. అయినప్పటికీ, న్యాయానికి కావాల్సిన అవసరాలు తీర్చబడలేదు. మనం ఇప్పుడు ప్రపంచ పరిస్థితులను గనక గమనించినట్లయితే, మరొక ప్రపంచ యుద్ధానికి పునాది పడినట్లుగా గమనించడం చాలా విచారించదగిన విషయము. అనేక పెద్ద మరియు చిన్న దేశాలు కూడా నేడు అణ్వాయుధాలను కలిగి ఉన్నాయి. దేశాల మధ్య కక్షలు కార్పణ్యాలు పెరిగిపోతున్నాయి. అటువంటి సంకటపరిస్థితుల్లో, దాదాపుగా మనముందు మూడవ ప్రపంచ యుద్ధము అల్లుకొంటోంది. అటువంటి యుద్ధము కచ్చితంగా అణ్వాయుధాలతోనే కూడి ఉంటుంది; కాబట్టి, ఒక భయంకర మారణహోమం వైపుకు మనం అడుగులు వేస్తున్నాము. రెండవ ప్రపంచ యుద్ధము తర్వాత ఒకవేళ సమానత మరియు న్యాయము యొక్క మార్గమును గనక అనుసరించియుండినట్లయితే, మరొక్కసారి యుద్ధ కీలలు చుట్టుముట్టేట్లుగా ప్రపంచము ఉన్న ప్రస్తుత గంభీర స్థితిని మనం చూసి ఉండేవాళ్ళము కాదు.

మనందరికీ తెలిసినట్లుగా, దేశాల కూటమి యొక్క వైఫల్యము మరియు 1932 లో మొదలయిన ఆర్థిక సంక్షోభము రెండవ ప్రపంచ యుద్ధమునకు దారి తీసిన ప్రధాన కారణాలుగా ఉండినాయి. నేడు, 1932 నాటి ఆర్థిక సంక్షోభానికీ మరియు నేటి ఆర్థిక సంక్షోభానికీ మధ్య అనేక పోలికలు ఉన్నట్లుగా ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

అటువంటి దేశాల మధ్యనే రాజకీయ మరియు ఆర్థిక సమస్యలు మరొక్క సారి యుద్ధాలకు మరియు అంతర్గత విభేదాలు అసమ్మతులకు దారితీసి, ఆ దేశాల మధ్య వైషమ్యాలకు దారితీస్తున్నాయి. ఇది ఆఖరుకు, ప్రపంచ యుద్ధానికి సారధ్యము వహించే కొన్ని శక్తులు ప్రభుత్వ పగ్గాలు చేపట్టేలా ప్రభావాన్ని చూపుతుంది. చిన్న దేశాల తగాదాలను గనక రాజకీయచర్చలు లేదా దౌత్య పద్ధతుల ద్వారా పరిష్కరించలేనట్లయితే, అది ప్రపంచములో కొత్త కూటములు ఏర్పడటానికి దారి తీస్తుంది. ఇది ఒక మూడవ ప్రపంచ యుద్ధము యొక్క విస్ఫోటనానికి మొదటి మెట్టు కాగలదు. కాబట్టి ఇప్పుడు, ప్రపంచము యొక్క పురోగమనంపై దృష్టి పెట్టడానికి ముందుగా, ఈ

విధ్వంసము నుండి ప్రపచాన్ని కాపాడేందుకు మనం అత్యవసరంగా మన ప్రయత్నాలను ముమ్మరం చేయడం చాలా ముఖ్యమని, నిజంగా అవసరమని నేను నమ్ముతున్నాను. మానవత్వమును సజీవంగా ఉంచగల ఏకైక హామీ దారుగా మానవాళి తన సృష్టికర్తను గుర్తించాల్సిన తక్షణావశ్యకత ఉంది. లేకపోతే, ప్రపంచము అతి వేగంగా స్వీయ విధ్వంసము వైపుకు అడుగులు వేస్తుంది.

ప్రపంచములో న్యాయానికి బద్ధమై ఉన్న దేశాలలో ఒకటిగా కెనడాకు విస్తృత పరిగణన ఉంది. మీ దేశము సాధారణంగా ఇతర దేశాల ఆంతరంగిక సమస్యలలో జోక్యం చేసుకోదు. పైగా,అహమదీయ ముస్లిమ్ సమాజము అయిన మేము, కెనడా ప్రజలతో ఒక ప్రత్యేక అనుబంధాన్ని కలిగి ఉన్నాము. కావున, పెద్ద మరియు చిన్న దేశాలు ఒక విధ్వంసకర మూడవ ప్రపంచ యుద్ధానికి నాయకత్వం వహించే పరిస్థితిని నివారించుటకు మీ శాయశక్తులా కృషి చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇతర దేశాలను అణచివేయడానికి బలప్రయోగము చేయడానికి బదులుగా, దౌత్యాన్ని, చర్చలను మరియు తెలివినీ ఉపయోగించ వలసిందిగా నేను మిమ్మల్ని మరియు నిజంగా ప్రపంచ నాయకులందరినీ కోరుతున్నాను. కెనడా వంటి ప్రపంచ అగ్ర రాజ్యాలు శాంతి స్థాపన దిశగా తమ వంతు పాత్రను పోషించాల్సి ఉంది. ప్రపంచ సామరస్యతకు విఘాతం కలిగించే చిన్న దేశాల చర్యలను ఒక సాకుగా వారు తీసుకోకూడదు. ప్రస్తుతము, అణ్వాయుధాలు కేవలం ప్రపంచ అగ్రరాజ్యాల వద్ద మాత్రమే కాదు, చాలా చిన్న దేశాలు సైతమూ మహా విధ్వంసాన్ని సృష్టించగల మారణాయుధాలను కలిగి ఉన్నాయి. అధికారములో ఉన్న వారు తరచుగా ఆలోచన లేదా పరిగణన లేకుండా సంతోషంగా ఉండే నాయకులపై గురిపెడుతుంటారు. కావున, మూడవ ప్రపంచ యుద్ధము జరక్కుండా నివారించడానికై మీరు చేయగల సర్వ శక్తులనూ ఒడ్డవలసిందిగా నా వినమ్రపూర్వక ప్రార్థన.

ఈ కార్యములో గనక మనము విఫలమైతే, అటువంటి యుద్ధము యొక్క ప్రభావాలు మరియు యుద్ధానంతర పరిణామాలు కేవలం ఆసియా, ఐరోపా, మరియు అమెరికా లోని పేద దేశాలకు మాత్రమే పరిమితం కాదనే విషయానికి సంబంధించి మన మనసుల్లో ఎటువంటి సందేహమూ ఉండకూడదు; పైగా, మన చర్యల వల్ల కలిగే భయంకర పర్యవసానాలను మన భవిష్యత్ తరాలవారు భరించాల్సి యుంటుంది, మరియు ప్రపంచములో ప్రతి చోటా పిల్లలు అంగవైకల్యముతోనో లేదా లోపాలతోనో జన్మిస్తారు. ప్రపంచ విధ్వంసానికి కారణమైన తమ పెద్దలను వాళ్ళు ఎన్నటికీ క్షమించబోరు. కేవలం స్వార్థ ప్రయోజనాలు మాత్రమే చూసుకోకుండా,రాబోవు తరాల సంక్షేమము మరియు వారి ఉజ్వల భవిష్యత్తు కొరకు మనం కృషి చేయాల్సిన అవసరం ఉంది.

నా ఈ సందేశాన్ని అర్థం చేసుకొని పాటించేలా ఆ సర్వవ్యాపి దేవదేవుడు మీకు, మరియు ప్రపంచ నాయకులకు అనుగ్రహం ప్రసాదించుగాక!

**మిర్జా మస్రూర్** అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
08-03-2012

# మక్కా మదీనా సేవకులు సవూది అరేబియా
# రాజు గారికి లేఖ

بسم الله الرحمن الرحيم
نحمده و نصلي على رسوله الكريم
وعلى عبده المسيح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
هو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

రెండు పవిత్ర స్థలాల సేవకులు
సౌదీ అరేబియా రాజ్యము యొక్క రాజు
అబ్దుల్లా బిన్-అజీజ్ అల్ సౌద్
రియాద్, సౌదీ అరేబియా

28 మర్చి 2012

గౌరవనీయ రాజు అబ్దుల్లా గారూ,
*అస్సలామొ అలైకుమ్ వా రహమతుల్లాహి వా బరకతోహు,*

ఒక అతి ముఖ్యమైన విషయం గురించి మీతో లేవనెత్తేందుకు నేను ఈ రోజున మీకు ఈ లేఖ వ్రాస్తున్నాను. ఎందుకంటే, రెండు పవిత్ర స్థలాల పోషకులు మరియు సౌదీ అరేబియా రాజ్యము యొక్క రాజుగా మీరు ముస్లిమ్ ఉమ్మాహ్ లో అత్యున్నత స్థానమును పొంది ఉన్నారు. మీ దేశము లోపల ఇస్లామ్ లో పేర్కొనబడిన రెండు అతి పవిత్ర స్థానాలు – మక్కా అల్-ముకర్రమా మరియు మదీనా అల్-మునవ్వారా ఉన్న కారణంగా, అవి ముస్లిముల విశ్వాసములో భాగంగా ప్రేమించబడుతున్నాయి. ఈ స్థానాలు ముస్లిములచే ఘనంగా పాలించబడిన ఆధ్యాత్మిక పురోగమన కేంద్రాలు కూడా అయి ఉన్నాయి. ఈ నేపధ్యంలో, ముస్లిములు అందరూ మరియు ముస్లిమ్ ప్రభుత్వాలు మీకు ఒక ప్రత్యేక స్థితిని ఆపాదిస్తున్నాయి. ఒక వైపు ఈ స్థితికి అది అవసరమై ఉండగా, మీరు ముస్లిమ్ ఉమ్మాహ్ కు మార్గదర్శనం చేయాల్సి ఉంది, మరో వైపు ముస్లిమ్ దేశాలలో శాంతి మరియు సామరస్యాలను నెలకొల్పడానికి పాటుపడాల్సి ఉంది. మీరు ముస్లిముల

మధ్య పరస్పర ప్రేమ మరియు సానుభూతిని పెంపొందించి, వారిని ఈ క్రింది విషయంగా వారిని చైతన్యపరచడానికి కూడా ప్రయత్నించాల్సి ఉంది:

ఆఖరుకు, సర్వ మానవాళి యొక్క ప్రయోజనాల కోసం మీరు యావత్ ప్రపంచములో శాంతి స్థాపనకు కృషి చేయాల్సి ఉంది. అహమదీయ ముస్లిమ్ జమా'త్ అధిపతి మరియు ప్రామాణిక మెస్సియా మరియు ఇమామ్ మాహ్దీ (అతనిపై శాంతి ఉండుగాక) యొక్క ఖలీఫాగా, అహమదీయ ముస్లిమ్ జమా'త్ మరియు ఇస్లామ్ యొక్క ఇతర విభాగాల మధ్య నెలకొనియున్న కొన్ని సైద్ధాంతిక విభేదాలకు అతీతంగా ప్రపంచ శాంతి స్థాపన కొరకు చేసే ప్రయత్నములో మనము ఐకమత్యముతో ఉండవలసిందిగా నా అభ్యర్థన. ప్రేమ మరియు శాంతి అధారంగా గల నిజమైన ఇస్లామ్ బోధనల విషయంగా ప్రపంచానికి అవగాహన కల్పించేందుకు మనం శాయశక్తులా కృషి చేయాల్సి ఉంది. ఇలా చేయడం వల్ల, మనం పాశ్చాత్య మరియు ప్రపంచదేశాల ప్రజలలో ఇస్లామ్ గురించి నెలకొనియున్నసాధారణమైన అపోహలను తొలగించగలుగుతాము. ఇతర దేశాలకు లేదా సమూహాలకు వ్యతిరేకంగా ఉన్న వైరము, మనము న్యాయమైన రీతిలో ప్రవర్తించడానికి ఒక అడ్డంకి కాకూడదు.

పవిత్ర ఖురాన్ యొక్క సూరాహ్ అల్ మైదాహ్ వచనము 3 లో, దేవదేవుడైన అల్లాహ్ ఇలా ప్రకటిస్తారు:

*"....మరియు ప్రజల యొక్క శతృత్వము, పవిత్ర మశీదు నుండి మిమ్మల్ని దాచియున్నట్టిది, హద్దుమీరుటకు మీలో ప్రవేశించకుండు గాక! మరియు ధర్మము మరియు దైవభక్తి యందు ఒకరినొకరు సహాయము చేసుకొందురు గాక; అయితే, పాపము చేయుటలోను మరియు అతిక్రమించుటలోనూ మరొకరికి సాయపడకుందురు గాక! మరియు, అల్లాహ్ పట్ల భీతి వహించండి; కచ్చితంగా, శిక్షించుటలో అల్లాహ్ తీవ్రముగా ఉంటారు."*

ఇది మనం గుర్తుంచుకొనవలసిన మార్గదర్శక సూత్రము. అందువల్ల, ప్రపంచానికి ఇస్లామ్ యొక్క సౌందర్య చిత్రాన్ని చూపగల మన విధిని మనం

నిర్వర్తించవచ్చు. ఇది గుండెల నిండా నింపుకొన్న ప్రేమ మరియు లోతైన దయతో కూడిన మనోభావాలతో ఈ విషయం గురించి మీ పాత్రను మీరు పోషించవలసిందిగా ప్రపంచవ్యాప్త ముస్లిములందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

నేడు ప్రపంచములో కొందరు రాజకీయవేత్తలు మరియు మేధావులనబడేవారు, పవిత్ర ప్రవక్త(అల్లాహ్ యొక్క శాంతి మరియు ఆశీస్సులు అతనిపై ఉండుగాక)ను అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నములో ఇస్లామ్ కు వ్యతిరేకంగా ద్వేష బీజాలను నాటుతున్నట్లుగా మనము గమనిస్తున్నాము. వారు తమ లక్ష్యాలను సాధించేందుకు పవిత్ర ఖురాన్ యొక్క బోధనలకు పూర్తిగా వక్రభాష్యం చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. పైగా, పాలస్తీన్ మరియు ఇజ్రాయెల్ దేశాల మధ్య సంక్షోభం నానాటికీ ముదురుతూనే ఉంది. ఇంకా ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య ఘర్షణలు ఆ దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా చెడిపోయేంత తీవ్ర స్థాయికి చేరాయి. ఈ పరిస్థితుల్లో, ముస్లిమ్ ఉమ్మాహ్ లో ఒక అత్యంత ప్రధానమైన నాయకుడిగా ఈ వివాదాలను న్యాయంగా మరియు సమానతతో పరిష్కరించేందుకు మీరు ప్రతి ప్రయత్నమూ చేయాల్సిన అవసరం ఉంది.  ఇస్లామ్ కు వ్యతిరేకంగా రగిలిస్తున్న ద్వేష పూరిత భావనలు ఎప్పుడు ఎక్కడ తటస్థించినా సాధ్యమైనంతవరకూ త్రిప్పికొట్టడానికి అహమదీయ ముస్లిమ్ జమా'త్ చేయగలిగినంతా చేసింది. యావత్ ముస్లిమ్ ఉమ్మాహ్  ఒక్కటిగా ఏకమై దీనిపట్ల ప్రయత్నాలు చేసేటంతవరకూ శాంతి స్థాపన జరగదు.

అందువల్ల, ఈ విషయంగా మీరు చేయగలిగిందంతా చేయాలని మీకు నా అభ్యర్థన. ఒకవేళ  మూడవ ప్రపంచయుద్ధము అంటూ నిజంగా జరిగే పరిస్థితి ఏర్పడితే, కనీసం అది ఏ ఒక్క ముస్లిమ్ దేశము వల్ల ఉత్పన్నము కాకుండా నిర్ధారించుకొనుటకు మనము ప్రయత్నించాలి. ఏ ముస్లిమ్ దేశమూ లేదా ప్రపంచములో ఎక్కడ ఉంటున్న ఏ ముస్లిమ్ వ్యక్తి కూడా, నేడు గానీ లేదా భవిష్యత్తులో గానీ, విశ్వవిపత్తును రగిల్చిన అపవాదును తమ భుజస్కంధాలపై వేసుకోవాలని అనుకోరు. ఒకవేళ ఇప్పుడు గనక ప్రపంచ యుద్ధము సంభవిస్తే, అది కచ్చితంగా అణ్వాయుధాలతోనే జరుగుతుంది

కాబట్టి, దానివల్ల కలిగే దీర్ఘకాలిక ప్రభావాలు, భవిష్యత్ తరాల వారు అంగవైకల్యముతో లేదా అవయవ లోపాలతో జన్మించే పరిస్థితికి దారి తీస్తాయి. మనం ఇప్పటికే రెండవ ప్రపంచ యుద్ధము సందర్భంగా జపాన్ యొక్క రెండు నగరాలపై అణుబాంబులు వేసిన పర్యవసానంగా, ఆ యుద్ధము మిగిల్చిన దారుణ విధ్వంసాన్ని కేవలం కొంతవరకు అనుభవించి ఉన్నాము.

కావున ఓ సౌదీ అరేబియా మహారాజా! మహా వినాశనం నుండి ప్రపంచాన్ని రక్షించడానికి మీ శక్తి సామర్థ్యాలను మరియు పలుకుబడినీ ఉపయోగించండి! దేవదేవుడైన అల్లాహ్ మీకు తన సహాయాన్ని మరియు తోడ్పాటునూ అందించుగాక. ఆమీన్.

మీకు మరియు యావత్ ముస్లిమ్ ఉమ్మాహ్ కొరకు ప్రార్థనలతో,

**మిర్జా మస్రూర్** అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
28-03-2012

# చైనా ప్రజా రిపబ్లిక్ ప్రధాన మంత్రికి లేఖ

بسم الله الرحمن الرحيم
نحمده و نصلي على رسوله الكريم
وعلى عبده المسيح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
هو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

అత్యంత గౌరవనీయులు,
చైనా ప్రజా రిపబ్లిక్ స్టేట్ కౌన్సిల్ యొక్క ఆధ్యులు
శ్రీ వెన్ జియాబావో
ఝోంగ్ నాన్హాయి, చైనా

9 ఏప్రిల్ 2012

ప్రియమైన ప్రీమియర్ గారూ,
నేను ఈ లేఖను మా అహమదీయ ముస్లిమ్ సమాజము యొక్క ఒక ప్రతినిధిచే మీకు పంపిస్తున్నాను. అతడు ఇజ్రాయెల్ లోని కబాబీర్ యందు మా సమాజము యొక్క అధ్యక్షుడు మరియు చైనా మైనారిటీల మంత్రి గారిచే ఆహ్వానించబడియున్నాడు. కబాబీర్ లోని మా మిషన్ హౌస్ కు చైనా మైనారిటీల డిప్యూటీ మంత్రి గారితో సహా చైనా యొక్క ఒక ప్రతినిధి బృందము చేసిన సందర్శన సందర్భంగా చైనా అధికారులకు మా ప్రతినిధి పరిచయం చేయబడి ఉన్నాడు.

అహమదీయ ముస్లిమ్ సమాజము అనునది ఇస్లామ్ యందు, ఈ శకములో ముస్లిములకు మార్గదర్శనం చేయడానికి మాహ్దీగానూ, క్రైస్తవులకు దిశానిర్దేశం చేయడానికి మెస్సయా గానూ మరియు సర్వమాళికీ ఒక మార్గదర్శకుడిగానూ, పవిత్ర ప్రవక్త మొహమ్మద్ (అతనిపై శాంతి ఉండుగాక) ప్రవచనాల ప్రకారము పంపించబడిన మెస్సియా మరియు

సంస్కర్తను అంగీకరించి విశ్వసించే ఒక విభాగము. అతడు ఇండియాలోని ఖాదియాన్ యొక్క హద్రత్ మిర్జా గులామ్ అహమద్(అతనిపై శాంతి ఉండుగాక). దేవదేవుడి ఆదేశాలను అనుసరించి అతడు 1889 లో అహమదీయ ముస్లిమ్ సమాజమును స్థాపించాడు. 1908 లో అతడు పరమపదించిన తరువాత, వందల వేల సంఖ్యలో ప్రజలు ఈ సమాజములో సభ్యులయ్యారు. అతని నిర్యాణము తర్వాత ఖిలాఫత్ సంస్థ స్థాపించబడింది. ప్రస్తుతము మేము 5వ ఖిలాఫత్ శకములో ఉంటూ, నేను ప్రామాణిక మెస్సియా (అతనిపై శాంతి ఉండుగాక) యొక్క 5 వ ఖలీఫాగా ఉంటున్నాను.

ఈ శకములో మత యుద్ధాలకు ముగింపు పలకాలన్నదే మా బోధన యొక్క అత్యంత ప్రాథమిక ముఖ్యాంశము. ఇంకా, ఎవ్వరైనా ఏదైనా బోధనను అందించాలనుకొన్నా లేదా వ్యాప్తి చేయాలనుకొన్నా, దానిని ప్రేమ, దయ మరియు సోదర భావము యొక్క స్ఫూర్తి మరియు అట్టి వాతావరణమునందు చేయాలనీ, తద్వారానే వారు శాంతి స్థాపన, సమ్మతి మరియు సామరస్యాలకు మార్గంగా ఉంటారనే అంశాన్ని మేము విశ్వసిస్తాము. ఇస్లామ్ యొక్క నిజమైన బోధనలను ఆధారంగా చేసుకొన్న ఈ ముఖ్యమైన అంశమును అహమదీయ ముస్లిమ్ సమాజము ప్రపంచ వ్యాప్తంగా ప్రోత్సహిస్తూ ప్రచారము చేస్తూ ఉంది. సమాజము ప్రస్తుతము ప్రపంచములోని 200 దేశాలకు విస్తరించి, మిలియన్ల కొద్దీ అనుయాయులను కలిగియుంది.

నేను ఈ క్రింది సందేశాన్ని మీకు ఇవ్వదలచుకొన్నాను: ప్రపంచము ప్రస్తుతం ఒక గొప్ప సంక్లిష్ట పరిస్థితుల్లో పయనిస్తూ ఉంది. నిజంగా, మనం ప్రపంచ యుద్ధానికి చాలా దగ్గరకు వడి వడిగా వెళుతున్నట్లు కనిపిస్తోంది. మీరు ఒక గొప్ప అగ్రరాజ్యానికి నాయకులుగా ఉన్నారు. అంతే కాకుండా, ప్రపంచము యొక్క జనాభాలో గణనీయమైన భాగం మీ ఏలుబడిలో ఉన్నారు. ఐక్యరాజ్య సమితిలో అవసరమైనప్పుడు వీటో చేసే అధికారము, హక్కు కూడా మీకు ఉంది. కాబట్టి, మన ముందు అల్లుకొని యున్న భారీ విధ్వంసము నుండి ప్రపంచాన్ని రక్షించుటలో మీ వంతు పాత్ర పోషించాలని ఈ సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మానవాళిని రక్షించడానికై జాతీయత, మతము,

కులము లేదా వర్గ తారతమ్యాలు చూపకుండా మనం సాధ్యమైనంతవరకూ కృషి చేయాలి. విప్లవానంతరము చైనాలో గొప్ప పురోగతి మరియు మార్పు వచ్చింది. మీ దేశపు గొప్ప నాయకుడైన గౌరవనీయులు మావో సేటుంగ్ అత్యున్నత నైతిక ప్రమాణాలకు పునాది రాయి వేశారు. దానినే మరో మాటల్లో అత్యంత విశిష్టమైన మానవ విలువలుగా చెప్పవచ్చు. దేవుడి ఉనికి పట్ల మీకు విశ్వాసము లేకపోయినప్పటికీ, మీ సూత్రాలు నైతికతపై ఆధారపడి ఉంటాయి. మా దేవుడు, అనగా, ఇస్లామ్ చే కొనియాడబడుతున్న దేవుడు ఖురాన్ ను మానవాళికి ఒక మార్గదర్శకంగా పేర్కొన్నాడనీ, మరియు ఖురాన్ మీరు పాటించేటటువంటి నైతిక విలువలన్నింటినీ నేర్పిస్తుందనీ, అయితే అది మరింత నైతిక మార్గదర్శకత్వాన్ని ఇస్తుందనీ నేను స్పష్టము చేయదలచుకొన్నాను. అది మానవాళికి సుస్థిరత్వాన్ని ప్రసాదించగల మరియు మానవ నైతిక విలువలతో కూడిన సుందరమైన బోధనలను కలిగియుంది. ఒకవేళ ప్రపంచము, ప్రత్యేకించి ముస్లిమ్ ప్రపంచము ఈ ఖురాన్ బోధనలను పాటించ గలిగితే, సమస్యలు మరియు సంక్షోభాలన్నీ పరిష్కరించబడతాయి, మరియు ఒక శాంతియుత మరియు సామరస్య పూర్వక వాతావరణము ఏర్పడుతుంది.

నేడు అహమదీయ ముస్లిమ్ సమాజము ఈ విషయంగా ప్రపంచము యొక్క ప్రతి భాగములోనూ కృషి చేయడానికి ప్రయత్నిస్తూ ఉంది. నేను చేపట్టిన మన శాంతి సదస్సుల ద్వారా మరియు అన్ని జీవన రంగాలకూ చెందిన వివిధ వర్గాల ప్రజలు మరియు సమూహాలతో నిర్వహించిన అసంఖ్యాక సమావేశాల ద్వారా, నేను ఈ కీలక లక్ష్యం గురించి గుర్తు చేస్తూనే ఉన్నాను. ప్రపంచ నాయకులు తెలివిగా వ్యవహరించి దేశాలు మరియు ప్రజల మధ్య పరస్పర ద్వేషభావాలకు తావు ఇవ్వకుండా, విశ్వ సంక్షోభాన్ని నివారించడానికి అట్టడుగు స్థాయి నుండీ చర్యలు తీసుకోవలసిందిగా నా విజ్ఞప్తి. గొప్ప అగ్ర రాజ్యాధినేతగా మీరు ప్రపంచ శాంతి స్థాపనలోమీ వంతు పాత్ర పోషించవలసిందిగా కూడా నేను కోరుతున్నాను. ప్రపంచ యుద్ధము యొక్క భయంకర పర్యవసానాల నుండి ప్రపంచాన్ని కాపాడండి. అటువంటి యుద్ధమే గనక సంభవించినట్లయితే, అది అణ్వాయుధాల ప్రయోగముతోడనే

ముగుస్తుంది. ఫలితంగా, ప్రపంచములోని కొన్నిదేశాల భాగాలు మరియు ప్రాంతాలు ఈ భూమి నుండి కనుమరుగయ్యే సంభావ్యత ఉంది.

ఒక అణు యుద్ధము యొక్క ప్రభావాలు మరియు యుద్ధానంతర పరిణామాలు తక్షణ విధ్వంసానికి మాత్రమే పరిమితం కావు. కాగా, దీర్ఘకాలిక ప్రభావాలు భవిష్యత్ తరాల వారిని అంగవైకల్యము కలవారిగానూ, లేదా లోపాలతో జన్మించిన వారిగానూ ఫలితాలనిస్తాయి. అందువల్ల, అటువంటి విషాదకర పర్యవసానాల నుండి మానవాళిని రక్షించే కృషిలో మీ శక్తి యుక్తులను, సామర్థ్యాలను, అర్హతలను మరియు వనరులనన్నింటినీ వెచ్చించండి. మీరు ఇలా చేసినందువల్ల ఆఖరుకు అది మీ దేశానికే ప్రయోజనం కలిగిస్తుంది. ప్రపంచములోని దేశాలన్నీ, పెద్దవీ, చిన్నవీ ఈ నా సందేశాన్ని అర్థం చేసుకోవలసిందని ప్రార్థిస్తున్నాను.

శుభాకాంక్షలు మరియు ప్రార్థనలతో,

మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
09-04-2012

# ఇంగ్లాండ్ ప్రధాన మంత్రికి లేఖ

بسم الله الرحمن الرحيم
نحمده و نصلي على رسوله الكريم
وعلى عبده المسيح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
هو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

గ్రేట్ బ్రిటన్ మరియు ఉత్తర ఐర్లాండ్ ల యునైటెడ్ కింగ్ డమ్ యొక్క ప్రధాన మంత్రి
రి. గౌ. డేవిడ్ కామెరాన్,
10 డౌనింగ్ స్ట్రీట్, లండన్ SW1A 2AA
యునైటెడ్ కింగ్ డమ్

15 ఏప్రిల్ 2012

ప్రియమైన ప్రధాన మంత్రి గారూ,

ప్రపంచములో నెలకొన్న నేటి భయంకర పరిస్థితుల నేపధ్యంలో, మీకు ఈ లేఖ వ్రాయడం అవసరమని నాకు అనిపించింది. యునైటెడ్ కింగ్ డమ్ దేశానికి ప్రధాన మంత్రిగా, మీరు మీ దేశ భవిష్యత్తు మరియు ఉత్తరోత్తరా ప్రపంచము యొక్క భవిష్యత్తుపై ప్రభావము చేసే నిర్ణయాలు చేయగల నిర్ణయాధికారము మీకు ఉన్నది.

ప్రస్తుతము ప్రపంచమంతటా యుద్ధమేఘాలు కమ్ముకొని ప్రశాంతత లోపించియున్న పరిస్థితులను మనము గమనిస్తున్నాము. స్వల్పస్థాయిలో దేశాల మధ్య తగాదాలు ఒక విశ్వ సంక్షోభానికి దారితీసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రపంచములో ప్రస్తుతమున్న స్థితి ఆర్థికంగా మరియు రాజకీయంగా కూడా 1932 నాటి పరిస్థితులను తలపిస్తున్నట్లుగా గమనిస్తున్నాము. ప్రస్తుతమున్న ప్రపంచ పరిస్థితులన్నింటినీ కలగలిపి

చూసినట్లయితే, రెండవ ప్రపంచ యుద్ధము సంభవించడానికి ముందు ఏవైతే గంభీరమైన పరిస్థితులు నెలకొని ఉండినాయో, దాదాపుగా అటువంటి పరిస్థితులే నేడు మనకు గోచరిస్తున్నాయి. ఒకవేళ ఇదే జ్వాలలు గనక రగలడం నిజంగా కొనసాగితే మనము ఒక మూడవ ప్రపంచ యుద్ధము యొక్క భయానక దృశ్యాన్ని చూస్తాము. అసంఖ్యాక పెద్ద, చిన్న దేశాల వద్ద నేడు అత్యంత విధ్వంసకారక అణ్వస్త్రాలు ఉండటం వల్ల, అటువంటి యుద్ధమే గనక జరిగితే నిస్సందేహంగా అది అణ్వస్త్ర సమరమే అవుతుంది. నేడు అందుబాటులో ఉన్న మారణాయుధాలు ఎంత శక్తివంతమైనవంటే, వాటిని గనక ప్రయోగించినట్లయితే, భవిష్యత్ తరాల వారు తీవ్ర అవకరులుగానూ మరియు మాంద్యము,వైకల్యము కలిగిన వారుగానూ జన్మించే తీవ్ర భయానక పరిస్థితి ఉంటుంది. రెండవ ప్రపంచ యుద్ధము సందర్భంగా రెండు నగరాలపై అణ్వాయుధ దాడి జరిగి అణుయుద్ధము యొక్క భీకర పరిస్థితిని మరియు తదనంతర నిస్సహాయ పర్యవసానాలను ఎదుర్కొన్న దేశము జపాన్. మరో ఆసక్తికర విషయము ఏమిటంటే, అంతటి భీకర విధ్వంసాన్ని సృష్టించిన ఆనాటి అణుబాంబులు, నేడు మరీ చిన్న దేశాలు సైతమూ కలిగియున్న అణు బాంబుల కంటే ఎంతో తక్కువ శక్తివంతమైనవి. కాబట్టి, జరగబోయే అత్యంత ప్రమాదకరమైన ఉత్పాతము నుండి మానవాళిని కాపాడేందుకు అగ్రరాజ్యాలు కలిసి కూర్చొని ఒక పరిష్కార మార్గాన్ని అన్వేషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అత్యంత భీతిని గొలిపే విషయము ఏమిటంటే, చిన్న దేశాల వద్ద గల అణ్వాయుధాల మీటలు, వినాశనాన్ని వినోదంగా చూస్తూ సంతోషించే కొన్ని పెద్ద దేశాల చేతిలో ఉండి, తమ పబ్బాన్ని గడుపుకోవడానికి గురిపెట్టబడే పరిస్థితి దాపురించి యుండడం. అంటే దాదాపుగా పిచ్చివాడి చేతిలో రాయి ఉన్నట్టు. ఆ వ్యక్తులకుసామర్థ్యమూ లేదు, లేదా వారి చర్యల వల్ల కలిగే భవిష్యత్ విధ్వంస పర్యవసానాల గురించి ఆలోచించగలిగిన పరిజ్ఞానమూ లేదు. అగ్రరాజ్యాలు గనక న్యాయంగా ప్రవర్తించి, చిన్న దేశాల ఆందోళనలను గనక పరిష్కరించుటకై తెలివైన నిర్ణయాలు తీసుకొనకపోతే, అప్పుడు పరిస్థితి

అదుపు తప్పి, ఊహించలేనంతటి విధ్వంసము జరిగిపోతుంది. శాంతిని కోరే అత్యధిక ప్రపంచ జనాభా సైతము, ఈ ప్రళయ విధ్వంసానికి బలయిపోతుంది.

కాబట్టి, అగ్రరాజ్యాధినేతలందరూ ఈ కఠోర వాస్తవాన్ని అర్థం చేసుకొని, మీ ఉద్దేశ్యాలు మరియు లక్ష్యాల సాధనకై కటువైన విధానాలు అవలంబించడం, బలప్రయోగముతో అణచివేయడం వంటి చర్యలకు పాల్పడకుండా న్యాయమును సుస్థిర పరచేందుకు అవసరమైన విధానాలు చేపట్టవలసిందిగా నా ప్రగాఢ ఆకాంక్ష మరియు ప్రార్థన.

ఇటీవలి గతాన్ని గనక మనము చూసినట్లయితే, బ్రిటన్ అనేక దేశాలను పరిపాలించి ప్రత్యేకించి భారత ఉపఖండము యొక్క భారత్ మరియు పాకిస్తాన్ లో ఉన్నత ప్రమాణాలు గల న్యాయము మరియు మతస్వేచ్ఛను నెలకొల్పి అక్కడినుండి వీడింది. అహమదీయ ముస్లిమ్ సమాజము యొక్క వ్యవస్థాపకుడు, ఘనత వహించిన మహారాణి విక్టోరియా వారిని, ఆమె యొక్క వజ్రోత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి, ఆమెకు ఇస్లామ్ గురించి వివరించినప్పుడు, అత్యంత ఔదార్యముతో, న్యాయంగా మరియు సమానత్వ దృష్టితో పరిపాలన గావిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వానికి విరివిగా అండదండలు అందించాలని అతడు ప్రత్యేకంగా దేవుణ్ణి ప్రార్థించాడు. న్యాయమైన విధానాలు మరియు మత స్వేచ్ఛ కల్పించినందుకు బ్రిటిష్ ప్రభుత్వమును అతడు గొప్పగా ప్రశంసించాడు. నేటి ప్రపంచములో, బ్రిటిష్ ప్రభుత్వము ఉపఖండములో పరిపాలన సాగించనప్పటికీ, బ్రిటిష్ సమాజముచే మరియు దాని చట్టాల ద్వారా ప్రతి వ్యక్తికీ కల్పించబడిన మతస్వేచ్ఛ మరియు సమాన హక్కులకు సంబంధించిన సూత్రాలు ఇప్పటికీ పాటించబడుతూ ఉన్నాయి. ఈ సంవత్సరం ఘనత వహించిన ఎలిజబెత్ మహారాణి వారి వజ్రోత్సవాలు జరుగుతున్న సందర్భములో, ప్రపంచానికి తన న్యాయ మరియు నిజాయితీకి సంబంధించిన ప్రమాణాలను ప్రదర్శించుకొనేందుకు బ్రిటన్ కు ఒక అవకాశము కలుగుతోంది. ఈ సమ న్యాయము పట్ల అవకాశంవచ్చినప్పుడల్లా అహమదీయ ముస్లిమ్ సమాజము యొక్క చరిత్ర తన కృతజ్ఞతలను తెలియజేసింది,భవిష్యత్తులో

కూడా తెలియజేస్తుంది. కేవలం మత సంబంధిత విషయాల పట్లమాత్రమే గాకుండా, ప్రతి అంశములోనూ  బ్రిటిష్ ప్రభుత్వానికి న్యాయము అనేది ఎప్పటికీ నిలిచిపోయే సద్గుణంగా ఉంటుంది. అన్ని అంశాల్లోనూ బ్రిటిష్ ప్రభుత్వము, గత మరియు ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో ప్రదర్శించిన మర్యాదకర తీరును ప్రపంచ వ్యాప్త శాంతి స్థాపనలో తన వంతు పాత్రనూ పోషించడం ఎప్పటికీ మరచిపోదు.

ప్రతి స్థాయిలోనూ మరియు ప్రతి దిశలోనూ మనం ద్వేష భావాలను రూపు మాపేందుకు మన శాయశక్తులా కృషి చేయాలని నా అభ్యర్థన. ఈ ప్రయత్నములో సఫలత సాధిస్తే మాత్రమే, మన భవిష్యత్తు తరాలవారికి ఉజ్వల భవిష్యత్తు యొక్క భరోసాను  కల్పించగలుగుతాము. ఏది ఏమైనా, ఈ కృషిలో గనక మనము విఫలమైనట్లయితే, మన చర్యల వల్ల సంభవించే అణుయుద్ధము యొక్క పర్యవసాన ఫలితంగా ప్రతిచోటా మన భవిష్యత్తు తరాలవారు భయంకర పరిణామాలను అనుభవించక తప్పదను విషయములో మన మనసుల్లో ఎటువంటి సందేహమూ ఉండాల్సిన అవసరములేదు. ప్రపంచ వినాశనానికి దారి తీసిన తమ పెద్దల తప్పులను వారు ఎన్నటికీ క్షమించరు. అభివృద్ధి చెందిన మరియు చెందుతున్న ప్రపంచములో ప్రభావము చూపగల దేశాల్లో బ్రిటన్ కూడా ఒకటి అని నేను మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. సమానత మరియు న్యాయానికై ఈ ప్రపంచానికి మీరు దిశానిర్దేశం చేయవచ్చు. కావున, ప్రపంచ శాంతిస్థాపనలో బ్రిటన్ ఒక గొప్ప పాత్ర పోషించాలని నేను ఆశిస్తున్నాను. ఈ సందేశాన్ని అర్థం చేసుకొనేలా భగవంతుడు మీకు శక్తిని ప్రసాదించు గాక!.
శుభాకాంక్షలు మరియు ప్రార్థనలతో ,

మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
15-04-2012

# జర్మనీ చాన్స్‌లర్ గారికి లేఖ

بسم اللہ الرحمن الرحیم
نحمدہ و نصلی علی رسولہ الکریم
وعلی عبدہ المسیح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
ھو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

అత్యంత గౌరవనీయురాలు, జర్మనీ వైస్ చాన్సలర్
ఆంజెలా మెర్కెల్, బుండెస్కాంజ్లెరాంట్
విల్లీ-బ్రాండ్ట్-స్ట్రీట్.1, 10557 బెర్లిన్

15 ఏప్రిల్ 2012

ప్రియమైన చాన్సలర్ గారూ,

ప్రపంచములో నెలకొన్న నేటి భయంకర పరిస్థితుల నేపధ్యంలో, మీకు ఈ లేఖ వ్రాయడం అవసరమని నాకు అనిపించింది. జర్మనీ దేశపు చాన్సలర్ గా, మీరు మీ దేశ భవిష్యత్తు మరియు ఉత్తరోత్తరా ప్రపంచము యొక్క భవిష్యత్తు గురించిన నిర్ణయాధికారమును మీరు కలిగియున్నారు. నేడు ప్రపంచము ఖండఖండాలుగా విభజించబడుతోంది. తీవ్రవాదము ప్రబలుతోంది, మరియు రాజకీయ మరియు ఆర్థిక పరిస్థితులు అధ్వాన్నమవుతున్నాయి. అన్ని రకాల విద్వేషాలను రూపు మాపి శాంతిని నెలకొల్పజేయవలసిన అత్యావశ్యకత ఉంది. ప్రతి వ్యక్తి యొక్క మనోభావాలను గౌరవించగలిగినప్పుడు మాత్రమే దీనిని సాధించడం సాధ్యమవుతుంది. అయినప్పటికీ, దానిని సరిగ్గా, నిజాయితీగా మరియు వాస్తవంగా అమలు చేయకపోతే, ప్రపంచ పరిస్థితి అతి వేగంగా అదుపు తప్పుతుంది. అనేక దేశాలు న్యాయము యొక్క అవసరాలను తీర్చడం లేదని మనము గమనిస్తున్నాము. ఫలితంగా మరొక ప్రపంచ యుద్ధానికి ఇప్పటికే పునాది పడిపోయింది.

అసంఖ్యాక పెద్ద, చిన్న దేశాల వద్ద నేడు అత్యంత విధ్వంసకారక అణ్వస్త్రాలు ఉన్నాయి. కనుక ప్రపంచ యుద్ధమే గనక జరిగితే అక్కడ సాంప్రదాయక ఆయుధాలు ఉపయోగించబడవు, నిస్సందేహంగా అది అణ్వస్త్ర సమరమే అవుతుంది. అణు సంక్షోభమువల్ల జరిగే వినాశనము అత్యంత విధ్వంసకరంగా ఉంటుంది. అది తక్షణ ఉత్పాతానికి మాత్రమే గాక, ఆ విధ్వంసము వల్ల భవిష్యత్ తరాల వారు తీవ్ర అవకరులుగానూ మరియు మాంద్యము, వైకల్యము కలిగిన వారుగానూ జన్మించే తీవ్ర భయానక పరిస్థితి మరియు తీవ్రమైన వైద్య మరియు అవయవ లోపాలతో కూడిన వారసత్వం ఉంటుంది.

ప్రపంచ శాంతిని నెలకొల్పాలంటే, నిజమైన న్యాయము అవసరమని మరియు ప్రజలందరి మనోభావాలు మరియు మత ఆచరణలు గౌరవించబడాల్సి ఉంటుందని నేను విశ్వసిస్తాను. అనేక పాశ్చాత్య దేశాలు, తమ తమ దేశాల సమస్యలను వారే పరస్పరము పరిష్కరించుకోవడానికి ముస్లిమ్ దేశాలతో సహా పేద లేదా అభివృద్ధి చెందని దేశాల ప్రజలను ఉదారంగా అనుమతించడాన్ని నేను అభినందిస్తున్నాను. నిస్సందేహంగా కొంతమంది చాలా తక్కువ సంఖ్యలో ముస్లిములమని చెప్పుకొనేవాళ్ళు పూర్తిగా అనుచితంగా ప్రవర్తిస్తూ పాశ్చాత్య దేశాల ప్రజల మనసుల్లో అపనమ్మకాన్ని కలిగిస్తున్నారు. అయినప్పటికీ, అటువంటి వాళ్ళ చర్యలకు ఇస్లామ్ తో ఎటువంటి సంబంధమూ లేదనేది సుస్పష్టము. అటువంటి తీవ్రవాదులు నిజంగా శాంతి, ప్రేమ మరియు సమ్మతి సందేశాన్ని ప్రపంచానికి అందించిన పవిత్ర ప్రవక్త మొహమ్మద్ (అతనిపై శాంతి ఉండుగాక) ను ప్రేమించేవారు కారు. నిజంగా, వేళ్ళపై లెక్కించగలిగిన సంఖ్యలో ఉన్న అటువంటి వ్యక్తుల చర్యలను మా మతము పట్ల అభ్యంతరము చెప్పడానికి గానీ, లేదా నిజాయితీ గల మరియు అమాయక ముస్లిముల మనోభావాలను బాధపెట్టడానికి ఉపయోగించుకోకూడదు.

సమాజములో శాంతి అనేది రెండు విధాలుగా జరిగే ప్రక్రియ, మరియు అన్ని పక్షాలు పరస్పర సమ్మతి దిశగా కలిసి పని చేస్తే మాత్రమే అది సాధ్యమవుతుంది. పాశ్చాత్య దేశాల ప్రజల్లో గల అపనమ్మకం వల్ల, దేశాలు

మరియు ప్రజల మధ్య సంబంధాలు బలపడటానికి బదులుగా, కొందరు ముస్లిమేతరుల ప్రతిక్రియలు నానాటికీ క్షీణించి, ముస్లిమ్ మరియు ముస్లిమేతర ప్రపంచము మధ్య అఘాతాన్ని సృష్టిస్తున్నాయి.

కొన్ని ముస్లిము సమూహాలు మరియు దేశాల తప్పు చర్యల మూలంగా, నిజాయితీ మరియు శాంతికి బదులుగా కొన్ని అగ్ర రాజ్యాల స్వార్థప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వబడుతున్నట్లుగా మనం గమనిస్తున్నాము. కొన్ని శక్తివంతమైన దేశాలు, కొన్ని దేశాల సంపద మరియు వనరులను సులభంగా అందుబాటులోనికి తెచ్చుకోవాలనుకొంటూ, అవే వనరుల కోసం మిగతా దేశాలు పోటీపడకుండా నివారిస్తున్నాయి. అందుకనే ప్రజలకు సహాయం చేయడం లేదా ప్రపంచ శాంతి స్థాపన ఆధారంగా తరచుగా నిర్ణయాలు చేయబడుతున్నాయి. పైగా, ఆర్థిక వెనుకబాటు ప్రస్తుతం అత్యంత ఆందోళన కలిగించే అంశము. అది మరొక ప్రపంచయుద్ధము వైపుకు లాగుతోంది. ఒకవేళ నిజంగా ఉన్న పరిస్థితిని గనక వెల్లడించినట్లయితే కొన్ని దేశాలు తమ మధ్య తగు పారిశ్రామిక లేదా ఆర్థిక బంధాలను ఏర్పరచుకొని ఒక న్యాయమగు రీతిలో పరస్పరం ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో ప్రయోజనాలు పొందుతాయి. అవి మరొకరి వనరుల నుండి తగని ప్రయోజనాలను ఆశించకుండా, పరస్పరము సహకరించుకుంటూ కలిసి పని చేయగలవు. క్లుప్తంగా చెప్పాలంటే, ప్రపంచములో నేడు నెలకొని యున్న అనిశ్చిత స్థితి, ఒకరి మీద మరొకరు ఆధిపత్యం వహించాలనే ధోరణి వల్లనే ఏర్పడుతోంది. అది పూర్తిగా న్యాయముగా లేకపోవడం వల్లనే ప్రపంచములో ఉద్విగ్నత మరియు అవిశ్రాంతత నెలకొని ఉంది.

కావున, ప్రపంచ యుద్ధమును నివారించుటకై మీరు శాయశక్తులా కృషి చేయాలనేది నా అభ్యర్థన. మీ శక్తియుక్తులను, వనరులను మరియు పలుకుబడినీ ఉపయోగించి మన ముందు కమ్ముకొని యున్న భయంకర విధ్వంశమునుండి ప్రపంచాన్ని రక్షించండి. అందుతున్న సమాచారాన్ని బట్టి, ఇజ్రాయెల్ కు జర్మనీ అణ్వస్త్రాలతో కూడిన మూడు అధునాతన ఆయుధాలను అందిస్తున్నట్లుగా తెలుస్తోంది. అటువంటి నిర్ణయము ఇప్పటికే

ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య నెలకొనియున్న ఉత్కంఠపరిస్థితిని మరింత ఎగదోయడానికేనని ఒక జర్మనీ ప్రొఫెసర్ చెబుతున్నారు. ప్రస్తుతము అణ్వాయుధాలను కేవలం పెద్ద అగ్రరాజ్యాలు మాత్రమే కాకుండా మరీ చిన్న దేశాలు సైతమూ కలిగి ఉన్నాయన్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు.

నిజంగా ఆందోళన కలిగిస్తున్న అంశము ఏమంటే, కొన్ని చిన్న దేశాల నాయకులు, అటువంటి మారణాయుధాలను ఉపయోగించడం వల్ల కలిగే పర్యవసానాల వల్ల మాకేమీ కాదు లెమ్మని ఏ మాత్రం ఆందోళన లేకుండా సంతోషంగా ఉన్నారు. కాబట్టి, ప్రపంచ శాంతి స్థాపన కోసం మీరు సాధ్యమైంత మేర కృషి చేయాలని మరొక్క సారి నా వినమ్ర పూర్వకమైన విజ్ఞప్తి. ఈ కార్యములోగనక మనం విఫలమైనట్లయితే, అంగవైకల్యాలు, అవయవ లోపాలతో జన్మిచడం వంటి ఈ భయానక విధ్వంసపు పర్యవసానాలు తరతరాల పాటుగా కొనసాగుతాయనుటలో ఎటువంటి సందేహమూ లేదు. విశ్వ వినాశనానికి కారణమైన తమ పెద్దలను భవిష్యత్ తరాల వారు ఎన్నటికీ క్షమించరు. ఈ సందేశాన్ని అర్థం చేసుకొనే శక్తిని మీకు ఆ దేవదేవుడు ప్రసాదించు గాక.

శుభాకాంక్షలు మరియు ప్రార్థనలతో ,

మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
15-04-2012

# ఫ్రెంచ్ రిపబ్లిక్ అధ్యక్షుల వారికి లేఖ

بسم الله الرحمن الرحيم
نحمده و نصلي على رسوله الكريم
وعلى عبده المسيح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
هو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

ఫ్రెంచ్ రిపబ్లిక్ అధ్యక్షులు
అత్యంత గౌరవనీయులు ఫ్రాంచోయిస్ హోలాండ్ పలాయిస్ డి ఐలీసీ
55, ర్యూ డు ఫాబోర్గ్ సెయింట్-హానోర్, 75008 ప్యారిస్, ఫ్రాన్స్

16 మే 2012

ప్రియమైన ప్రెసిడెంటు గారూ,

మీరు ఫ్రాన్స్ దేశానికి నూతన అధ్యక్షులుగా ఎన్నుకోబడిన సందర్భంగా మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. తప్పనిసరిగా ఇది మీపై మోపబడిన ఒక గురుతర బాధ్యత. మీ నాయకత్వము వల్ల, ఫ్రాన్స్ ప్రజలు మరియు ప్రపంచమంతా కూడా ప్రయోజనం పొందాలని నేను ఆశిస్తున్నాను. ఇటీవల అతివేగంగా జరుగుతున్న ప్రపంచ పరిణామాల గురించి నేను ఇదివరలో మీ స్థానములో ఉన్న అధ్యక్షులు నికొలస్ సర్కోజీ గారికి లేఖ వ్రాసి ఉన్నాను. ఒక ప్రపంచ నాయకుడిగా న్యాయాన్ని తమ భుజస్కంధాలపై వేసుకొనే బాధ్యతలను నిర్వర్తించాలని, ప్రపంచ యుద్ధ విస్ఫోటనాన్ని ఆపడానికి తన సర్వ శక్తులను మరియు పలుకుబడినీ ఉపయోగించాలని నేను ఆ లేఖలో పేర్కొన్నాను. ఫ్రాన్స్ నూతన అధ్యక్షులుగా మీ దేశ భవిష్యత్తు మరియు ఉత్తరోత్తరా ప్రపంచము యొక్క భవిష్యత్తు గురించిన నిర్ణయాధికారమును మీరు కలిగియున్నారు కాబట్టి మీకు అదే సందేశముతో ఈ లేఖ వ్రాయాలని భావించాను.

ప్రపంచ ప్రభుత్వాలు ప్రస్తుతము నెలకొనియున్న పరిస్థితుల పట్లా అందోళనగా ఉన్నాయని నా విశ్వాసము. దేశాల మధ్య అన్యాయము మరియు శతృత్వాలు ఒక ప్రపంచ సంక్షోభానికి దారి తీసేలా ఉన్నాయి. గత శతాబ్దములో మనం రెండు ప్రపంచ యుద్ధాలను చవి చూశాము. మొదటి ప్రపంచ యుద్ధము తర్వాత, దేశాల కూటమి ఏర్పడింది. అయినప్పటికీ న్యాయావసరాలు తీరక, పర్యవసానంగా అది అణు బాంబుల ప్రయోగముతో కూడిన రెండవ ప్రపంచ యుద్ధమునకు దారి తీసింది. అదే సమయంలో మానవ హక్కుల పరిరక్షణ మరియు ప్రపంచ శాంతి స్థాపనకై ఐక్యరాజ్య సమితి ఆవిర్భావము జరిగింది. అలా, యుద్ధ నివారణకు ప్రాధాన్యత గుర్తించబడింది. అయినా, మూడవ ప్రపంచ యుద్ధానికి ఇప్పటికే పునాది వేయబడినట్లుగా మనం గమనిస్తున్నాము.

అనేక దేశాలు చిన్నవీ, పెద్దవీ కూడా నేడు అణ్వాయుధాలను కలిగి ఉన్నాయి. ఆందోళన కలిగించే విషయమేమిటంటే, కొన్ని చిన్న అణ్వస్త్ర దేశాలు అట్టి మారణాయుధాల వల్ల జరిగే విధ్వంసకర పర్యవసానాల పట్ల నిర్లక్ష్యంగా, నిర్లిప్తతగా ఉంటున్నాయి. ఒకవేళ అణ్వాయుధాలు గనక ఉపయోగించబడితే, తదనంతర భీకర పరిణామాలు తక్షణమే అనుభవంలోనికి వచ్చి ప్రపంచము మరుభూమిగా మారే రోజు వస్తుంది. నేడు అందుబాటులో ఉన్న మారణాయుధాలు తరం తర్వాత తరం పిల్లలు వైకల్యముతో, జన్యు, వైద్యపరమైన లోపాలతో జన్మించే పరిస్థితి ఉంటుంది. అణు యుద్ధము యొక్క విధ్వంసకర ప్రభావమును ప్రత్యక్షంగా అనుభవించిన ఏకైక దేశము జపాన్ లో, ఏడు దశాబ్దాలు గడిచిన తర్వాత కూడా ఇప్పటికీ ఆ వినాశన విధ్వంస పర్యవసానాలు నేటి నవజాత శిశువులపై పడుతున్నట్లుగా చెబుతున్నారు.

కావున, ముస్లిము మరియు ముస్లిమేతర దేశాల మధ్య నెలకొనియున్న అపనమ్మకము మరియు వైరమును రూపు మాపడానికి మీరు మీ శాయశక్తులా ప్రయత్నించాలని నా వినమ్రపూర్వకమైన అభ్యర్ధన. కొన్ని ఐరోపా దేశాలు ఇస్లామ్ బోధనలు మరియు సాంప్రదాయాల పట్ల గణనీయమైన వ్యతిరేకతలను పెంచుకొని వారిపై కొన్ని పరిమితులను

విధిస్తుండగా, మరికొన్ని అలా చేయడమెలాగో తెలుసుకోవాలనుకుంటున్నాయి.
కొందరు తీవ్రవాద ముస్లిములు, అనుచిత తీరులో ప్రతిక్రియతో మత సహనము మరియు అశాంతి పెచ్చరిల్లే విధంగా ఇప్పటికే పాశ్చాత్యదేశాలపట్ల శతృత్వాన్ని పెంచుకొని ఉన్నారు. శాంతిని ప్రేమించే మతమైన ఇస్లామ్, ఒక తప్పును సవరించడానికి ఏదైనా చేయమని తప్పును బోధించదు. మేము, అహమదీయ ముస్లిమ్ సమాజము, ఈ సూత్రాన్ని పాటిస్తాము మరియు అన్ని విషయాలలోనూ శాంతియుత పరిష్కారాలనే విశ్వసిస్తాము.
విషాదకరంగా, తక్కువ సంఖ్యలోని కొందరు ముస్లిములు తప్పుడు విశ్వాసాలకు లోనై, ఇస్లామ్ యొక్క ప్రతిష్టకు పూర్తిగా భంగము కలిగేలా ప్రవర్తిస్తున్నారు. *'సర్వ మానవాళిపట్ల దయగల'* పవిత్ర ప్రవక్త మొహమ్మద్ (అతనిపై శాంతి ఉండుగాక) పట్ల ప్రేమతో నేను, శాంతియుతంగా జీవించాలనుకొనే అసంఖ్యాక, అత్యధిక సంఖ్యలోగల ముస్లిముల మనోభావాలను బాధపెట్టేలా తప్పు పనులు చేసే కొందరు ముస్లిముల చేతలనే నిజమైన ఇస్లామ్ బోధనలుగా భావించకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటీవలనే, ఒక దయలేని,హృదయము లేని ఒక క్రూర వ్యక్తి ఎటువంటి కారణమూ లేకుండానే, దక్షిణ ఫ్రాన్స్ లో కొందరు ఫ్రెంచ్ సైనికులను నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపాడు. తర్వాత కొన్ని రోజులకు అతడు ఒక బడిలో ప్రవేశించి ముగ్గురు అమాయక యూదుల పిల్లలను మరియు ఒక ఉపాధ్యాయుణ్ణి కాల్చి చంపాడు. ఇతర ముస్లిమ్ దేశాలలో కూడా అటువంటి క్రూరమైన ఉదంతాలను మనము గమనిస్తున్నాము. ఇటువంటి చర్యలన్నీ ఇస్లామ్ వ్యతిరేకులకు అగ్నికి ఆజ్యం పోసినట్లుగా వారి ద్వేషాలను వెళ్ళగ్రక్కడానికి మరియు వారి ఉద్దేశ్యాలను నెరవేర్చుకోవడానికీ తోడవుతున్నాయి. ఇస్లామ్ ఎట్టి పరిస్థితుల్లోనూ, ఏ విధంగానూ, ఏ రూపము లోనూ క్రూరత్వాన్ని లేదా అణచివేతనూ అనుమతించదని ఒక ముస్లిముగా నేను సంపూర్ణంగా స్పష్టం చేస్తున్నాను. పవిత్ర ఖురాన్ ఒక్క అమాయకుణ్ణయినా కారణం లేకుండా చంపవద్దని చెబుతున్న సూత్రమే సర్వ మానవాళికీ వర్తిస్తుంది. ఎటువంటి తారతమ్యమూ లేకుండా ఇది ఒక సంపూర్ణ

మధ్యంతర ఆదేశము. ఇంకా, ఏదేని దేశము లేదా ప్రజలు నీ పట్ల వైరము వహించినప్పటికీ, వారితో వ్యవహరించునప్పుడు నీవు న్యాయంగా మరియు సహేతుకమైన రీతిలో నడచుకోవడం మానకూడదని ఖురాన్ చెబుతుంది. శతృత్వాలు లేదా వైరాలు, ప్రతీకారము తీర్చుకొనేలా  లేదా అసమంజసంగా ప్రవర్తించేలా నిన్ను ప్రేరేపించకూడదు.

మీరు వివాదాలను శాంతియుతంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలనిగనక భావిస్తున్నట్లయితే, తగిన సామరస్య పరిష్కారాల కోసం ప్రయత్నించండి. పేద లేదా అభివృద్ధి చెందని దేశాల ప్రజలు, అందులో ముస్లిములతో సహా, తమ స్వంత దేశాల్లోనే తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి అనేక పాశ్చాత్య దేశాలు ఉదారంగా అనుమతించాయి. నిజంగా, అనేకమంది ముస్లిములు మీ దేశములో నివశిస్తూ మీ దేశ పౌరులుగా మీ చట్టాలకు కట్టుబడి ఉంటున్నారు. అంతే కాకుండా, వ్యక్తికి తన దేశము పట్ల ప్రేమ, తమ విశ్వాసములో భాగమని ఇస్లామ్ స్పష్టంచేస్తుంది.  అహమదీయ ముస్లిమ్ సమాజము ఈ సందేశాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రోత్సహిస్తుంది. ఇస్లామ్ యొక్క ఈ నిజమైన బోధనను గనక అన్ని చోట్లకూ వ్యాపింపజేయగలిగితే, అప్పుడు ఒక వ్యక్తి, తన దేశము పట్ల చూపించాల్సిన ప్రేమ నెరవేర్చబడి, ప్రతి దేశములోనూ శాంతి నెలకొల్పబడి, ప్రపంచ దేశాల మధ్య శాంతి సౌహార్ద్రతలు నెలకొంటాయనేది కూడా నేను మీకు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఇతర దేశాలను అణచివేయడానికి బలప్రయోగము చేయడానికి బదులుగా, దౌత్యాన్ని, చర్చలను మరియు తెలివినీ ఉపయోగించ వలసిందిగా నేను మిమ్మల్ని మరియు నిజంగా ప్రపంచ నాయకులందరినీ కోరుతున్నాను. ఫ్రాన్స్ వంటి ప్రపంచ అగ్ర రాజ్యాలు శాంతి స్థాపన దిశగా తమ వంతు పాత్రను పోషించాల్సి ఉంది. ప్రపంచ సామరస్యతకు విఘాతం కలిగించే చిన్న దేశాల చర్యలను ఒక సాకుగా వారు తీసుకోకూడదు.  కావున, పెద్ద మరియు చిన్న రాజ్యాల చర్యల వల్ల మూడవ ప్రపంచ యుద్ధము జరక్కుండా నివారించడానికై మీరు చేయగల సర్వ శక్తులనూ ఒడ్డవలసిందిగా నేను మరొక్కసారి మీకు గుర్తు చేస్తున్నాను.

ఈ కార్యములో గనక మనము విఫలమైతే, అటువంటి యుద్ధము యొక్క ప్రభావాలుమరియు యుద్ధానంతర పరిణామాలు కేవలం ఆసియా, ఐరోపా, మరియు అమెరికా లోని పేద దేశాలకు మాత్రమే పరిమితం కాదనే విషయానికి సంబంధించి మన మనసుల్లో ఎటువంటి సందేహమూ ఉండకూడదు; పైగా, మన చర్యల వల్ల కలిగే భయంకర పర్యవసానాలను మన భవిష్యత్తరాలవారు భరించాల్సి యుంటుంది,మరియు ప్రతి చోటా పిల్లలు అంగవైకల్యముతోనో లేదా లోపాలతోనో జన్మిస్తారు. ప్రపంచ నాయకులు తెలివి మరియు జ్ఞానముతో వ్యవహరించాలని మరియు దేశాలు మరియు ప్రజల మధ్య చిన్న స్థాయిలోని పరస్పర వైరము చిలికి చిలికి ప్రపంచ సంక్షోభము అయ్యేందుకు అనుమతించకూడదని నా ప్రార్థన. నా ఈ సందేశాన్ని అర్థం చేసుకొని పాటించేలా ఆ సర్వవ్యాపి దేవదేవుడు మీకు, మరియు ప్రపంచ నాయకులకు అనుగ్రహం ప్రసాదించుగాక!

శుభాకాంక్షలు మరియు ప్రార్థనలతో,

మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
16-05-2012

# యునైటెడ్ కింగ్‌డమ్ మరియు కామన్వెల్త్ రాజ్యాల మహారాణి వారికి లేఖ

بسم الله الرحمن الرحيم
نحمده و نصلي على رسوله الكريم
وعلى عبده المسيح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
هو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

అత్యంత గౌరవనీయురాలు, ఎలిజబెత్ మహారాణి II
యునైటెడ్ కింగ్ డమ్ మరియు కామన్వెల్త్ రీల్మ్స్ మహారాణి
బకింగ్ హ్యామ్ ప్యాలస్, లండన్ SW1A 1AA

యునైటెడ్ కింగ్ డమ్
19 ఏప్రిల్ 2012

మహారాణి వారూ,

అహమదీయ ముస్లిమ్ సమాజము అధిపతిగా మరియు ప్రపంచవ్యాప్త అహమదీయ ముస్లిమ్ సమాజము యొక్క లక్షలాది సభ్యుల తరఫున నేను అత్యంత ఘనత వహించిన మహారాణి వారికి తమ వజ్రోత్సవ సంబరాల ఆనందోత్సాహాల శుభవేళ మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సంతోషకరమైన వేడుకలో పాల్గొనేలా చేసినందుకు మేము ప్రత్యేకంగా దేవదేవుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ప్రత్యేకంగా, యునైటెడ్ కింగ్ డమ్ యొక్క పౌరులైన అహమదీ ముస్లిములందరూ ఈ వజ్రోత్సవాల సంబరాలను గొప్ప సంతృప్తి మరియు ప్రతిష్టగా తీసుకొంటున్నారు. కాబట్టి, వారి తరఫున నేను ఘనత వహించిన మహారాణి వారికి నా వినమ్రపూర్వక మరియు హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకొంటున్నాను. దేవదేవుడు దయామయురాలైన మా మహారాణి వారికి సంతోషదాయక ఆరోగ్యకర జీవితాన్ని ప్రసాదించుగాక.

ఈ భూమి మరియు స్వర్గాలను సృష్టించి, వాటిని అసంఖ్యాక ఆశీస్సులతో మనకు అందించిన భగవంతుడు, తన ఉదారమైన పరిపాలనలో ఉన్న అనేక సామ్రాజ్యాలు మరియు కామన్వెల్త్ దేశాలు శాంతి, ప్రశాంతత మరియు భద్రతతో వర్ధిల్లేలా పరిపాలన గావించుటకై మన మహారాణి వారికి ఎల్లప్పుడూ నిండైన అనుగ్రహాన్ని ప్రసాదించాలని దేవుణ్ణి నేను వేడుకొంటున్నాను. మహారాణి వారు తమ ప్రజలందరిచేతా గౌరవింపబడుతున్న మాదిరిగానే, దేవదూతలు కూడా ఆమెను దీవించాలని నేను కోరుకొంటున్నాను. సర్వ శక్తిమంతుడైన దేవదేవుడు ఉదారంగా ఆమెపై తన ఆశీస్సుల జల్లును అపారంగా కురిపించుగాక. ఈ దీవెనల ద్వారా ఈ ఘనమైన దేశము యొక్క పౌరులందరూ సర్వోన్నతుడయిన దేవుణ్ణి గుర్తించగలిగి, పరస్పర ప్రేమాభిమానాలతో జీవింతురు గాక. వర్ణ, వర్గ, జాతి, జాతీయత లేదా మతాలకు అతీతంగా యునైటెడ్ కింగ్ డమ్ యొక్క పరులందరూ ఒకరికొకరు ప్రేమాదరాలను ప్రదర్శించుకొని, ఇతర దేశాల వారు తమను ఆదర్శంగా తీసుకొని తమ దేశములో కూడా అదే విధమైన ప్రేమ, శాంతి మరియు సోదరభావాలను పెంపొందించుకొని సామరస్యముతో జీవించగలిగే స్థాయికి ఈ సౌభ్రాతృత్వము వ్యాపించి ప్రపంచమంతటా విస్తరించాలి. ప్రపంచములో నేడు యుద్ధవాతావరణము, అవకతవకలు, అవిశ్రాంతత మరియు శతృత్వ భావనలు రాజ్యమేల్తున్న ఈ సమయములో, అవి ప్రేమ, శాంతి, సోదర్భావము మరియు స్నేహాలుగా పరివర్తన చెంది ఈ భూమి స్వర్గధామంగా మారుగాక. ఘనత వహించిన మహారాణి వారి దార్శనికత మరియు కృషి, ఈ కీలక మరియు అత్యంతావశ్యక ఉద్దేశ్యాన్ని నెరవేర్చుటలో అత్యంత ప్రముఖ పాత్ర పోషించగలదని నా బలమైన విశ్వాసము.

గత శతాబ్దములో, రెండు ప్రపంచ యుద్ధాలు జరిగి, మిలియన్లకొద్దీ పౌరుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. నేడు దేశాల మధ్య విభేదాలు గనక ఇలాగే కొనసాగినట్లయితే, అది చివరికి మరో ప్రపంచ యుద్ధ విస్ఫోటనానికి దారి తీస్తుంది. ప్రపంచ యుద్ధములో అణ్వాయుధాలను ఉపయోగించే సంభావ్యత అంటే, ప్రపంచము ఒక చెప్పలేని భయంకర విధ్వంసాన్ని ఎదుర్కోవలసి ఉంటుందని అర్థము. ప్రపంచ ప్రజలందరినీ విజ్ఞత మరియు సమయస్ఫూర్తిగా

ఆలోచించేలా చేస్తూ దేవుడు అట్టి వినాశనాన్ని నివారించు గాక. ఈ సంతోషకర వజ్రోత్సవ సంబరాలను మానవాళికి శాంతి మరియు న్యాయము యొక్క భరోసాను కల్పించేందుకు ఒక సానుకూల అవకాశముగా తీసుకొని, అన్ని దేశాల ప్రజలు పరస్పర ప్రేమాదరాలు మరియు సామరస్యముతో జీవించగల వాతావరణాన్ని కలుగజేయాలని ఘనత వహించిన మహారాణి వారికి నా వినమ్రపూర్వకమైన విజ్ఞప్తి.

ఈ సందర్భంలో, వజ్రోత్సవ శుభ వేళలో, ఏ మతాన్ని పాటించేవారయినా, దేవుడిని విశ్వసించని వారు సైతము ఎల్లప్పుడూ ఇతర విశ్వాసాలకు చెందిన ప్రజల మనోభావాలను గౌరవించాలనే సందేశమును ఇవ్వాల్సిందిగా ఘనత వహించిన మహారాణి వారిని నేను వినమ్రంగా అభ్యర్థిస్తున్నాను. నేడు, ప్రపంచములో ఇస్లామ్ గురించిన అపోహలు నెలకొని ఉన్నాయి. ఇది, ఒకవైపు శాంతిని ప్రేమించే ముస్లిముల మనోభావాలను గాయపరుస్తుండగా, మరోవైపు ముస్లిమేతరుల హృదయాలలో ఇస్లామ్ కు వ్యతిరేకంగా ఖండనను మరియు అపనమ్మకాన్నీ వృద్ధి చేస్తున్నది. కావున, ఘనత వహించిన మహారాణి గారు గనక ప్రజలందరూ అన్ని మతాల పట్ల మరియు వాటిని అనుసరించే వారి పట్ల గౌరవభావముతో ఉండమని సందేశము ఇవ్వగలిగితే, అది ప్రపంచం మొత్తానికీ ఒక గొప్ప దయాపూర్వకమైన వరము కాగలదు. ఈ మహత్కార్యమును నిర్వర్తించుటలో ఆ భగవంతుడు మహారాణి వారికి తగు సహాయమును అందించుగాక.

ఈ లేఖ ప్రారంభములో నేను తెలిపినట్లుగా, నేను ప్రపంచ వ్యాప్త అహమదీయ ముస్లిమ్ సమాజమునకు ఆధ్యుడిగా ఉన్నాను. ఈ విషయంగా, మా సమాజము గురించి క్లుప్తంగా వివరించాలనుకుంటున్నాను. ప్రామాణిక మెస్సియా మరియు సంస్కర్త, పవిత్ర ప్రవక్త మొహమ్మద్ (అతనిపై శాంతి ఉండుగాక) వారి యొక్క మరియు గత ప్రవక్తల యొక్క ప్రవచనాలను అనుసరించి ఈ శకములో దేవుడి పనుపున వచ్చిన ప్రవక్త ఖాదియాన్ యొక్క హద్రత్ మిర్జా గులామ్ అహమద్ (అతనిపై శాంతి ఉండుగాక) తప్ప ఇతర వ్యక్తి కాదని అహమదీయ ముస్లిమ్ సమాజము ధృఢంగా విశ్వసిస్తుంది. 1889 లో, అతడు ఒక స్వచ్ఛమైన మరియు ధర్మాన్ని

అనుసరించే సమాజము - అహమదీయ ముస్లిమ్ సమాజమును స్థాపించాడు. దేవుడికి మానవుడికి మధ్య ఒక సంబంధాన్ని నెలకొల్పడం మరియు పరస్పర హక్కులను గౌరవించుకొనేలా ప్రజలను పురిగొల్పడం, తద్వారా వారు మంచి భావముతో పరస్పర గౌరవ మర్యాదలతో జీవించేలా చేయడమే ఈ సమాజమును స్థాపించుటలో అతని ఉద్దేశ్యము. 1908 లో హద్రత్ మిర్జా గులామ్ అహమద్(అతనిపై శాంతి ఉండుగాక)గారు మరణించినప్పుడు, అతడి వద్ద సుమారుగా 400,000 మంది సభ్యులు ఉన్నారు.

అతని నిర్యాణము తర్వాత, దివ్యత్వ శక్తిని అనుసరించి ఖిలాఫత్ అనే వ్యవస్థను నెలకొల్పడం జరిగింది. ప్రస్తుతము దేవుడి యొక్క ఈ వినమ్ర సేవకుడు ప్రామాణిక మెస్సియా (అతనిపై శాంతి ఉండుగాక) యొక్క అయిదవ ఖలీఫాగా ఉంటున్నాడు. కనుక,  అహమదీయ ముస్లిమ్ సమాజము, తన వ్యవస్థాపకుడి సంకల్పాన్ని ప్రపంచ వ్యాప్తం చేయడానికి ఇంకా కృషి చేస్తూనే ఉంటుంది. మా సందేశము ఒక్కటే, ప్రేమ, సమ్మతి, మరియు సోదరభావము, మరియు మా ధ్యేయము, 'అందరినీ ప్రేమించు, ఎవ్వరినీ ద్వేషించకు'. నిజంగా ఇది ఇస్లామ్ యొక్క సుందరమైన బోధనలను ఒకేచోట కలిగియుంది.

అహమదీయ ముస్లిమ్ సమాజము యొక్క వ్యవస్థాపకుడి శకములోనే ఘనత వహించిన మహారాణి విక్టోరియా వారి వజ్రోత్సవాలు జరిగియుండడం సంతోషాన్ని కలిగించే యాదృచ్ఛిక ఘటన అని ఇక్కడ చెప్పుకోవడం ముదావహంగా ఉంటుంది. ఆ సమయంలో అహమదీయ ముస్లిమ్ సమాజము యొక్క వ్యవస్థాపకుడు మహారాణి విక్టోరియా వారికి అభినందనలు తెలుపుతూ ' *మహారాణి వారికి ఒక కానుక*' అనే పుస్తకాన్ని వ్రాసియున్నారు.

అతని సందేశములో, హద్రత్ మిర్జా గులామ్ అహమద్(అతనిపై శాంతి ఉండుగాక), మహారాణి వారి వజ్రోత్సవ వేడుకల సందర్భంగానూ, మరియు

భారత ఉపఖండము యొక్క ప్రజలతో సహా, న్యాయము మరియు మతస్వేచ్ఛను కల్పించి శాంతితో నివసించేలా చేస్తున్న ఆమె పరిపాలనాంశాల పట్లనూ ఆమెను ప్రశంసించి అభినందించారు. అతడు తన ఆగమనము గురించి మరియు తాను చెప్పదలచుకొన్న అంశాల గురించి మరియు ఇస్లామ్ యొక్కఅందమైన బోధనల గురించీ ఆమెకు తెలియజేశారు.

బ్రిటిష్ ప్రభుత్వము వారిచే ఇప్పుడు ఉపఖండపు ప్రజలకు స్వాతంత్ర్యము మంజూరు చేయబడినప్పటికీ, వాస్తవంగా బ్రిటన్ యందు ప్రభుత్వము వివిధ నేపధ్యాలు గల ప్రజలను మరియు మతాలను ఇక్కడ నివసించడానికి అనుమతించింది, మరియు బ్రిటన్ యొక్క అత్యున్నత స్థాయి సహనానికి నిదర్శనంగా వారికి అన్ని సమాన హక్కులు, మతస్వేచ్ఛ, భావ ప్రకటన మరియు విశ్వాసాల వ్యాప్తి స్వేచ్ఛలు కల్పించబడ్డాయి.

నేడు, యునైటెడ్ కింగ్ డమ్ యందు వేలాది అహమదీ ముస్లిములు నివశిస్తున్నారు. వారిలో అనేకమంది తమ స్వంత దేశాలలో హింసను ఎదుర్కోవడం నుండి శరణార్థులుగా పారిపోయి ఇక్కడికి వచ్చినవారే. మహారాణి వారి దయగల పరిపాలనలో, వారు న్యాయాన్ని, మరియు మత స్వాతంత్ర్యాన్నీ పొంది శాంతియుతమైన జీవనము గడుపుచున్నారు. ఈ ఉదార స్వభావానికై, నేను మరొక్కమారు మా గౌరవనీయ మహారాణి వారికి హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేసుకొంటున్నాను.

అత్యంత గౌరవనీయ మహారాణి వారి కొరకు ఈ క్రింది ప్రార్థన చేస్తూ, నా ఈ లేఖను ముగిస్తున్నాను. ఇది వాస్తవంగా, విక్టోరియా మహారాణి వారి కొరకు అహమదీయ ముస్లిమ్ సమాజము యొక్క వ్యవస్థాపకుడు అందించిన అదే ప్రార్థన:

*"ఓ శక్తివంతమైన పవిత్రుడైన దేవుడా! మేము ఎలాగైతే మహారాణి వారి సహనశీలత మరియు నిరపాయకరమైన సుపరిపాలన క్రింద ఆనందంగా జీవిస్తున్నామో, అదే విధంగా నీ దయ మరియు ఆశీస్సుల ద్వారా మా*

*మహారాణివారు సదా సంతోషముగా ఉందురు గాక!. సర్వవ్యాపి భగవంతుడా! ఆమె సహృదయ ఉదార పాలన క్రింద మేము శాంతి, సౌఖ్యాలతో జీవిస్తున్న మాదిరిగానే, నీవు ఆమె పట్ల దయతో, ఆమెను ప్రేమతో ఉండాలని నా ప్రార్థన".*

ఇంకా, భగవంతుడు,తనకు ప్రీతిపాత్రమైన రీతిలో పాలించమని మా గౌరవనీయ మహారాణి వారికి మార్గదర్శనం చేయు గాక అని నా ప్రార్థన. సత్యమును స్థాపించి దాని పట్ల ఇతరులకు కూడా ఆదర్శంగా ఉండునట్లుగా మహారాణి వారి వారసులకు కూడా దేవుడు మార్గదర్శనం చేయుగాక. న్యాయము మరియు స్వాతంత్ర్యము యొక్క ఫలాలు బ్రిటిష్ సామ్రాజ్యము యొక్క మార్గదర్శక సూత్రాలుగా సదా నిలిచియుండు గాక. ఈ సంతోష సమయము సందర్భంగా మహారాణి వారిని మరొక్కమారు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మా అత్యంత గౌరవనీయ మహారాణి వారికి నిజాయితీతో నిండు హృదయముతో నా అభినందనలు తెలియజేస్తున్నాను.

శుభాకాంక్షలు మరియు ప్రార్థనలతో,

మీ విశ్వాసపాత్రుడు

మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
19-04-2012

# ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ సర్వోన్నత నాయకుల వారికి లేఖ

بسم الله الرحمن الرحيم
نحمده و نصلی علی رسوله الکریم
وعلی عبده المسیح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
ھو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

ఇరాన్ యొక్క ఇస్లామిక్ రిపబ్లిక్ సర్వోన్నత అధిపతి
అయతొల్లా సయ్యద్ అలీ హొస్సేనీ ఖమేనీ

టెహ్రాన్, ఇరాన్
14 మే 2012

గౌరవనీయ అయతొల్లా గారూ,
*అస్సలామో అలైకుమ్ వా రహమతుల్లాహ్ వా బరకతోహు,*

దేవదేవుడైన అల్లాహ్ ఇస్లామ్ కు మీరు ఇరాన్ లో సేవ చేసేలా అనుగ్రహించాడు. ప్రస్తుతం ఇరాన్ ప్రభుత్వము కూడా మీ క్రింద పని చేస్తూ ఉంది. మనము సాధ్యమైనంత మేరకు ప్రపంచానికి సరియైన ఇస్లామిక్ బోధనలను అందించవలసిన అవసరాన్ని ఇది నొక్కి చెబుతుంది. ముస్లిములుగా మనము, శాంతి, ప్రేమ మరియు సామరస్యాలతో జీవించేలా ప్రపంచానికి బోధించేందుకు పాటు పడాల్సి ఉంది. ప్రత్యేకించి, ముస్లిమ్ నాయకులు దీని పట్ల అత్యవసరంగా స్పందించాల్సి ఉంది.

ఈ కారణంగా, ప్రపంచములో శాంతి స్థాపన పట్ల బాధ్యతలను నిర్వర్తించేలా మీ ప్రభుత్వము యొక్క దృష్టిని మళ్ళించ వలసిందిగా కోరుతున్నాను. ఒకవేళ ఇరాన్ గనక దాడికి గురయినట్లయితే, దేశాన్ని కాపాడటానికి తనకు తానుగా ఆత్మరక్షణ చేసుకొనే హక్కు ఉంది. అయినప్పటికీ, దూకుడుగా రెచ్చగొట్టి,

ఎటువంటి సంఘర్షణకూ ముందడుగు వేయకూడదు. అందుకు బదులుగా, మత భేదాలను వదిలివేసి, సాధారణ విలువలతో ఐకమత్యం సాధించడానికి ఒక ప్రయత్నం చేయాలి. ఈ పద్ధతి ఇస్లామ్ యొక్క చరిత్రలో ఆచరించబడి యున్నట్లుగా మనము తెలుసుకొంటాము.

నేను ప్రామాణిక మెస్సియా మరియు ఇమామ్ మాహ్దీ (అతనిపై శాంతి ఉండుగాక) మరియు అతని ఆగమనాన్ని ప్రవచించిన పవిత్ర ప్రవక్త మొహమ్మద్ (అతనిపై శాంతి ఉండుగాక) యొక్క విశ్వాసి, మరియు వారసుడు మరియు ఖలీఫా అయిన కారణంగా మీకు ఈ లేఖ వ్రాస్తున్నాను. అతడు స్థాపించిన సమాజము అహమదీయ ముస్లిమ్ సమాజముగా పేరు గడించింది. అల్లాహ్ దయ వల్ల, సమాజము ఇప్పుడు ప్రపంచములో 200 దేశాలకు విస్తరించి, ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల కొద్దీ అంకితభావం గల అనుచరులను కలిగియుంది. ప్రపంచాన్ని పరస్పర ప్రేమ మరియు శాంతితో జీవనంచేసే వైపుకు నడిపించడమే మా ప్రగాఢ ఆకాంక్ష. ఇందుకోసం నేను క్రమం తప్పకుండా అన్ని రంగాల ప్రజల దృష్టిని ఈ వైపుకు మళ్ళింపజేసేందుకు ప్రయత్నిస్తున్నాను. అందువల్లనే, నేను ఇటీవలనే ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి గారికి, అమెరికా అధ్యక్షుల వారికి, మరియు ఇతర ప్రపంచ నాయకులకు కూడా లేఖలు వ్రాశాను. అలాగే, పోప్ బెనెడిక్ట్ XVI గారికి కూడా ఈ విషయమై లేఖ వ్రాశాను.

ఒక గొప్ప ఇస్లామిక్ దేశానికి సంబంధించిన ఆధ్యాత్మిక నాయకుడిగా మీరు, ఒకవేళ యావత్ ముస్లిమ్ ఉమ్మాహ్ గనక ఐకమత్యమై, కలిసి పని చేయగలిగితే, ప్రపంచ శాంతి స్థాపించబడగలదనే విషయాన్ని మీరు అంగీకరిస్తారని నేను ఆశిస్తున్నాను. అనవసరంగా మనం వైరాలు మరియు కక్షలకూ ఆజ్యం పోయకూడదు. అందుకు బదులుగా శాంతి మరియు కలతలు లేని పరిస్థితిని నెలకొల్పగలిగే అవకాశాలను అన్వేషించాలి. పైగా, ఇతరుల పట్ల శత్రుత్వము లేదా వ్యతిరేకత, న్యాయమును కనుమరుగు చేయకూడదు. పవిత్ర ఖురాన్ యందు ఇదే విషయము మనకు బోధించబడి ఉంది:

*"ఓ విశ్వసించువారలారా! అల్లాహ్ విషయంగా, సమానతకు సాక్ష్యంగా దానిని భరిస్తూ స్థిరచిత్తముతో ఉండండి; మరియు న్యాయము తప్పి ప్రవర్తించే విధంగా మనుషుల్లో గల శతృత్వ భావనలను మీలో ప్రవేశించనీయకండి. ఎల్లప్పుడూ న్యాయముగా ఉండండి, అది ధర్మానికి దగ్గరగా ఉంటుంది. మరియు అల్లాహ్ పట్ల భయభక్తులతో ఉండండి. కచ్చితంగా, మీరేమి చేస్తున్నారో అల్లాహ్ గమనిస్తూనే ఉంటాడు."*(సూరాహ్ అల్-మైదాహ్, వ.9)

నా సందేశాన్ని అర్థం చేసుకొని, ప్రపంచములో శాంతిని నెలకొల్పుటకు చేసే కృషిలో భాగంగా తమకు సంబంధించిన బాధ్యతలను నిర్వర్తించేందుకై తమకు తాముగా సిద్ధమయ్యేందుకు మొత్తం ముస్లిమ్ ఉమ్మాహ్ మరియు అన్ని ముస్లిమ్ ప్రభుత్వాలకూ అల్లాహ్ తగు శక్తిని ప్రసాదించుగాక!.

మొత్తం ముస్లిమ్ ఉమ్మాహ్ కొరకు పెంచుకొన్న ప్రేమ, మరియు '*సర్వమానవాళికీ దయ*' అయిన ఉమ్మాహ్ లో నాకుగా నేను సభ్యుడయినందుకు కూడా మానవాళి పట్ల ఏర్పరచుకొన్న నా ఈ ప్రేమ ఈ లేఖను వ్రాసేలా చేసింది. ప్రపంచ నాయకులు నా మాటలను అర్థం చేసుకొని ప్రపంచ శాంతి స్థాపనలో చురుకైన పాత్ర పోషించుటకై వారికి అల్లాహ్ శక్తిని ప్రసాదించు గాక. లేకుంటే, ఒకవేళ, ఏదేని దేశము యొక్క తొందరపాటుతనము మరియు నిర్లక్ష్యము రెండు దేశాల మధ్య యుద్ధ విస్ఫోటనానికి దారి తీయగలదు; అట్టి వివాదము కేవలం ఆ రెండు దేశాల మధ్య మాత్రమే పరిమితము కాదు; ఆ యుద్ధ కీలలు యావత్ ప్రపంచానికే వ్యాపించగలవు.

అందువల్ల, ఒక ప్రపంచ యుద్ధము అంటూ సంభవిస్తే, అక్కడ సాంప్రదాయక మారణాయుధాలు ఉపయోగించబడవు, కేవలం అణుబాంబులే ప్రయోగించబడతాయనే సత్యము అందరూ అంగీకరించే విషయమే. ఒక అణుయుద్ధము ఎంతటి భయంకరమైన మరియు విధ్వంసకరమైన పర్యవసానాలను కలుగజేస్తుందంటే, యుద్ధానంతరము ఇప్పుడు భూమి మీద ఉన్న వారి మీదనే కాకుండా, దీర్ఘ కాలంగా ఆ యుద్ధ ప్రభావాలు,

అంగవైకల్యముతో జన్మించుట, లోపాలతో జన్మించుట వంటి భయంకరమైన బహుమతులు భవిష్యత్ తరాలవారికి అందజేయబడుతుంటాయి. ఈ కారణంగా, ఏ దేశము కూడా విధ్వంసకర ఉత్పాతము నుండి తాము సురక్షితంగా ఉంటామని ఊహించకూడదు.

కాబట్టి, అల్లాహ్ మరియు అతడి దూత పేరున, మరియు మానవాళి పట్ల దయ, జాలి మరియు ప్రేమతో, ప్రపంచ శాంతి స్థాపనలో మీ వంతు పాత్రను మీరు పోషించాలని నేను మరొక్క మారు విజ్ఞప్తి చేస్తున్నాను.

శుభాకాంక్షలు మరియు ప్రార్థనలతో,

వాస్సలామ్,
మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
16-05-2012

# రష్యన్ సమాఖ్య అధ్యక్షుల వారికి లేఖ

بسم الله الرحمن الرحيم
نحمده و نصلي على رسوله الكريم
وعلى عبده المسيح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
هو الناصر

16 Gressenhall Road
Southfields, London
SW185QL, UK

రష్యన్ సమాఖ్య అధ్యక్షులు
మాన్యులు శ్రీ వ్లాదిమిర్ పుతిన్ గారి దివ్యసముఖమునకు,
క్రెమ్లిన్ 23, ఇలియింకా వీధి,
మాస్కో 103132 రష్యా

18 సెప్టెంబర్
2013

ప్రియమైన అధ్యక్షుల వారికి,

ప్రపంచములోని 204 దేశాల వ్యాప్తంగా వ్యాపించియున్న సంపూర్ణ శాంతిని పెంపొందించి, శాంతిని ప్రేమించు సమాజము అయిన అహమదీయ ముస్లిమ్ సమాజపు అధిపతిగా నేను మీకు ఈ లేఖ వ్రాస్తున్నాను.

ప్రపంచములో ప్రస్తుతము నెలకొనియున్న పరిస్థితుల దృష్ట్యా, నేను నా వివిధ ప్రసంగాలు మరియు ఉపన్యాసాల ద్వారా వారి సృష్టికర్త మరియు అతని శిష్యుల పట్ల ప్రపంచ ప్రజలకు వారి బాధ్యతలను మరియు విధులను గుర్తు చేస్తూ వస్తున్నాను. విచారకరంగా, ఇంతవరకూ మీతో నేరుగా మాట్లాడే అవకాశం నాకు రాకపోయినప్పటికీ, సిరియాలో నేడు ఉత్పన్నమవుతున్న పరిస్థితులు మీకు ఈ లేఖ వ్రాసేలా ప్రేరేపించి, యుద్ధరంగము వద్ద కాకుండా, సంభాషణా పూర్వక చర్చా వేదిక వద్ద ప్రపంచాన్ని సంఘటితం చేయడానికి కృషి చేయాల్సిందిగా మిమ్మల్ని కోరేలా చేశాయి. ఒక దేశముపై జరిగే దాడి

కేవలం ఆ ప్రాంతములో యుద్ధ ప్రమాదాన్ని కలుగజేయడమే గాక, ఒక ప్రపంచ యుద్ధానికి కూడా దారి తీయవచ్చు. కాబట్టి, ఆ విధమైన చర్య అత్యంత ప్రమాదకరమైనది మరియు యుద్ధ వ్యాప్తికి దారి తీయవచ్చునంటూ ఒక ప్రముఖ పాశ్చాత్య వార్తాపత్రిక యందు ఎత్తి చూపుతూ ఇటీవల మీరు వ్రాసిన వ్యాసమును చదివి చాలా సంతోషించాను. మీ నిలుగడ కారణంగా, అగ్రరాజ్యాలు కొద్దిగా వెనుకంజ వేసి, మరింత సామరస్య ధోరణిని అవలంబించి, ఈ సమస్యను దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకోవడానికి అంగీకరించాయి. ఇది, భారీ ఉత్పాతము మరియు విధ్వంసము నుండి ప్రపంచాన్ని కాపాడిందని నేను తప్పనిసరిగా విశ్వసిస్తాను. ప్రత్యేకించి, దేశాలు గనక స్వతంత్రంగా ప్రవర్తించేందుకు నిర్ణయించుకొని, ఏకపక్ష నిర్ణయాలు తీసుకొన్నట్లయితే, అప్పుడు దేశాల సమూహముగా ఐక్యరాజ్య సమితి అదే విధమైన పరిస్థితితో బాధపడుతూ విఫలమవుతుందనే మీ అభిప్రాయముతో నేను ఏకీభవించాను.

కచ్చితంగా, ఇటీవలనే యుద్ధము యొక్క నిప్పురవ్వలు రగిలాయి కానీ దేవుడి దయవల్ల ఇప్పుడు అవి కొంతవరకు అణగినట్లుగా కనిపిస్తోంది. యుద్ధము వల్ల కలిగే ప్రమాదాన్ని నిర్మూలించడానికి అన్నీ కలిసి మొత్తంగా తీసుకొన్న ఒక సానుకూలమైన అడుగు వేయడానికి దేవుడు అనుగ్రహించు గాక!. అగ్రరాజ్యాలు కేవలం తమ వీటో అధికారాలను ఉపయోగించుకోవడం మాత్రమే కాకుండా, తమ తోటి దేశాల పట్ల శ్రద్ధ వహిస్తూ,వాటిని గౌరవించి, వారి హక్కులను పరిరక్షించు గాక!.

ఏది ఏమైనా గానీ, శాంతి స్థాపన కోసం మీరు చేస్తున్న కృషి, ధన్యవాదాలతో మీకు ఈ ఉత్తరం వ్రాసేలా నన్ను పురిగొల్పింది. ఇది తాత్కాలికమైన కృషి కాదనీ, మీరు ఎల్లప్పుడూ శాంతి కోసం కృషి జరుపుతూనే ఉండాలనే ఆశాభావముతో నేను ప్రార్థిస్తున్నాను. దీనిని సాధించుటకై అల్లాహ్ మీకు శక్తిని ప్రసాదించు గాక!.

ప్రపంచ శాంతి కొరకై, నాకు ఎక్కడ అవకాశం లభించినా, న్యాయము ద్వారా శాంతిని స్థాపించే దిశగా ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నిస్తాను. ప్రపంచ సంక్షోభము మరియు శాంతికి మార్గము అనే శీర్షిక గల పుస్తకమునందు నా

యొక్క కొన్ని చిరునామాలు ప్రచురించబడ్డాయి. మీకు బహుమతిగా ఈ పుస్తకం యొక్క ఒక ప్రతిని నేను ఇందువెంట జతపరచుచున్నాను.
శుభాకాంక్షలు మరియు ప్రార్థనలతో,

మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ అహ్మదియ్య ముస్లిం జామాఅత్ ఇమామ్
18-09-2013

# ప్రచురణ కర్తల సూచనలు

ఈ అనువాదములో రాబోవునట్టి బ్రాకెట్లలో ( ) ఇవ్వబడినవి ప్రామాణిక మెస్సియా[ఎఎస్]యొక్క మాటలు అని దయచేసి గమనించగలరు. ఒకవేళ అనువాదకుడిచే స్పష్టత కోసం ఏవైనా వివరణాత్మక పదాలు లేదా మాటలు వాడబడి ఉంటే, వాటిని చదరపు బ్రాకెట్లలో [ ] ఉంచడం జరిగింది. ప్రచురణకర్తలచే ఇవ్వబడిన సూచనలను'[ప్రచురణ కర్తలు]'అని మార్కు చేయడం జరిగింది. ఇందులో పేర్కొనబడిన రెఫరెన్సులు అన్నీ, ప్రత్యేకించి నిర్దిష్టంగా పేర్కొనబడి ఉంటే తప్ప, హద్రత్ మౌలవి షేర్ అలీ రా గారిచే అనువదించబడిన పవిత్ర ఖురాన్ యొక్క ఆంగ్ల అనువాదము లోనివి.

ఈ క్రింది పదకోశ పలుకులను ఉపయోగించడమైనది: పుస్తకమును చదువునప్పుడు, పాఠకులు, పూర్తి వివరణలను పలుకవలసిందిగా కోరడమైనది:

'సా' సల్లల్లాల్లాహు *'అలైహీ వా సల్లామ్,* అనగా అర్థము 'అల్లాహ్ యొక్క శాంతి మరియు ఆశీస్సులు అతనిపై ఉండుగాక,' ఇది పవిత్ర ప్రవక్త మొహమ్మద్[సా] పేరు చివరన వ్రాయబడి ఉంటుంది.

ఎఎస్ *'అలాయిహిస్-సలామ్,* అనగా అర్థము 'శాంతి అతనిపై ఉండుగాక,' పవిత్ర ప్రవక్త మొహమ్మద్ [ఎస్ఎ] కాకుండా ఇతర ప్రవక్తల పేరు చివరన వ్రాయబడి ఉంటుంది.

ఆర్ఎ *'రదియల్లాహు'అన్హు/'అన్హా/'అన్హుమ్,* అనగా అర్థము ' అల్లాహ్ అతని/ఆమె/వారితో దయగలిగి ఉండు గాక,'. ఇది, పవిత్ర ప్రవక్త

మొహమ్మద్[సా] లేదా ప్రామాణిక మెస్సియా[ఎఎస్] వారి సహచరుల పేర్ల చివరన వ్రాయబడి ఉంటుంది.

అబా *'అయ్యాదహుల్లాహు తా'అలా బినాస్రిహిల్-'అజీజ్,*, అనగా అర్థము 'సర్వ దయామయుడైన అల్లాహ్ అతనికి శక్తివంతమైన తోడ్పాటును అందించు గాక'. ఇది, అహమదీయ ముస్లిమ్ జమాత్ అధిపతి హద్రత్ మిర్జా మస్రూర్ అహమద్, ఖలీఫాతుల్-మాసిహ్ వి [అబా] పేరు చివరన వ్రాయబడి ఉంటుంది.

అరబిక్ పదాలను ట్రాన్స్ లిటరేషన్ చేయడంలో మేము, రాయల్ ఆసియాటిక్ సొసైటీచే స్థాపించబడిన ఈ క్రింది పద్ధతిని పాటించి యున్నాము.

ا ఒక పదము ప్రారంభానికి ముందు, అతి స్వల్ప సరళము యాసతో *a, i, u* గా ఉచ్చరిస్తూ, ఇంగ్లీష్ పదము *honour* లో *h* వలె ప్రయోగించాల్సి ఉంటుంది.

ث *th*, ఇంగ్లీష్ పదము *thing* లోని *th* వలె ఉచ్చరించాలి.

ح *h*, ఒక కఠిన పరుషము లాగా *h* కంటే ధృఢంగా ఉచ్చరించాలి.

خ *kh*, స్కాచ్ లాగా *loch* లోని *ch* వలె ఉచ్చరించాలి.

ذ *dh*, ఇంగ్లీష్ పదము *that* లోని *th* వలె ఉచ్చరించాలి.

ص *s*, *s* ధృఢంగా ఉచ్చరించాలి.

ض *d*, ఇంగ్లీష్ పదము *this* లోని *th* వలె ఉచ్చరించాలి.

ط *t*, మామూలుగా *t* ని ధృఢంగా ఉచ్చరించాలి.

ظ *z*, *z* ని ధృఢంగా ఉచ్చరించాలి.

ع ', ఒక గట్టి కంఠ్యాక్షరం, దాని ఉచ్చారణ చెవిచే గ్రహించబడునట్లుగా.

غ *gh,* ఫ్రెంచ్ పదము *r grasseye* మరియు జర్మన్ *r* కు చాలా దగ్గరగా వినిపించే ధ్వని. దీనిని పలకడానికి గొంతు కండరాలను 'పుక్కిలించు' స్థితిలో ఉంచాలి.

ق *q,* ఒక లోతైన *k* ధ్వనితోటి కంఠ్యాక్షరం.

ء ', స్వరములో ఒక విధమైన పట్టు.

చిన్న అచ్చులు ఈ క్రింది వాటిచే ప్రాతినిధ్యం వహించబడతాయి:

*a* for (*bud* లోని *u లాగా*)

*i* for (*bid లోని i లాగా*)

*u* for (*wood లోని oo లాగా*)

దీర్ఘ అచ్చులు ఇలా:

*a* for or ا (*father లోని a లాగా*);

*i* for ی or (*deep లోని ee లాగా*);

*u* for و (*root లోని oo లాగా*);

ఇతరములు:

*ai* for ی (*site లోని i లాగా*);

*au* for و (*ou* in *sound లోని ou లాగా ప్రతిధ్వని*)

పై జాబితాలో చేర్చబడని హల్లులు ఐరోపా యొక్క మూల భాషలో వలె అదే విధమైన భాషావిలువను కలిగి ఉంటాయి.  అరబిక్ ں అక్షరం *n,* ను తెలియజేస్తుంది; మేము ఉర్దూ ں ను *n గా సూచించాము.*

వంపు కామాలను ట్రాన్స్ లిటరేషన్ పద్ధతిలో, ' for ,  ع' for .ء గా ఉపయోగించాము.

మేము అరబిక్ పదాలను ట్రాన్స్ లిటరేట్ చేయలేదు. అవి ఇంగ్లీష్ లో భాగమైపోయాయి. ఉదా., ఇస్లామ్, ఖురాన్, హదీత్, మాహ్దీ, జిహాద్, రమదాన్ మరియు ఉమ్మా వంటివి. వ్యక్తులు, స్థలాల పేర్లను మరియు ఇతర పదాలను ట్రాన్స్ లిటరేషన్ చేయడంలో ఈ పుస్తకమంతటా ది రాయల్ ఆసియాటిక్ సొసైటీ యొక్క నియమాలను పాటించడం సాధ్యం కాలేదు, ఎందుకంటే, అనేక పేర్లు అరబిక్ యేతర అక్షరాలను కలిగి ఉన్నాయి, మరియు ఒక స్థానిక ట్రాన్స్ లిటరేషన్ మరియు ఇందులోని ఉచ్చారణ శైలి కూడా స్థిరమైనది కాదు.

ప్రచురణ కర్తలు

# సంక్షిప్త పదకోశము

అహమదీయ ముస్లిమ్ జమాత్ — ఖాదియాన్ యొక్క హద్రత్ మీర్జా గులామ్ అహమద్ ప్రామాణిక మెస్సియా[ఎఎస్] మరియు మాహ్దీ చెప్పినదానిని స్వీకరించిన ముస్లిముల సమాజము. ఈ సమాజము హద్రత్ మీర్జా గులామ్ అహమద్ గారిచే 1889 లో స్థాపించబడింది, ప్రస్తుతము అది అయిదవ *ఖలీఫా*—హద్రత్ మిర్జా మస్రూర్ అహమద్ (అల్లాహ్ అతనికి సహాయముగా ఉండుగాక) వారి నాయకత్వము క్రింద ఉంది. ఈ సమాజము జమాత్-ఇ-అహమదీయా అని కూడా పిలువబడుతున్నది. ఈ సమాజము యొక్క సభ్యుడిని ఒక అహమదీ ముస్లిమ్ గా లేదా సులువుగా అహమదీ గా పిలుస్తారు.

*అల్-ఇమామ్-అల్-మాహ్దీ*— పవిత్ర ప్రవక్త మొహమ్మద్[ఎస్ఎ] వారిచే ప్రామాణిక సంస్కర్తకు ఇవ్వబడిన బిరుదు; దీనికి అర్థము మార్గదర్శనము చేయబడిన నాయకుడు అని.

ఆమిన్—ఒక ప్రార్థన ముగిసిన తర్వాత చెప్పబడు పదము. దీని అర్థము, ' అల్లాహ్ అలా చేయు గాక.'

అస్సలామొ అలైకుమ్ వా రహమతుల్లాహే వా బరకతోహూ— సాంప్రదాయక ఇస్లామిక్ శుభాకాంక్షలు. దీనికి అర్థము, శాంతి మీపై ఉండుగాక, మరియు అల్లాహ్ దయ మరియు అతని ఆశీర్వాదము కలుగు గాక.

హద్రత్—ధర్మమును స్థాపించి బోధించు మరియు దైవ భక్తి గల వ్యక్తి పట్ల గౌరవ సూచకంగా ఉపయోగించు పదము; సాహిత్య పరంగా పవిత్రులు, పూజ్యులు అని అర్థము.

పవిత్ర ప్రవక్త ఎస్ ఎ —ఇది ప్రత్యేకంగా ఇస్లామ్ వ్యవస్థాపకుడు, హద్రత్ మొహమ్మద్ గారికి ఉపయోగించిన పదము, అల్లాహ్ యొక్క శాంతి మరియు ఆశీస్సులు అతనిపై ఉండుగాక.

హోలీ ఖురాన్ — అల్లాహ్ చే మానవాళికి మార్గదర్శనం కోసం పంపించబడిన గ్రంధము. ఇది పవిత్ర ప్రవక్త మొహమ్మద్ఎస్ఎ గారికి పదము పదమూ ఇరవై మూడేళ్ళపాటు పునశ్చరణ చేయబడింది.

ఖలీఫా—వారసుడు. ఖలీఫా అను పదము ఒక ప్రవక్త కొరకు ఉపయోగించబడింది. ప్రవక్త యొక్క ఖలీఫా అను పదము అతని కార్యమును కొనసాగించే వారి గురించి తెలియజేస్తుంది.

ఖలీఫాతుల్-మాసిహ్—అహమదీయ ముస్లిమ్ జమాత్ చే ప్రామాణిక మెస్సియాఎఎస్ వారసులను సూచించుటకు ఉపయోగించబడు పదము.

ఖలీఫాత్— అక్షరాలా వారసత్వము అను మాటకు ఉపయోగించబడే పదము.

మాహ్దీ —దీనికి అక్షర అనువాద పదము 'మార్గదర్శనముచేయబడిన వ్యక్తి' అని. ఇది, పవిత్ర ప్రవక్త మొహమ్మద్ఎస్ఎ గారిచే ఆ తర్వాతి రోజులకు వేచియుండే సంస్కర్తకు ఇవ్వబడిన బిరుదు.

ది ప్రామిస్డ్ మెస్సియా(ప్రామాణిక మస్సియా)—ఈ పదము అహమదీయ ముస్లిమ్ జమాత్ వ్యవస్థాపకుడు ఖాదియాన్ యొక్క హద్రత్ మీర్జా గులామ్ అహమద్ ను తెలియజేస్తుంది. అతడు *అల్-ఇమామ్-మాహ్దీ*(మార్గదర్శనం చేయబడిన నాయకుడు) మరియు మెస్సియా రాక గురించిన పవిత్ర ప్రవక్త ఎస్ఎ ప్రవచనాలను అనుసరించి అల్లాహ్ చే పంపించబడిన వ్యక్తిగా చెప్పుకొన్నాడు.